పద్యరచనామృతబోధిని

పద్య ప్రియులకు, విద్యార్థులకు, వర్ధమాన కవులకు



10 పాఠాలు. 10 వారాలు.

1. లఘువులు గురువులు గణములు
2. యతి ప్రాస ప్రాసయతి
3. ఆటవెలది
4. తేటగీతి
5. సీసము
6. కందము
7. ఉత్పలమాల
8. చంపకమాల
9. శార్దూలము
10. మత్తేభము



300లకు పైగా ప్రశ్నోత్తరాలు. సాధనలు (exercises). 128 పద్యముల గణవిభజన, తెలుగు మరియు ఆంగ్లములో పద్యభావములు

Start writing poems in weeks. A new approach designed for busy people. Lessons based on teaching students at multiple levels online across the globe.

పద్యగురువు కొల్లారపు ప్రకాశరావు శర్మ (USA)

In an effort to promote Telugu Padya Sahityam by the author Sri Kollarapu Prakash Rao Sharma ...

PDF copy of this book is made available for free. The PDF copy may be given to a local copying/printing shop and have it printed for your personal use or educational purpose.

For a FREE PDF copy: kollarapu.bodhini@gmail.com

పద్యరచనామృతబోధిని
రచన: కొల్లారపు ప్రకాశరావు శర్మ
2020
ప్రకాశకులు: జలజ ప్రకాష్ కొల్లారం

సంప్రదించండి:
కొల్లారపు ప్రకాశరావు శర్మ
కొల్లారపు జలజా రాణి

Address:
9060 GARRISON MANOR DR,
MECHANICS VILLE, VA 23116, USA.
PH: 01-703-728-4757 (WHATS APP)

చతుర్థ ముద్రణ - 2026
ఐ.ఎస్.బి.ఎన్. 9781734214406


Padya Rachanaamritha Bodhini
Written by: Kollarapu Prakash Rao Sharma
2020
Publishers: Jalaja Prakash Kollaram

Contact Information:
Kollarapu Prakash Rao Sharma
Jalaja Rani Kollaram


Address:
9060 GARRISON MANOR DR,
MECHANICS VILLE, VA 23116, USA.
PH: 01-703-728-4757 (WHATS APP)

Forth Print - 2026
ISBN 9781734214406

పద్యరచనామృతబోధిని



పద్యరచనామృతబోధిని



పద్యగురువు

కొల్లారపు ప్రకాశరావు శర్మ (USA)

Printed in India by Karshak Art Printers,
Vidyanagar, Hyderabad - 500 044

ISBN: 9781734214406

అంకితము

కం. పంకజభవుసతివాణీ
కైంకర్యోపాసనఫలకవితలపొత్తం
బింకని పద్యారాధన
కంకితమౌ తెలుగు బుధులకంకితమిత్తున్

ఛందసూత్రములు. Quick Reference.

గణములు		గణములు	
ఏకాక్షర గణములు	ల (I); గ (U)	సూర్య గణములు	న (III) హ (UI)
ద్వ్యక్షర గణములు	గగ (UU); హ (UI); వ (IU)	ఇంద్ర గణములు	నల (IIII); నగ (IIIU); సల (IIUI); భ (UII); ర (UIU); త (UUI).
త్ర్యక్షర గణములు	య (IUU); ర (UIU); త (UUI); న (III); భ; (UII); జ (IUI); స (IIU); మ (UUU)		

పద్యము	గణములు	యతి/ప్రాస
ఆటవెలది	1,3 వ పాదాలు: సూర్య-సూర్య-సూర్య- ఇంద్ర-ఇంద్ర 2,4 వ పాదాలు: సూర్య-సూర్య-సూర్య- సూర్య-సూర్య	యతి: 4వ గణముప్రథమాక్షరము ప్రాసయతి చెల్లును ప్రాస: లేదు
తేటగీతి	1,2,3,4 వ పాదాలు: సూర్య, ఇంద్ర, ఇంద్ర, సూర్య, సూర్య	యతి: 4వ గణము ప్రథమాక్షరము ప్రాసయతి చెల్లును ప్రాస: లేదు
సీసము	పెద్ద పాదం: ఇంద్ర, ఇంద్ర, ఇంద్ర, ఇంద్ర. చిన్న: ఇంద్ర, ఇంద్ర,సూర్య, సూర్య.	యతి: పెద్ద పాదం: 3వ గణము ప్రథమాక్షరము. చిన్న పాదం: 3వ గణము ప్రథమాక్షరము ప్రాసయతి చెల్లును. ప్రాస: లేదు

పద్యము	గణములు	యతి/ప్రాస
కందం	పద్యస్థాయిలో నియమాలు: • 4 పాదాలుఉండాలి. • చాతుర్మాత్రా గణాలనే (నల, గగ, భ, జ, స) వాడాలి. • బేసి గణము జ-గణము కారాదు. • పద్యము మొదటి పాదంలో మొదటి అక్షరం లఘువైతే అన్నిపాదాలలో మొదటి అక్షరం లఘువే ఉండాలి. అలాగే, పద్యము మొదటి పాదంలో మొదటి అక్షరం గురువైతే అన్నిపాదాలలో మొదటి అక్షరం గురువే అయి ఉండాలి. పాదస్థాయిలో నియమాలు: • 1, 3 పాదాలలో – 3 గణాలుండాలి. • 2, 4 వ పాదాలలో – 5 గణాలుండాలి. • 2, 4 వ పాదాలలో – చివరి అక్షరంగా గురువుండాలి. • 2, 4 వ పాదాలలో – 3 వ గణము జ లేక నల గణముండాలి.	యతి 2, 4 వ పాదాలలో 4వ గణముప్రథమాక్షరము. ప్రాస నియమము కలదు. ప్రాసయతి చెల్లదు

పద్యము	గణములు	యతి/ప్రాస
ఉత్పలమాల	భ-ర-న-భ-భ-ర-వ	యతి 10 వ అక్షరం. ప్రాసనియమము కలదు.
చంపకమాల	న-జ-భ-జ-జ-జ-ర	యతి 11 వ అక్షరం. ప్రాసనియమము కలదు.
శార్దూలము	మ-స-జ-స-త-త-గ	యతి 13 వ అక్షరం. ప్రాసనియమము కలదు.
మత్తేభము	స-భ-ర-న-మ-య-వ	యతి 14 వ అక్షరం. ప్రాసనియమము కలదు.

పరస్పర యతిమైత్రి గల అచ్చులు

అ, ఆ, ఐ, ఔ, హ, య, అం, అః.

ఇ, ఈ, ఎ, ఏ, ఋ, ౠ.

ఉ, ఊ, ఒ, ఓ.

పరస్పర యతిమైత్రి గల హల్లులు:

ఙ,క, ఖ, గ, ఘ

చ, ఛ, జ, ఝ.

ట, ఠ, డ, ఢ.

త, థ, ద, ధ.

ప, ఫ, బ, భ, వ

ఙ, ంక, ంఖ, ంగ, ంఘ.

ఞ, ంచ, ంఛ, ంజ, ంఝ.

ణ, ంట, ంఠ, ండ, ంఢ.

న,ంత, ంథ, ంద, ంధ.

మ, ంప, ంఫ, ంబ, ంభ, ంవ.

న, ణ.

ర, ఱ, ల, ళ.

డ, ల, ళ.

స, శ, ష.

మ, ంయ, ంర, ంల, ంవ, ంశ, ంష, ంస, ంహ.

పు, ఫు, బు, భు, ము, పొ, ఫొ, బొ, భొ, మొ.

క్ష - క, ఖ, గ, ఘ, చ, ఛ, జ, ఝ, స, శ, ష.

ప్రాస నియమములు

- పద్య పాదంలో రెండవఅక్షరం ప్రాస.
- ప్రథమపాదంలో ఉన్న రెండవ అక్షరంలోని హల్లు ప్రతి పాదంలోనూ రెండవ అక్షరముగా ఉండాలి. హల్లు పైని అచ్చు (ఒత్తు) ఏదైనా ఉండవచ్చు. ప్రాసాక్షరం హ్రస్వం దీర్ఘం ఏదైనా ఉండవచ్చు.
- ప్రాసాక్షరం సంయుక్తాక్షరం అయితే ప్రతి పాదంలో అదేసంయుక్తాక్షరం ప్రాసగా ఉండాలి.
- ప్రాసాక్షరం ద్విత్వాక్షరం అయితే ప్రతి పాదంలోనూ ప్రాస అదే ద్విత్వాక్షరమై ఉండాలి.
- ప్రాసాక్షరం బిందుపూర్వకం అయితే ప్రతి పాదంలో బిందుపూర్వకాక్షరం ఉండాలి.
- ప్రాస పూర్వాక్షరం లఘువయితే ప్రతిపాదంలోనూ లఘువు, గురువైతే ప్రతిపాదంలోనూ గురువు అయ్యుండాలి.

ప్రాసయతి నియమములు

- ఒక పాదములో ప్రాసయతి మరొక పాదములో యతి వాడవచ్చు.
- ప్రాసాక్షరం సంయుక్తాక్షరం అయితే ప్రాసయతిలో కూడా యతి తరువాతి అక్షరము సంయుక్తాక్షరమై ఉండాలి.
- ప్రాసాక్షరం ద్విత్వాక్షరం అయితే ప్రాసయతిలో కూడా యతి తరువాతి అక్షరము ద్విత్వాక్షరమై ఉండాలి.
- ప్రాసాక్షరం బిందుపూర్వకం అయితే ప్రాసయతిలో కూడా యతి తరువాతి అక్షరము బిందుపూర్వకమై ఉండాలి.
- ప్రాస పూర్వాక్షరం లఘువయితే ప్రాసయతిలో కూడా యతి అక్షరము లఘువై ఉండాలి.
- ప్రాస పూర్వాక్షరం గురువయితే ప్రాసయతిలో కూడా యతి అక్షరము గురువై ఉండాలి.





March 11, 2018 Ramoji Film Studios, Hyderabad. భారత పద్మవిభూషణ పురస్కార గ్రహీత, తెలుగు భాషాపోషక, మహారాజశ్రీ రామోజీరావు గారికి పద్యాభినందనములతో మంథనీ పీపుల్ పద్యసాధన వాట్సప్ బృందం తరఫున పటమును సమర్పిస్తున్న పద్యగురువు కొల్లారపు ప్రకాశరావు శర్మ.

ఫోటోలో ఉన్న ఇతర ప్రముఖులు: రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతులామీదుగా భారత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ రంగి సత్యనారాయణ, శ్రీమతి కొల్లరపు జలజారాణి, మరియు ఈనాడు ఉద్యోగి. ఫోటోలో లేనివారు: శ్రీ రావికంటి శ్రీనివాస్ (ఈనాడు డిప్యూటీ న్యూస్ ఎడిటర్), శ్రీ జాస్తి విష్ణు చైతన్య (ఈనాడు తెలుగువెలుగు మాసపత్రిక In Charge).

పటములో - పద్యాభినందనలకై పద్యములు వ్రాసిన గురుశిష్యవర్గం: కొల్లారపు ప్రకాశరావు శర్మ (Washington, DC, USA), శ్రీమతి విజయలక్ష్మి సువర్ణ (Montreal, Canada), శ్రీమతి అనిల చిల్లప్పగారి (Hyderabad), చంద్రశేఖర్ యెలిశెట్టి (Hyderabad), రంగి సత్యనారాయణ (Hyderabad), శ్రీమతి అరుణ నారదభట్ల (Hyderabad), రేగళ్ళ శ్రీనివాస ప్రకాష్ (Hyderabad), జక్కం రమణ (Hyderabad), శ్రీమతి దీప్తి శిరాంభట్ల (Houston, TX, USA), రామడుగు వేణుగోపాల్ (Qatar), రేగళ్ళ రాధాకృష్ణ (Singapore).



March 11, 2018 Ramoji Film Studios, Hyderabad. eTV Telangana exclusive interview. https://youtu.be/easpW8k2gpg

ప్రజాస్వామ్యములో, ఒక గవర్నమెంట్ సందేశములోనున్న అసలు విషయము ఏమిటి అని సామాన్యప్రజానీకానికి అవగాహన

కావడము అత్యవసరము. అందుకొరకు అధికార భాష తెలుగే ఉండాలి. ఇంటర్మీడియేట్ వరకు తెలుగు పాఠాలు (subject) తప్పనిసరిగా (compulsory) చేయాలని అంటున్న మాతృభాషాభిమాని, పద్యగురువు ప్రకాశరావు శర్మ.



June 23, 2018, Greenbelt, MD, USA. పద్యరచనా బోధన ద్వారా తెలుగు భాషామతల్లికి చేస్తున్న సేవలను గుర్తిస్తూ డిల్లీ తెలుగు అకాడెమీ వారు కొల్లారపు ప్రకాశరావు శర్మ గారికి అందిస్తున్న "ప్రతిభాపురస్కార్ అవార్డు. ఫోటోలో కుడివైపు ఉన్నవారు డిల్లీ తెలుగు అకాడెమీ General Secretary Dr. NVL నాగరాజు గారు.



July 5, 2019. Washington, DC. TANA మహాసభలు. అవధాన చక్రవర్తి డా. మేడసాని మోహన్ గారితో అష్టావధానము. ఫోటోలో ఎడమనుండి కుడికి: భూపతి విహారి, USA; జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు; బండ్లహనుమయ్య, USA; జ.కె. మోహన్ రావు (సమస్య); కొల్లారపు ప్రకాశరావు, USA (న్యస్తాక్షరి); జంపాల చౌదరి, USA; డా. మేడసాని మోహన్ (అవధాని); పారుపల్లి కోదండరామయ్య (నిషిద్ధాక్షరి); డా. పాలపర్తి శ్యామలానంద (సంచాలకులు); డా. వాణీ కుమారి (వ్యస్తాక్షరి); వడ్డేపల్లి కృష్ణ (వర్ణన); శంకర్ నారాయణ, USA (అప్రస్తుతప్రసంగము). ఫోటోలో లేనివారు: లెనిన్ బాబు వేముల, USA (పురాణ పఠనము); మరియు డా. రమేశ్ రావెళ్ళ, USA (దత్తపది).



November 11, 2018, Fairfax, Virginia, USA. తెలుగుపద్యసాహిత్యాన్ని పలుదేశాల్లో ఉన్నవారికి అందించే కృషిని గుర్తించి శ్రీ ప్రకాశరావు శర్మ గారికి సన్మానము చేస్తున్న వాషింగ్టన్ తెలుగు సాహిత్యవేదిక సంఘం. ఫోటోలో ఉన్నవారు కుడినుండి: డా. వేలూరి రవి గారు (వాషింగ్టన్ సాహిత్యవేదిక సంఘు స్థాపకులు), శ్రీ చుక్కపల్లి పద్మనాభరావు గారు (వాషింగ్టన్ సాహిత్యవేదిక సభ్యులు), శ్రీ. కొల్లారపు ప్రకాశరావు శర్మ, డా. అక్కిరాజు సుందర రామకృష్ణ గారు (సుప్రసిద్ధ కవి, రచయిత, రంగస్థల నటులు, మరియు గాయకులు), శ్రీ శశిధర్ రామక గారు (శ్రీ. కొల్లారపు ప్రకాశరావు శర్మ గారి శిష్యులు).





ప్రార్థన

విఘ్నేశ్వర స్తుతి

శా. [1]శ్రీవిఘ్నేశ్వరనిన్ను నమ్మి తిని నే, ఛేదించి విఘ్నంబులన్
భావంబుల్ బహుసుందరంపు కృతులై వర్ధిల్ల దీవించుమా
సేవాభావము మాతృభాషకని నే చిత్రించితిన్ పొత్తమున్
నీవే నాకయి త్రోవచూప వెలుగుల్ నింపంగ నే వేడితిన్

ఇష్టదైవస్తుతి

శా. "తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్" బాల్యమందుండ, నే
వల్లెల్ వేసితి లక్ష్మి నీ గుడిన ఆ వాణీ స్తుతిన్ మూఢునై,
చల్లంగా విని యిచ్చినావు చదువుల్ సౌభాగ్యముల్ ద్రవ్యముల్;
తల్లైనట్టి తెనుంగు పద్య గరిమన్ దక్కించు యజ్ఞంబులో
ఎల్లల్లేని జయంబులన్ కరుణతో ఈయంగ నే వేడెదన్



[1]ఈ భాగములో నున్న ప్రతి పద్యము పైన వ్యాఖ్య, గణవిభజన, తెలుగుఆంగ్లములలో భావములను ఆ ఆ పద్య రకమునకు సంబంధించిన ప్రకరణము (chapter) లో చూడండి. ఉదా: "కం. తల్లీ నీ ప్రేమామృత.." వివరణ "కందము" ప్రకరణములో చూడండి.

మాతృదేవోభవ. కీ.శే. కొల్లారపు రాధమ్మ గారికి

కం. తల్లీ నీ ప్రేమామృత
మెల్లలు లేకుండ నాకు నిచ్చితివే, నీ
చల్లని దీవెనల వలన
కొల్లలుగా ప్రాప్తమౌను క్రోటి శుభంబుల్

కం. నీ పుణ్య యాత్ర పూజలు
నా పాలిటి జ్ఞానమవుచు నను కవిజేసెన్
చూపెను నీలోని ధృతియె
"ఆపని యతనమున శమనమౌ అపజయముల్

పితృదేవోభవ కీ.శే. కొల్లారపు నరసయ్య గారికి

కం. సాధించితి వెన్నెన్నో
మోదముతో కృషిని నమ్మి ముందుకు చని, నీ
గాధయె సిద్ధాంతంబై
బాధల నే గెలిచి వృద్ధి బడసిన వాడన్

కం. ఊరిన పంచాయతులకు
సూరిగ తీర్పుల చెబితివి శూరాగ్రేశా
సారించి సత్యధర్మము
ధీరునిగా నను మలచిన ధీమతి వీవే

ఆచార్య దేవోభవ

ఆ.వె. చదువు సంధ్య బుద్ధి సత్సంగ గరిమను
నూరి పోసి నాకు దారి జూపి
విద్య వినయ లక్ష్మి విజయార్జనంబుకు
హేతు వైన గురువు కివియె నుతులు

[2]తే. గీ. తప్పుటప్రాచ్య దిశ నేను తనరు వేళ
దుర్విచారాంధకారపు త్రోవ త్రెంచి
గురువుపై నాకు మార్గమ్ము గూర్చు ఘనత
మ్రొక్కెద ఉషారమేశుకు ముదము మీర

మాతృభూమి మహాన్ భారతకు మనస్సుమాంజలులు

సీ. నన్ను గన్న జనని నా జన్మభూమియున్
మిన్న స్వర్గముకన్న మేరుకన్న
తల్లిదండ్రిగురువు దైవసమములని
పెద్దల కనువగు విధి తగునని
చదువుసంధ్యలు బుద్ధి సక్రమంబౌ బాట
భారతావని నేర్పె బంధురముగ
ధర్మార్థ కామముల్ తరియింప మోక్షమ్ము
సాధించ వలెనను బోధ జేసె

తే.గీ. సత్య ధర్మమార్గమ్ములే నిత్యమనుచు
భక్తివైరాగ్యనిధుల ప్రభాసమవుచు
ఖండ ఖండాంతరముల విఖ్యాతి గాంచు
భారతమున నే పుట్టుటే భాగ్యమయ్యె
అట్టి నా జన్మభూమిని అలుపు లేక
మంత్రపుర లక్ష్మి ఒసగును మహితనిధులు

ఆదరించిన అన్నదాత అమెరికాకు వందనములు

సీ. భారతావనిలోన పట్టభద్రుడనౌచు
ఉద్యోగయత్నమ్ము లుడుగు వేళ
మత్ప్రతిభను గాంచి మందహాసముతోడ
రమ్మని అమెరికా ప్రాపుజూపె;
జాతిమతముల కతీతమౌ దేశమ్ము
పాటవమును మెచ్చి ప్రగతినొసగె
లక్ష్మీసరస్వతి లలితాంబికా మాత
సిరిసంపదల నాకు వరములిడిరి

తే.గీ. పిల్లపాపల చక్కంగ పెంచితినిట
సతియు ఉన్నతోద్యోగముల్ సంతరించె
తోడబుట్టిన వారికి తోడునయితి
భరత మాతకుడుత వలె బంధువైతి
అన్నపూర్ణయౌ అమెరికాకన్ని తీర్ల
మంత్రపుర లక్ష్మి ఒసగును మహితనిధులు

- రచయిత కొల్లారపు ప్రకాశరావు శర్మ

[2]ఉషారమేష్ –Professor Ramesh Kumar Karne, Towson University, Maryland, USA.

నామాట



కొల్లారపు ప్రకాశరావు శర్మ

B.E. (Electronics & Communication Engineering, 1975, India);
M.S. (Electrical & Computer Engineering 1977, USA);
Professional Background: Computer & Telecommunication Engineering, Cyber Security, Senior Management & Administration, US Central Government.

చ	ప్రణతులు వాగధీశ్వరికి పద్య సుగంధఝురామృతంబుకై
ప్రణతులు తల్లిదండ్రులకు ప్రాణప్రదాతలు వారికెప్పుడున్
ప్రణతులు జ్ఞానదీప్త గురు ప్రౌఢులు సత్కవి పండితాళికిన్
ప్రణతులు తెన్గు తల్లికివె పద్యములల్లుచు మాల వేయుదున్.

నా పద్యయాత్రాకథనం

43 సంవత్సరాల క్రితం, 1976 లో భారత దేశము వదిలి అమెరికాకు వలస వచ్చాను. చాలామంది లాగానే నేను గూడా ఛందస్సు ఉన్నత పాఠశాల (H.S.C. అంటే 11th class, 1968) వరకే నేర్చుకున్నాను. నేను 10, 11 క్లాసులలో ఉండగా మా మంథని ఉన్నత పాఠశాలలో పద్యాల పోటీలలో పాల్గొనడమే కాకుండా బహుమతులను కూడా సంపాదించుకొనేవాడిని. 2014 వరకు ఛందస్సు వైపే చూడలేదు. కాని పద్యం అంటే నాకెపుడూ హృద్యంగా ఉండేది. అవధానాలలో పాల్గొనేవాడిని. తెలుగులో పౌరాణిక సాంఘిక పద్యగద్య నాటకాలను వ్రాసి వేదికపైన నేను నటిస్తూ ఇతరులతో చేయించేవాడిని. అడపాదడపా గేయాలు, కీర్తనలు, మంగళహారతులు, భజన పాటలను వ్రాసేవాడిని. ఇదంతా ఇలా ఉండగా, ఒకనాడు 2014లో నాకు ఎందుకో ఒక ఆలోచన తళుక్కుమన్నది – "దేవుడిచ్చిన నా సాహిత్యాసక్తి మరియు కవితాధోరణికి ఛందస్సును జోడించి తెలుగు పద్యాలు వ్రాయాలి" అని. ఇంటర్నెట్టులో, యూట్యూబులో, వృత్త పద్యాలక్షణాలు నేర్చుకుంటూ తప్పో ఒప్పో (చాలా వరకు తప్పులే!) పద్యాలు వ్రాయడము మొదలు పెట్టాను.

ఆవిధంగా వ్రాసిన పద్యములను మా అన్నగారు కవిబ్రహ్మయైన శ్రీ ముద్దు రాజయ్య అవధాని (హైదరాబాదు) గారికి పంపి ఆయనతో సవరణలు చేయించుకొని తెలియని విషయాలెన్నో నేర్చుకొన్నాను.

"అన్నప్రాశనము నాడే అవకాయ" అన్నట్టు ఉత్పలచంపకమాలలతోనే పద్య రచన మొదలు పెట్టాను. ప్రసవవేదన పడుతూ ఒక 10 పద్యాలు నా ఇష్టదేవతయైన మా ఊరి లక్ష్మీ అమ్మవారిపైన "మంథెనార్చితే" అనే మకుటముతో వ్రాసాను. నేను వ్రాసే శతకము ప్రోత్సాహహేతువై ఒక 10 మంది ఛందోబద్ధ కవయిత్రీకవులు మంథని గ్రామమునుండి తయారు కావాలి, మా ఊరి ప్రజలలో ఒక గుర్తింపు సంపాదించుకోవాలి అనేదే నా ఆకాంక్షగా ఉండేది. నా సత్సంకల్పానికి సంతసించి యేమో, లక్ష్మీ అమ్మవారు నేను కోరుకున్నదానికన్నా ఊహించలేనంత ఎక్కువ ఫలితాన్ని ఆ శతకము పూర్తి కాకుండానే ప్రసాదించింది.

అది ఎలా?

లక్ష్మీ అమ్మవారి మాట - సరస్వతీపుత్రుని నోట

ఇంట గెలిచి రచ్చగెలువు అనే నానుడిని అనుసరించి, నేను నా ఇష్టదైవమైన లక్ష్మీ అమ్మవారిపైన వ్రాసిన "మంథెనార్చితే" అనే మకుటముతో ఉన్న పద్యాలను నాకు స్థానబలము మరియు గురుత్వమున్న మా స్వగ్రామపు "మంథనీ పీపుల్ వాట్సప్ బృందం" లో గణవిభజన యతిప్రాస వివరణతో తరచుగా పెట్టేవాడిని. ఒకనాడు గొప్ప సంస్కృతాంధ్ర పండితుడూ, భారత దేశ రాష్ట్రపతి శ్రీమాన్ ప్రణబ్ ముఖర్జీ చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయునిగా జాతీయ పురస్కారమందుకొన్న బ్ర. శ్రీ. రంగి సత్యనారాయణ గారు, "అన్నయ్యా ఇంత బాగా వ్రాస్తున్నారు, మాకు వారానికి ఒక పద్యము నేర్పగలరా" అని అడిగారు. ఆ మాటవిని నాకు మహాలక్ష్మి అమ్మవారే ఈ సరస్వతీ పుత్రుని నోటిగుండా నాతో పలికించింది అని నమ్మి ఏమాత్రము ఉపేక్షించకుండా "మంథనీ పీపుల్ పద్య సాధన బృందం" అని వాట్సప్ (WhatsApp) లో స్థాపించాను.

వారానికి ఒక ఘంట పాఠం. 10 పాఠాలలో గురులఘువులు, యతిప్రాసలు, ఆటవెలది, తేటగీతి, సీసం, కందం, ఉత్పలచంపకమాలలు, శార్దూలమత్తేభవిక్రీడితాలు, అలంకారాలు చెప్పాను. నాకు రానివి (ఉత్పలచంపకమాలల తప్పా అన్ని పద్యాలక్షణాలు) నేర్చుకొని బృందములో నేర్పేవాడిని.

మా ఊరివారికే కాకుండా భారత దేశములో ఏక్కడెక్కడో ఉన్న వారికి, అమెరికా, కెనడా, గల్ఫ్, సింగపూర్, మలేషియా, లాంటి దేశాలలో ఉన్నవారికి, ఛందోబద్ధపద్యరచన నేర్పిన వాడినయినాను. ఛందస్సుపై కొంత అవగాహన ఉన్నవారికి ఒక వేదిక (Platform) కల్పించి తమ పద్యరచనాసక్తిని మరియు పద్యరచనాశక్తిని మరింత ఉత్తేజ పరచినవాడనయ్యాను. పద్యసాహిత్యముపై మక్కువ ఉన్న శ్రోతలకు బృందములోని కవయిత్రీకవులు తాజాగా వ్రాసిన దత్తపదులను, సమస్యాపూరణాలను, వర్ణనలను, అందించి వారి ఛందోబద్ధ పద్య ఆదరణను సంస్కరించినవాడనైనాను.

శిష్యగణము 25 నుండి 75 సవత్సరముల వరకు వయసున్నవారున్నారు. గృహిణులు, ఆచార్యులు (Professors), IAS అభ్యర్థులు, IRS (Indian Revenue Service) అధికారి, తెలుగు Ph.D., ఉపాధ్యాయులు, పండితులు, ఇంజినీర్లు, తెలుగు వార్తాపత్రిక ఎడిటర్లు, ఉన్నారు. ఇంత చక్కని శిష్యగణముండుట నా అదృష్టము. బృందములో పురాణ ప్రవచనకర్త బ్ర. శ్రీ. రంగిసత్యనారాయణ గారు, అవధాని బ్ర. శ్రీ. ముద్దు రాజయ్య గారు, చిన్నవాడు తెలుగు భాషాకోవిదుడు పద్యరచనా విశారదుడు చి. మారుపాక రఘుకిశోర్, బృందములో ఉండి విద్యార్థినీవిద్యార్థులకు నా అభ్యర్థన మేరకు ప్రత్యేక పాఠాలు చెబుతారు. ప్రేక్షక దేవుళ్ళయిన బృంద సభ్యులంతా ఎనలేని ప్రోత్సాహాన్ని, పద్య సాహిత్యాదరణసమకూరుస్తున్నారు. ఈ నిస్వార్థ మాతృభాషాసేవ కొద్ది సమయములో ఎనలేని గుర్తింపును తెచ్చింది.

అది ఎలా సాధ్యమైంది?

ప్రశంస, ప్రోత్సాహం, ద్విగుణీకృతకృషి

పలు సంస్థలు, నాల్గు దశాబ్దాలముందే తెలుగు గడ్డను వదిలి అమెరికాలో స్థిరపడ్డనేను తెలుగుదేశములో ఉన్నవాళ్లే శీతకన్నువేసిన ఛందస్సును ప్రపంచములో నలుమూలలో ఉన్న తెలుగు వారిని ప్రోగుచేసికొని వారికి నేర్పుతున్నానని అబ్బురపడ్డారు.

ఈనాడు-రామోజీసంస్థ: సుప్రసిద్ధమైన రామోజీసంస్థ (హైదరాబాదు) వారు నా గురించి మరియు నేను నడిపిస్తున్న పద్యసాధన బృంద ప్రత్యేకత గురించి తెలుసుకొన్నారు. వారి డిప్యూటీ న్యూస్ ఎడిటర్ శ్రీ రావికంటి శ్రీనివాస్ గారు ఈ నాడు మాసపత్రిక "తెలుగువెలుగు" (మార్చి 2018 సంచిక) లో మా గురించి ఒక చక్కని వ్యాసము వ్రాసారు. అదే కాక నేను ఇండియా వెళ్ళినప్పుడు వారి ఈTV టెలివిజను వారుగూడా హైదరాబాదులో నాతో ఇంటర్వ్యూ తీసికొని ప్రసారముచేసారు, అలాగే ఈనాడు దినపత్రికలో కూడా ప్రచురించారు. వీటితో వివిధదేశాలనుండి తెలుగు భాషాభిమానులు నా పద్య సాధన బృందములో చేరారు. భారత పద్మవిభూషణ పురస్కార గ్రహీత, తెలుగు భాషాపోషకులు, రామోజీ సంస్థల చేర్మన్ మహారాజశ్రీ రామోజీరావు గారితో అయిదునిమిషాల అప్పాయింట్మెంటు దొరకడము దుర్లభమని అంతా అంటారు. కానీ వారు నాతో, నా భార్యామణి శ్రీమతి జలజారాణీతో, నా శిష్యులతో 40 నిమిషాలు ఎంతో ఆప్యాయంగా మాట్లాడినారు. నేను చేస్తున్న కృషి విశిష్టమైనదని నన్ను దీవించి నాకు అద్భుతమైన ప్రోత్సాహాన్ని ఇచ్చారు. వారికి శతసహస్ర వందనములు. రామోజీసంస్థను ప్రపంచస్థాయిలోనే ఒక పేరుమోసిన వ్యాపార సంస్థగా చేయమని మరియు మహారాజ శ్రీ రామోజీరావు గారికి ఆయురారోగ్య ఐశ్వర్యములను ప్రసాదిస్తూ ఉండమని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

ఢిల్లీతెలుగు అకాడెమీ: ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక కళలను అభివృద్ధి చేయ దీక్షబూనిన ఢిల్లీతెలుగు అకాడెమీ వారు నా తెలుగు భాషాసేవను గుర్తించి నాకు వాషింగ్టన్ డి. సి. లో ప్రతిభాపురస్కార్ అవార్డు నందించారు (జూన్ 2018). నిరంతరము ఢిల్లీ అకాడెమీ సంస్థ ఆశయాలను నిర్వచిస్తూ దేశవిదేశాలు శ్రమ అనుకోకుండా పర్యటించి, నాలాంటి కళాకారులను ప్రోత్సహిస్తున్న ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి Dr. NVL నాగరాజు గారికి అభివందనములు. భగవంతుడు వారి కృషిలో సహాయమౌతూ వారిని చల్లగా చూచుగాక.

వాషింగ్టన్ సాహిత్యవేదిక: ప్రఖ్యాత "వాషింగ్టన్ సాహిత్యవేదిక" సంఘము వారు స్థానిక శ్రీ వేంకటేశ్వర లోటస్ దేవాలయములో (నవంబరు 2018) నన్ను పదిమందికి ఛందస్సునేర్పే పద్యగురువుగా సన్మానించి ఎనలేని ప్రోత్సాహాన్ని కూర్చారు. సుప్రసిద్ధ కవి, రచయిత, రంగస్థల నటులు, మరియు గాయకులు ఐన డా. అక్కిరాజు సుందర రామకృష్ణ గారితో వేదిక పంచుకొని ధన్యుడినయ్యాను. వాషింగ్టన్ సాహిత్యవేదిక స్థాపకులు డా. వేలూరి రవి గారు ఒక గొప్ప వైద్యులు, తెలుగు భాషాపోషకులు, సాహిత్యపరులను ఆదరించే గొప్ప సంస్కారవంతులు, భారతదేశములో తమ స్వగ్రామమైన చిరువాడ (గన్నవరం విమానాశ్రయము వద్ద, విజయవాడ) గ్రామాన్ని బహువిధాల అభివృద్ధి చేస్తున్న ధర్మాత్ములు. అట్టి మహానుభావునితో నేను సన్మానమందుకొనుట మహాభాగ్యమేకాక ఎనలేని ప్రోత్సాహముగూడా.

తానా (TANA - Telugu Association of North America) ఉత్తర అమెరికా తెలుగు సంఘము: ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన TANA మహాసభలు (జులై 2019) వాషింగ్టన్ డి.సీ., అమెరికాలో అద్భుతంగా జరిగాయి. 16 వేలకు పైగా విచ్చేసిన తెలుగు భాషాభిమానులు, తెలుగు భాషాపోషకులు, మరియు ప్రఖ్యాత కళాకారులతో మెరుపులు మెరిసినవాసంబరాలు. అవధాన చక్రవర్తి డా. మేడసాని మోహన్‌గారు అష్టావధానము చేయగా సంకలనకర్తగా అవధాన శిరోమణి డా. పాలపర్తి శ్యామలానందప్రసాద్ (అచ్చతెలుగు అవధానానికి ప్రసిద్ధి) గారు వ్యవహించారు. అట్టి హేమామేమీలు నడిపిన అవధానములో నేను [3]న్యస్తాక్షరి పృచ్ఛకునిగా వారితోబాటు వేదికను పంచుకొన్నాను. ఈ గొప్ప అవకాశాన్ని నాకు కల్పించిన TANA-2019 నాయకులు శ్రీ దోనపర్తి విహారి (Washington, DC), శ్రీ వేణు నక్షత్రం (Washington, DC) గార్లకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని. ఇలాంటి బృహత్తరమైన మహాసభలో ఒక కవిగా పాల్గొనడము నాలో ఉన్న ధైర్యాన్ని మరియు పట్టుదలను మరింత పెంచాయి.

పై సందర్భాలలోనే గాక పుస్తకావిష్కరణ, విగ్రహావిష్కరణ, వివాహాలు, ఉపనయనాలు, మొదలగు కార్యక్రమాలకై నేను వ్రాసిన పద్యకవిత్వాలు ఎంతగానో ఆదరణపొంది నాకు ప్రోత్సాహాన్ని కలిగించాయి. ఆ పద్యకవిత్వాలను ఈ పుస్తకములో పొందుపరచాను.

ఈ పుస్తకము ఎందుకు వ్రాసాను?

ఒకే ఒక కారణం - గాలికి రెపరెపలాడుతున్న అఖండ పద్యసాహిత్యజ్యోతిని పది కాలాల పాటు కాపాడుకోవాలనే తపన. ఈ పుస్తకము సహాయముతో కనీసము ఒక వందమంది క్రొత్తగా ఛందస్సు నేర్చుకొని చిన్నచిన్న ఛందోబద్ధ పద్యాలు వ్రాసేవాళ్ళు తయారు కావాలని నా ఆకాంక్ష. నేను తెలుగు పండితుడిని కాను. ప్రబంధాలను చదువలేదు. నా చదువుకుగాని వృత్తికిగాని పద్యసాహిత్యముతో ఏమాత్రము సంబంధములేదు. నా బలము నా మాతృభాషయైన తెలుగు పైన మక్కువ, నాపైన నాకు ఆత్మవిశ్వాసము, ఆ భగవంతునిపైన విశ్వాసము, మరియు నేను నేర్చుకొన్నది పదిమందికి నేర్పడములోనే నా విద్య పవిత్రము అవుతుందని అపారనమ్మకం.

ఈ పుస్తకము గురించి

ఈ పుస్తకాన్ని ఒక వయోజన విద్యాబోధన (adult education) మరియు వృత్తికళాశిక్షణ (vocational training) శైలిలో వ్రాసే ప్రయత్నము చేశాను. ఎందులకు? కాలముతోబాటు మనమూ మారి మనదైన తెలుగు పద్యసాహిత్యాన్ని నాలుగు కాలాల పాటు కాపాడుకోవాలని.

ఒకప్పుడు సంస్కృతము మరియు ఛందస్సును ప్రాథమిక పాఠశాల (elementary school) లో తప్పనిసరిగా నేర్పేటివారు. గురుముఖవిద్యగా నేర్చుకున్న విద్యార్థినీవిద్యార్థులు చిన్నతనములోనే చక్కని ఛందోబద్ధపద్యరచన చేసేవారు. అలాంటిది సంస్కృతము తప్పనిసరిగా నేర్చుకోవడము ఏనాడో ఆగిపోయింది. కాలక్రమేణా తెలుగు మాధ్యమాల బళ్లు (Telugu Medium Schools) దాదాపుగా అన్నీ మూతపడ్డాయి, ఇక తెలుగు వ్యాకరణమును, ఛందస్సును అడిగిన నాథుడెవరు? అయినా తెలుగు పద్యాలంటే అభిమానము, ఆత్మీయత, విని ఆనందించడము, ప్రవచనాలలో మరియు భాగవత సప్తాహాలల్లో పోతనామాత్యుని భాగవతపద్యాలను చదివి శ్రోతలకు వినిపించడము, అష్టావధాన ప్రక్రియను పోషించడము, ఇంకా కొనసాగడము మన అదృష్టముగా భావించాలి. నేను నడిపించే "మంథనీ పీపుల్ పద్యసాధన" బృందములో పద్యరచన నేర్చుకొనే వారందరూ పెద్దవారే (adults). దాదాపుగా అందరూ ఎంత త్వరగా ఛందోబద్ధపద్యాలను వ్రాయడము నేర్చుకొందామా, కాస్తా తప్పులున్నా మరేమీ పరవాలేదు అని అనుకొనేవారే. దానిలో వారి తప్పు ఏమాత్రము లేదు. వ్యాకరణము క్షుణ్ణముగా నేర్చుకొన్న తరువాతనే ఛందస్సు నేర్చుకోవడము మొదలుపెట్టాలంటే దాదాపుగా అందరూ వ్యాకరణపాఠాల మధ్యలోనే మానేస్తారు – లఘువులు, గురువులు అంటే ఏమిటి అని తెలుసుకోకముందే! ఇక గణాలు, పద్యాలక్షణాలు నేర్చుకొనేది ఎప్పుడు? అందుకే నేను పద్య రచన నేర్చుకొంటూ వ్యాకరణము నేర్చుకొనండి (learn as you go) అనే ధోరణిలో నేర్పుతున్నాను; మీ మాతృభాష తెలుగు అయితే మీకు 80% వ్యాకరణము వచ్చినట్టే అని నా భావన. తెలుగు వ్యాకరణము పైన ఎన్నో పుస్తకాలున్నాయి. వాటినుండి వ్యాకరణము తప్పక నేర్చుకొనండి. మీరు వ్రాసిన పద్యాలను తెలుగు పండితులకు చూపించి వాటిని సరిదిద్దమనండి. తెలుగు భాష పైన మంచి పట్టు సంపాదించుకొనండి. తప్పులు చేయడానికి భయపడకండి. ఈ రోజు ప్రపంచ స్థాయి పరుగుల పోటీలో గెలిచినవాడు ఒకప్పుడు తప్పటడుగు వేసిన పాపడే గదా!

పద్యసాహిత్యాన్ని కాపాడుకోవడమే నేను ఈ పుస్తకము వ్రాయడములో ప్రధాన ఉద్దేశము కనుక, కొద్దోగొప్పో తెలుగు వ్యాకరణము వచ్చిన వారిని దృష్టిలో పెట్టుకొని, చిన్నచిన్న పదాలను వాడాను, నిత్యసంధులు (compulsory) కాని పదాలను చాలావరకు

---

[3]అవధానములో న్యస్తాక్షరి పృచ్ఛకుడిగా నేను పద్యరూపములో అడిగిన ప్రశ్న ("కవివర ఇట్టిపద్యమును...") ఈ పుస్తకములోని చంపకమాల ప్రకరణములో చూడవచ్చు.

సంధిచేయలేదు, పద్యము మధ్యన అచ్చులు వాడాను. సంస్కృతతెలుగు భాషాకోవిదులు నా ప్రయత్నాన్ని అర్థము చేసుకోవాలని, నేనొకవేళ వారి మనస్సును చివుక్కుమనిపిస్తే క్షమించగలరని నా సాదర విన్నపం.

ఇది ఒక ఛందస్సునియమాలకు సంబంధించిన పుస్తకము కనుక ఎంతో జాగ్రత్తగా వివిధ కోణాలనుండి పరిశీలించి దోషాలను సరిచేసుకోవడము జరిగింది. ఇంకా ఏమైనా దోషాలు మిగిలి ఉంటే చందువరులు పెద్దమనసుతో kollarapu.bodhini@gmail.com కు ఆ దోషముల గురించి eMail చేయగలరని మనవి; ముందు వచ్చే ముద్రణలో సరిచేసుకోగలము.

బుధజన విధేయుడు, తెలుగుభాషాభిమాని, పద్యగురువు

కొల్లారపు ప్రకాశరావు శర్మ
జన్మస్థలం: మంథని, జిల్లా పెద్దపల్లి, తెలంగాణా, ఇండియా.
నివాసం: వాషింగ్టన్, డి.సి., అమెరికా.



కృతజ్ఞతలు

అవధాన కేసరి డా. నరాల రామారెడ్డి గారికి... ఈ పుస్తకములోని అన్ని పద్యములు నా స్వీయరచనలే. వాటిని ఎంతో శ్రద్ధ మరియు క్షమాగుణములతో పరిశీలించి వ్యాకరణఛందోభావదోషములను నాకు వివరించి సవరించిపెట్టినారు. ఈ పుస్తకము తయారవుతున్న సమయానికి వారు అమెరికాలో, అదీ నేనుండే వాషింగ్టన్ డి.సి. నగరములోనే ఉండడము నాకొక వరమైంది.

అవధాన రత్న శ్రీ ముద్దు రాజయ్య గారికి... చిన్నప్పటి ఉన్నతపాఠశాల నుండి ఇప్పటి వరకు నాలోని పద్యసాహిత్యాసక్తికి జీవము పోస్తూ, ప్రోత్సాహాన్ని నిరంతరము ఇస్తూ, నా పద్యాలకు సానపెడుతూ ఉన్న మా అన్నయ్యకు నా పాదాభివందనాలు.

శతావధాని డా. రాంభట్ల పార్వతీశ్వరశర్మ... ఎన్నో పుస్తకాలు వ్యాకరము మరియు ఛందస్సు పైన ఉన్నా ఈ పుస్తకము ప్రత్యేకమైనదని నాకు చెప్పి, సవరణలందించి, ఎనలేని ప్రోత్సాహాన్నిచ్చారు.

అవధాని డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గారికి... అమెరికాలోని మా "వాషింగ్టన్ తెలుగు సాహిత్య వేదిక" సంఘానికి పద్యసాహిత్యపరంగా ఒక గురువుగా మాకు ఎంతో ఆసరాగా ఉంటున్నారు. జులై 2019 లో జరిగిన TANA మహాసభల అష్టావధానములో వీరితోబాటు నేను వేదిక పంచుకోవడము ఒక అదృష్టము. ఈ పుస్తకమునకు సవరణలందించి ఎనలేని ప్రోత్సాహాన్ని ఇచ్చారు.

భారత రాష్ట్రపతి బహూకరించిన జాతీయ ఉత్తమోపాధ్యాయ పురస్కార గ్రహీత శ్రీ రంగి సత్యనారాయణ గారికి... నన్ను పద్యరచనను నేర్పుమని అడిగిన ప్రప్రథమ శిష్యరత్నము. నేను ఎందరికో పద్యరచనను నేర్పి పద్యసాహిత్యముపై ఆసక్తి ఉన్న వారిని ఉత్తేజపరుస్తూ ఉండడానికి మూలకారణము వీరే.

శతకకర్త ("ఆత్మనివాసీ" శతకము) శ్రీమతి పర్వతనేని శ్రీసత్య (Chicago, Illinois-USA) గారికి... అపారమైన ఓపికతో ఈ పుస్తకములోని ప్రతి పేజీని జల్లెడ పట్టి, ఎన్నెన్నో అచ్చుతప్పులను సూచించి సహాయము చేసారు.

శతకకర్త ("వేడుకొందుమయ్య వేంకటేశ" శతకము) శ్రీ అయినాపురపు శ్రీనివాసరావు (St. Louis, Missouri - USA) గారికి ... ఈ పుస్తకమంతా పరిశీలించి అచ్చుతప్పులేకాక ఇతర సవరణలను నాకు చూపించి సరిచేసుకోవడములో ఎంతో సహాయము చేసారు.

శ్రీమతి వోదెల (లోకే) లింగమ్మ గారికి... ఈ పుస్తకములో నేను వ్రాసిన ప్రతి పద్యమును చదివి అస్పష్టభావముతోనున్న పద్యభాగాలను సూచించి భావప్రకటన సవరణకు తోడ్పడ్డారు. "80 సంవత్సరాలున్న నాకు, ఉన్నత పాఠశాలనుండి కూడా ఉత్తీర్ణురాలు కాని నాకు, భావము స్పష్టముగా అనిపిస్తే ఈ పద్యాలు అందరికీ అర్థమౌతాయి" అంటూ సహాయము చేసిన మా అత్తగారికి పాదాభివందనములతో కృతజ్ఞతలు.

శిష్య గణానికి... నేను చెప్పిన ఛందస్సు పాఠాలను ఎంతో శ్రద్ధతో నేర్చుకొని, నేను చేసిన సవరణలను అమలుపరుస్తూ, ప్రశ్నలను అడుగుచూ నన్ను ఎంతో ఉత్సాహపరుస్తూ, నా పద్యరచనా నైపుణ్యాన్ని పెంపొందించుకొనేందుకు దోహదమైన శిష్యగణానికి నా కృతజ్ఞతాపూర్వక అభినందనలు.

శ్రీమతి అర్చన కొల్లారం బే (Mrs. Archana Kollaram Bae)... ఈ పుస్తకములోని పద్యాలకు తన మాతృభాష ఐన ఆంగ్లము (English) లో తాత్పర్యము వ్రాసిన మా పెద్ద కూతురు చి. ల. సౌ. అర్చన కొల్లారం బే కు నా కృతజ్ఞతా పూర్వక ఆశీస్సులు.

శ్రీమతి అవంతి కొల్లారం యామమోటో (Mrs. Avanti Kollaram Yamamoto)... ఈ పుస్తకములోని పద్యాలకు తన మాతృభాష ఐన ఆంగ్లము (English) లో తాత్పర్యము వ్రాసిన మా చిన్న కూతురు చి. ల. సౌ. అవంతి కొల్లారం యామమాటో కు నా కృతజ్ఞతా పూర్వక ఆశీస్సులు.

నా ధర్మపత్ని శ్రీమతి కొల్లరపు జలజారాణికి... ప్రత్యేక కృతజ్ఞతలు

తే. గీ. రెండు సంవత్సరములు నే రేయిపగలు
పుస్తక రచన ధ్యాసలో మునిగి దేల
సకలసంసార బాధ్యతల్ సంతరించి
చెలగి కృతిన నన్ కృతకృత్యు జేసినట్టి
ధర్మపత్ని జలజ బహు ధన్యురాలు

- రచయిత కొల్లారపు ప్రకాశరావు శర్మ

అక్షరాభివందన



అవధాన కేసరి డా. నరాల రామారెడ్డి
వర్జీనియా, అమెరికా.
జనవరి 1, 2020.

నేను 2019 సెప్టెంబర్ నెలలో అమెరికాకు వచ్చి వర్జీనియాలో మాపిల్లలతో కాలక్షేపము చేస్తున్న సందర్భంగా డా. వేలూరి రవికుమార్ గారు సాహిత్యసభ ఏర్పాటు చేయాలని సంకల్పించారు. డా. దివాకర్ల రాజేశ్వరిగారి పుత్రికామందిరములో రసజ్ఞుల సమక్షములో మహాకవి, సరస్వతీపుత్రు పుట్టపర్తి నారాయణాచార్యుల సాహితీవైభవాన్ని గూర్చి ప్రసంగించాను. ఈ సభకు శ్రోతగా విచ్చేసిన పద్యగురువు శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మగారు పరిచయం అయ్యారు.

శ్రీ ప్రకాశరావు గారు సాహితీరసాస్వాదకులు, పద్యప్రక్రియా ప్రేమికులు. వారు పద్యరచనాసక్తి ఉన్న వర్తమానకవులకు మార్గదర్శినిగా ఉన్న "పద్యరచనామృతబోధిని" పుస్తకాన్ని నాకందించి నా అభిప్రాయాన్ని వ్రాయాలని అభ్యర్థించారు. శ్రీ ప్రకాశరావు గారు పద్యాలను చక్కగా వ్రాయగలిగిన ప్రతిభావంతులు. పద్యరచన చేయాలనే ఉత్సాహం ఉన్న వర్తమానకవులకు సులభగ్రాహ్యపద్ధతిలో 10 పాఠాలు – పది వారాలు అనే ప్రణాళికతో, 10 శీర్షికలతో గురులఘువులు, యతిప్రాసలు, గణాలు అనే అంశాలను స్పష్టంగా వివరించారు.

120 పద్యాల గణవిభజనతో భావనా బంధురమైన, కల్పనాసుందరమైన స్వకపోల కల్పితమైన పద్యాలను చక్కగా ఉదాహరించారు. అంతేకాదు, ఆ పద్యాలకు ఆంధ్ర, ఆంగ్లభాషలలో తాత్పర్యాలను రామణీయంగా రచించారు.

స్వల్పకాలమె సుమ్ము మద్యమ్ముమత్తు
తలచుకొన్నపుడెల్ల పద్యమ్ముమత్తు

పద్యకళను పదికాలాలపాటు పరిరక్షించాలన్న ఉన్నతాశయంతో పలువురి ప్రశంసలందుకొన్న మిత్రులు కొల్లారపువారి బంగారపు సంకల్పాన్ని హార్దికంగా అభినందిస్తున్నాను. పద్యరచనామృతబోధినిలో ప్రకాశరావు గారి పద్యాలను పరిశీలించి సవరించినందుకు కృతజ్ఞతలు తెల్పిన వారి సంస్కారానికి ధన్యవాదాలు.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

మ. తెలుగుంబద్యము పూర్వవైభవమునన్ దీపింప కాంక్షించుచున్
పలుకుందేనలు జాలువార రచనా ప్రావీణ్యమున్ నేర్పుచున్
వెలుగున్ దివ్వెలవోలె మార్చితివి నీ విద్యార్థులన్ దీర్చుచున్
జలజాధీశుని వోలెవెల్గితివహో స్వచ్ఛ "ప్రకాశ" స్థితిన్

హార్దికాభినందనలతో

- నరాల రామారెడ్డి



శుభాకాంక్షలు



అవధాన రత్న ముద్దు రాజయ్య
హైదరాబాద్.

సాధారణంగా విదేశాల్లో స్థిరపడ్డవారు అక్కడి వ్యవహార భాషకే ప్రాధాన్యమిస్తూ, గృహ వ్యవహారాలకే మాతృభాషను పరిమితం చేస్తారు. కాని విదేశాల్లో నివసిస్తూ మాతృభాషపై తరగని అభిమానంతో ఆ భాషాసేవ చేయడానికి బద్ధకంకణులైన వారు చాలా అరుదు. అట్టివారిలో కొల్లారపు ప్రకాశరావు ఒకరు. ఆయన నా సోదర రత్నము. ఉన్నత పాఠశాలలో చదువుచున్నప్పుడు తోకపద్యాల పోటీలో పాల్గొంటూ పద్యాలను కంఠస్థం చేయడంలో చాలా ఆసక్తిచూపేవాడు. కళాశాలలో సాంకేతిక విద్యనభ్యసించి, 1976 లో అమెరికా వెళ్లినప్పటికి ఆయనకు పద్యం పట్ల అభిమానం తగ్గలేదు. తరచుగా పద్యాలను వ్రాస్తున్నాడు. అది చాలా అభినందనీయం. తన పరిజ్ఞానాన్ని తనకే పరిమితం చేయకుండా 2017 లో "మంథనీ పీపుల్ పద్యసాధన గ్రూపు" ను స్థాపించి (Whatsapp) పద్యరచనాసక్తి గల వారికి ప్రాథమిక స్థాయినుండి పద్యరచనచేయడానికి రోజుకో పాఠం ఉదాహరణలతో online లో బోధించుటయే కాక వారు వ్రాసిన పద్యాలను పరిశీలించి, దోషాలను ఎత్తిచూపి, వారి పురోభివృద్ధికి అడుగడుగున అండగానుండుట బహుధా శ్లాఘనీయము.

ఇట్టి పాఠాలను Online లో నేర్చుకొనేవాళ్లకే కాక ఆసక్తిపరులందరికి ఉపయుక్తంగా ఉండే విధంగా "పద్యరచనామృతబోధిని" రచింపబడింది. పద్యమునుగూర్చి శూన్యజ్ఞానమున్న వారు గూడా గ్రహించే విధంగా గురువులు, లఘువులు, గణాలు, సాధారణ పద్యలక్షణాలు, గణవిభజన పద్ధతులు ఎన్నో ఉదాహరణలతో ఇవ్వబడ్డాయి. ఆసక్తులైనవారు ఈ గ్రంథాన్ని అధ్యయనం చేసి దోషరహిత పద్యనిర్మాణం చేయగలరని నా విశ్వాసం. పద్యరచనాసక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇట్టి గ్రంథాన్ని రచించిన మా తమ్ముణ్ణి బహుధా ప్రశంసిస్తున్నాను. ప్రతి బోధనాంశం వద్ద ఉదాహరణములుగా తన పద్యాలు చేర్చుట అభినందనీయం. శ్రద్ధాళువులందరు ఈ గ్రంథాన్ని సముచితంగా ఉపయోగించుకొని పద్యరచనలో ప్రావీణ్యాన్ని సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

శ్రీమహాలక్ష్మి దివ్యకరుణామృత పాత్రుడయి మున్ముందు ఇట్టి గ్రంథాలనెన్నో రచించి తెలుగు భాషా సరస్వతికి సేవచేయగలరని అభిలాషిస్తున్నాను.

కం. లలిత పదబంధ సుమముల
విలసిలు కృతిమాలలెన్నో పేరిచి విద్యా
లలనకు తొడవుల గూరిచి
చెలగుము సోదర ప్రకాశ శ్రీసతి కరుణన్

ఇట్లు

ముద్దు రాజయ్య, అవధాని
విశ్రాంత ఆంగ్లోపన్యాసకుడు,
హైదరాబాదు – 500090
Cell: 7330963281



వాణీపదసేవనం : పద్యరచనామృతబోధిని



అవధానసుధాకర, అవధానభారతి, అవధానభీమ,
అవధానకిశోర, అసమానధారణాధురీణ, నవయువావధాని, క్షేమేంద్రసారస్వతసరస్వతీ
'శతావధాని' డా. రాంభట్ల పార్వతీశ్వరశర్మ,
సహాయాచార్య, తెలుగుశాఖ, రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం,
ఆంధ్రప్రదేశ్, భారతదేశం. +91 9247859580, విద్యుల్లేఖ: rpsarma9247@gmail.com

తొలినాళ్ళలో అక్షరాలు చుట్టి, పదాలు పట్టి, ఇన్ని నీతిపద్యాలు వల్లెవేసినప్పటి జ్ఞాపకాలు ఈ 'పద్యరచనామృతబోధిని'ని చూసిన వెంటనే నా మనఃఫలకాన్ని హత్తుకున్నాయి. పద్యగురువుగా పేరుపొంది, ఎందరో పద్యరచనాసక్తులైన శిష్యుల్ని సరైన దారిలో నడిపిస్తున్న శ్రీ కొల్లారపు ప్రకాశరావుశర్మగారు అమెరికాలోకూడా తెలుగు పద్యానికి పట్టంకట్టి, అందలమెక్కించి ఊరేగిస్తున్న ఉత్తములు. పొట్టికవితాప్రపంచం వేళ్ళూనుకుని, విజృంభిస్తున్నవేళ..... పద్యాన్ని పాతిపెట్టాలని ఢంకా భజాయిస్తున్న తరుణంలో... ఈ పద్యకవితాభ్యాసం, పద్యరచనావిన్యాసం ఆవిష్కృతంకావడం తెలుగువారి అదృష్టం. తెలుగంటేనే పద్యం. అయితే నానాటికీ పెరుగుతున్న యాంత్రికజీవనవిధానంలో నారికేళపాకంలాంటి కవితారచన చేయడం, అర్థంచేసుకోవడమూ కష్టమౌతున్నరోజులు కాబట్టి శ్రీ ప్రకాశరావుశర్మగారు సులభశైలిలో పద్యకవిత్వాభ్యాసానికి కొన్ని మెళకువలను ఈ గ్రంథంలో అందించారు. సాంకేతికరంగంలో 'అందెవేసిన చేయి' శ్రీ ప్రకాశరావు గారు. అంతేకాదు పద్యరచనాఖని, లాక్షణికనైపుణ్యధనికూడాను. అందుకే తెలుగుపద్యంలో మాధుర్యాన్ని, అమృతత్త్వాన్నీ ఆస్వాదించి, అందరికీ అందించాలనే తలంపుతో ఒక నవీన పద్యరచనాధ్యాపనోద్యమానికి శ్రీకారం చుట్టారు. సంవత్సరాల తరబడి వాషింగ్టన్, డీ.సీ. లో నివాసముంటున్న ఒక వ్యక్తికి ఇది సాధ్యంకావడం ఈశ్వర సంకల్పం. సంపూర్ణమైన వాణీ - అనుగ్రహం.

లక్షణగ్రంథాల్లో చెప్పిన జ్ఞానాన్నందించి, సులభంగా అభ్యాసం చేయించి, పద్యసాధకులను ఉద్ధరించడమే ఈ రచన ప్రధానోద్దేశం. పదిభాగాలుగా విభాగీకరించిన ఈ రచనలో పద్యానికి ప్రాణప్రదమైన ఛందస్సూత్రాలపై మునుముందుగా శ్రీ శర్మగారు దృష్టి సారించారు. అలవోకగా పద్యంరాయడం అలవడాలంటే...? పునాదులుగా చెప్పుకోదగిన గురు,లఘువుల గురించి తెలిపే గణవిజ్ఞానం ఎంతో అవసరం. అక్షరగణాలను, నిసర్గగణాలను పరిచయం చేసి, వాటి గురించి లోతైన అవగాహనను అభ్యాసకుడికి కలిగించే ప్రయత్నం ఇందులో బాగా కనిపిస్తోంది.

తెలుగు పద్యానికే సొంతమైనవి యతిప్రాసలు. ఇవి ఛందోవిన్యాసానికి ఎంతో కీలకమైనవి. లక్షణగ్రంథాల్లో చెప్పిన విధంగా వీటిని వృత్త, జాతి, ఉపజాతి పద్యాలకు వేరు, వేరుగా గుర్తించి, ధారణ చేసి, స్వంతప్రయోగాల్లో కూడా సంతరించాలి. యతుల అభ్యాసం విభాగంలో శ్రీ శర్మగారు - అచ్చుల మధ్య, హల్లుల మధ్య పరస్పర యతి మైత్రిని గురించి సమగ్రంగా చర్చించారు. అలాగే ప్రాస నియమాలను పరిచయం చేసి, ఉదాహరణలతో వివరించారు. వీటిలోని అభ్యాసభాగం ఈ రచనకే తలమానికమైంది.

పద్యాలలో చిన్నపద్యంగా కనిపించే 'ఆటవెలది'ని అలవాటుచేయడానికి గణాల లక్షణాలను చెప్పి ఊరుకుంటే సరిపోదని గ్రహించిన శర్మగారు - ఆటవెలదిలోని ప్రాసయతి ప్రాశస్త్యాన్ని గుర్తించి, ప్రత్యేకంగా "ప్రాసయతి : పొసగే పదాలు" అంటూ తర్ఫీదునివ్వడం వెనుక ఆంతర్యం అమోఘమైంది. ఆటవెలదికి అంతటి అందాన్ని అందించేదే ప్రాసయతి మరి. ఇలా ఆటవెలది, తేటగీతి, కందం మొదలైన ఛందోభేదాలను తెలిపే పద్యాలకు ఉదాహరణలుగా ప్రసిద్ధమైనపద్యాలు, స్వీయ రచనల్ని కూడా శ్రీ ప్రకాశరావుశర్మగారు ఈ గ్రంథంలో పేర్కొన్నారు. దైవప్రార్థనలు, గురువందనాలు, వర్ణనతోపాటు ఆయా ఛందోరీతుల్లో సమస్యాపూరణలు, దత్తపదులు కూడా ఉపపత్తులుగా ఈ పుస్తకంలో చేరడం మావంటి అవధానులకు ఆనందదాయకమైంది.

ఈ విధంగానే సీసం, కందపద్యాలను సర్వలక్ష్యలక్షణసమన్వయంచేసి వీరు చూపించిన విధానం ప్రశంసనీయం. 'కందం రాసే వాడే కవి' అన్నారు. పద్యనిర్మాణకౌశలం కందానికి ఆ పేరుతెచ్చిపెట్టింది. చిన్నపద్యంగా కనిపించే కందపద్యరచనలో ఎన్నో నియమాలున్నాయి. వాటిని జాగ్రత్తగా అవగాహన చేసుకుని అందులో పట్టుసాధించాలి. చతుర్మాత్రాగణాలను పరిచయంచేసి, అభ్యాసం చేయించే విధంగా శ్రీ శర్మగారి వివరణ ఈ భాగంలో మనకు కనిపిస్తుంది. 'కందపద్యవిశ్లేషణ' అన్న పేరుతో వీరు చూపించిన ఉదాహరణలు పద్యసాధకులకు ఎంతో ఉపయుక్తమైనవి. తెలుగుసాహిత్యంలో బహుళప్రాచుర్యం పొందిన వృత్తాలు సర్వసామాన్యాలైన ఉత్పల, చంపకాదులు. ఈ నాలిగింటి తత్త్వాన్ని బాగా వడపోసి, ఆ సారాన్ని 'కొల్లారపు' వారు ఆయా వృత్తాలక్షణాలుగా తెలిపి, వాటిని విశ్లేషించి, వాటిలోని గణాలకు సరిపడే కొన్నిపదాలను, యతి పొసిగే పదాను, ప్రాసకలిసేపదాలను పరిచయంచేసి, అభ్యాసంచేయించిన విధానం ఎంతో ఔచితీమంతం, సలక్షణం.

పద్యరచనకు వీరు చూపిన మార్గదర్శకాలు ప్రాచీనులైన లాక్షణికులు, కవులు, పండితులు అందరూ సూచనప్రాయంగా చెప్పి చూపించనవే. అయితే వాటిని సాధారణ భాషాభిమానికి అర్థమయ్యే విధంగా, రచనాసక్తిని రగులుకొల్పే ఒక క్రమపద్ధతిలో సోదాహరణంగా వ్యక్తీకరించడంలో 'కొల్లారపు'వారు నూరుశాతం సఫలీకృతుయ్యారు. సగటు పద్యకవికి కావాల్సిన 'ధైర్యం, ధార, ధోరణి, ధారణలు' ఈ గ్రంథం ఆశాంతం అభ్యాసంచేసే వారికి తప్పకుండా కలుగుతాయనే పూర్తినమ్మకాన్ని "పద్యగురువు" శ్రీ ప్రకాశరావుశర్మగారు కలిగించారు. ఈ రచన రూపేణ మాత్రమేకాకుండా సాంకేతికంగా కూడా ఆధునిక అంతర్జాలాది సౌకర్యాలను ఉపయోగిస్తూ నిత్యం "వాట్సాప్"లాంటి సమూహాల్లో వీరు ఈ సాధనావకాశాన్ని కల్పిస్తూ, ఔత్సాహికుల్ని ఆదరించడం అద్వితీయమైంది. అవధాని డా. నరాల రామారెడ్డి గారు, అవధాని డా. శ్యామలానంద ప్రసాద్‌గారు, అవధాని శ్రీ ముద్దురాజయ్య వంటివారి సారధ్యంలో వీరు ఇంకా ఇతోధిక రచనలు పద్యకవులకు, సాధకులకు, ప్రియులకు అందించగలరని ఆకాంక్షిస్తూ...

కం॥ పద్యప్రియ! సద్యక్రియ
నుద్యోతనమౌ శుభాంధ్రనుద్బోధింపన్
విద్యార్థుల సేద్యం బన
వద్యంబె ప్రకాశరాయ! వందితచరితా!!

శ్రీవికారినామ సం॥ మహాశివరాత్రి,
21.02.2020.



స్వాభిప్రాయం



"మధురవచోనిధి", "స్వర్ణకంకణ గ్రహీత" బ్ర. శ్రీ. రంగి సత్యనారాయణ
మాన్యశ్రీ భారత రాష్ట్రపతి ద్వారా "జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత"
M.A. Sanskrit (Osmania), M.A. Hindi (Osmania), M.Phil. (SV University),
B.Ed. (Kendriya Vidyapeeth, Tirupathi).
Sanskrit Teacher (Retd.), Kendreeya Vidyaalaya, Hyderabad, India.

గురుదేవులు, జ్ఞాన వృద్ధులు, శిష్యహృద్వరివేష్టితులు, తెలుగుభాషామతల్లికి, మంథెన్న మహాలక్ష్మికి భక్తులైన బ్రహ్మశ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గారి పద్యరచనామృత బోధిని చూచాను. పుస్తకం చాలా బాగుందనుటకు కారణాలనేకం. పేరువిన్నంతనే లోపలి విషయాలు అవగతమౌతాయి. పద్యజిజ్ఞాసువులకు గ్రోలినంత సుధారసం అందించే సమగ్ర బోధిని ఈ గ్రంధరాజం. మంథనీకి చెందిన వీరు స్వీయమనోమంథనచేసి పూర్ణానుభవాన్ని జోడించి ఈ గ్రంధాన్ని కూర్చారు. వృత్తికి ఇంజినీరు అయిననూ ప్రవృత్తి పద్యరచన కావటం ఆశ్చర్యం.

> శ్లోకం
> కొల్లారపు ప్రకాశాఖ్యం
> శిష్యహృత్పద్మ వాసినం
> నౌమి యేన కృతాపద్య
> రచనామృత బోధినీ

40 సంవత్సరాలకు పైగా అమెరికాలో స్థిరనివాసం ఏర్పరుచుకొన్న వీరు చిన్ననాట సద్గురువులనుండి అభ్యసించిన పద్యవిద్యను, ఛందోజ్ఞానాన్ని స్వయంగా వృద్ధిపరుచుకొంటూ పెద్దల సలహాలతో స్వాధ్యాయంచేసి పద్యకవిగా రాణించుట వీరి కృషి, పట్టుదల, తెలుగుభాషపై మక్కువకు తార్కాణం. అందరూ అధ్యయనం చేస్తారు. కొందరు ఎందరినో చదివిస్తారు. కాని, బ్ర. శ్రీ. ప్రకాశరావు శర్మగారు ఉత్తమగురులక్షణాలైన అధీతి – బోధ-ఆచరణ – ప్రచారములను త్రికరణ శుద్ధిగా పాటిస్తున్నారు. శాస్త్రవచనానుసారం మొదట అధ్యయనం చేయాలి, చదివిన దానిని ఇతరులకు బోధించాలి, విషయాలను స్వయంగా ఆచరించాలి. పిదప ఆ విద్యకు ప్రచారం కల్పించాలి. అప్పుడేచదివిన చదువుకు సార్థకత. శ్రీ శర్మ గారు తాను నేర్చిన పద్యవిద్యను, ఎందరో శిష్యులకు నేర్పించి, కవులుగా తీర్చిదిద్దుతున్నారు. తెలుగు భాషలో అదీ అమెరికాలో నిరంతరం ఉద్యోగ బాధ్యతలు బాధ్యతతో నిర్వహిస్తూ ఉచితంగా జ్ఞానదానం చేస్తూ, శిష్యుల దోషాలను సవరిస్తూ పద్యకవులను నిర్మిస్తూ, సంప్రదాయ కవిత్వాన్ని క్రొత్తరీతిలో నేర్పిస్తున్నారు. అది వారికి ఛందోబద్ధకవిత్వముపైనున్న మక్కువనే కాక ఇంకేమీ కాదు. ఆయన శిష్యులంతా cell phone, internet ద్వారా నేరుస్తున్న వారే. తమ అమూల్యసమయాన్ని ఈ పద్యయజ్ఞానికి కొంత ధారపోస్తూ, స్వయముగా పద్యాలల్లుతూ, శిష్యులకు నిర్దోషమైన విద్యనందిస్తూ, తన అనుభవ సారాన్ని రంగరించి నిర్మించినదే ఈ పద్యరచనామృతబోధిని.

వీరు నిస్వార్థసేవకు చిరునామా అనుట అతిశయోక్తి కాదు. వీరు త్రికరణశుద్ధిగా తెలుగు భాషకు సముచిత సత్కారము చేస్తూ భావితరాలకు తెలుగుపై ప్రేమనుపెంచుతున్నారనుట నిర్వివాదాంశమని నా అభిప్రాయం. ఈ బృహద్గ్రంధం స్వయముగా కూడా చదువుకొని కవిత్వాభ్యాసం చేయుటకు బహూపయుక్తమైనది. ఎందుకంటే తెలుగు చదవటం వ్రాయడం వచ్చిన ఎవరైనా ఈ బోధిని చదివి అభ్యాసము చేస్తే కవులగుట తథ్యమని నా అభిప్రాయం.

గణవిభజన, గురులఘువులతో ప్రారంభించి వరుసగా యతి, ప్రాసయతి నియమాలను సోదాహరణముగా చూపిస్తూ తనపద్యాలతోనే, అవసరమైన చోట ఇతర ప్రఖ్యాత పూర్వకవుల పద్యాలను కూడా ఉట్టంకిస్తూ, సరసమైన, సరళమైన తెలుగులో శ్రీ శర్మ గారు వివరించారు.

నేర్చినది మరువకుండా చిన్నచిన్న చిట్కాలు కూడా చూపారు. క్రొత్తవారు చేసే సామాన్య దోషాలు సహితం వివరిస్తూ వాటిని అధిగమించే మార్గదర్శనం కూడా చాలా బాగా చేశారు. తెలుగు వ్యాకరణ-ఛందస్సులపై సాధారణంగా ఉండే భీతిని చాలా తేలికగా ప్రారద్రోలే వీరి ప్రయత్నం సఫలమయ్యింది. తేటగీతి, ఆటవెలది, సీసము, కందము, ఇంకా వృత్తపద్యాలైన ఉత్పలమాల, చంపక మాల, మరియు శార్దూల, మత్తేభ విక్రీడితములు చాలా సులభ గ్రాహ్యముగా వివరిస్తూ ఒక అభ్యాస పుస్తకము (workbook cum text book) లాగా రూపొందించారు.

ఇందులో 300 పైచిలుకు అభ్యాసాలున్నందున సాధకులు సరియైన నిర్దుష్టమైన, ఛందోజ్ఞానాన్ని స్వయంగా పొందగలరనుట 100% నిజం.

128 పద్యరాజాలకు గణవిభజన స్వయంగా చేసి, తెలుగు, ఆంగ్లభాషలలో భావాన్ని చేర్చారు.

కం.
సవరించుచు దోషతతుల
వివరించుచు నొప్పులదరి విషయజ్ఞతతో
కవులుగ శిష్యుల మార్చెడి
కవికొల్లారపు బుధనుత కవిసేకొలుతున్

వీరి కృషిని విన్న మ. రా. శ్రీ. పద్మవిభూషణ రామోజీ రావు గారు వీరిని పిలిపించుకొని వీరు చేసే తెలుగుభాషాసేవను చూసి వీరిని అభినందించారు. శ్రీ శర్మ గారు వీరి శిష్యులు చేసిన పద్యరచనా పటాన్ని వారికి బహూకరించడం లోపలి చిత్రాల వల్ల తెలుస్తుంది. అమెరికాలో జరిగిన విఖ్యాత కవుల అష్టావధాన సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలలో ఆహ్వానించి సన్మానించిన చిత్రాలు కూడా పరితల మనోధైర్యాన్ని పెంచేవిగా ఉన్నాయి. ఢిల్లీ తెలుగు అకాడెమీ, అమెరికాలోని తా.నా. (TANA Telugu Association of North America) వంటి విఖ్యాత సంస్థలచే సత్కరించబడినవారు ధన్యులేకదా!

తెలుగు భాష మరియు పద్యసాహిత్య పరిరక్షణ ఇలాంటి పుస్తకాలతోనే సాధ్యమని నా అభిప్రాయం. రానున్న కాలంలో ఈ "పద్యరచనామృతబోధిని" తో వందలు, వేలు లక్షలేమీ? క్రోట్లమంది పద్యకవులుగా మారాలని నా ఆకాంక్ష, స్వాభిప్రాయం.

హైదరాబాదు
21 జనవరి 2020

మీ రంగి సత్యనారాయణ
మాన్యశ్రీ భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీత.
స్వస్థలం: మంథని, పెద్దపల్లి జిల్లా, TS. నివాసం: హైదరాబాదు.



అభినందనాశీస్సులు



నాకు 80 సంవత్సరాల వయసు. 7 వ తరగతి వరకేచదువుకున్నాను. కాని పురాణశ్రవణప్రవచనాదులు మాత్రము ఎన్నో విన్నాను. గొప్పగొప్ప వాళ్ళు వ్రాసిన పుస్తకాలు కొన్ని చదివాను. ఆ విధంగా నేను సంపాదించుకొన్న పరిమితమైన జ్ఞానమును గుర్తించి మా అల్లుడు గారు చి. ప్రకాష్ ఈ పుస్తకప్రతిని ప్రప్రథమంగా నాకే ఇచ్చి "ఈ పుస్తకము తెలుగు భాషపై పాండిత్యము లేని వారి కొరకై వ్రాసాను; నా పద్యాలలో భావ ప్రకటన మీకు స్పష్టంగా ఉంటే చదువరులకు తప్పకుండా స్పష్టంగా ఉంటుంది; పద్యాలు చదివి భావ అస్పష్టత కలిగించే పదాలను సూచించండి" అన్నారు. నాకు ఆ అదృష్టం దొరికినందులకు చాలా సంతోషపడుతున్నాను.

ఈ పద్యపుస్తక రచయిత ప్రకాశరావు శర్మ. ఈయన కీ.శే. కొల్లారపు నర్సయ్య మరియు కీ.శే. రాధమ్మ గార్ల పుత్రుడు. పెద్దపల్లి జిల్లా, మంథని అగ్రహారములో పుట్టినవాడు. శాస్త్రీయబ్రాహ్మణవంశగౌతమసగోత్రీయుడు. ఈయన వ్రాసిన పద్యమాలికలలో పద్యాలు వ్రాయడానికి సులభపద్ధతిలో నేర్చుకోవడానికి చక్కగా వివరించారు. విదేశాలకు వెళ్ళి 40 సవత్సరాలు దాటినా, ఈయనకు మాతృభాషపై అభిమానము ఎక్కువ. ఆ అభిమానముతోనే చందోబద్ధ పద్యములనల్లి జన్మభూమియైన భరతమాతను మరియు ఆయన ఇష్టదైవమైన మంథనీ మహాలక్ష్మి అమ్మవారిని అలంకరించారు.

ఈ రోజు భారతదేశంలో ఉన్నవారే మాతృభాష తెలుగు పైన చిన్న చూపు చూస్తున్నారు. కాని, 43 సంవత్సరాలుగా పరదేశములో నివసిస్తూ చి. ప్రకాష్ మాతృభాషను, అందునా పద్యసాహిత్యాన్ని ఎలాగైనా కాపాడుకోవాలనే తాపత్రయము ప్రశంసనీయం. లక్ష్మీశతకము మరియు మంథెనార్చితే శతకము (అముద్రితములు) వ్రాసారు. ఆగస్టు 2019 లో జరిగిన TANA సభలలో డా. మేడసాని మోహన్ గారి అష్టావధానంలో న్యస్తాక్షరి పృచ్ఛకునిలా వ్యవహరించారు. ఎన్నో పుస్తకాలకు తెలుగు పద్యాలను వ్రాసి అందించారు. "మంథనీ పీపుల్ పద్యాసాధన" WhatsApp బృందాన్ని స్థాపించి, పద్యరచనను నేర్పి, ఎందరినో కవయిత్రీ కవులుగా తీర్చిదిద్దారు. భారతదేశములో మరియు అమెరికాలో బహుప్రసంశలనందుకొన్నారు. తెలుగు భాషపైన చి. ప్రకాషుకున్న అభిమానానికి నేనే కాకుండా మా స్వగ్రామమైన మంథనివాళ్ళు అందరమూ గర్వపడుతున్నాము.

చి. ప్రకాశరావు సకుటుంబసపరివారంగా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో కలకాలం జీవితం సుఖమయంగా సాగాలని ఆశీర్వదిస్తూ ముగిస్తున్నాను.

పద్యాసాహిత్యాభిమాని

వోదెల (లోకేగారి) లింగమ్మ

కరీంనగర్, తెలంగాణ
2 జనవరి 2020



వాగ్దేవ్యనుగ్రహము



మారుపాక రఘు కిశోర్ శర్మ
M.Tech. Communication & Radar Systems, Sr. Consultant, Infosys

శ్రీ పార్వతీ రాజరాజేశ్వరాభ్యాం నమః
శ్రీ వాగ్దేవ్యాః ప్రసాదేన రచితా పద్యబోధినీ
పణ్డితేన ప్రకాశేన స్థేయాదాచన్ద్రతారకమ్
శారదా శిఞ్జినీ పద్య రచనామృత బోధినీ
ఛందః పిపాసితానాం చ గంగా భూయాదియం సదా

శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గారు వ్రాసిన "పద్యరచనామృత బోధిని" అను ఈ పుస్తకము తెలుగున ఛందోబద్ధ పద్యములను నేర్చుకొనవలెనను కోరికగలవారికి సులభముగా ఛందస్సు అర్థమయ్యే విధముగా, అభ్యాసమునకు ఆస్కారమిచ్చుచు చక్కగా గూర్చబడినది. ఇందు పద్య గణ విభజన తెలుపు పద్ధతి సవివరముగా సోదాహరణములతో నున్నది. పూర్వ ఛందః శాస్త్ర పరిజ్ఞానము లేని వారికి సహితము ఈ పొత్తము స్వయము గురువై ఎవరి సహాయము లేకుండగనే పద్య రచనను నేర్పగలదనుటలో ఎట్టి సందియము లేదు.

> ఉ. శ్రీధర నాభిసంభవుని చిత్తమునిల్పిన రాణి వాణి యా
> రాధనగా దలంపుగొని వ్రాసిన పొత్తము గాంచి పద్యముల్
> సాధన జేయువారలకు సాధనమియ్యదియౌ విధంబు గం
> గాధర గౌరి దీవెనలు గల్గగనియ్యవి జేయు ప్రార్థనల్

శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మగారితో గత మూడు సంవత్సరములపైన నాకు పరిచయము గలదు. చరవాణి మూలముగా సామాజిక సమూహ మాధ్యమముల ద్వారా వారు ఇప్పటికే ఎందరో పద్యకవులను తయారు చేసారు. వారు దైనందిన కార్యక్రమములందునెంత వ్యస్తులయినను సమూహ సభ్యులకు శిక్షణ మాత్రము అపకుండగా గత కొద్ది సంవత్సరములుగా కొనసాగించు చున్నారు. తదర్థము వారి దీక్ష మరియు కృషి కడుంగడు శ్లాఘనీయము. ఇంతమంది శిష్యగణమును సంపాదించుకొనుటయు, నిరాటంకముగా వారిని తీర్చిదిద్దుటయు శ్రీ శారదాంబ కృపయే.

వేదాంగములలో ఒకటైన ఛందస్సు వాగ్దేవ్యనుగ్రహము లేనిదే నేర్వతరము గాదని నా ప్రగాఢ విశ్వాసము. జగన్మాతానుగ్ర హముచే అభ్యాసకులు ఈ పొత్తమును సద్వినియోగ పరచుకొననభిలషించుచున్నాను.

ఇట్లు,
మారుపాక రఘు కిశోర్ శర్మ
24-Dec-2019



విషయసూచిక



1. లఘువులు గురువులు గణములు

ఈ వారం నేర్చుకొనేది ప్రాథమిక విషయాలు. ఈ పాఠం చదివి,అభ్యాసాలను సాధన చేసినతరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- ఛందస్సు
- లఘువులు, గురువులు
- గణములు
- సాధారణ దోషములు

వేదాలు నాలుగు. అవి ఋగ్వేదం, సామ వేదం, యజుర్వేదం, అథర్వణవేదం. వేదాంగాలు ఆరు. అవి శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, జ్యోతిష్యం, నిరుక్తం మరియు కల్పకం. అంటే చందస్సు వేదాలలోంచి వచ్చిందే. ఛందస్సును పద్యసాహిత్యంలో, గేయాలలోనే కాకుండా సినిమా పాటలలో కూడా వాడతారు. యతి ప్రాసలు, మాత్రాఛందస్సు నేర్చుకున్న తరువాత మీకే అనిపిస్తుంది "అరే సినిమా పాటలలో కూడా ఛందస్సు నియమాలు వాడారే" అని.

తెలుగు ఛందస్సు సంస్కృత ఛందశ్శాస్త్రం నుంచి తీసికొని దానికి మరికొన్ని నిబంధనలు అదనంగా జతచేర్చారు.

1.1 లఘువులు గురువులు

లఘువు అంటే ఒక మాత్ర (అంటే చిటిక) సమయంలో పలకబడగలిగే అక్షరము. గురువు అంటే రెండు మాత్రల సమయంలో పలుకబడగలిగే అక్షరము.

	సూత్రం	ఉదాహరణలు
లఘువులు	హ్రస్వములు లఘువులు	అ, ఇ, ఎ, ఒ, క, లి, ము, స, ఘు, భ, క్ష, జ్ఞ, భ్ర, ల్లు, ల్వ
గురువులు	దీర్ఘములు గురువులు.	ఆ, ఈ, ఏ, ఐ, ఓ, ఔ, కా, లీ, మూ, సౌ, ఘో, భూ, క్షా, జ్ఞా, భ్రా,ల్లూ,ల్వా.
	పూర్ణబిందువుతో కూడిన అక్షరాలు గురువులు	అం,ఇం, ఎం, ఒం, కం, లిం, ముం, సం, ఘుం, భం, క్షం, జ్ఞంభ్రం, ల్లం, ల్వం.
	విసర్గతో కూడిన ఆక్షరాలు గురువులు	దుఃఖములో దుః, అంతఃపురములో తః
	పొల్లుతోకూడిన అక్షరాలు గురువులు	నిన్, లన్, వున్, కల్
	సంయుక్తాక్షరముకన్నా ముందున్న లఘువు గురువుగా మారిపోతుంది	లక్షలో ల, యజ్ఞములో య, విభ్రమములో వి, కల్పము లో క.
	ద్విత్వాక్షరము కన్నా ముందున్న లఘువు గురువుగా మారిపోతుంది	భల్లూకమలో భ, అమ్మలో అ, చెక్కలో చె.



1.1.1 అభ్యాసము (1 a) లఘువులను మరియుగురువులను గుర్తించండి.

మారుతి	ఆమని	రామాయణము	భూమాత	కారము	టీవీ	భారతదేశము	కమలము
U I I							
కంఠము	త్రిశంకు	సంబరాలరాంబాబు	సంపెంగి	పంకంబు	కమలం		
U I I							
చప్పుడు	ఉప్పాడ	పప్పులుప్పులు	దప్పడం	చక్రవాకం	కప్పం	యప్టీవీ	
U I I							
ప్రకృతి Note (a)		పిత్యాణము	వృకోదరుడు	అదృష్టం	చిన్నికృష్ణ		
I I I							

రోమన్	ప్రకాష్	జంతర్ మంతర్	డైనింగ్టేబుల్	బుల్ బుల్ పిట్ట			
U U							
పద్మవ్యూహం	బెంగుళూరు	బెంగుళూర్	బెంగ్ళూర్	అల్లావొద్దీన్ ఖిల్జీ			
U U U U							
పక్షులకు స్వేచ్ఛ Note (b).							
U I I I U I							
తెలుగు ప్రపంచ సభలన్			ఇది ద్వంద్వసమాసం				
I I I I U I I I U							
అది శ్లేషాలంకారము		రమ్యము ప్రభలు	రమ్యకృష్ణ		బంగారు ప్రాకారాలు		
I I U U U U I I							
Note (a): కృ సంయుక్తాక్షరము కాదుకనుక ప్ర లఘువుగానే ఉంటుంది.							
Note (b): స్వే వేరే పదములో ఉన్నది కనుక కు గురువుగా మారదు.							

1.1.2 సమాధానాలు (1 a)

మారుతి	ఆమని	**రామాయణము**	**భూమాత**	**కారము**	**టీవీ**	**భారతదేశము**	**కమలము**
U I I	U I I	U U I I I	U U I	U I I	U U	U I I U I I	I I I I
కంతము	త్రిశంకు	సంబరాలరాంబాబు	సంపెంగి	పంకంబు	కమలం		
U I I	I U I	U I U I U U I	U U I	U U I	I I U		
చప్పుడు	ఉప్పాడ	పప్పులుప్పులు	దప్పడం	చక్రవాకం	కప్పం	యప్టీవీ	
U I I	U U I	U I U I I	U I U	U I U U	U U	U U U	
ప్రకృతి Note (a)		పిత్యాణము	వృకోదరుడు	అదృష్టం	చిన్నికృష్ణ		
I I I		I U I I	I U I I I	I U U	U I U I		
రోమన్	ప్రకాష్	జంతర్ మంతర్	డైనింగ్టేబుల్	బుల్ బుల్ పిట్ట			
U U	I U	U U U U	U U U U	U U U I			
పద్మవ్యూహం	బెంగుళూరు	బెంగుళూర్	బెంగ్ళూర్	అల్లావొద్దీన్ ఖిల్జీ			
U U U U	U I U I	U I U	U U	U U U U U U			
పక్షులకు స్వేచ్ఛ Note (b).							
U I I I U I							
తెలుగు ప్రపంచ సభలస్			ఇది ద్వంద్వసమాసం				
I I I I U I I I U			I I U I I U U				
అది శ్లేషాలంకారము		రమ్యము ప్రభలు	రమ్యకృష్ణ		బంగారు ప్రాకారాలు		
I I U U U U I I		U I I I I I	U I U I		U U I U U U I		
Note (a): కృ సంయుక్తాక్షరము కాదుకనుక ప్ర లఘువుగానే ఉంటుంది.							
Note (b): స్వే వేరే పదములో ఉన్నది కనుక కు గురువుగా మారదు.							

1.1.3 అభ్యాసము (1 b). మీ కుటుంబములో

మీ కుటుంబములో అందరి పేర్లు వ్రాసి, లఘువులను మరియు గురువులను గుర్తించండి.



ఉదా.

చంటయ్య UUI	**రాధమ్మ UUI**	**నర్సయ్య UUI**	**బుచ్చిరాధమ్మ UIUUI**					

మీ కుటుంబములో అందరి పేర్లు వ్రాసి, లఘువులను మరియు గురువులను గుర్తించండి.

పేరు/ లఘుగురువులు	పేరు/ లఘుగురువులు	పేరు/ లఘుగురువులు	పేరు/ లఘుగురువులు	పేరు/ లఘుగురువులు	పేరు/ లఘుగురువులు

1.1.4 సమాధానములు (1 b)

చంటయ్య UUI	రాధమ్మ UUI	నర్సయ్య UUI	బుచ్చిరాధమ్మ UIUUI					
చంద్రశేఖర్ UIUU	ప్రమీల IUI	శ్రీధర్ UU	కవిత III	ఆర్యన్ U U	అమేయ్ IU	సుధీర్ IU		
ప్రకాశరావు IUIUI	జలజా రాణి IIU UI	అర్చన UII	స్టీవెన్ UU	కేనన్ UU	అవంతి IUI	డైసుకే UIU		
శోభారాణి UUUI	లక్ష్మీరాజం UUUU	రాజశేఖర్ UIUU	జ్యోతి UI	అభిజ్ఞాన్ రాజ్ I U U U	విజయమోహన్ I I I U U	స్వాతి U I	విఖ్యాత్ U U	ప్రఖ్యాత్ U U
కృష్ణచైతన్య UIUUI	అనుశ్రీ IUU	అమోఘ్ IU	ఆధ్విక UII					
సత్యనారాయణ UIUUII	జయ II	అశ్విన్ UU	శ్రావణి UII	శ్రీవత్స UUI	శ్రీవల్లి UUI			
రవీంద్రనాథ్ IUIU	మాధురి UII	శ్రావ్య UI	నృపేశ్ IU	తన్వి UI	శ్రేయ UI			
శ్రీనివాస్ UIU	అపర్ణ IUI	అపూర్వ IUI	అమూల్య IUI					
మధుసూదన్ IIUU	వసంత IUI	నరసింహ IIUI	నందిని UII					
కళారాధ IUUI	మహేష్ IU	శీతల్ U U	హర్షిత UII	అనిరుధ్ IIU				
లలిత III	అజిత్ IU	ఆశా U U	యశ్ U					
గోపీకృష్ణ UUUI								

1.2 గణములు

గణములు ఏకాక్షర, ద్వ్యక్షర, త్ర్యక్షర, సూర్య, ఇంద్రగణాలు.

	గణములు		ఉదాహరణ
ఏకాక్షర గణాలు	ల	I	అ, పి, ము
	గ	U	ఆ, పీ, మూ
ద్వ్యక్షర గణములు	గగ	UU	రామా, సీతా, భంగిన్
	హ (గల)	UI	రామ, సీత, ఆవు, బ్రోవు
	వ (లగ)	IU	రమా, పరా, శమీ
త్ర్యక్షర గణాలు గుర్తుపెట్టుకోవడం ఎలా? య – ఆదిలఘువు ర – మధ్యలఘువు త – అంత్యలఘువు భ – ఆదిగురువు జ – మధ్యగురువు స – అంత్యగురువు న – సర్వలఘువు మ – సర్వగురువు	య	IUU	మహేషా, కుమారా, విరామం, ప్రమాణం
	ర	UIU	కామదా, శారదా, త్రోవలో
	త	UUI	శ్రీరామ, రామాను, సీతాలు,శ్రీకాళ, మారేడు
	న	III	జలజ, భరత, గిరిజ
	భ	UII	మంథని, ఏమిటి,కాకర, బ్రోవర
	జ	IUI	గృహంబు, ప్రమీల, వసంత, ప్రకాశు
	స	IIU	కమలా, తరమా, శరణం
	మ	UUU	రామానీ, శ్రీరామా, ప్రాకారం
సూర్య గణములు	న	III	జలజ, భరత, గిరిజ
	హ	UI	రాము, సీత,ఆవు, ప్రేమ
ఇంద్రగణములు	నల	IIII	భరతుడు, సమరము, శ్రితజన
	నగ	IIIU	భరతవం(శము), సమరమున్, శ్రితజనుం(డు)
	సల	IIUI	కమలాలు, భ్రమరాంబ, సకలంబు, క్షణమాత్ర
	భ	UII	మంథని, ఏమిటి, కాకర, బ్రోవర
	ర	UIU	కామదా, శారదా, త్రోవలో
	త	UUI	శ్రీరామ, రామాను, సీతాలు, శ్రీకాళ, మారేడు

1.2.1 అభ్యాసము(1 c). య ర త న భ జ స మ వ గ ల



మూడేసి అక్షరాలుగా విడగొట్టి లఘువు గురువులుగా గుర్తించి అది ఏ గణమౌతుందో (య ర త న భ జ స మ వ గ ల) చెప్పండి.

ఉదా. ఎక్కడి నుండి రాక యిట కెల్లరులున్ సుఖులేగదా యశో

ఎక్కడి	నుండిరా	క యిట	కెల్లరు	లున్ సుఖు	లే గదా	యశో
U I I	U I U	I I I	U I I	U I I	U I U	I U
భ	ర	న	భ	భ	ర	వ

ద్ధగిత విభూష భద్రగిరి దాశరథీ కరుణా పయోనిధీ

ద్ధ గి త	వి భూ ష	భ ద్ర గి	రి దా శ	ర థీ క	రు ణా ప	యో ని ధీ
I I I						

పొదవెడునుప్పు లేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా

పొదవె	డునుప్పు	లేక రు	చి పుట్ట	గ నేర్చు	నటయ్య	భాస్కరా
I I I						
న						

సిరులందేల మదాంధులౌదురు జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా

సిరులం	దేల మ	దాంధులౌ	దురు జ	నుల్శ్రీ కా	ళహస్తీ	శ్వరా
I I U						
స						

సీలామాలపు జింతనెట్లుడిపెదో శ్రీ కాళహస్తీశ్వరా

సీలామా	లపుజిం	త నెట్లు	డిపెదో	శ్రీకాళ	హస్తీశ్వ	రా!
U U U						
మ						

1.2.2 సమాధానము (1 c)

ఎక్కడి	నుండిరా	క యిట	కెల్లరు	లున్ సుఖు	లే గదా	యశో
U I I	U I U	I I I	U I I	U I I	U I U	I U
భ	ర	న	భ	భ	ర	వ

ద్ధ గి త	వి భూ ష	భ ద్ర గి	రి దా శ	ర థీ క	రు ణా ప	యో ని ధీ
I I I	I U I	U I I	I U I	I U I	I U 1	U I U
న	జ	భ	జ	జ	జ	ర

పొదవె	డునుప్పు	లేక రు	చి పుట్ట	గ నేర్చు	నటయ్య	భాస్కరా
I I I	I U I	U I I	I U I	I U I	I U 1	U I U
న	జ	భ	ర	జ	జ	ర

సిరులం	దేల మ	దాంధులౌ	దురు జ	నుల్శ్రీ కా	ళహస్తీ	శ్వరా
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U
స	భ	ర	న	మ	య	వ

సీలామా	లపుజిం	త నెట్లు	డిపెదో	శ్రీకాళ	హస్తీశ్వ	రా!
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U
మ	స	జ	స	త	త	గ

1.2.3 అభ్యాసము(1-d). ఈ గణాలకు సరిపడే పదాలు కొన్ని వ్రాయండి



మీరు రామాయణం పైన ఉత్పల చంపకమాలు, శార్దూల మత్తేభాలు వ్రాస్తున్నారు.
ఆ పద్యాలలో యర త న భ జ స మ వ గ ల గణాలువాడాలి. ఈగణాలకు సరిపడే పదాలు కొన్ని వ్రాయండి.

గణము	ఉదా.	మీ జవాబులు					
య (IUU)	అయోధ్యన్						
ర (UIU)	రావణున్						
త (UUI)	సీతమ్మ						
న (III)	భరత						
భ (UII)	రాముడు						
జ (IUI)	అయోధ్య						
స (IIU)	భరతున్						
మ (UUU)	రామాజ్ఞన్						
వ (IU)	గుహున్						
గ (U)	రా						

1.2.4 సమాధానములు (1-d)

గణము	ఉదా.	మీ జవాబులు					
య (IUU)	అయోధ్యన్	అరణ్యం	శరణ్యా	శరంబున్	వశిష్టుం(డు)	(తా)టకిన్ జం	(ర)ఘువంశం
ర (UIU)	రావణున్	కుంభక(ర్ణ)	ఆంజనే	బాణముల్	లంక గా(ల్చె)	పుత్రకా(మేష్టి)	అన్న ద(మ్ములు)
త (UUI)	సీతమ్మ	శత్రుఘ్ను	కౌశల్య	బాణాగ్ని	కైకేయి	యజ్ఞమ్ము	యాగమ్ము
న (III)	భరత	హనుమ	దశర(థ)	శరము	మిథిల	జనక	భరతు(డు)
భ (UII)	రాముడు	బాణము	జానకి	శూర్పణ(కన్)	సీతను	విల్లును	భ్రాతలు
జ (IUI)	అయోధ్య	వశిష్ట	(రా)మ లక్ష్మ	శరంబు	అయోధ్య	సుమిత్ర	(రా)మచంద్ర
స (IIU)	భరతున్	వనమం(దు)	మిథిలా	శరమున్	దశకం(ఠ)	హనుమం(త)	అసురుల్
మ (UUU)	రామాజ్ఞన్	సంజీవిన్	విశ్వామి(త్ర)	బాణాగ్నిన్	లంకన్ గా(ల్చె)	సుగ్రీవుం(డు)	భ్రాతల్ మా(త)
వ (IU)	గుహున్	వనం	(శ)రమున్	రణం(బు)	జటా(యు)	సము(ద్ర)	స్వయం(వర)
గ (U)	రా	హే	ఆ	ఈ	పై	(ప్ర)జన్	(శు)భం

1.2.5 అభ్యాసం (1-e) ఇంద్ర, సూర్య గణములు.



క్రింది పద్య పాదాలు సూర్య, ఇంద్ర, ఇంద్ర, సూర్య, సూర్య గణాలతో కూడి ఉన్నాయని నిరూపించండి.

ఉదా. చేతులారంగ శివునిపూజింపడేని.				
చేతు	లారంగ	శివునిపూ	జింప	డేని
U I / గల / సూర్య	U U I / త / ఇంద్ర	I I I U / నగ / ఇంద్ర	U I / గల / సూర్య	U I / గల / సూర్య
నోరు	నొవ్వంగ	హరికీర్తి	నుడువ	డేన
దయను	సత్యము	లోనుగా	తలుప	డేని
కలుగ	నేటికి	తల్లుల	కడుపు	చేటు

1.2.6 సమాధానములు (1-e)

నేరు **UI / సూర్య**	**నొవ్వంగ** **UUI / త/ ఇంద్ర**	**హరికీర్తి** **IIUI/సల/ఇంద్ర**	**నుడువ** **III/ న/సూర్య**	**డేని** **UI / సూర్య**
దయను **III/ న/సూర్య**	సత్యము UII/భ/ఇంద్ర	లోనుగా UIU/ర/ఇంద్ర	తలుప III/ న/సూర్య	డేని UI / సూర్య
కలుగ **III/ న/సూర్య**	నేటికి UII/భ/ఇంద్ర	తల్లుల UII/భ/ఇంద్ర	కడుపు III/ న/సూర్య	చేటు UI / సూర్య

1.2.7 అభ్యాసము (1-f) ఈ గణాలకు సరిపడే పదాలు కొన్ని వ్రాయండి.



మీరు భాగవతం పైన తేటగీతి, ఆటవెలది, సీసపద్యాలు వ్రాస్తున్నారు. ఆ పద్యాలలో సూర్య,ఇంద్ర గణాలు వాడాలి. ఈ గణాలకు సరిపడే పదాలు కొన్ని వ్రాయండి.

గణము		ఉదా.	మీ జవాబులు					
సూర్య	UI	కృష్ణ						
	III	కమల						
ఇంద్ర	నల	కమలము						
	నగ	కమలనా						
	సల	ప్రహలాదు						
	భ	వామన						
	ర	రక్కసుల్						
	త	కాళీయ						

1.2.8 సమాధానములు (1-f)

గణము		ఉదా.	మీ జవాబులు					
సూర్య	UI	కృష్ణ	రాధ	కూర్మ(మై)	(నృ)సింహ	(ప)రాశ(ర)	క్షీర	సాగ(ర)
	III	కమల	జలజ(నాభ)	కరి మ(కరికి)	వరుణ	అభయ(ము)	సురుల	పరము
ఇంద్ర	నల	కమలము	అభయము	వరము నొ (సగు)	మథనము	కరిమక(రి)	అమృతము	కమలన(యన)
	నగ	కమలనా	అసురవై(రి)	పతిత పా(వన)	గిరిధరా	కరుణ జిం(దిం)	పరమహం(స)	(కౌ)స్తుభధరా
	సల	ప్రహలాదు	బలిచక్ర(వర్తి)	నరసింహ	వధియించు	(అ)సురబాధ	ధృతరాష్ట్ర	ఇభమాశ్ర(యించె)
	భ	వామన	వ్యాసమ(హర్షి)	(విశ్వ)రూపము	(సు)రాసుర	సంజయు	వేదము(లు)	(గ)జేంద్రమొ(కటి)
	ర	రక్కసుల్	(ప)రాశరున్	క్షీరసా(గ)	దేవతల్	సంజయా	శ్రద్ధతో(డ)	బ్రహ్మదే(వు)
	త	కాళీయ	ప్రహ్లాద	కుంతీస్తు(తి)	(కా)పాడంగ	(శి)రశ్చేద(ము)	(ప)రబ్రహ్మ	కృష్ణార్జు

1.3 తప్పులు దొర్లడము సహజము

సైకిలు, ఈత, కారునడిపించడము, ఏది నేర్చుకోదలచినా మొదట్లో తప్పులు అవడం సహజము. తప్పులవుతాయి, ఎవరేమైనా అనుకుంటారేమోనని నేర్చుకోవడము మానేయము గదా. పద్యరచన కూడా అంతే. ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ ముందుకు సెట్టుకొని వెళ్ళండి. ఒక కవయిత్రిగానో కవిగానో పేరు సంపాదించుకొనండి.

తెలుగు వారికి పద్యాలు వ్రాయడము చాలా సులభం. ఎందుకు?మాతృభాష తెలుగు కనుకతెలుగు వ్యాకరణము, భావప్రకటనలో స్పష్టత, "ఏదో లోపిస్తుంది" అనే అనుభూతి (feeling), నుడికారాలు (idioms),ఇవన్నీ 95% సహజముగా వచ్చినట్లే.కొంత శ్రద్ధపెట్టి మిగతా 5% నేర్చుకుంటే దాదాపుగా దోషాలు లేకుండా అందమైన పద్యాలను అల్లగలుగుతారు. అదీ కాక,తెలుగులో 80% పైగా పదాలు సంస్కృతము నుండి వచ్చినవే అని పండితులు అంటారు;కనుక పద్యాలలో వాడడానికి అవసరమైన సంస్కృత పదాలు కూడా చాలా వరకు వాడుకలో ఉన్నవే.

[4]పద్యాలలో వాడగూడని పదాలు, చేయగూడని పదాల కలయిక (సమాసాలు), తెలుసుకొని జాగ్రత్త పడితే దోషాలు లేకుండా పద్యాలు వ్రాయగలుగుతారు.

1.3.1 సర్వసామాన్యదోషాలు

అనంతామాత్యుడు ఛందోదర్పణములో పేర్కొన్నవి దశదోషాలు: ఛందో భంగము, యతి భంగము, విసంధికము, పునరుక్తి దోషము, సంశయము, అపక్రమము, న్యకుమ, అపార్థము, అప శబ్దము, విరోధము.ఈ పుస్తకము ఒక వయోజనవిద్య (adult education) శైలిలో వ్రాసాను కనుక, సూటిగా సర్వసామాన్య దోషాలగురించి ఉదాహరణములతో చర్చిస్తాను.

		X తప్పు ఉదాహరణములు	ఒప్పు ఉదాహరణములు
విసంధికము	నిత్యసంధి తప్పక చేయాలి. పద్యమునకు గణాలు సరిపోవాలని సంధిచేయకుండా ఉండగూడదు.	రాముడు ఆతడు	రాముడాతడు
		కృష్ణుడు ఇచ్చట	కృష్ణుడిచ్చట
		రామ ఆలయమ్మిది	రామాలయమ్మిది
		లింగ ఉద్భవమయ్యెన్	లింగోద్భవమయ్యెన్
		పరమ ఔషధంబిది	పరమౌషధంబిది
		శీత ఉష్ణముల సమ	శీతోష్ణముల సమ
		మహా ఉన్నతకీర్తి	మహోన్నతకీర్తి
కుసంధి	తప్పుడు విధంగా సంధి చేయరాదు. సంధి చేయుట సంభవమయినప్పుడు సంధి చేయకుండా యడాగమము చేయరాదు.	రాముడు యతడు	రాముడతడు
		రామ యాలయము	రామాలయము
		పరమ ఉత్కృష్టమౌ	పరమోత్కృష్టమౌ
		గురోత్తమ (గురు+ఉత్తమ)	గురూత్తమ
హలంతము	తెలుగు పదాలు అజంతాలు (అచ్చుతో అంతమయ్యేవి); హల్లుతో అంతము కాకూడదు (సంస్కృతము, హిందీ వలె).	మధురము రామనామమ్	మధురము రామనామము
		సంవత్సరం, సంవత్సరమ్	సంవత్సరము
		ప్రణామం, ప్రణామమ్	ప్రణామము
		వ్రాయుము పద్యం	వ్రాయుము పద్యము
		పద్యం హృద్యమ్	పద్యము హృద్యము
		నీకు శుభం కలుగు	నీకు శుభము కలుగు
		చూడు రాం సౌందర్యమున్	చూడు రామసౌందర్యమున్

[4]మీరు వ్రాసిన పద్యాలను మీకు అందుబాటులోనున్న పండితులకు చూపించి లేక అంతర్జాలము (Internet) లోనున్న "మంథనీ పీపుల్ పద్యసాధన గ్రూప్" లాంటి బృందాలలో పెట్టి దోషాలను సరిచేయించుకొంటే చక్కని పద్యాలను త్వరగా వ్రాయగలుగుతారు.

దుష్ట సమాసము	సంస్కృత పదమును తెలుగు పదముతో చేర్చి సమాసము చేయకూడదు. సంస్కృత పదమును తత్సమము చేసి తెలుగు విభక్తిని చేర్చి పద్యములో వాడాలి.	మాంసముక్కలు (మాంస – సంస్కృతము; ముక్కలు – తెలుగు).	మాంసపు ముక్కలులేక మాంసఖండములు
		మంచిశకునము (మంచి – తెలుగు; శకున - సంస్కృతము)	శుభశకునము
		తెప్పోత్సవము (తెప్ప – తెలుగు; ఉత్సవ– సంస్కృతము)	తెప్పయుత్సవము, తెప్ప ఉత్సవము
		మహితసిరులు (మహిత – సంస్కృతము; సిరులు – తెలుగు).	మహితమౌ సిరులు, మహితనిధులు
		శివవిల్లు (శివ – సంస్కృతము; విల్లు – తెలుగు).	శివునివిల్లు, శివధనస్సు
		కష్ట సంపాదన (కష్ట – సంస్కృతము; సంపాదన – తెలుగు).	కష్టపు సంపాదన
		చాలా ధన్యవాదాలు (చాలా – తెలుగు; ధన్యవాద - సంస్కృతము)	అనేక ధన్యవాదాలు
		ధర్మబాట (ధర్మ – సంస్కృతము; బాట – తెలుగు).	ధర్మమైన బాట, ధర్మమార్గము
		క్రోటిగప్రగతుల్ (క్రోటిగ – తెలుగు; ప్రగతి - సంస్కృతము)	క్రోటిప్రగతుల్
ద్రుతము-యడాగమము	పద్యములో ద్రుతము (న-కార పొల్లు) తరువాత అచ్చు వచ్చినచో ఆ ద్రుతము మరియు అచ్చును తప్పక సంధి చేయాలి. ద్రుతము లేని చోట ద్రుతమును పెట్టరాదు.	చంపెయేనుగునట చంపె(=చంపెన్) ద్రుతము కనుక.	చంపెనేనుగునట
		వచ్చెయాటకు వచ్చె (= వచ్చెన్) ద్రుతము	వచ్చెనాటకు

ప్రత్యయములు	గణములు సరిపోవాలని ప్రత్యయముల గుణింతమును(హ్రస్వమును దీర్ఘముగా,దీర్ఘమును హ్రస్వముగా) మార్చ రాదు. **ప్రథమా విభక్తి:** డు, ము, వు, లు **ద్వితీయా విభక్తి:** నిన్, నున్, లన్, గూర్చి, గురించి **తృతీయా విభక్తి:** చేతన్, చేన్, తోడన్, తోన్ **చతుర్థీ విభక్తి:** కొఱకున్ (కొరకు), కై **పంచమీ విభక్తి:** వలనన్, కంటెన్, పట్టి **షష్ఠీ విభక్తి:** కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ **సప్తమీ విభక్తి:** అందున్, నన్ **సంబోధన ప్రథమా విభక్తి:** ఓ, ఓరీ, ఓయీ, ఓసీ	రాముడూ గూడ	రాముడు గూడ
		వృక్షమూ యుండె	వృక్షముయునుండె
		పశువూ, పశువ్	పశువు
		సంపదలూ	సంపదలు
		నాకూ	నాకును
		చేతయతడు (చేతన్ప్రత్యయము. యడాగమము చేయరాదు)	చేతనతడు
		కత్తితొ (తో – దీర్ఘముతో ప్రత్యయము. కనుక హ్రస్వము వాడరాదు)	కత్తితో
		ఇంటిలొ (లో – దీర్ఘముతో ప్రత్యయము కనుక హ్రస్వము వాడరాదు)	ఇంటిలో
		ప్రేమతోయప్పుడు (తోన్ ప్రత్యయము. యడాగమము చేయరాదు)	ప్రేమతోనప్పుడు
		కోపముతొ (తో – దీర్ఘముతో ప్రత్యయము కనుక హ్రస్వము వాడరాదు)	కోపముతో
		ఇంటిలొ (లో – దీర్ఘముతో ప్రత్యయము కనుక హ్రస్వము వాడరాదు)	ఇంటిలో
వ్యావహారిక పదాలు	పద్యములలో గ్రాంధిక పదాలనే వాడాలి. వ్యావహారిక పదాలను వాడగూడదు.	సీత వస్తుండగా	సీత వచ్చుచుండ
		పోతున్నాడు	పోవుచున్నాడు
		మీదను	మీద
		భగవంతుణ్ణి	భగవంతుడిని
		చతుర్వేదాలు	చతుర్వేదముల్
		నీవు భేదమొదులు	నీవు బేదమును వదులు
		మహిజాకునైనా	మహిజకునైనన్
		పుత్రమోహాన	పుత్రమోహమున
		లోకమున్ నడిపేటి	లోకమున్ నడుపునట్టి
		బ్రహ్మము అన్నిటా	బ్రహ్మము అన్నిటన్
		పాపమును బాపగాను	పాపమును బాపంగ

1.3.2 చిట్కా - సంస్కృత పదాలను గుర్తుపట్టడం ఎలా?

సంస్కృతపదాలను చాలా వరకు ఎలా గుర్తుపట్టగలుగ వచ్చు?

ఋ,ౠ, ఐ, విసర్గ, ఙ, ఞ, ణ, శ, ష, క్ష – అక్షరాలున్న పదాలు సంస్కృతపదాలు.	ఋషి, కృత, కృష్ణ, ఐకమత్య, ఏకైక, దుఃఖ, అంతఃపుర, ఆజ్ఞ, ఆశ, ప్రకాశ, కృషి, క్షేమ, క్షామ, శిక్షణ, శీతల, ఉష్ణ.
మహాప్రాణాలు (ఒత్తు అక్షరాలు) ఉన్న పదాలు సంస్కృతపదాలు.	ఖడ్గ, ఘట, ఛేద, ఝరి,, కథ, ధర, కఠ, ఢంక, ఢమరుక, ఫల, భూమి,

మంత్రాలలో, పూజలలో, శ్లోకాలలో, స్తోత్రాలలో, కనబడే పదాలు సంస్కృత పదాలు.	వర, గమన, నమస్కార, నమస్తే,సమర్ప, లోక,హారతి, మారుత, సింహాసన, ఈశ్వరి, మాస, నిష్ఠ, మణి, పుర, ఆనన, పద్మ, నాభ.
హిందీ తెలుగు ఉభయ భాషలలోనూ (common) ఉన్న పదాలు సంస్కృతపదాలు.	ఆకాశ్,రూప్, ప్రేమ్, సంధ్య, తటాక్, గాన,కీర్తన, స్వర్,, మధుర్,గగన్, ముఖ్య, అంశ, సంకేత్, పక్ష్, క్రీడ, వార్త, గ్రామ్, సైనిక్, వైద్య, సమర్,లక్ష్య,లోక్, సభ, దేశ్,

1.3.3 అభ్యాసము (1-g). సంస్కృత మరియు తత్సమ పదాలను గుర్తించండి.

సంస్కృత మరియు తత్సమ పదాలను గుర్తించి వాటి క్రింద గీత (underline) గీయండి.

ఉదా: ఎవ్వాని వాకిట **ఇభమద పంకంబు రాజభూషణ రాజో రాజి** నడుగు

1. తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్ నీవునా
2. మందార మకరంద మాధుర్యముల దేలు మధుపంబు బోవునే మదనములకు
3. సాగరుఁ జేరుటెల్ల ముని సన్నుత మద్గురుమూర్తి భాస్కరా!
4. ధరమున జాలునే శిలలు దాశరథీ కరుణాపయోనిధీ.
5. జింతాకంతయుఁ జింత నిల్పడుగదా శ్రీకాళహస్తీశ్వరా!
6. కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్ జీవనభ్రాంతులై
7. ఖలునకు నిలువెల్లవిషము
8. బలవంతమైన సర్పము చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ
9. కనకపు సింహాసనమున శునకము కూర్చుండ బెట్టి
10. నరసింహా! నీ దివ్యనామ మంత్రము చేత దురితజాలము లెల్లఁదోలవచ్చు

1.3.4 సమాధానములు (1-g)

	తెలుగుగా మార్చబడిన సంస్కృత పదము.	తెలుగులోనికి మార్చడానికి వాడిని ప్రత్యయము
1	తల్లీ నిన్ను దలంచి **పుస్తకము** చేతన్ బూనితిన్ నీవునా	ము
2	**మందార మకరంద మాధుర్యము**ల దేలు **మధుపంబు** బోవునే **మదనము**లకు	ము, ము, ము.
3	**సాగరుఁ** జేరుటెల్ల ముని సన్నుత మద్గురుమూర్తి భాస్కరా!	రున్, రా.
4	**ధరమున** జాలునే **శిలలు దాశరథీ కరుణాపయోనిధీ**.	ము, లు,
5	చింతాకంతయుఁ **జింత** నిల్పడుగదా **శ్రీకాళహస్తీశ్వరా**!	ను, రా!
6	కొడుకుల్ పుట్టరటంచు నేడ్తుర **వివేకుల్ జీవనభ్రాంతులై**	(వివే)కు(ల్); లు
7	**ఖలు**నకు నిలువెల్ల**విషము**	లు(నకు) , ము
8	**బలవంత**మైన **సర్పము** చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ	ము, ము
9	**కనక**పు **సింహాసనము**న **శునక**ము కూర్చుండ బెట్టి	ము, ము, ము,
10	నరసింహా! నీ దివ్యనామ **మంత్రము** చేత దురిత**జాలము** లెల్లఁదోలవచ్చు	ము, ము

1.3.5 అభ్యాసము (1-h) దుష్ట సమాసములను సరిచేయండి



క్రింద ఇచ్చిన దుష్ట సమాసములను సరిచేయండి.

	X తప్పు	ఎందులకు తప్పు	ఒప్పు
1	నృసింహాకోపము		
2	లక్ష్మిగుడి		
3	రామపటము		
4	మధురపద్యము		
5	మంచిహస్తము		
6	కనకసింహాసనము		
7	అందమైనగృహము		
8	చేతిరేఖలు		
9	స్వచ్ఛగాలి		
10	విష్ణుసహస్రపేర్లు		

1.3.6 సమాధానము (1-h)

	X తప్పు	ఎందులకు తప్పు	ఒప్పు
1	నృసింహాకోపము	నృసింహా –సంస్కృతము. కోపము - తెలుగు.	నృసింహుని కోపము, నృసింహాగ్రహము
2	లక్ష్మిగుడి	లక్ష్మి - సంస్కృతము, గుడి - తెలుగు.	లక్ష్మి దేవాలయము
3	రామపటము	రామ - సంస్కృతము, పటము - తెలుగు.	రామునిపటము, రామచిత్రపటము
4	మధురపద్యము	మధుర - సంస్కృతము, పద్యము -తెలుగు.	మదూరమైన పద్యము
5	మంచిహస్తము	మంచి – తెలుగు; హస్తము – సంస్కృతము.	మంచిచెయ్యి, శుభహస్తము
6	కనకసింహాసనము	కనక – తెలుగు; సింహాసన (సంస్కృతము)	కనకపు సింహాసనము
7	అందమైనగృహము	అందమైన – తెలుగు; గృహము– సంస్కృతము	అందమైన ఇల్లు; సుందరగృహము
8	చేతిరేఖలు	చేతి – తెలుగు; రేఖలు – సంస్కృతము	చేతిగీతలు, చేతిలో రేఖలు
9	స్వచ్ఛగాలి	స్వచ్ఛ – సంస్కృతము; గాలి – తెలుగు	స్వచ్ఛవాయువు, స్వచ్ఛపు గాలి, స్వచ్ఛమైన గాలి
10	విష్ణుసహస్రపేర్లు	విష్ణుసహస్ర –సంస్కృతము; పేర్లు – తెలుగు	విష్ణుసహస్రనామములు, విష్ణువు వేయి పేర్లు

1.3.7 అభ్యాసము (1-j) హలంతములను సరిచేయండి



క్రింది ఇచ్చిన “పద్యములలో వాడరాని రూపమును” పరిశీలించి, అది ఎందులకు తప్పో , తరువాత ఆ పదాలను సరిచేసి పద్యములో వాడగలిగే రూపాలను పేర్కొనండి.

X పద్యములో వాడరాని రూపము	ఎందులకు తప్పు	పద్యములో వాడగలిగే రూపము
పరిహాసమ్, పరిహాసం		
రూపమ్, రూపం		
కమనీయమ్, కమనీయం		

1.3.8 సమాధానము(1-j)

X పద్యములో వాడరాని రూపము	ఎందులకు తప్పు	పద్యములో వాడగలిగే రూపము
పరిహాసమ్, పరిహాసం	మ్ తో లేక 0 తో అంతము కాకూడదు	పరిహాసము, పరిహాసమ్ము, పరిహాసంబు
రూపమ్, రూపం	మ్ తో లేక 0 తో అంతము కాకూడదు	రూపము, రూపమ్ము, రూపంబు
కమనీయమ్, కమనీయం	మ్ తో లేక 0 తో అంతము కాకూడదు	కమనీయము, కమనీయమ్ము, కమనీయంబు



2. యతి ప్రాస ప్రాసయతి

ఈ వారం నేర్చుకొనేది యతి, ప్రాస, ప్రాసయతి. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసిన తరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- ఒక పద్యపాదంలో యతిమైత్రి కుదర్చటం ఎలా?
- పద్యపాదాలలో ప్రాస కలపడం ఎలా?
- యతి బదులుగా ప్రాసయతి వేయడం ఎలా?

2.1 యతి

యతికి విరామము, విశ్రాంతి, విరతి, వళి, మొన్నగు పేర్లుకూడా ఉన్నాయి. ఒక పద్యపాదంలోని మోదటి అక్షరాన్ని యతి అంటారు. పద్య లక్షణాన్నిపట్టి పద్యపాదంలో నియమితమైన స్థానంలో యతి అక్షరాన్నికాని లేక యతి అక్షరంతో మైత్రి ఉన్న అక్షరాన్ని కానీ పెట్టాలి. ఉదాహరణకు ఆటవెలది తేటగీతి పద్యాలలో యతి స్థానం నాల్గవ గణంలో మొదటి అక్షరం. సీసంలో 3వ గణంలో మొదటి అక్షరం. ఉత్పలమాలలో 4వ గణంలో మొదటి అక్షరం. క్రింది ఉదాహరణలను చూడండి.

ఆటవెలది:

1	2	3	4	5
మేడి	పండు	చూడ	మేలిమై	యుండును

సీసం:

1	2	3	4
మందార	మకరంద	మాధుర్య	ములగ్రోలు

ఉత్పలమాల:

1	2	3	4	5	6	7
ఎక్కడి	నుండిరా	క యిట	కెల్లరు	లున్ సుఖు	లే గదా	యశో

మత్తేభవిక్రీడితం:

1	2	3	4	5	6	7
సిరులం	దేల మ	దాంధులౌ	దురు జ	నుల్‌శ్రీ కా	ళహస్తీ	శ్వరా

యతి మైత్రి ఎలా చేయాలి? ఇది తెలుసుకునే ముందు క్రింది అక్షరవిచ్ఛేదాన్ని పరిశీలించండి:

క = క్+అ సి = స్+ఇ శీ = శ్+ఈ కృ = క్+ఋ

క్ర = క్+ర్+అ స్తి = స్+త్+ఇ శ్రీ = శ్+ర్+ఈ

ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే ఒక హల్లు అక్షరములో హల్లు మరియు అచ్చు భాగాలుంటాయి. సంయుక్తాక్షరమైతే ఒకటికన్నా ఎక్కువ హల్లుల కలయిక పైన అచ్చుంటుంది. ఈ విషయం యతిమైత్రి అర్థము చేసుకోవడంలో చాలా ఉపయోగపడుతుంది.

యతిమైత్రి గల అక్షరాలు.

2.1.1 అచ్చులు - యతిమైత్రి

పరస్పర యతిమైత్రి గల అచ్చులు	ఉదాహరణలు	
	పద్య పాదంలో మొదటి అక్షరం అయితే	కొన్ని యతి వొసగే అచ్చులు
అ, ఆ, ఐ, ఔ, హ, య, అం, అః	**అ**మ్మ	**అ**క్క, **ఆ**టలు, **ఐ**రావతం, **ఔ**రా, స**హా**యము, క్రి**య**, **అం**తలో
		రామ**ప్ప** (రామ+**అ**ప్ప), కృష్ణా**ర్జు**నుల్ (కృష్ణ+**అ**ర్జునుల్), అ**న్యో**న్య (అన్యః +**అ**న్య). పర**మౌ**షధం, స**మై**క్య.
		హ, య హల్లులతో ఈ సమూహములోనున్న ఏ అచ్చుతోనైనా ఒత్తుగా ఉన్నా యతి వొసుగుతుంది. అదేకాకుండా హ, య లు సంయుక్తాక్షరములో భాగంగా ఉన్నా (ఉదా. హ్యా, వ్యా, ర్య) ఆ సంయుక్తాక్షరము ఈ సమూహములోనున్న ఏ అచ్చు (అ, ఆ, ఐ, ఔ, అం, అః) తోనైనా యతి వొసుగుతుంది.
ఇ, ఈ, ఎ, ఏ, ఋ, ౠ	**ఇ**ర్వురు	**ఇ**చ్చట, **ఈ**త, **ఎ**క్కడి, **ఋ**షి.
		లో**కే**శ (లోక+**ఈ**శ), రా**మే**శ్వరం (రామ+**ఈ**శ్వరం)
		హ, య హల్లులతో ఈ సమూహములోనున్న ఏ అచ్చుతోనైనా ఒత్తుగా ఉన్నా యతి వొసుగుతుంది. అదేకాకుండా హ, య లు సంయుక్తాక్షరములో భాగంగా ఉన్నా (ఉదా. **ర్హి, త్యే**) ఆ సంయుక్తాక్షరము ఈ సమూహములోనున్న ఏ అచ్చు (ఇ, ఈ, ఎ, ఏ, ఋ, ఋ) తోనైనా యతి వొసుగుతుంది.
ఉ, ఊ, ఒ, ఓ	**ఓ**డ	**ఉ**న్మాదం, **ఊ**యలల్, **ఒ**క్కండు, **ఓం**కారేశ్వరా
		గు**రూ**పదేశం (గురు+**ఉ**పదేశం); ఎక్క**డు**న్నాడు (ఎక్కడ+**ఉ**న్నాడు)
		హ, య హల్లులతో ఈ సమూహములోనున్న ఏ అచ్చుతోనైనా ఒత్తుగా ఉన్నా యతి వొసుగుతుంది. అదేకాకుండా హ, య లు సంయుక్తాక్షరములో భాగంగా ఉన్నా (ఉదా. **త్యూ, హ్మో**) ఆ సంయుక్తాక్షరము ఈ సమూహములోనున్న ఏ అచ్చు (ఉ, ఊ, ఒ, ఓ) తోనైనా యతి వొసుగుతుంది.

2.1.2 హల్లులు – యతిమైత్రి

హల్లుల యతి మైత్రి పాటించేటప్పుడు వాటితో కూడిన అచ్చులకు కూడా యతి మైత్రి పాటించాలి. అంటే: "చ", "జ" ఒకే యతి మైత్రి వర్గంలో ఉన్నా "చ" కి "జి" తో మైత్రి కుదరదు. క్రింది పట్టికలో "అ" మరియు "ఆ" కారములతో నున్న అక్షారాల గురించి మాత్రమే వివరించాను. "అ" లేక "ఆ" బదులు వేరే గుణింతముంటే యతి మైత్రి ఎలా ఉంటుందో వివరణ తరువాత వస్తుంది.

పరస్పర యతిమైత్రి గల హల్లులు	ఉదాహరణలు	
	పద్య పాదంలో మొదటి అక్షరం అయితే	కొన్ని యతి వొసగే అక్షరాలు
క, ఖ, గ, ఘ	**కా**లు	**క**మ్మని, **ఖ**డ్గంబేటికి, సరి**గ**మ, మా**ఘ**మాసం
చ, ఛ, జ, ఝ.	**చ**ర	**చ**లాకి, **ఛ**లోక్తుల్, సు**జ**నులు, **జ**లతారు, **ఝు**రుల్లై
ట, ఠ, డ, ఢ.	**ట**కటక	కం**ఠం**బు, **డ**మరుకంబు, ప్రౌ**ఢ** అ**ట్ట**హాసము, అ**ట్ల**యిన, అ**డ్డ**ము, **ట్రా**ము, తి**ష్ఠ**
త, థ, ద, ధ.	**త**మరు	**త**రాజులో, మం**థ**ని, **ద**ర్శణంబీయవే, **ధ**గద్ధగ, గ్రం**థా**లయమున్, అ**త్త**రు, మం**త్ర**పురి, ఆ**ర్ద్ర**త, యు**ద్ధ**ము, ర**క్త**వర్ణ.

ప, ఫ, బ, భ, వ	పరమ	పసిడి, ఫల్గునా! , బలంబునన్, భావన, వరము, విభవం, తప్పినచో, ఆప్తా, నిష్ప్రయోజనం
ఙ, ంక, ంఖ, ంగ, ంఘ	జ్ఞాపిక	ప్రతిజ్ఞ, ఝుంకారము, శంఖము, రంగా, సంఘము
ఞ , ంచ, ంఛ, ంజ, ంఝ	పంచాగము	పింఛము, కాంచన, కంజాక్షి, ఝుంఝుం
ణ, ంట, ంఠ, ండ, ంఢ	కంఠము	గణరాజా, పంట, అండ
న, ంత, ంథ, ంద, ంధ	నళిని	స్వంత, మంథని, అందుకు, బంధము
మ, ంప, ంఫ, ంబ, ంభ, ంవ	మామిడి	గంప, అంబ, సంభవామి, సంవాదం
న, ణ	నళిని	గణరాజా
ర, ఱ, ల, ళ	రవి	ఱంపము, ఫలమాశించి, కళాంజలి
డ , ల, ళ	డస్సిన	లడ్డూ, కళాంజలి.
స, శ, ష	సాగేను	సరళము, శారద, శంషాబాద్
మ, ంయ, ంర, ంల, ంవ, ంశ, ంష, ంస, ంహ.	మనసా	సంయమము, సంరంభ; వంశాంకుర, శంషాబాద్, హంస, నరసింహ
పు, ఫు, బు, భు, ము, పొ, ఫొ, బొ, భొ, మొ.	పువ్వు	విపులంబాయె, అంబుజ, భూమి, ముక్కు, పోరాటం, ఫోటో, బొమ్మ, భోజనమున్; మొగ్గ.
క్ష - క, ఖ, గ, ఘ, చ, ఛ, జ, ఝ, స, శ, ష.	క్షమ	కమ్మని, ఖడ్గంబేటికి, సరిగమ, మాఘమాసం, చలాకీ, ఛలోక్తుల్, సుజనులు, జలతారు, ఝురులై, సరళము, శారద, శంషాబాద్

2.1.3 ఇతర యతిమైత్రి నియమాలు

- హల్లులకి యతి మైత్రి లేకపోయినా, అవి రెండూ "ఋ" అచ్చుతో కలిస్తే వాటి మధ్య యతి చెల్లుతుంది. ఉదాహరణకు, "ద" కు "గ" కు యతిమైత్రి లేకపోయినా, "దృ" కు "గృ" కు యతి కుదురుతుంది.
- [5]సంయుక్తాక్షరాలు వచ్చిన చోట, యతి కోసం ఏ అక్షరాన్నైనా గణించవచ్చు. ఉదా: "క్రొ" మొదటి అక్షరం అనుకోండి. యతి మైత్రి చేయడం కోసం దీన్ని "కొ" గా గానీ "రొ" గా గానీ భావించ వచ్చు.
- ఇదే విధంగా, ఒక అక్షరం ముందున్న అక్షరం పొల్లుతో (అంటే "న్") అంతమైతే, ఆ పొల్లుతో కూడా యతిమైత్రి జరుగుతుంది.
- యతిస్థానంలో సంధి జరిగినప్పుడు, సాధారణంగా సంధి జరగకముందు ఉన్న అక్షరంతోనే యతిమైత్రి జరుగుతుంది.
- యతి అక్షరాలలో ఒకటి అచ్చు అక్షరం మరొకటి హల్లు అక్షరం అయితే, వాటి మధ్య యతి కుదరదు. ఉదాహరణకి పాదంలో మొదటి అక్షరం "అ" అయితే, యతిస్థానంలో "క" అనే అక్షరం ఉండాలంటే, యతిమైత్రి కుదరదు. అయితే, దీనికి ఒక మినహాయింపు ఉంది. సంబోధనలో చివరి అక్షరం హల్లయినా, దానికి అచ్చుతో యతిమైత్రి కుదురుతుంది. ఉదాహరణకి మొదటి అక్షరం "అ" అయినప్పుడు, "అక్కా!", "ఔరా!" వంటి పదాలలోని "క్కా", "రా" అక్షరాలు యతిస్థానంలో ఉండవచ్చు, వాటికి "అ" తో యతిమైత్రి చెల్లుతుంది.

2.1.4 ప్రసిద్ధమైన పద్యములు - యతి

క్రింది ప్రసిద్ధమైన పద్యములలోని యతిమైత్రులను పరిశీలించండి.

మేడి పండు – మేలి	పొట్టవిచ్చి – పురుగు	పిరికి – బింక	విశ్వ – విను
కులము – గుణవం	పూజకన్న – బుద్ధి	అల్పు – ఆడంబ	సజ్జ – సల్లా
శునకమును – శుభ	తమమిత్రులె – తథ్యము	గ్రక్కున – కదరా	విపరీతము-వివరిం
కప్పలు పది వేలు - కదరా	కమలాప్తుని – కమిలిన	పెనుకటి – వినరా	చెఱకుతుద – చెరచు
పూర్ణేందు చంద్రికా – స్ఫురిత	మందార – మాధుర్య	అలవైకుంఠ – ఆమూల	శ్రీకృష్ణా యదు – శృంగార రత్నా
రాయంచ – తరంగిణులకు	సందేహము వలదు-సర్వేప	అందందే – దానవాగ్రణి	త్రైళ్ళక – మతిభ్రమ

---

[5]చిట్కా: పద్య పాదము సంయుక్తాక్షరముతో మొదలు పెడితే యతి మైత్రి చేయడం సులువవుతుంది.

2.1.5 అభ్యాసం (2-a). యతి కుదిరే పదాలు వ్రాయండి

ఉదా. అపర్ణ: అమృతం, ఆంజనేయుడు, ఐశ్వర్యము, ఔదార్యము, అంబారీ, హయము, యముడు.



ఆపద:
ఈప్సితములు:
ఉగాది:
ఒప్పు:
కాలము:
ఖిన్నుండై:
గుమ్మరించవే:
జ్ఞానసుధల్:
చేరువ: :
జోతలునీకివే:
పంచాంగము:
టెక్కులు చాలిక:
తావుల్దప్పెన్:
డోలలనాడుచును:
(ఋ)ణానుబంధమో:
త్రైలము:

దృఢసంకల్పంబున్
నింబవృక్షఛాయ:
పామరుల్:
భీముండా:
ముదమున:
యమపాశ
రిపుసంతతి:
లుప్తంబైన:
వెన్నల:
సైకత:
శోకాబ్ధి:
షోడశ:
హైమావతి:
(కా)ళేశ్వరా:
క్షేమంబు:
అంపము:

2.1.6 సమాధానము (2-a)

ఆపద	అనువు, అపర్ణ, ఆకలి, అంపశయ్య, ఐరావతము, ఔషధము, హంస, యవ్వనము
ఈప్సితములు	ఇడుములు, ఈశ్వరా, ఎల్లలు, ఏమయ్యా, ఋషిపీఠం, హీనంబైన, హేమాద్రి,
ఉగాది	ఒప్పు, ఊరు, ఒకటి, ఓడ, యుక్తవయసు, హూంకరించు, హోమము.
ఒప్పు	ఉగాది, ఊరు, ఒకటి, ఓడ, యుక్తవయసు, హూంకరించు, హోమము.
కాలము	గంగిగోవు, కరుణ, ఖరము, గరళము, ఘాతుకము, క్రౌర్యము, క్షామము.
ఖిన్నుండై	కేయూరాము, ఖేదము, క్షితిపాలుడు, గీత, క్లేశము, కృపాకరా, ఘృశ్మేశ్వర,
గుమ్మరించవే	కోమలి, క్రూరమృగము, గుమ్మడి, ఘోరపాపకృతుల్
జ్ఞానసుధల్	కాలము, గౌహుతి, జ్ఞాని.
చేరువ	స్థిరము, శిరము, జేజేలు, జిహ్వ
జోతలునీకివే	ఝోరు, శ్రోతలు, సూరులు, చూడామణి, క్షోభ
పంచాగము	భావన, పరుగు, వైష్ణవము, భ్రమ, ఫలాపేక్ష, పైరగాలి, భైరవ, ప్రాకారము, భ్రౌనుదోర. వాన.
టెక్కులు చాలిక	టిక్కెట్టు, ఠీవి, డింబకా, ఢిల్లీ.

తావుల్లప్పెన్	టక్కరి, డప్పులు, డస్సెన్
డోలలనాడుచును	టోపీ, రోకు వ్యాపారి, లుప్తంబు, లోలుడు, శ్లోకము; ప్లూటో, ప్లుతము.
(ఋ)ణానుబంధమో	నాణ్యత, నైపుణ్యము, నౌక, స్నానానంతరము,
తైలము	తారక, ద్వారక, దైత్య, స్థలము, ధైర్యము, స్థైర్యము.
దృఢసంకల్పంబున్	దినకర, తీరము, స్థిరము, ధీరత, తృణము, ఋణము, కృష్ణ, ఇచ్చట, ఇంపైన, ప్రియము, రిపు.
నింబవృక్షఛాయ	నిమ్మ, నెమ్మది, నృపాలా, స్నేహ, స్నిగ్ధ.
పామరుల్	పరమ, పావన, భాష, వైష్ణవ; భ్రాత, ప్రవరాఖ్య, భ్రమరాంబ,
భీముండా	ప్రేమ, స్వీయ, పృథ్వీ, (ఈ)ప్సితములు, (పరమ)వీర
ముదమున	మోదము, (ఆ)మోదము, మోసము, పూతోట, (గౌతమ)బుద్ధుడు, బోధిని.
యమపాశ	యశోద, అమ్మ, ఔషధము, హరి, హౌరా,
రిపుసంతతి	రిక్షా, రేగుచుక్క, కృపాలు, ఋషి, ప్రేయసి.
లుప్తంబైన	లోపంబైనది, రూపాయ, (సు)లువైనది, (వి)రోధి, (కా)ళోజీ.
వెన్నల	వీరులు, పిల్లగాలి, ప్రియంవద,
సైకత	సలిలము. సతి, శైలి, శౌరి, (దా)శరథీ, స్కందము, (తిర)స్కారము, (నమ)స్కారముల్;
శోకాబ్ధి	శునకము, శుభ, సుఖాంతంబు, చుక్కలు, (నామ)స్సుమాంజలుల్;
షోడశ	శునకము, శుభ, శోకాబ్ధి, శ్రోతలు,
హైమావతి	అర్చన, అవంతి,
(కా)ళేశ్వరా	(స)లిలము, లేఖ, (కా)ళీమాత, (క)డియము;
క్షేమంబు	చిత్తశుద్ధి, క్షీరాబ్ధి; కిలకిల, శ్రీ,, (ఈ)ప్సితములు. జీవనమే
అంపము	రణము, (శ్రీ)రామ, (సు)ప్రభాతం

2.1.7 అభ్యాసము (2-b): యతి-సంయుక్తద్విత్వాక్షరాలు



క్రింది పదాలకు యతి వేసిగే పదాలను వ్రాయండి.

క్లిష్టము:
ప్రాకారంబేల:
స్వాగతవాక్కు:
వ్యాసుండప్పుడు:
శ్రీకారము:
క్ష్మానాథా:
స్మరణ:

త్ర్యంబకం:
ప్లుతము:
శ్రోత:
(స)మ్మెట:
(అ)త్త:
(దు)శ్శాసనుడు:
(ఉ)ప్పు:

2.1.8 సమాధానములు (2-b)

క్లిష్టము	కీర్తి, లిపి, కేయూరము, లేపన, కృష్ణ, రిపు, రేవు, గేయము, శ్రీకారము
ప్రాకారంబేల	వారము, భారవి, భైరవి, రామప్ప, లౌకికము, స్వాగతం.
స్వాగతపలుకులన్	సామెత, వాక్కు, స్కందము, ద్వందము, ప్రాకారం, ప్రౌఢి. (ద)ర్పము.
వ్యాసుండప్పుడు	అపర్ణ, వాసుకి, అమ్మ, అమృతము, భ్రమరము, బైదల, ఐరావత,
శ్రీకారము	రిపు, రేవు, (కీ)ర్తి, లిపి, లేపన, కృష్ణ,
క్ష్మానాథా	కరడు, సైకత, చయము, (ర)మ్యంబౌ; (ప్రక)0పన
స్మరణ	సైకత, చయము, (ర)మ్యంబౌ; (ప్రక)0పన
త్రైంబకం	తైలము, రైలు, (అ)ర్థభాగము, (అ)ర్ధమైన భాగము, లైలా, లౌక్యము,
ప్లుతము	భూమి, (భ)ల్లూకము. లోకరక్షకా, లుప్త, భోగ.
శ్రోత	ఝుమ్మని, చౌరత్వము, (అ)శోకవనము, శుభము, జోల.
(స)మ్మెట	మితము; (అ)మృతము; స్మిత; తమ్మి
(అ)త్త	(క)ర్తవ్యము; తైలము; త్రాడు; త్యాగము (హ)స్తము.
(దు)శ్శాసనుడు	(అ)ప్సరస; చాప, జై జవాన్; శౌరి (ప్ర)స్తావన.
(ఉ)ప్పు	స్ఫూర్తి; పుప్పొడి; వ్యోమము; భూమాత

2.2 ప్రాస

ప్రాస నియమాలు.

- పద్య పాదంలో రెండవఅక్షరం ప్రాస.
- ప్రథమపాదంలో ఉన్న రెండవ అక్షరంలోని హల్లు ప్రతి పాదంలోనూ రెండవ అక్షరముగా ఉండాలి. హల్లు పైని అచ్చు (ఒత్తు) ఏదైనా ఉండవచ్చు. ప్రాసాక్షరం హ్రస్వం దీర్ఘం ఏదైనా ఉండవచ్చు.
  ఉదా. కి, కో, కృ, కాం.
- ప్రాసాక్షరం సంయుక్తాక్షరం అయితే ప్రతి పాదంలో అదేసంయుక్తాక్షరం ప్రాసగా ఉండాలి.
  ఉదా. పర్వము, ఉర్వీశుల, గర్వింప, నిర్వాహము.
- ప్రాసాక్షరం ద్విత్వాక్షరం అయితే ప్రతి పాదంలోనూ ప్రాస అదే ద్విత్వాక్షరమై ఉండాలి.
  ఉదా. ఉత్తమ, కెత్తెలు, సెత్తిచ్చి, ఇత్తడి.
- ప్రాసాక్షరం బిందుపూర్వకం అయితే ప్రతి పాదంలో బిందుపూర్వకాక్షరం ఉండాలి.
  ఉదా. దంతంబుల్, కాంతా, వింతల్మేన, చింతింపన్వలె.
- ప్రాస పూర్వాక్షరం లఘువయితే ప్రతిపాదంలోనూ లఘువు, గురువైతే ప్రతిపాదంలోనూ గురువు అయ్యిండాలి.
  ఉదా: హరుణకు, కరికి, పరగి, తరము. ఉదా: శ్రీరఘురామ, గార గుణాభి, ర్వార కబంధ, తారకనామ.

2.3 ప్రాసయతి

ఒక పద్యపాదములో మొదటి అక్షరముతో యతిస్థానములో ఉన్న అక్షరమును మైత్రిచేయక ఆ పాదములోని రెండవ అక్షరముతో యతిస్థానము తరువాతి అక్షరముతో మైత్రి చేసినచో అది ప్రాసయతి అనబడును.

ఉపజాతి పద్యములయిన ఆటవెలది, తేటగీతి, సీసములకే ప్రాసయతి చెల్లుతుంది. కంద మరియు వృత్తపద్యములలో ప్రాసయతి చెల్లదు.


ప్రాసయతి నియమములు:

- ఒక పాదములో ప్రాసయతి మరొక పాదములో యతి వాడవచ్చు.
- [6]ప్రాసాక్షరం సంయుక్తాక్షరం అయితే ప్రాసయతిలో కూడా యతి తరువాతి అక్షరము సంయుక్తాక్షరమై ఉండాలి.
  ఉదా. పర్వము, ఉర్వీశుల, గర్వింప, నిర్వాహము.
- ప్రాసాక్షరం ద్విత్వాక్షరం అయితే ప్రాసయతిలో కూడా యతి తరువాతి అక్షరము ద్విత్వాక్షరమఉండాలి.
  ఉదా. ఉత్తమ, కెత్తెఱు, నెత్తిచ్చి, ఇత్తడి.
- ప్రాసాక్షరం బిందుపూర్వకం అయితే ప్రాసయతిలో కూడా యతి తరువాతి అక్షరము బిందుపూర్వకమై ఉండాలి.
  ఉదా. దంతంబుల్, కాంతా, వింతల్మేన, చింతింపన్వలె.
- ప్రాస పూర్వాక్షరం లఘువయితే ప్రాసయతిలో కూడా యతి అక్షరము లఘువై ఉండాలి.
- ప్రాస పూర్వాక్షరం గురువయితే ప్రాసయతిలో కూడా యతి అక్షరము గురువై ఉండాలి.

క్రింది ప్రసిద్ధమైన పద్యములలోని ప్రాసయతులను పరిశీలించండి.

చూడ చూడ – జాడ వేరు	ఎట్టులుండు – అట్టులుండు	సొమ్ము లిమ్మని – నమ్మికొల్వంగ	ఘనముగా – ధనము
శీరమానాథ – క్రూరునకును	ఇతర కామంబు – సతత	భక్తినీయందు – ముక్తి	ఎంచి నీకథ – కించనైతి'

2.3.1 అభ్యాసము (2-c) ప్రాసయతి పొసగే పదాలను వ్రాయండి.



ఉదా. క్లిష్టము: నష్టము, సాష్టాంగ, (అ)దృష్టంబిది.

ప్రాకారంబేల:

స్వాగతవాక్కు:

వ్యాసుండప్పుడు:

క్ష్మానాథా:

జ్వాలలు:

స్మరణ:

త్రైంబకం

ప్లుతము:

ఝుమ్మని:

జోల:

[6]సూచన: క్రొత్తగా పద్యరచన నేర్చుకొనేవారు ప్రాస స్థానములో సంయుక్తద్విత్తబిందుపూర్వకాక్షరము లేని పదాలను వాడితే పద్య రచన సులువవుతుంది.

2.3.2 సమాధానము (2-c)

క్లిష్టము	**నష్టము, సాష్టాంగ, (అ)దృష్టంబిది.**
ప్రాకారంబేల	నీకేమీ, లౌకికము, (ధృ)వీకరణ.
స్వాగతపలుకులస్	భూగోళము, రోగగ్రస్తుల, మ్రోగింది వీణ
వ్యాసుండప్పుడు	మోసెను; బోసి నవ్వు; (రా)కాసి
క్ష్మానాథా	ఓనమాలు; పానీయంబులు;
జ్వాలలు	పూలు, తేలు; ప్రేలు.
స్మరణ	కిరీటము, చిరాకు, చిరుబురులాడు, పరీక్షిత్; పురోగతము;
త్రైంబకం	(భ్రమ)రాంబ; మధురంబీ;
ఫ్లుతము	సుతుడు; (స్వయం)కృతాప; (రసి)కత.
ఝుమ్మని	రమ్ము; కమ్మిన; అమ్మలగన్న; తెమ్మీ;
జోల	పాలు; శీలుండు; రాడు; (వ)స్తాడు; కాళోజీ.



3. ఆటవెలది

ఈ వారం నేర్చుకొనేది ఆటవెలది పద్యము. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసిన తరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- ఆటవెలది పద్య లక్షణాలు.
- యతి, ప్రాసయతి సులువుగా కలపడానికి – చిట్కాలు
- సందర్భోచితంగా పద్యాన్ని వ్రాయడం
- ఛందోబద్ధమైన ఆటవెలది పద్యం వ్రాయడం.

ఈ అధ్యాయములో తరువాతి భాగములో నేను వ్రాసిన దత్తపదులు, సమస్యాపూరణములు, ఆధ్యాత్మిక భావ పద్యములు, నీతి పద్యములు, ఇతర అంశాలపై పద్యములు మరియు వాటిపై వ్యాఖ్య కూడా ఉంటుంది.

3.1 ఆటవెలది పద్యలక్షణాలు

పద్యస్థాయిలో:

- 4 పాదాలుంటాయి
- ప్రాస నియమం లేదు.

పాదస్థాయిలో:

- 1 మఱియు 3 వ పాదాలలో వరుసగా 3 సూర్యగణాలు 2 ఇంద్రగణాలుంటాయి
- 2 మరియు 4 వ పాదాలలో వరుసగా 5 సూర్యగణాలుంటాయి
- యతిస్థానము 4వ గణం మొదటి అక్షరం
- యతి బదులుగా ప్రాసయతి వాడవచ్చు

ఈ క్రింది ఆటవెలది పద్యాన్ని గుర్తుంచుకొంటే, ఆటవెలది పద్య గణాలు గుర్తుండి పోతాయి.

ఆ. వె. ఇన గణ త్రయంబు నింద్ర ద్వయంబును
హంస పంచకంబు నాటవెలది
ఇన గణ త్రయంబు నింద్ర ద్వయంబును
హంస పంచకంబు నాటవెలది

3.2 ఆటవెలది పద్య విశ్లేషణ

ఇంతకు ముందు పాఠంలో మనము చర్చించుకున్నట్టుగా:

సూర్య గణాలు: హ, న; ఇంద్ర గణాలు: నల, నగ, సల, భ, ర, త.

క్రింది ఆటవెలది పద్యాన్ని మరియు గణ విభజనను పరిశీలించండి.

సూర్య గణములు	న	III
	హ	UI
ఇంద్రగణములు	నల	IIII
	నగ	IIIU
	సల	IIUI
	భ	UII
	ర	UIU
	త	UUI

ఆ.వె. శ్రీ గణేశ నన్ను చేపట్టి దిద్దించు
పద్య విద్య నేర్వ ప్రజ్ఞ నొసగు
మాతృ భాష మీద మక్కువ పెక్కాయె
మంత్రపురికి వేల్పు! మమ్ము బ్రోవు

యతి: శ్రీ-చే	శ్రీ గ	ణేశ	నన్ను	చేపట్టి	దిద్దించు
	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U U I/త/ఇంద్ర	U U I/త/ఇంద్ర
యతి: ప-ప్ర	పద్య	విద్య	నేర్వ	ప్రజ్ఞ	నొసగు
	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	I I I/న/హ
యతి: మా-మ	మాతృ	భాష	మీద	మక్కువ	పెక్కాయె
	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U I I / భ/ఇంద్ర	U U I/త/ఇంద్ర
యతి: మం-మ	మంత్ర	పురికి	వేల్ప	మమ్ము	బ్రోవు
	U I/ హ/ సూర్య	హ	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య

మరొక పద్యాన్ని కూడా విశ్లేషిద్దాం.

ఆ.వె. ఘుల్లు ఘుల్లు మనెడి గజ్జెల సవ్వడుల్
రాజ భవన మంత రంగలింప
కైక దశరథుండు కౌసల్యయు సుమిత్ర|
పట్టు రాము వెనక గట్టి పరుగు

సూర్య గణములు	న	III
	హ	UI
ఇంద్రగణములు	నల	IIII
	నగ	IIIU
	సల	IIUI
	భ	UII
	ర	UIU
	త	UUI

యతి: ఘు-గ	ఘుల్లు	ఘుల్లు	మనెడి	గజ్జెల	సవ్వడుల్
	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	I I I / న/సూర్య	U I I / భ/ ఇంద్ర	U I U/ర/ఇంద్ర
యతి: రా-రం	రాజ	భవన	మంత	రంగ	లింప
	U I/ హ/ సూర్య	I I I / న/సూర్య	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య
యతి: కై-కౌ	కైక	దశర	థుండు	కౌసల్య	యు సుమిత్ర
	U I/ హ/ సూర్య	I I I / న/సూర్య	U I/ హ/ సూర్య	U U I/త/ఇంద్ర	I I U I/సల/ఇంద్ర
ప్రాస - యతి: పట్టు - గట్టి	పట్టు	రాము	వెనక	గట్టి	పరుగు
	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య	I I I / న/సూర్య	U I/ హ/ సూర్య	I I I / న/సూర్య

3.3 ఆటవెలది పద్య నిర్మాణము

మొదట యతి పట్టింపులేకుండా అర్థవంతమైన పద్యపాదాలు కొన్ని వ్రాసి, కొంత అవగాహన సంపాదించుకున్న తరువాత యతి గాని ప్రాసయతి గాని కలుపుకుంటూ వ్రాస్తే పద్యరచన సులువుగా వస్తుంది.

యతి మైత్రి పట్టింపు లేకుండా ఆటవెలది 1, 3 వ పాదాలు. (సూర్య-సూర్య-సూర్య-ఇంద్ర-ఇంద్ర)


సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
రాము (హ)	డపుడు (న)	చంపె (హ)	తాటక (భ)	ఒరిగెను (నల)
ద్రుపద (న)	రాజు (హ)	బిడ్డ (హ)	ద్రౌపది (భ)	హోమ గుం (ర)
గాంధి (హ)	నెహ్రు (హ)	భరత (న)	స్వాతంత్ర్య (త)	మునుతెచ్చి (సల)
మరచి (న)	యెపుడు (న)	పోకు (హ)	తెలుగు నీ (నగ)	భాషరా (ర)

యతి మైత్రి పట్టింపు లేకుండా ఆటవెలది 2, 4 పాదాలు. (సూర్య-సూర్య-సూర్య, సూర్య, సూర్య)

సూర్య	సూర్య	సూర్య	సూర్య	సూర్య
సీత	చేరె	లంక	సాధ్వి	అబల
రావ	ణ వధ	ఆయె	లోక	శుభము
హనుమ	భక్తి	లోక	మందు	లేదు
జనక	పురిన	పెరిగె	సీత	అపుడు

3.3.1 అభ్యాసము (3-a) యతి మైత్రి పట్టింపు లేకుండా ఆటవెలది 1, 3 వ పాదాలు.

యతి మైత్రి పట్టింపు లేకుండా ఆటవెలది 1, 3 వ పాదాలు ప్రయత్నించండి.



(సూర్య-సూర్య-సూర్య-ఇంద్ర-ఇంద్ర)

సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
సీత	మాత	కిచ్చె	అంజనీ	?
రామ	కథను	విన్న	?	?
రావ	ణుడిని	?	?	?
హనుమ	?	?	?	?
జనక	?	?	?	?
అన్న	?	?	?	?
బ్రోచు	?	?	?	?
క్షోభ	?	?	?	?
ప్రేమ	?	?	?	?
శ్రీ ర	ఘు	?	?	?

3.3.2 సమాధానములు (3-a).

యతి మైత్రి పట్టింపు లేకుండా. 1, 3 వ పాదాలు. (సూర్య-సూర్య-సూర్య-ఇంద్ర-ఇంద్ర)

సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
సీత	మాత	కిచ్చె	అంజనీ	పుత్రుండు
రామ	కథను	విన్న	చింతల	న్నియుతీరు
రావ	ణుడిని	గెలువ	శ్రీరాము	డే వచ్చె
హనుమ	దుమికె	వార	ధిని ఒక్క	గంతులో
జనక	రాజు	బిడ్డ	సీతామ	హాదేవి
అన్న	మాట	పైన	ఆ రామ	చంద్రుడు
బ్రోచు	రామ	భద్రు	డును నిన్ను	సతతము
క్షోభ	లన్ని	తీరు	రాముని	దయయున్న
ప్రేమ	మీర	రాము	డెప్పుడు	మాటాడు
శ్రీ ర	ఘు వర	రామ	సౌందర్య	గుణధామ

3.3.3 అభ్యాసము (3-b) యతి మైత్రి పట్టింపు లేకుండా ఆటవెలది 2, 4 వ పాదాలు

యతి మైత్రి పట్టింపు లేకుండా ఆటవెలది 2, 4 వ పాదాలు ప్రయత్నించండి.




(సూర్య-సూర్య-సూర్య, సూర్య, సూర్య)

సూర్య	సూర్య	సూర్య	సూర్య	సూర్య
సీత	చేరె	లంక	సాధ్వి	
రామ	బాణ	మదియె		
రావ	ణ వధ			
హనుమ				
జనక				

3.3.4 సమాధానము (3-b)

సూర్య	సూర్య	సూర్య	సూర్య	సూర్య
సీత	చేరె	లంక	సాధ్వి	అబల
రామ	బాణ	మదియె	తిరుగు	లేదు
రావ	ణ వధ	ఆయె	లోక	శుభము
హనుమ	భక్తి	లోక	మందు	లేదు
జనక	పురిన	పెరిగె	సీత	అపుడు

3.3.5 అభ్యాసము (3-c) యతి మైత్రి చేస్తూ ఆటవెలది 1, 3 వ పాదాలు



ఇపుడు యతి మైత్రి చేస్తూ ఆటవెలది 1, 3,వ పాదాలు వ్రాయండి. యతిస్థానము నాల్గవ గణములో ప్రథమాక్షరము.

సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
రాము (హ)	డపుడు (న)	చంపె (హ)	తాటక (భ) ?	ను గదర (నల) ?
దృపద (న)	రాజు (హ)	బిడ్డ (హ)	ద్రౌపది (భ) ?	హోగుం (ర) ?
గాంధి (హ)	నెహ్రు (హ)	భరత (న)	స్వాతంత్ర్య (త) ?	మునుతెచ్చి (సల) ?
మరచి (న)	యెపుడు (న)	పోకు (హ)	తెలుగు నీ (నగ) ?	భాషరా (ర) ?

సూర్య గణములు	న	III
	హ	UI
ఇంద్ర గణములు	నల	IIII
	నగ	IIIU
	సల	IIUI
	భ	UII
	ర	UIU
	త	UUI

3.3.6 సమాధానము (3-c)

యతిమైత్రి చేస్తూ వ్రాయండి. ఉదాహరణ

సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
రాము (హ)	డపుడు (న)	చంపె (హ)	తాటక (భ) **రా**కాసి (త)	ను గదర (నల) మూకను (భ)
దృపద (న)	రాజు (హ)	బిడ్డ (హ)	ద్రౌపది (భ) **కపి**రాజు (సల)	హోగుం (ర) మరదలు (నల)
గాంధి (హ)	నెహ్రు (హ)	భరత (న)	స్వాతంత్ర్య (త) **ఖండం**బు (త)	మునుతెచ్చి (సల) నందున (భ)
మరచి (న)	యెపుడు (న)	పోకు (హ)	తెలుగు నీ (నగ) **మాత**రా (ర)	భాషరా (ర) తెలుగు నీ (నగ)

3.3.7 అభ్యాసము (3-d). రామాయణం పైన ఒక ఆటవెలది



రామాయణం పైన ఒక ఆటవెలది పద్యం ప్రయత్నించండి.

యతి స్థానం = 4 వ గణములో మొదటి అక్షరము.

1వ పాదము	సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
2 వ పాదము	సూర్య	సూర్య	సూర్య	సూర్య	సూర్య
3 వ పాదము	సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
4 వ పాదము	సూర్య	సూర్య	సూర్య	సూర్య	సూర్య

3.4 ఆటవెలది పద్య కవనము

3.4.1 విఘ్నేశ్వర ప్రార్థన

నాజన్మస్థలమైన మంథనికి దేవుడపైనట్టి గణరాజా, విఘ్నములను బాపువాడా, నాకు నా మాతృభాష ఐన తెలుగు మీద ఎనలేని ప్రేమ అయినది. ఛందస్సును పదిమందికి చక్కగా నేర్పేనిపుణత నాకివ్వు. ఈ పుస్తకము వ్రాసేటప్పుడు నా చేయిని పట్టి దిద్దించు. మమ్ములను కరుణించు.

Oh Ganaraja, Vighnesha! Remover of all obstacles! God abode in my pious birth place, Manthani, India! I am in love with my mother tongue, Telugu. Please take my hand in yours as I write this book for students of chandassu and will me to write an effective book. Give me the expertise to teach.

ఆ.వె. శ్రీ గణేశ నన్ను చేపట్టి దిద్దించు
పద్య విద్య నేర్పు ప్రజ్ఞ నొసగు
మాతృ భాష మీద మక్కువ పెక్కాయె
మంత్రపురికి వేల్పు! మమ్ము బ్రోవు. 1.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

శ్రీ గ	ణేశ	నన్ను	చేపట్టి	దిద్దించు
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UUI /త / ఇంద్ర	UUI/త/ ఇంద్ర
పద్య	విద్య	నేర్పు	ప్రజ్ఞ	నొసగు
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య
మాతృ	భాష	మీద	మక్కువ	పెక్కాయె
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UII /భ/ సూర్య	UUI / త/ సూర్య
మంత్ర	పురికి	వేల్పు!	మమ్ము	బ్రోవు.
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య

యతి: 1. శ్రీ – చే; 2. ప-ప్ర; 3. మా-మ; 4. మం – మ.

అర్థం: శ్రీ గణేశ = విఘ్నరాజా; నన్ను చేపట్టి= నాచేయిని పట్టి; దిద్దించు = దిద్దించుము; పద్య విద్య నేర్పు = ఛందస్సును నేర్పే; ప్రజ్ఞన్+ఒసగు = ప్రజ్ఞనొసగు = నేర్పరితనమును నాకిమ్ము; మాతృభాష మీద = మాతృభాషయైన తెలుగు మీద; మక్కువ = ఇష్టము; పెక్కయె = చాలా అయినది; మంత్రపురికి వేల్పు = నా జన్మస్థలమైన మంథని గ్రామానికి దేవుడపైన వాడా; మమ్ము బ్రోవు = మా అందరిని కరుణించుము.

3.4.2 ఆచార్యదేవోభవ - 1

నాకు చక్కని విద్యాబుద్ధులను, మంచివారితో స్నేహము చేయుట, మొదలయిన గొప్పవిషయాలను నేర్పి, దారి చూపి, నేను సంపాదించుకొన్న విద్య, వినయము, సంపదలకు కారణమైన గురువులకు ఇవే నా ప్రణామములు.

I bow to all my teachers who gave me education, and taught me great traits such as associating with good people, and thus became the reason behind my success.

ఆ.వె. చదువు సంధ్య బుద్ధి సత్సంగ గరిమను
నూరి పోసి నాకు దారి జూపి
విద్య వినయ లక్ష్మి విజయార్జనంబుకు
హేతు పైన గురువు కివియె నుతులు 2.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

చదువు	సంధ్య	బుద్ధి	సత్సంగ	గరిమను
III / న/ సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	IIII/నల/ఇంద్ర
నూరి	పోసి	నాకు	దారి	జూపి
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య
విద్య	వినయ	లక్ష్మి	విజయార్థ	నంబుకు
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	IIUI /సల/ఇంద్ర	UII /భ/ఇంద్ర
హేతు	పైన	గురువు	కివియె	నుతులు
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	III / న/ సూర్య	III / న/ సూర్య

3.4.3 బాల రాముడు

రాజభవనంలో ఉరుకుతున్నరాముని పట్టుకోవడానికి రామునివెంట దశరథుడు, కైకేయి, కౌసల్య, సుమిత్ర గట్టిగా ఉరుకుతుంటే రాజభవనమంతా ఘల్లు ఘల్లు ఘల్లు మంటూ చప్పుడుతో అందంగా అలంకరించినట్టుగా ఉన్నది.

Rama Chandra was running around in the royal palace. Dasaratha, Kaikeyi, Kausalya, and Sumiyitra were running after Rama, trying to catch him. The whole royal palace was jingling beautifully with the sounds of their anklets.

ఆ.వె. ఘల్లు ఘల్లు మనెడి గజ్జెల సవ్వడుల్
రాజ భవన మంత రంగలింప
కైక దశరథుండు కౌసల్యయు సుమిత్ర
పెట్టు రాము వెనక గట్టి పరుగు 3.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

ఘల్లు	**ఘల్లు**	**మనెడి**	**గజ్జెల**	**సవ్వడుల్**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న / సూర్య	UII /భ / ఇంద్ర	UIU/ర/ ఇంద్ర
రాజ	**భవన**	**మంత**	**రంగ**	**లింప**
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య
కైక	**దశర**	**థుండు**	**కౌసల్య**	**యు సుమిత్ర**
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	IIUI /సల/ఇంద్ర
పెట్టు	**రాము**	**వెనక**	**గట్టి**	**పరుగు**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య

యతి: ఘు-గ రా-రం; కై-కౌ; పెట్టు-గట్టి (ప్రాసయతి)

అర్థం: ఘల్లు ఘల్లు మనెడి – ఘల్లు ఘల్లుమని అంటున్న; గజ్జెల సవ్వడుల్ = గజ్జెల్ల చప్పుడులు; రాజభవనమంత = రాజభవనము + అంత = రాజభవను నిండా; రంగలింప = సందడిచేస్తుండగా; దశరథుడు, కైకేయ, కౌసల్య, సుమిత్ర, రాముని పట్టుకోవడానికి పరుగులు తీస్తున్నారు.

పద్యానిర్మాణం పై వ్యాఖ్యానము:

1. మూడవపాదంలో యతి (కై-కౌ) కలవడానికి నలుగురి పేర్లు ఏ క్రమంలో వ్రాసానో పరిశీలించండి.
2. ఘల్లు ఘల్లుమంటూ పద్యాని ప్రారంభించాను చదువరులకు మనసులో ధ్వని అనుభూతిని (sound effect) ఇవ్వాలనే ఉద్దేశంతో. పద్యకవిత్వంలో పంచేంద్రియాలను ప్రేరేపించే పదాలను వాడితే చదువరులకు హృద్యంగా ఉంటుంది. (ఉదా. చల్లని గాలి, అందమైన రంగులు, నోరూరించే రుచులు, సువాసనలు, చప్పుళ్ళు)

3.4.4 సమస్యాపూరణము - ఉండి లేని దొకటె యున్నదేమొ

[7]దేదీప్యమానమగు లలితా అమ్మవారి దివ్యమంగళ స్వరూపమును చూడుము. సింహము నడుము వంటి అమ్మవారి అతిసన్నని నడుముకున్న వజ్రపు మొలత్రాడు ఉన్నదో లేదో అన్నట్టుగా ఉన్నది.

Look at the glorious most beautiful Goddess Mother Lalithambika. The diamond girdle around Her skinny waist, resembling that of a thin waist of a lioness, is as if it's not there.

ఆ.వె. జిలుగు వెలుగు రాణి శ్రీలలితా మాత
దివ్య మంగళాకృతిని గను మది
సింహమధ్య దివ్య చిద్రూపి కటిసూత్ర
ముండి లేని దొకటె యున్నదేమొ 4.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

జిలుగు	**వెలుగు**	**రాణి**	**శ్రీలలి**	**తా మాత**
III / న/ సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UII /భ/ ఇంద్ర	UUI /త/ ఇంద్ర
దివ్య	**మంగ**	**ళాకృ**	**తి ని గ**	**ను మది**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	III / న/ సూర్య
సింహ	**మధ్య**	**ది వ్య**	**చిద్రూ పి**	**కటి సూత్ర**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	IIUI/సల/ ఇంద్ర
ముండి	**లేని**	**దొకటె**	**యున్న**	**దేమొ**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య

యతులు: జి-శ్రీ; ది-తి; సిం-చి; ఉ-ఉ.

మంగళాకృతి = మంగళస్వరూపము; సింహమధ్య = సింహము నడుము వంటి సన్నని నడుము గలది.

కటి సూత్రము = నడుము చుట్టు ఉన్న మొలత్రాడు.

3.4.5 పద్యములనల్లుము.

రోజుకు ఏదో ఒక పద్యాన్ని మరువకుండా వ్రాయడముతో నిపుణత వస్తుంది. మంచి మంచి పద్యాలను వ్రాసి గొప్ప కవిగా పేరు తెచ్చుకో.

Write poettry on a daily basis so that you may become a proficient poet. Write beautiful poetry to acquire fame and recognition.

ఆ.వె. పద్య మొకటి రోజు వ్రాయంగ మరువకు
పాటవంబు నీకు ప్రాప్త మగును
పద్యములను నీవు హృద్యంబుగా నల్లి
మన్ననలను పొందు మహిత కవిగ 5.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

పద్య	**మొకటి**	**రోజు**	**వ్రాయంగ**	**మరువకు**
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	IIII/నల/ఇంద్ర
పాట	**వంబు**	**నీకు**	**ప్రాప్త**	**మగును**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య

[7]సమస్యాపూరణము "ఉండి లేని దొకటె యున్నదేమొ". సమస్య ఇచ్చినప్పుడు నేను చేసిన పూరణము.

పద్య	ములను	నీవు	హృద్యంబు	గా నల్లి
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	UUI /త/ ఇంద్ర
మన్న	నలను	పొందు	మహిత	కవిగ
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	III / న/ సూర్య

యతి/ప్రాసయతి: ప-వ్రా; పా-ప్రా; పద్య-హృద్య; మ-మ.

పాటవము = నిపుణత; హృద్యంబుగా = హృదయానికి హద్దుకొపోయేటట్టుగా; అల్లి = వ్రాసి; మన్నన = గౌరవము.

3.4.6 చుక్కలందు గాదు

పద్యము వ్రాయడానికి కావలిసిన యతిప్రాసలు సూర్య ఇంద్రగణాలు చుక్కలలో లేరు. ఛందస్సును బాగా నేర్చుకొని మంచి మంచి పద్యాలను వ్రాసి పేరుప్రతిష్టలు సంపాదించుకో.

Yati, Prasa, Surya, and Indra ganaas, you shall compose poems are not high up in the sky, but accessible to you. Write poems in the light of Chandassu to acquire fame and recognition as a poet.

ఆ. చుక్కలందు గాదు పక్కనే ఉన్నారు
ప్రాస యతులు ఇంద్రరవులు కూడ
శ్రద్ధ తోడ నేర్చి ఛందస్సు వెలుగులో
వ్రాయి పద్యములను వాసికెక్కు.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

6.

చుక్క	లందు	గాదు	పక్కనే	ఉన్నారు
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	UUI /త/ ఇంద్ర
ప్రాస	యతులు	ఇంద్ర	రవియు	కూడ
UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య
శ్రద్ధ	తోడ	నేర్చి	ఛందస్సు	వెలుగులో
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	IIIU / నల
వ్రాయి	పద్య	ములను	వాసి	కెక్కు
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య

యతి/ప్రాసయతి: చుక్క-పక్క; ప్రా-ర; శ్ర-ఛం; వ్రా-వ.

3.4.7 ఆది దంపతులు

పార్వతీశివకళ్యాణము చూడముచ్చటగా మంగళ ప్రదముగానున్నది. వారు అర్ధనారీశ్వరులై ఆదర్శ దంపతులుగా ప్రపంచానికి వేద వాక్కులా ఉన్నారు.

The auspicious wedding ceremony of Goddess Parvathi and Lord Siva is so appealing to eye; it bestows prosperity upon all who witness it. The manifestation of their bodies, two halves forming one, signifies harmony between married couples and rings the sound of Vedas.

ఆ. వె. చూడ ముచ్చటయ్యె శోభనములనీను
పార్వతీహర శుభ పరిణయంబు!
అర్ధభాగమైరి, ఆదర్శప్రాయులో
ఆది దంపతులును వేదసరళి.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

7.

చూడ	ముచ్చ	టయ్యె	శోభన	ములనీను
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UII/ భ/ ఇంద్ర	IIUI/స/ఇంద్ర
పార్వ	తీహ	ర శుభ	పరిణ	యంబు!
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III/న / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య
అర్థ	భాగ	మైరి,	ఆదర్శ	ప్రాయులౌ
UI / హ / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	UUI /త/ ఇంద్ర	UIU /ర
ఆది	దంప	తులును	వేద	సరళి
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య

యతి/ప్రాసయతి: చూ-శో; పా-ప; అ-ఆ; ఆది-వేద.

శోభనములనీను = శోభనములన్ + ఈను = మంగళకరములను కలిగిస్తూ; హర: శంకరుని; సరళి = కెరటము.

3.4.8 చీల్చి చంపి జగతి చింత దీర్చె

[8]విధ్వంస సమయములో ఎలాగైతే పరమ శివుడు మహాకోపముతో అగ్నిని కురిపిస్తాడో, అవ్విధముగా ఘోరమైన బుసలు కొడుతూ నరసింహస్వామి హిరణ్యకశిపుడిని చీల్చి చంపి, ప్రపంచ క్షోభలను అంతముచేసాడు

The way Lord Siva pours inextinguishable fire at the time of the world's destruction, Lord Nrisimhaswamy came exhaling frightening fire, tore Hiranya Kashipa apart and saved the world from agony.

ఆ.వె. విలయకాలరుద్ర భీకరకోపాగ్ని
క్రుమ్మరించు పగిది ఘోరముగను
కొట్టి కనక కశిపు పట్టి నృకేసరి
చీల్చి చంపి జగతి చింత దీర్చె. 8.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

ప్రళయ	కాల	రుద్రు	కడు క్రోధ	బడబాగ్ని
III/న / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య	IIUI/స/ఇంద్ర	IIUI/స/ఇంద్ర
క్రుమ్మ	రించు	పగిది	ఘోర	ముగను
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III/న / సూర్య	UI / హ / సూర్య	III/న / సూర్య
కొట్టి	కనక	కశిపు	పట్టి నృ	కేసరి
UI / హ / సూర్య	III/న / సూర్య	III/న / సూర్య	UII /భ/ ఇంద్ర	UII /భ/ ఇంద్ర
చీల్చి	చంపి	జగతి	చింత	దీర్చె.
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III / న/ సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య

యతి/ప్రాసయతి: ప్రళ-కడు; క్రు-ఘో; కొట్టి-పట్టి; ఛీ-చిం.

ప్రళయకాల రుద్రు = విధ్వంసంచేసేటప్పుడు శివుడు; బడబాగ్ని = ఆర్పశక్యముగాని మంటలు; పగిది=వలె; కనక కశిపు = హిరణ్యకశిపుని; నృకేసరి = నరసింహుడు.

3.4.9 సమస్యాపూర్ణము – తాండవమ్ము గొనుము దానవారి

దుర్మార్గులు నీ భార్యయగు ధనలక్ష్మిని గోడలలో, పరుపులలో, గోనెసంచీలలో, బంధించి వేయగా శివతాండవము చేస్తూ వారిపై నీవు మండిపడకుండా ఈ ఆలస్యమెందుకు చేస్తున్నావు విష్ణుమూర్తీ?

[8]హిరణ్య కశిపుని వధ చిత్రమిచ్చి, దాని పై పద్యము వ్రాయమన్నప్పుడు నేను వ్రాసిన పద్యము.

When cruel people take false custody of Your Wife, Lakshmi Devi, the Goddess of Wealth, and hide Her in the walls, mattresses, jute bags, why would You not express Your fury upon them, in a manner resembling Lord Shiva's ferocious dance without any delay?

[9]ఆ. వె. గోడలందు పరుపు గోనె సంచీలలో
కట్టివేయ ఖలులు కమల సతిని
కన్నుసెల్లి జేసి కాల్చగ కరవాల
తాండవమ్ము గొనుము దానవారి 9.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

గోడ	**లందు**	**పరుపు**	**గోనె సం**	**చీలలో**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III/న / సూర్య	UIU / ర / ఇంద్ర	UIU / ర / ఇంద్ర
కట్టి	**వేయ**	**ఖలులు**	**కమల**	**సతిని**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III/న / సూర్య	III/న / సూర్య	III/న / సూర్య
కన్ను	**సెల్లి**	**జేసి**	**కాల్చగ**	**కరవాల**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III/న / సూర్య	UII/భ/ ఇంద్ర	IIUI/సల/ ఇంద్ర
తాండ	**వమ్ము**	**గొనుము**	**దాన**	**వారి**
UI / హ / సూర్య	UI / హ / సూర్య	III/న / సూర్య	UI / హ / సూర్య	UI / హ / సూర్య

యతి/ప్రాసయతి: గో-గో; క-ఖ; క-కా; తాం-దా.

గోనె సంచీలు = ధాన్యాన్ని నిలువచేయడానికి వాడే జనుముతో తయారునేసిన పెద్ద సంచీలు; ఖలులు = దుర్మార్గులు; కమల సతిని = లక్ష్మీ దేవిని; కరవాలము = ఖడ్గము; దానవారి = విష్ణుమూర్తి.



[9]సమస్యాపూరణము "తాండవమ్ము గొనుము దానవారి." శ్రీ మహా విష్ణువును శివతాండవము చేయడు గదా! చేయించాలి! పైవిధంగా నేను పూరించాను.

4. తేటగీతి

ఈ వారం నేర్చుకొనేది తేటగీతి పద్యము. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసినతరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- తేటగీతి పద్య లక్షణాలు.
- యతి, ప్రాసయతి సులువుగా కలపడానికి – చిట్కాలు
- సందర్భోచితంగా పద్యాన్నివ్రాయడం
- ఛందోబద్ధమైన తేటగీతి పద్యం వ్రాయడం.

4.1 తేటగీతి పద్యలక్షణాలు

పద్యస్థాయిలో:

- 4 పాదాలుంటాయి
- ప్రాస నియమం లేదు.

పాదస్థాయిలో:

- 4 పాదాలలో వరుసగా 1 సూర్యగణము, 2 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు ఉంటాయి.
- యతిస్థానము 4వ గణం మొదటి అక్షరం
- యతి బదులుగా ప్రాసయతి వాడవచ్చు

ఈ తేటగీతి పద్యపాదాలను గుర్తుంచుకొంటే, తేటగీతి పద్య గణాలు గుర్తుండి పోతాయి.

సూర్యుడొక్కడుండు సురరాజులిద్దరు
దినకరద్వయంబు తేటగీతి.

4.2 తేటగీతి పద్య విశ్లేషణ

సూర్య గణములు	న	III
	హ	UI
ఇంద్ర గణములు	నల	IIII
	నగ	IIIU
	సల	IIUI
	భ	UII
	ర	UIU
	త	UUI

క్రింది తేటగీతి పద్యాన్ని మరియు పద్య గణ విభజనను పరిశీలించండి.

తే. గీ. భక్తి శ్రద్ధల మనమున భక్తులార
హరిహరాత్మజు డైన అయ్యప్ప గొలిచి
కొంగు బంగారుమున్నింప కోరవలయు
రండు జాగేల యిక మీరు రయము గాను

యతి: భ-భ	**భక్తి**	**శ్రద్ధన**	**మనమున**	**భక్తు**	**లార**
	U I/ హ/ **సూర్య**	U I I/ భ/ **ఇంద్ర**	I I I I/ నల/ **ఇంద్ర**	U I/ హ/ **సూర్య**	U I/ హ/ **సూర్య**
యతి: హ-య్య	హరిహ	రాత్మజు	డైన అ	య్యప్ప	గొలిచి
	I I I/ న/ **సూర్య**	U I I/ భ/ **ఇంద్ర**	U I U/ ర/ **ఇంద్ర**	U I/ హ/ **సూర్య**	I I I/ న/ **సూర్య**
యతి: కొం-గో	కొంగు	బంగారు	మున్నింప	గోరు	దాము
	U I/ హ/ **సూర్య**	U U I/ త/ **ఇంద్ర**	U U I/ త/ **ఇంద్ర**	U I/ హ/ **సూర్య**	U I/ హ/ **సూర్య**
యతి: రం-ర	రండు	జాగేల	యిక మీరు	రయము	గాను
	U I/ హ/ **సూర్య**	U U I/ త/ **ఇంద్ర**	I I U I/సల/**ఇంద్ర**	I I I/ న/ **సూర్య**	U I/ హ/ **సూర్య**

మరొక తేటగీతి పద్యాన్ని పరిశీలిద్దాం.

తే.గీ. కనులు కనులతో కలబడ తనువు మరచె;
వేయి యేళ్ళిడ బాటైన విరహ విభుని
సిగ్గుతో కండ్లు మూయక సీత చూసె
ప్రణయ రాగాల చేరె గోరంక చిలుక

యతి: క-క	కనులు	కనులతో	కలబడ	తనువు	మరచె;
	I I I/ న/ సూర్య	IIIU/నగ/ఇంద్ర	I I I I/ నల/ ఇంద్ర	I I I/ న/ సూర్య	I I I/ న/ సూర్య
యతి: వే -వి	వేయి	యేళ్ళిడ	బాటైన	విరహ	విభుని
	U I/ హ/ సూర్య	U I I/ భ/ ఇంద్ర	U U I/ త/ ఇంద్ర	I I I/ న/ సూర్య	I I I/ న/ సూర్య
యతి: సి-సీ	సిగ్గు	తో కండ్లు	మూయక	సీత	చూసె
	U I/ హ/ సూర్య	U U I/ త/ ఇంద్ర	U I I/ భ/ ఇంద్ర	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య
యతి: ప్ర – రం	ప్రణయ	రాగాల	చేరెగో	రంక	చిలుక
	I I I/ న/ సూర్య	U U I/ త/ ఇంద్ర	UIU/ర/ఇంద్ర	U I/ హ/ సూర్య	I I I/ న/ సూర్య

4.3 తేటగీతి పద్య నిర్మాణము

మొదట యతి పట్టింపులేకుండా అర్థవంతమైన పద్యపాదాలు కొన్ని వ్రాసి, కొంత అవగాహన సంపాదించుకున్న తరువాత యతి గాని ప్రాసయతి గాని కలుపుకుంటూ వ్రాస్తే పద్యరచన సులువుగా వస్తుంది. ఇవ్విధంగా ఆటవెలది పద్యములు చెప్పుకున్నప్పుడు చేసాము కూడా. కనుక ఇప్పుడు సూటిగా యతి, ప్రాసయతి చేస్తూ పద్య నిర్మాణంకి వెళదాము.

యతి లేక ప్రాసయతి మైత్రి చేస్తూ - క్రింది పద్య పా దాలు పూరించండి.

యతి స్థానం: 4 వ గణములోని ప్రథమాక్షరము.

4.3.1 అభ్యాసము (4-a). తేటగీతి పద్యపాదములను పూరించుము



క్రింది తేటగీతి పద్యపాదములను పూరించుము. యతి స్థానము 4 వ గణము మొదటి అక్షరము.

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
కృష్ణ	లీలలు	విన్నంత	హృదయ	మంత
గోపి	కలు చేరి	గోపాలు	కొలువు	?
వలువ	లను కృష్ణు	డప్పుడు	x ?	?
కంత	మును ఛేద	?	x ?	?
పాండ	?	?	x ?	?
మురళి	?	?	x ?	?
అర్జు	?	?	x ?	?
సమర	?	?	x ?	?
చక్ర	?	?	x ?	?
వెన్న	?	?	x ?	?

4.3.2 సమాధానము (4-a)

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
కృష్ణ	లీలలు	విన్నంత	హృదయ	మంత
గోపి	కలు చేరి	గోపాలు	కొలువు	లోన
వలువ	లను కృష్ణు	డప్పుడు	కొలను	గట్టు
కంఠ	మును ఛేద	మున్ జేసె	కౌస్తు	భధరు
పాండ	వుల గావ	జన్మంబు	బడిసె	నేమొ
మురళి	నూదుచున్	ముంచెను	మోహ	సుధల
అర్జు	నుని రథ	మ్మలరించె	నాంజ	నేయు
స్మర	శంఖంబు	నూదెనా	శౌరి	కృష్ణు
చక్ర	మునులేపె	భీష్ముపై	చక్రి	అపుడు
వెన్న	దొంగయై	యెతెంచె	విష్ణు	మూర్తి

4.3.3 అభ్యాసము (4-b). కృష్ణుని పైన ఒక తేటగీతి పద్యాన్ని ప్రయత్నించుము

పైన ఉన్న పదములను ఆధారముగా జేసుకొని కృష్ణుని పైన ఒక తేటగీతి పద్యాన్ని ప్రయత్నించుము.



సూర్య ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

సూర్య గణములు	న	III
	హ	UI
ఇంద్ర గణములు	నల	IIII
	నగ	IIIU
	సల	IIUI
	భ	UII
	ర	UIU
	త	UUI

4.3.4 సమాధానము (4-b)

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
వెన్న	దొంగయై	యెతెంచె	విష్ణు	మూర్తి
గోపి	కలు గోరి	గోపాలు	కొలువు	చేర
మురళి	నూదుచున్	ముంచెను	మోహ	సుధల
కృష్ణ	లీలలు	విన్నంత	హృది	ద్రవించు

4.3.5 అభ్యాసము (4-c). ఒక తేటగీతి పద్యాన్ని ప్రయత్నించుము.



పైన ఉన్న పదములను లేక మీకిష్టమైన పదములను ఆధారముగా తీసుకొని ఒక తేటగీతి పద్యాన్ని ప్రయత్నించుము.

సూర్య ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

సూర్య గణములు	న	III
	హ	UI
ఇంద్ర గణములు	నల	IIII
	నగ	IIIU
	సల	IIUI
	భ	UII
	ర	UIU
	త	UUI

4.3.6 సమాధానము (4-c)

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
అర్జు	ముని రథ	మ్ము లరించె	నాంజ	నేయు
సమర	శంఖంబు	నూదెనా	శౌరి	కృష్ణు
భీష్మ	శరధాటి	కార్జును	భీతి	బొందె
చక్ర	మునులేపె	భీష్ముపై	చక్రి	అపుడు
పాండ	వుల గావ	జన్మంబు	బడిసె	నేమొ

4.4 తేటగీతి పద్య కవనము

4.4.1 ఆచార్యదేవోభవ – 2

ఉషారామేషా! చిన్నప్పుడు నేను అజ్ఞానినై పనికిమాలిన తప్పుడు త్రోవలలో వెళుతున్నప్పుడు నాకు నీవొక గురువువై, మార్గదర్శకునివై, కళ్ళుతెరిపించి, నన్ను ఒక సన్మార్గములోనికి తీసికొని పోయిన గురువు నీవే. నీకు మ్రొక్కెదను.

Professor Ramesh Karne! in my childhood, when I was going in a totally wrong path you opened my eyes and put me in the right path which brought me success to my life in many respects. I bow before you.

తే. గీ. తప్పుటప్రాచ్య దిశ నేను తనరు వేళ
దుర్విచారాంధకారపు త్రోవ త్రెంచి
గురువువై నాకు మార్గమ్ము గూర్చు ఘనత
మ్రొక్కెద ఉషారమేశుకు ముదము మీర 10.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
తప్పు	**టప్రాచ్య**	**దిశ నేను**	**తనరు**	**వేళ**
UI / హ	UUI / త	IIUI / సల	III / న	UI / హ
దుర్వి	**చారాంధ**	**కారపు**	**త్రోవ**	**త్రెంచి**
UI / హ	UUI / త	UII / భ	UI / హ	UI / హ
గురువు	**వై నాకు**	**మార్గమ్ము**	**గూర్చు**	**ఘనత**
III / న	UUI / త	UUI / త	UI / హ	III / న
మ్రొక్కె	**ద ఉషా ర**	**మేశుకు**	**ముదము**	**మీర**
UI / హ	IIUI / సల	UII / భ	III / న	UI / హ

4.4.2 శ్రీమతి కొల్లరపు జలజా రాణికి

నా భార్యామణి జలజా! నేను రాత్రింబవళ్ళు అనకుండా రెండుసంవత్సరములు ఈ "పద్యరచనామృతబోధిని" పుస్తకము వ్రాయుటలో పూర్తిగా నిమగ్నుణ్ణి అయిపోయినప్పుడు, నీవు సమస్త సంసారబాధ్యతలు తీసికొని నన్ను ఈ పుస్తకము వ్రాయడములో విజయవంతుణ్ణి చేసావు. నీవు ధన్యురాలవు.

Beloved Jalaja! When I was working day and night for two years writing this "Padya Rachanamrutha Bodhini" book, you took completely responsibility of the family, and made me successful in finishing this book. I am ever grateful to you

తే. గీ. రెండు సంవత్సరములు నే రేయిపగలు
పుస్తక రచన ధ్యాసలో మునిగి దేల
సకలసంసార బాధ్యతల్ సంతరించి
చెలగి కృతిన నన్ కృతకృత్యు జేసినట్టి
ధర్మపత్ని జలజ బహు ధన్యురాలు 11.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

యతులు/ప్రాసయతులు: రెం-రే; పు- ము; స-సం; చె-జే

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
రెండు	**సంవత్స**	**రములు నే**	**రేయి**	**పగలు**
UI / హ	UUI / త	IIIU / నగ	UI / హ	III / న

పుస్త	**క రచన**	**ధ్యాసలో**	**మునిగి**	**దేల**
UI / హ	IIII / నల	UIU / ర	III / న	UI / హ
సకల	**సంసార**	**బాధ్యతల్**	**సంత**	**రించి**
III / న	UUI / త	UIU / ర	UI / హ	UI / హ
వెలగి	**కృతిన నస్**	**కృతకృత్యు**	**జేసి**	**నట్టి**
III / న	IIIU / నగ	IIUI / సల	UI / హ	UI / హ
ధర్మ	**పత్ని జ**	**లజ బహు**	**ధన్య**	**రాలు**
UI / హ	UII / భ	IIII / నల	UI / హ	UI / హ

4.4.3 భక్తి. అయ్యప్ప.

భక్తులారా! భక్తి శ్రద్ధలతో మన మనస్సులో హరిహరుల పుత్రుడైన అయ్యప్పస్వామిని కొలిచి మనకు సకల సౌభాగ్యాలనుప్రసాదింపమని కోరాలి. త్వరగా రండి! ఆలస్యమెందులకు?

Hey devotees! Let's pray to Lord Ayyappa, son of Shiva and Vishnu, for bestowing us with prosperity. Come quickly! Why delay?

తే. గీ. భక్తి శ్రద్ధల మనమున భక్తులార
హరిహరాత్మజు డైన అయ్యప్ప గొలిచి
కొంగు బంగారుమున్నింప కోరవలయు
రండి జాగేల యిక మీరు రయము గాను 12.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
భక్తి	**శ్రద్ధల**	**మనమున**	**భక్తు**	**లార**
UI / హ	UII / భ	IIII / నల	UI / హ	UI / హ
హరిహ	**రాత్మజు**	**డైన అ**	**య్యప్ప**	**గొలిచి**
UI / హ	UII / భ	UIU / ర	UI / హ	III / న
కొంగు	**బంగారు**	**మున్నింప**	**కోర**	**వలయు**
UI / హ	UUI / త	UUI / త	UI / హ	III / న
రండి	**జాగేల**	**యిక మీరు**	**రయము**	**గాను**
UI / హ	UUI / త	IIUI / సల	III / న	UI / హ

యతి: భ-భ; హ-య్య; కొం-కో; రం-ర

హరిహరాత్మజు డైన = విష్ణువుశివుల పుత్రుడైన; అయ్యప్ప గొలిచి = అయ్యప్ప స్వామిని కొలచి; కొంగు బంగారుమున్నింప = సకలసౌభాగ్యాలను ఇమ్మని; రయముగాను = అతిత్వరగా.

4.4.4 విరహము. సీతారాములు.

వేలసంవత్సరాల ఎడబాటు తరువాత ఎదురు పడ్డ రాముని చూపులతో తనచూపులు మిళితమై సీత పరవశించింది. సిగ్గుపడ్డా కనులను మూయకుండా రామునికళ్ళలోకే చూస్తూ ఉండిపోయింది. సీతారాముల వలపులు చిలకాగోరింకల లాగా ప్రణయరాగాలతో తేలాయి.

Having met after many a thousand years, Rama and Sita stared at each other for long time. Having carried away, Sita though shy, could not resist staring at Rama. Their hearts filled with ecstasy like two love birds.

తే.గీ. కనులు కనులతో కలబడ తనువు మరచె;
వేయి యేళ్ళిడ బాటైన విరహ విభుని
సిగ్గుతో కండ్లు మూయక సీత చూసె
ప్రణయ రాగాల చేరె గోరింక చిలుక 13.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
కనులు	**కనులతో**	**కలబడి**	**తనువు**	**మరచె;**
I I I/న	I I I U/నగ	I I I I/నల	U I/హ	U I/హ
వేయి	**యేళ్ళిడ**	**బాటైన**	**విరహ**	**విభుని**
U I/హ	U I I/భ	U U I / త	I I I / న	I I I / న
సిగ్గు	**తో కండ్లు**	**మూయక**	**సీత**	**చూసె;**
U I / హ	U U I / త	U I I / భ	U I / హ	U I / హ
ప్రణయ	**రాగాల**	**చేరెగో**	**రింక**	**చిలుక**
I I I/న	U U I / త	U I U / ర	U I / హ	I I I / న

యతి: క-క; వే-వి; సి-సీ; ప్ర-రం.

ప్రతిపదార్థం: కలబడి = పెనవేసుకొని; తనువు మరచి = పరవశమై; వేయి యేళ్ళిడ బాటైన = వేలసంవత్సరాలుగా దూరమున్న; విరహ విభుని = విరహముతో నున్న స్వామిని; ప్రణయ రాగాల = శృంగారభావనలను.

4.4.5 ఈనాడు సంస్థ - తెలుగువెలుగు

[10]ఓ తెలుగు వాడా! తెలుగు కవితలు చెఱకురసానికన్నా తీపి. తెలుగుభాష అనే అమృతాన్ని స్వీకరించడానికి తెలుగు పద్యముల చదువుము.

Hey Telugu person! Telugu poetry is sweeter than cane sugar juice. To enjoy the nectar of Telugu language, read Telugu poems.

తే. గీ. కమ్మని చెఱకుగడల రసమ్ము కన్న
తెలుగు పద్యమ్ము హృద్యమ్ము తీపిగాదె
తెలుగు భాషామృతము గ్రోలి తృప్తి పొంద
తెలుగు వెలుగును చేరుమో తెలుగు బిడ్డ. 14.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
కమ్మ	**ని చెఱకు**	**గడల ర**	**సమ్ము**	**కన్న**
U I/హ	I I I I/నల	I I I I/నల	U I/హ	U I/హ
తెలుగు	**పద్యమ్ము**	**హృద్యమ్ము**	**తీపి**	**గాదె**
III / న	UUI/త	UUI/త	U I/హ	U I/హ
తెలుగు	**భాషామృ**	**తము గ్రోలి**	**తృప్తి**	**పొంద**
III / న	U U I / త	IIUI (సల)	U I / హ	U I / హ
తెలుగు	**వెలుగును**	**చేఱుమో**	**తెలుగు**	**బిడ్డ**
I I I/న	I I I I / నల	U I U / ర	I I I/న	U I/హ

ప్రాసయతి: కమ్మ – సమ్ము: యతులు: తే-తీ; తె – తృ – తె-తె.

హృద్యంబు = మనసును ఆకట్టుకొనేది; గ్రోలి = త్రాగి;

[10]ఈనాడు సంస్థ వారి తెలుగు వెలుగు మాసపత్రిక ఫిబ్రవరి 2017 సంచికలో శ్రీ రావికంటి శ్రీనివాస్ గారు “మంథని పీపుల్ పద్యాసాధన బృందము” గుఱించి వ్రాసిన వ్యాసములో నా మాటగా అందించిన ఒక పద్యము.

4.4.6 దత్తపది. తమన్న, సమాంత, త్రిశ, కాజల్

[11]ఇది దత్తపది. తమన్న, సమాంత, త్రిశ, కాజల్ వాడి అన్యార్థములలో ఒక పద్యం వ్రాయమన్నారు. క్రింద ఎలా పూరించానో పరిశీలించండి. మీరూ ఇలాంటిదోకటి ప్రయత్నించండి.

తే.గీ. భ్రా'**త మన్న**'నయు '**సమాంత**'రముగ ధర్మ
మై'**త్రి శ**'పథంబు కై రాము మ్రాను వెనుక
పొంచి క్రూరుడౌ వాలిని త్రుంచె, అంత
వాటి'**కా జల**' మోదంబు వన్నెలీనె. 15.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
భ్రా'త	**మన్న'న**	**యు 'సమాంత'**	**రముగ**	**ధర్మ**
U I/హ	UII/భ	I I U I/సల	III / న	U I/హ
మై'త్రి	**శ'పథంబు**	**కై రాము**	**మ్రాను**	**వెనుక**
U I/హ	IIUI/సల	U U I / త	U I/హ	III/న
పొంచి	**క్రూరుడౌ**	**వాలిని**	**త్రుంచె,**	**అంత**
U I/హ	UIU / ర	UII/భ	U I / హ	U I / హ
వాటి	**'కా జల'**	**మోదంబు**	**వన్నె**	**లీనె**
U I/హ	UII/భ	U U I / త	U I/హ	U I/హ

యతులు: భ్రా-ర; మై-మ్రా; ప్రాసయతి: పొంచి-త్రుంచె; యతి: వా-వ.

4.4.7 సమస్యాపూరణము. దోషమే కాదు జేయుట దొంగ తనము

[12]శ్రీకృష్ణునికి తనకు ప్రియమైన వెన్నను అందజేసి మోక్షమును సంపాదించుకోవాలనే ఆశతో గోపికలుగా పుట్టిన మునులు మరియు ఋషుల ఇళ్లనుండి చిన్ని కృష్ణుడు వారికి మోక్షము కలిగించాలని వెన్నను దొంగిలించుట దోషమేగాదు.

Monks and sages took birth as Gopikas (cowherdess) and Gopalakas (cowherds) in Vrepalle village with a desire to achieve salvation by offering butter to the little boy Krishna who is the incarnation of God Sri Maha Vishnu. In such a situation Lord Sri Maha Vishnu stealing butter and in return granting moksha to monks and sages does not construe a wrong doing at all.

తే.గీ. మోక్ష కాముకు లైనట్టి మునులు ఋషులు
పుట్టి గోపికలుగ, వెన్న బెట్ట గోర
చిన్ని కృష్ణుండు హరియించ వెన్నవెలమి
దోషమే కాదు జేయుట దొంగ తనము! 16.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
మోక్ష	**కాముకు**	**లైనట్టి**	**మునులు**	**ఋషులు**
U I/హ	UII/భ	UUI / త	III / న	III / న
పుట్టి	**గోపిక**	**లుగ, వెన్న**	**బెట్ట**	**గోర**
U I/హ	UII/భ	IIUI/సల	U I/హ	U I/హ

[11]దత్తపది అష్టావధానములో ఒక ప్రక్రియ. పృచ్ఛకుడిచ్చిన పదాలను వాడి అవధాని ఒక పద్యము చెప్పాలి. అన్యార్థములో చెప్పమని అంటే ఇచ్చిన పదాలను ఇచ్చినట్టుగా వాడకుండా పద్యము చెప్పాలి.

[12]సమస్య "దోషమే కాదు జేయుట దొంగ తనము". అలా ఎలా అవుతుంది? కాదు గదా! దీన్ని సంభవము చేయాలి. ఇది నా పూరణము. పరిశీలించండి.

చిన్ని	**కృష్ణుండు**	**హరియించ**	**వెన్న**	**నెలమి**
U I/హ	UUI / త	IIUI/సల	U I / హ	III / న
దోష	**మే కాదు**	**జేయుట**	**దొంగ**	**తనము.**
U I/హ	UUI/త	UII/భ	U I/హ	III / న

యతులు/ప్రాస యతులు: మో – ము; పట్టు – పెట్టు; చిన్ని-వెన్న; దో-దొం:

కాముకులు = కోరికగలవారు; వెన్నన్ + ఎలమి = వెన్నసెలిమి = వెన్నను సంతోషముగా.

4.4.8 వర్ణన. పుత్రకామేష్టియాగము.

[13]ఇది వర్ణన. పుత్రకామేష్టి యాగము ఫోటో ఇచ్చి "ఈ ఫోటో పైన ఒక పద్యము వ్రాయండి" అన్నప్పుడు నేను వ్రాసినది.

దశరథ చక్రవర్తి భార్యలతో గూడి పుత్రకామేష్టి యాగము చేయగా చివరకు అగ్నిదేవుడు సంతృప్తి బొంది ఫలపు కుండనిచ్చాడు.

Emperor Dasaratha performed Putra Kamesti yagam. Agni Deva, the Fire God, having pleased appeared before Dasaratha and gave him a golden pot filled with payasamu. (For those readers who don't know what happened later, Dasaratha shared the payasamu with his three wives (Kausalya, Sumitra, and Kaikeyi), who gave birth to Rama, Lakshmana, Bharatha, and Shatrughna.

తే. చక్రవర్తి దశరథుడు సతుల గూడి
పుత్రకామేష్టి సలిపెను పు త్రుగోరి
అగ్నిదేవుడు తృప్తితో అంతమందు
కుండమున లేచి పాయసకుంభ మిచ్చె 17.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
చక్ర	**వర్తి ద**	**శరధుడు**	**సతుల**	**గూడి**
U I/హ	UII/భ	IIII / నల	III / న	U I/హ
పుత్ర	**కామేష్టి**	**సలిపెను**	**పు త్రు**	**గోరి**
U I/హ	UUI / త	IIII / నల	U I/హ	U I/హ
అగ్ని	**దేవుడు**	**తృప్తితో**	**అంత**	**మందు**
U I/హ	UII/భ	UIU/ ర	U I / హ	U I/హ
కుండ	**మున లేచి**	**పాయస**	**కుంభ**	**మిచ్చె**
U I/హ	IIIU / సల	UII / భ	U I/హ	U I/హ

యతులు: చ-స; పు – పు; అ-అం; కుం-కుం.

పుత్రకామేష్టి = పుత్రకామేష్టి యాగము; సలిపెను = చేసెను.

4.4.9 శ్రీకృష్ణ తులాభారము.

వర్ణన. శ్రీకృష్ణ తులాభారము ఫోటో ఇచ్చి "ఈ ఫోటో పైన ఒక పద్యము వ్రాయండి" అన్నప్పుడు నేను వ్రాసినది.

సత్యభామ తన ఖజానాలోనున్న సకల ఆభరణాలనేకాకుండా గనులలోనున్న వెండిబంగారాలను తోడితెచ్చికృష్ణుణితో తూచినా అవి సరిపోలేదు. రుక్మిణి ఒక తులసిదళాన్ని భక్తితో వేస్తే అది తూగింది. శ్రీకృష్ణుడు భక్తియొక్క గొప్పదనాన్ని ప్రపంచానికి ఇవ్విధ్ధముగా చాటి నారదుడిని, రుక్మిణిని, సత్యభామను, మరియు పారిజాత వృక్షమును కూడా చరితార్థుల చేశాడు.

[13]వర్ణన అష్టావధానములో ఒక ప్రక్రియ. పృచ్ఛకుడిచ్చిన విషయముపై అడిగిన రకమైన పద్యములో అవధాని వర్ణించాలి.

Lord Krishna who is known as "Natana Sutra Dhaari" meaning one who manipulates by creating situations to prove his point, proved to the world that devotion to God carries more weight than materialistic things such as gold, silver, etc. Satyabhama makes a deal with Narada to give him Krishna's weight in gold so that she can buy Krishna back from Narada. No amount of gold that Satyabhama put on the scale could equal Krishna's weight. Rukmini, with a devoted heart, then put a Tulasi dalam on the scale, and it weighed more than Lord Krishna.

Lord Krishna, with his skilled manipulation ran this drama and proved to the world that Bhakti (devotion) outweighs materialistic things such as gold and silver, And thus, through this story Lord Krishna put Narada, Rukmini, Satyabhama, and also the heavenly Parijaata vriksham in the annals of the Puranas, making the four eternal.

తే. గీ. బొక్కసము నిండ నుండెడి భూషణములు
వెండి బంగారు గనులన్ని వెలికి తెచ్చి
తూచ, కృష్ణుడు తూగడు తులసి తప్ప
భక్తి గరిమను చాటగ యుక్తి తోడ
నారదున్ రుక్మిణీసత్యపారిజాత
ములను చరితార్థులనుసేసె మురహరి కథ. 18.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
బొక్క	**సము నిండ**	**నుండెడి**	**భూష**	**ణములు**
U I/హ	IIUI/సల	UII / భ	U I/హ	III / న
వెండి	**బంగారు**	**గనులన్ని**	**వెలికి**	**తెచ్చి**
U I/హ	UUI / త	IIUI/సల	III / న	U I/హ
తూచ,	**కృష్ణుడు**	**తూగడు**	**తులసి**	**తప్ప**
U I/హ	UII/భ	UII/భ	III / న	U I/హ
భక్తి	**గరిమను**	**చాటగ**	**యుక్తి**	**తోడ**
U I/హ	IIII / నల	UII/భ	U I/హ	U I/హ
నార	**దున్ రుక్మి**	**ణీ సత్య**	**పారి**	**జాత**
U I/హ	UUI / త	UUI / త	U I/హ	U I/హ
ములును	**చరితార్థు**	**లను సేసె**	**మురహ**	**రికథ**
III / న	IIUI/సల	IIUI/సల	III / న	III / న

బొక్కసము = ఖజానా లేక కోశాగారము; వెలికితెచ్చి = తోడుకొని తీసికొని వచ్చి; గరిమను = గొప్పదనాన్ని.

4.4.10 గుహుడు – రాముడు

శ్రీరాముని పాదధూళి సోకగానే ఒక రాయి ఆడమనిషి (అహల్య) గా మారింది. ఆయన ఈ రోజు నావలో కూర్చుంటే నా నావ ఏమవుతుందో? అయినా, రామసేవకు నోచిన బ్రతుకు ఎప్పుడుకూడా సార్థకమే అవుతుంది, మోక్షమొందుతుంది.

With a touch of dust from Sri Rama's feet brushing upon a rock, the rock transformed into a woman (Ahalya). Today when Sri Rama sits in my boat, I wonder and worry about what may happen to my boat which is my livelihood. However, I shouldn't worry because one who is dedicated to Sri Rama's service will only improve and attain salvation. I am quite fortunate.

తే. గీ. పాద ధూళి సోకగ రాయి పడతి అయ్యె
నేడు నానావకేమైన కూడునేమొ?
రామ సేవకు నోచిన బ్రతుకు ధరణి
మ్రోడు బారునా కలనైన? మోక్ష మొందు! 19.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
పాద	**ధూళి సో**	**కగ రాయి**	**పడతి**	**యయ్యె**
U I/హ	U I U / ర	I I U I / సల	III / న	U I/హ
నేడు	**నానావ**	**కేమైన**	**కూడు**	**నేమొ?**
U I/హ	UUI / త	UUI / త	U I/హ	U I/హ
రామ	**సేవకు**	**నోచిన**	**బ్రతుకు**	**ధరణి**
U I/హ	UII/భ	UII/భ	III / న	III / న
మోడు	**బారునా**	**కలనైన?**	**మోక్ష**	**మొందు!**
U I/హ	UIU/ ర	IIUI/ సల	U I/హ	U I/హ

యతి/ప్రాసయతి: పా-ప; నేడు – కూడు; రా-బ్ర; మో-మో.

4.4.11 అగ్ర గురుశిష్య భాగ్యంబు

[14]దేవుడు దిగివచ్చి నీకేమి కావాలంటే, నా శిష్యగణానికి హిమాలయపర్వతశిఖరాలయెత్తు పద్యసాహిత్యవిద్యలనిమ్మని కోరుకుంటాను, పురాణేతిహాసాలలో పేర్కొన్న దివ్యమైన గురుశిష్యుల అనుబంధానికి ప్రతిబింబమవగా.

If God comes to me and asks "Hey teacher what's your wish?" I will reply "Give my students Telugu sahitya knowledge that will reach the Himalayas; as gurus wished for their students as described in the sacred Hindu Puranas and Itihaasas."

తే. దేవుడే వచ్చి నాకోర్కె తీర్తుననగ
శిష్య సమితికి హిమగిరి శిఖర మెత్తు
విద్య నిమ్మని గరువుగా వినతు లిడిదు!
అగ్ర గురుశిష్య భాగ్యంబు నలరురీతి! 20.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
దేవు	**డే వచ్చి**	**నాకోర్కె**	**తీర్తు**	**ననగ**
U I/హ	U U I/త	U U I/త	U I/హ	III/న
శిష్య	**సమితికి**	**హిమగిరి**	**శిఖర**	**మెత్తు**
U I/హ	IIII / నల	IIII /నల	III/న	U I/హ
విద్య	**నిమ్మని**	**గరువుగా**	**వినతు**	**లిడిదు!**
U I/హ	UII/భ	IIIU / నగ	III / న	III / న
అగ్ర	**గురుశిష్య**	**భాగ్యంబు**	**నలరు**	**రీతి**
U I/హ	IIUI/సల	UUI/త	III / న	U I/హ

యతి/ప్రాసయతి: దే-తీ; శి-శి; వి-వి; అ-అ.

[14]గురుపూర్ణిమ నాడు మంథని పద్యాసాధన బృందములో నన్ను ప్రశంసిస్తూ వ్రాసిన శిష్యగణ పద్యాలకు స్పందించి నేను బృందములో వ్రాసిపెట్టిన పద్యము.

4.4.12 మంథని కీర్తి -1

[15]నమ్మశక్యముగాని మంథనీ లోని గోదావరీ పుష్కరాలను చూసి ముగ్ధుడయి ముక్కుమీద వేలు వేసుకున్నాను. మంథనీ చరిత్ర గురించి మీరు విడమఱచి చెబుతుంటే వినాలని ఉబ్బూతలూగుతున్నాను.

It's unbelievable. I am truly thrilled to witness Godavari Pushkaraalu in the Manthani village agrahara. I am excited to hear from you the great history of Manthani in detail.

తే. మంత్రపురి గంగ పుష్కర మహితముగని
ముగ్ధుడనయితి వేల్వేసి ముక్కు పైన
వినగ ఉబ్బూత లూగుచు వేచియుంటి
విమల గరిమ విడమఱచి విశదపఱుప. 21.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
మంత్ర	**పురి గంగ**	**పుష్కర**	**మహిత**	**ముగని**
U I/హ	IIUI/సల	UII/భ	III / న	U I/హ
ముగ్ధు	**డనయితి**	**వేల్వేసి**	**ముక్కు**	**పైన**
U I/హ	IIII / నల	UUI / త	UI/ హ	U I/హ
వినగ	**ఉబ్బూత**	**లూగుచు**	**వేచి**	**యుంటి**
III / న	UUI / త	UII/భ	UI/ హ	UI/ హ
విమల	**గరిమ వి**	**డమఱచి**	**విశద**	**పఱుప**
III / న	IIII / నల	IIII / నల	III / న	III / న

యతులు:/ప్రాసయతులు: మం-మ; ము-ము; వి-వే; వి-వి.

మంత్రపురి = మంథని అగ్రహారము; గంగ పుష్కరము = గోదావరి పుష్కరము;

4.4.13 రావికంటి రామయ్య - ఎం. ఏ. ఖాదర్

నాకు చిన్నప్పుడు తెలుగు పద్యసాహిత్యం నేర్పిన గురువర్యులు కీ.శే. రావికంటి రామయ్య గారి విగ్రహము మా స్వగ్రామమైన మంథని లో ఆవిష్కరణ గావించిన సందర్భములో విడుదల చేసిన పుస్తకములో నేను వ్రాసిన కొన్ని పద్యములలో ఇది ఒకటి.

మంచితనము చాలా ఉన్నచో చండశాసనుని మండెడి గుండెలు వెన్న కుండ వలె చల్లబడతాయి. ఉపాధ్యాయుడు రావికంటి (రామయ్య సారు) తన మంచితనముతో చండశాసనుడైన ప్రధానోపాధ్యాయున్ని (ఎం. ఏ. ఖాదర్ గారిని) చల్లబడగొట్టేవారు.

A truly humble and sincere person sobers a very strict person, who severely punishes wrong doing with no mercy.

తే. మెండు మంచితనమ్మున్న బండెడంత
చండశాసను మండెడి గుండె యైన
నిండిపోవు చల్లని వెన్న కుండ వోలె!
రావికంటి కలుపుగోలు రంజిలు మది 22.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

---

[15]ఈ పద్యమును నేను నా జన్మస్థలమైన మంథని గ్రామాన్ని ప్రశంసిస్తూ వ్రాసినది. మంథని వైదిక సంస్థ (హైదరాబాదు) ప్రారంభోత్సవ సమయములో "మంథని వైదిక సంస్థ – ధర్మశాల దర్శనం" అని అచ్చు వేయబడ్డ పుస్తకంలో "మంథెన్నా నా? కాదు మహా మంథెన్న" అని నేను వ్రాసిన పద్య నాటకములోనిది ఈ పద్యము. గోదావరి పుష్కరాల సమయంలో ఒక కవి మంథనీకి వచ్చి అక్కడి వాస్తవ్యుడైన మరొక కవితో మంథనీ గ్రామము గుఱించి జరిగిన పద్యసంభాషణ; నా ఊహాత్మకం. ఇలాంటిది మీరూ ప్రయత్నించండి.
ఛందోబద్ధ పద్యరచన నేర్చుకోనండి. మీకూ ఇలాంటి చక్కని అవకాశాలు తప్పకుండా వస్తాయి.

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
మెండు	**మంచిత**	**నమ్మున్న**	**బండె**	**డంత**
U I/హ	UII / భ	UUI / త	U I/హ	U I/హ
చండ	**శాసను**	**మండెడి**	**గుండె**	**యైన**
U I/హ	UII / భ	UII / భ	U I/హ	U I/హ
నిండి	**పోవు చ**	**ల్లని వెన్న**	**కుండ**	**వోలె!**
U I/హ	UIU/ర	IIUI / సల	U I/హ	U I/హ
రావి	**కంటి క**	**లుపుగోలు**	**రంజి**	**లు మది**
U I/హ	UII / భ	IIUI / సల	U I/హ	III / న

యతులు/ప్రాసయతులు: మెండు-బండె; చండ-గుండె; నిండి-కుండ; రా-రం.

చండశాసనుడు = తప్పుచేస్తే నిర్దాక్షిణ్యంగా శిక్షించేవాడు; రంజిలు = సంతోషపరచు.

4.4.14 వీర రసం. రామ బాణము-1

యుద్ధానికి సిద్ధమైన రాముడు తన విల్లును వంచి పట్టుకొని దానిని పరీక్షించుచూ తాకగా వచ్చిన శబ్దముతో ఆకాశము, భూమి, దశదిశలు దద్దరిల్లాయి. రాక్షసులకు ఆ శబ్దము యమునిపిలుపులాగా గోచరించింది.

While Sri Rama was getting ready for war, He bent His bow and checked its tension, the sound thus came shook the sky, earth, and the ten directions. It sounded as if Yama was terrifying the rakshasas.

తే. యుద్ధ సన్నద్ధు డై వింటి నొడచి పట్టి
దాశరథి దానినొకసారి తాకినంత
దద్దరిల్లెను వినువీధి, ధరణి, దిశలు
యముని పిలుపయ్యె శబ్దమా అసురులకును 23.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
యుద్ధ	**సన్నద్ధు**	**డై వింటి**	**నొడచి**	**పట్టి**
U I/హ	UUI / త	UUI / త	III / న	U I/హ
దాశ	**రథి దాని**	**నొకసారి**	**తాకి**	**నంత**
U I/హ	IIUI / సల	IIUI / సల	U I/హ	U I/హ
దద్ద	**రిల్లెను**	**విను వీధి**	**ధరణి**	**దిశలు**
U I/హ	UII / భ	IIUI / సల	III / న	III / న
యముని	**పిలుపయ్యె**	**శబ్దమా**	**అసురు**	**లకును**
III / న	IIUI / సల	UIU / ర	III / న	III / న

యతులు/ప్రాసయతులు: యు-ఒ; దా-తా; ద-ధ; య-అ.

సన్నద్ధుడై = సిద్ధమైనవాడై; వింటిని = ధనుస్సును; దాశరథి= శ్రీరాముడు; వినువీధి = ఆకాశ మార్గములు; ధరణి = భూమి.

4.4.15 వీర రసం. రామ బాణము-2

శ్రీరాముడు యుద్ధరంగములో బాణాలు వేస్తున్నప్పుడు ఒక్కొక్క బాణానికి వేలమంది రాక్షసులు చస్తున్నారు. రామ బాణమును ఎదురించడం ఆ బ్రహ్మకైనా సాధ్యమా? కాదు.

With each arrow of Sri Rama, thousands of demons (rakshasas) are falling to the ground. It's a challenge even for Brahma to face Rama in a war.

తే. కదన రంగమునందు రాఘవుడు చెలగి
వింటినెక్కిడి బాణమ్ము వేసినంత
నేల గూలిరి రక్కసుల్ వేల కొలది
రామ బాణము నెదురించ బ్రహ్మ తరమె? 24.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
కదన	**రంగము**	**నందు రా**	**ఘవుడు**	**చెలగి**
III / న	UII/భ	UIU / ర	III / న	III / న
వింటి	**నెక్కిడి**	**బాణమ్ము**	**వేసి**	**నంత**
U I/హ	UII/భ	UUI / త	UI/ హ	U I/హ
నేల	**గూలిరి**	**రక్కసుల్**	**వేల**	**కొలది**
U I/	UII/భ	UIU / ర	UI/ హ	III / న
రామ	**బాణము**	**నెదురించ**	**బ్రహ్మ**	**తరమె?**
U I/	UII/భ	IIUI / సల	UI/ హ	III / న

యతులు/ప్రాసయతులు: క-ఘు; విం -వే; నేల-వేల; రా-బ్ర.

కదనరంగము = యుద్ధభూమి; చెలగి = ఉత్సాహముతో.

4.4.16 జనని జన్మభూమి

తల్లికన్నా లేక జన్మభూమికన్నా తీయని దాని కొరకు వెతుకుతే అది వ్యర్థప్రయాసే. నిస్వార్థులైన జననికి జన్మభూమికి నేను పదే పదే మ్రొక్కుతున్నాను.

It's fruitless to search for something sweeter than mother or motherland. I pray again and again my mother and motherland for selfless and divine love toward me.

తే. జనని జన్మభూమియు కాక జగము లందు
స్వర్గ మధురిమ కై చూడ వ్యథలె మిగులు
ప్రేమ నిస్వార్థ ఝురుల పాతించు గరిమ
మ్రొక్కెదనమ్మృత పరమాత్మ మూర్తు లకును 25.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
జనని	**జన్మభూ**	**మియు కాక**	**జగము**	**లందు**
III / న	UIU / ర	IIUI / సల	III / న	U I/హ
స్వర్గ	**మధురిమ**	**కై చూడ**	**వ్యథలె**	**మిగులు**
U I/హ	IIII / నల	UUI / త	UI/ హ	III / న

ప్రేమ	నిస్వార్థ	ఝురుల పా	ఱించు	గరిమ
U I/	UUI / త	IIIU / నగ	UI/ హ	III / న
మ్రొక్కె	దనమృత	పరమాత్మ	మూర్తు	లకును
U I/	IIII / నల	IIUI / సల	UI/ హ	III / న

యతులు/ప్రాసయతులు: జ-జ; స్వ-వ్యా; ప్రే- ఱిం; మ్రొ-మూ.

జనని = తల్లి; వ్యథలు = అంగలార్పులు; ఝురుల = సెలయేళ్ల; గరిమ = గొప్పదనము; పరమాత్మ = దైవ సమానులైన.

4.4.17 హాస్యము – ఈత.

బాల్యము మరిచిపోగలమా? మరలి వస్తుందా? మా ఊరు మంథనిలోని తమ్మచెఱువులో చాలాసేపు ఈతలు కొట్టి, పేలిపోయిన శరీరాన్ని చూసి అమ్మ ఎక్కడ గుర్తిస్తుందో అని, శరీరానికి అపోహతో సన్నటి మన్నును రాచుకొని, ఇంటికివెళితే, అమ్మ గుర్తించేది. ఇంకఏముంది వద్దు వద్దు అన్నా బెత్తపు దెబ్బలే బహుమతి అయ్యేవి!

Childhood is so fun! How can we forget it? Does it ever come back? Once, after swimming for several hours in Tamma Cheruvu (a lake in my village) skipping the school, I applied very fine dirt to my pale body hoping that my mother wouldn't notice the mischief I did. When I went home, my mom gave me a nice gift – spanking! My wrong estimation alas!

తే. తమ్మచెరువులో ఈతలు దంచి కొట్టి
అమ్మ గుర్తించ లేదులే యనెడపోహ
తోడ మేనుకు పూసిన దుబ్బ దులుపు
బడితె పూజలే వద్దన్న బహుమతాయె
మఱువ శక్యంబె బాల్యము మరలిరాదు! 26.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
తమ్మ	చెరువులో	ఈతలు	దంచి	కొట్టి
U I/హ	IIIU / నగ	UII / భ	U I/హ	U I/హ
అమ్మ	గుర్తించ	లేదులే	యనెడ	పోహ
U I/హ	UUI / త	UIU / ర	III/ న	U I/హ
తోడ	మేనుకు	పూసిన	దుబ్బ	దులుపు
U I/హ	UII / భ	UII / భ	UI/ హ	III/ న
బడితె	పూజలే	వద్దన్న	బహుమ	తాయె
III/ న	UIU / ర	UUI / త	III/ న	U I/హ
మఱువ	శక్యంబె	బాల్యము	మరలి	రాదు
III/ న	UUI / త	UII / భ	III/ న	U I/హ

యతులు/ప్రాసయతులు: త-దం; అ-య; తో-దు; బ-బ; మ-మ.

తమ్మచెఱువు = మంథెన్న గ్రామములోని చెరువు; దంచికొట్టి = బ్రహ్మాండముగా కొట్టి; అపోహ = ఎదుటిమనిషిని తక్కువగా అంచనావేయడము; దుబ్బ = సన్నటి మన్ను; బడితె పూజలే = బెత్తముతో దెబ్బలే.

4.4.18 న్యస్తాక్షరి – మ-హా-ల-య.

[16]ఇది న్యస్తాక్షరి పద్యము "మ-హా-ల-య అక్షరములు నాలుగు పాదములలో చతుర్ధగణ ప్రథమాక్షరములుగా తేటగీతి పద్యమును వ్రాయుడు." పరిశీలించి చూడండి సరిపోయిందో లేదో.

మహాలయ పితృపక్షాలలో చేసే శ్రాద్ధకర్మవలన పితృదేవతలు తిరిగి భూలోకానికి వచ్చే పరిస్థితి రాదు. పుట్టుట చట్టుట అనే భావ చక్రాన్ని నాశనము చేస్తుంది. పితృదేవతలారా! ఇదిగో భక్తిశ్రద్ధలతో నేను మీకు అర్పించే తర్పణములు.

Shraaddha ritual performed during Mahalaya Amavaasya 15 days duration destroys the cycle of re-birth and thus the return of deceased forefathers to the earth, and gives them salvation. Here I perform the ritual and offer you water filled with respects

తే. తిరిగి మర్త్యలోకమునకు మరలి వచ్చు
నట్టి దుస్థితి తొలగ మహాలయమున
శ్రాద్ధ కార్యంబు జన్మల లయముజేయు!
తర్పణము లివే పితలార! యర్పణములు 27.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
తిరిగి	**మర్త్యలో**	**కమునకు**	**మరలి**	**వచ్చు**
III/ న	UIU / ర	IIII/నల	III/ న	U I/హ
నట్టి	**దుస్థితి**	**తొలగ మ**	**హాల**	**యమున**
U I/హ	UII / భ	నల	U I/హ	III/ న
శ్రాద్ధ	**కార్యంబు**	**జన్మల**	**లయము**	**జేయు!**
U I/హ	UUI / త	UII / భ	III/ న	U I/హ
తర్ప	**ణము లివే**	**పితలార!**	**యర్ప**	**ణములు**
U I/హ	IIIU/నగ	IIUI / సల	U I/హ	III/ న

యతులు/ప్రాసయతులు: తిరి-మర; అ-హా; శ్రా-ల; తర్ప-అర్ప.

మర్త్యలోకమునకు = భూలోకమునకు; మరలి = తిరిగి; యోగంబు = పరిస్థితి; తొలగ = రాకుండా; మహాలయమున = మహాలయ పితృపక్ష సమయాన; లయము = నాశనము; తర్పణములు = పూర్వీకులకు శ్రాద్ధములో భక్తిశ్రద్ధలతో విడిచే నీళ్ళు; అర్పణములు = ఇచ్చేటివి.

4.4.19 సమస్యాపూరణము- తనయుడు ముదిమిన గుడిచె తల్లి పాలు

ఇచ్చిన సమస్యాపూరణమునకు నా పూరణ. సమస్య: "తనయుడు ముదిమిన గుడిచె తల్లి పాలు"

అర్థం: కొడుకు ముసలితనాన తల్లిపాలు తాగాడు. దీన్ని అర్థవంతము చేయాలి.

తల్లివ్రాసిన విల్లు ప్రకారం తల్లికి పరలోకం ప్రాప్తించగానే తనకు చెందిన ఆ తల్లి పాలును ముసలివాడైన కొడుకు అనుభవిస్తున్నాడు.

The line given by the challenger "an elderly man drank mother's milk" is meaningless. A poem needs to be written to embed the exact same line and make the line meaningful. I used the synonyms of talli paalu (mother's milk as mother's portion of the family property), and kudiche (drink as enjoyed) and composed a poem. The meaning of the poem is: As per the will written by his mother, the son inherited her portion of the family property and enjoyed.

[16]న్యస్తాక్షరి అష్టావధానములో ఒక ప్రక్రియ. పృచ్ఛకుడు అవధానిని ఫలానా విషయము పైన ఫలానా రకమైన పద్యము చెప్పండి అంటూ నాలుగు అక్షరాలిస్తాడు. ఆ పద్యపు నాలుగు పాదాలలో నేనిచ్చిన నాలుగు అక్షరాలు ఈ ఈ అక్షరస్థానములలో ఉండాలి అంటాడు. అవధాని తన నైపుణ్యతతో అవ్విధమైన పద్యాన్ని చెబుతాడు. ఒక అష్టావధానములో పృచ్ఛకుడిగానో లేక పృచ్ఛకురాలిగానో పాల్గొనండి. పద్యసాహిత్యములో ఆసక్తి మరియు ప్రవేశముంటే సరిపోతుంది.

తే.గీ. వీలునామాన వ్రాసిన విధము, తల్లి
అమర లోకంబు నెలమితో ప్రాప్తమొంద
చేరె నామె భాగంబెల్ల సిరి వరింప
తనయుడు ముదిమిన గుడిచె తల్లి పాలు 28.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
వీలు	**నామాన**	**వ్రాసిన**	**విధము,**	**తల్లి**
U I/హ	UUI / త	UII / భ	III/ న	U I/హ
అమర	**లోకంబు**	**నెలమితో**	**ప్రాప్త**	**మొంద**
UUI / త	UUI / త	IIIU/నల	U I/హ	III/ న
చేరె	**నామెభా**	**గంబెల్ల**	**సిరి వ**	**రింప**
U I/హ	UIU / ర	UUI / త	III/ న	U I/హ
తనయు	**డు ముదిమి**	**న గుడిచె**	**తల్లి**	**పాలు**
U I/హ	IIII / నల	IIII / నల	U I/హ	U I/హ

యతులు/ప్రాసయతులు: వీ-వి; అ-ప్రా; చే-సి; త-త.

అమరలోకము = పరలోకము; ఎలిమి = సంతోషముతో; ముదిమిన = ముసలితనమున; కుడిచె = అనుభవించెను. తల్లి పాలు = తల్లికి చెందిన ఆస్తి.

4.4.20 శ్రీ గజానన్ తామన్ - గారి సాకేత రామాయణం

[17]పుణ్యమునిచ్చు (లేక అతిచక్కగా వ్రాయబడిన) సాకేత రామాయణమను పుస్తక రచయిత యైన శ్రీ గజానన్ (తమన్) గారి పాదముల చేరి నమస్కరించి దీవెనలు పొందగా, నా తెలుగుసాహిత్యసాధనా ఫలితాలు ఎక్కువ అయినాయి.

When I sat by the feet of Sri Gajanan Taman, the poet who wrote Saketha Ramayanamu book, and took his blessings, the fruits of my hard work in practicing Telugu poetry has tremendously increased.

తే. గీ. సుకృత సాకేత రామాయణ కృతి కర్త
గురు గజానన్ పదములను కూడి నేను
వందనములిడి దీవెనల్ పొంద, హృదిన
తెలుగు సాహిత్య సాధనా ఫలము హెచ్చె. 29.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
సుకృత	**సాకేత**	**రామాయ**	**ణ కృతి**	**కర్త**
III/ న	UUI / త	UUI / త	III/ న	U I/హ
గురు గ	**జానన్ ప**	**దములను**	**కూడి**	**నేను**
III/ న	UUI / త	IIII / నల	U I/హ	U I/హ

[17]ఈ పద్యమును నేను శ్రీ గజానన్ తామన్ గారి "సాకేత రామాయణం" గేయ కావ్య రెండవ ముద్రణలో ఆ కావ్యముపై నాఉద్దేశాన్ని చెబుతూ వ్రాసిన వ్యాసములో ఒక పద్యము. కావ్యనామాన్ని మరియు కవినామాన్ని పద్య ఛందస్సులో ఎలా అమర్చి భావప్రకటన చేసానో పరిశీలించండి. పద్య కవులకు ఇలాంటి బృహత్తరమైన కావ్యాలలో ప్రాసే చక్కని అవకాశాలు కలుగుతాయని ఛందోబద్ధపద్యసాధన చేయండి.

వంద	**నములిడి**	**దీవెనల్**	**పొంద**	**హృదిన**
U I/హ	IIII / నల	UIU / ర	U I/హ	III/ న
తెలుగు	**సాహిత్య**	**సాధనా**	**ఫలము**	**హెచ్చె**
III/ న	UUI / త	UIU / ర	III/ న	U I/హ

యతులు/ప్రాసయతులు: సుకృ-ణ కృ; గు-కూ; వంద-పొంద; తెలు-ఫల.

సుకృత = పుణ్యమునిచ్చు (లేక అతి చక్కగా వ్రాయబడిన); సాకేతరామాయణ కృతి = సాకేత రామాయణమను పుస్తకము; కర్త = వ్రాసినవారు; గురు గజానన్ = గురువైన గజానన్ యొక్క; హృదిన = హృదయములో; సాధనాఫలము = అభ్యాసము చేయుటవలన వచ్చు ఫలములు; హెచ్చె = ఎక్కువగా అయినవి.



5. సీస పద్యము

ఈ వారం నేర్చుకొనేది సీసపద్యం. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసిన తరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- సీస పద్య లక్షణాలు.
- యతి, ప్రాసయతి సులువుగా కలపడానికి – చిట్కాలు
- సందర్భోచితంగా పద్యాన్ని వ్రాయడం
- ఛందోబద్ధమైన సీస పద్యం వ్రాయడం.

5.1 సీస పద్యలక్షణాలు

పద్యస్థాయిలో:

- సీస పద్యములో 4 పాదాలు ఉంటాయి. వ్రాసేవారి మరియు చదివేవారి సౌలభ్యం కొరకు ఒక్కొక్క పాదం రెండు భాగాలుగా విడదీసి వ్రాస్తారు. ఒక భాగం పెద్దగా, మరోభాగం చిన్నగా ఉంటుంది.
- సీసం తరువాత ఒక ఆటవెలది గాని లేక తేటగీతి గాని తప్పనిసరి ఉండాలి.
- ప్రాస నియమం లేదు.
- ఆటవెలది మరియు తేటగీతి పద్యాలక్షణాలు ఇంతకు ముందే వివరించబడినవి.

పాదస్థాయిలో:

- సీస పాద పెద్ద భాగంలో వరుసగా 4 ఇంద్రగణాలుంటాయి.
- సీస పాద చిన్న భాగంలో వరుసగా 2 ఇంద్రగణాలు 2 సూర్య గణాలుంటాయి.
- ప్రతి పాద భాగములో యతి స్థానం 3 వ గణప్రథమాక్షరం.
- యతి బదులుగా ప్రాసయతి వాడవచ్చు

5.2 సీస పద్య విశ్లేషణ

ఇంతకు ముందు పాఠంలో మనము చర్చించుకున్నట్టుగా:

సూర్య గణాలు: హ, న; ఇంద్ర గణాలు: నల, నగ, సల, భ, ర, త.

క్రింది సీస పద్యాన్ని మరియు గణ విభజనను పరిశీలించండి.

సీ. తల్లి యశోదకు తనయుండె కృష్ణుండు
నోట లోకములన్ని నాటియున్న
గోవర్ధన గిరిని గోటితో యెత్తెడి
గోపాల కృష్ణయ్య గూర్చి టెంగ
ఇల్లిల్ల పాల్వెన్న కొల్లగొట్టుట చాల
దన్నటుల యశోద వెన్న నీయు
గోపిక వలువల దోపిడి దొంగైన
చాడీలు చెప్పిననాడిపోయు

ఆ.వె. పేద రాజు జ్ఞాని బేధ రహితముగ
మాతృమూర్తి చూచు మహితములనె
తనదు సుఖము నొసగి తపనను తాగొను
తల్లి ప్రేమ మించ కల్ల! ధరన

1a యతి: త-త	తల్లి య	శోదకు	తనయుండె	కృష్ణుండు	
	U I I / భ/ ఇంద్ర	U I I / త/ ఇంద్ర	I I I U/ నగ / ఇంద్ర	U U I / త ఇంద్ర	
1b ప్రాస యతి: నోట-నాట		నోట లో	కములన్ని	నాటి	యున్న
		U I U / ర/ ఇంద్ర	I I U I /సల/ఇంద్ర	U I / హ/ సూర్య	U I /హ/సూర్య
2a యతి: గో-గో	గోవర్ధ	న గిరిని	గోటితో	యెత్తేటి	
	UUI / త/ఇంద్ర	I I I I / నల/ ఇంద్ర	U I U/ ర/ ఇంద్ర	U U I/ త/ ఇంద్ర	
2b యతి: గో-గూ		గోపాల	కృష్ణయ్య	గూర్చి	బెంగ
		U U I / త/ ఇంద్ర	U U I/ త/ ఇంద్ర	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య
3a ప్రాస యతి: ఇల్లి-కొల్ల	ఇల్లిల్ల	పాల్వెన్న	కొల్లగొ	ట్టుట చాల	
	U U I /త/ఇంద్ర	U U I / త/ ఇంద్ర	U I U/ ర/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	
3b ప్రాస యతి: దన్న-వెన్న		దన్నటు	ల యశోద	వెన్న	నీయు
		U I I / భ/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	U I/ హ/ సూర్య	U I/ హ/ సూర్య
4a ప్రాస యతి: గోపి-దోపి	గోపిక	వలువల	దోపిడి	దొంగైన	
	U I I / భ/ ఇంద్ర	I I I I / నల/ఇంద్ర	U I I / భ/ ఇంద్ర	U U I / త/ ఇంద్ర	
4b ప్రాస యతి: చాడీ- ర్నాడి		చాడీలు	చెప్పువా	ర్నాడి	పోయు
		U U I / త/ ఇంద్ర	U I U/ ర/ ఇంద్ర	U I / హ/ సూర్య	U I /హ/సూర్య

ఆ. వె.

1 యతి: రా-ల	పేద	రాజు	జ్ఞాను	లను బేధ	రహితమ్ము
	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య	I I U I/ సల/ ఇంద్ర	I I U I/సల/ఇంద్ర
2. యతి: మా-మ	మాతృ	మూర్తి	చూచు	మహిత	ములనె
	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య	I I I/ న/ సూర్య	I I I/ న/ సూర్య
3. త-త	తనదు	సుఖము	నొసగి	తపనను	తను గొను
	I I I/ న/ సూర్య	I I I/ న/ సూర్య	I I I/ న/ సూర్య	I I I I / నల / ఇంద్ర	I I I I /నల/ఇంద్ర
4. తల్లి-కల్ల	తల్లి	ప్రేమ	మించ	కల్ల!	ధరన
	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య	I I I/ న/ సూర్య

హరిశ్చంద్ర – వల్లకాడు పై నేను వ్రాసిన ఒక సీస పద్యాన్ని కూడా విశ్లేషిద్దాం

సీ. పచ్చని తలబ్రాలు పడతిపై దోసిళ్ళ
  పోసిన హస్తముల్పూనె నణుక
హంసతూలిక తల్పమలరిన దంపతుల్
  వల్లకాడును చేరిరెల్ల నకట
కొడుకుకు గోర్ముద్ద కొసరి పెట్టెడి యోగ
  మింకిపోయెను గదా మంకు విడక
సామంత నృపకోటి స్వర్ణ మకుట దీప్త
  పాదముల్ తాకె కపాలములను

తే.గీ. ఎంత పాషాణ హృది నీది యీశ్వరుండ?
పంచభూతములొకరైన పలుకరేమి?
కాలచక్రముకీ రోజె కడమ గతియొ?
మంత్రపురి లక్ష్మి ఘోరాగ్ని మాన్పరావ

1a యతి: ప-ప	పచ్చని	తలబ్రాలు	పడతిపై	దోసిళ్ళ	
	U U I / భ/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	I I I U/ నగ/ ఇంద్ర	U U I / త/ ఇంద్ర	
1b యతి: పో-పూ		పోసిన	హస్తముల్	పూనె	నణుక
		U U I / భ/ ఇంద్ర	U I U/ ర/ ఇంద్ర	U I / హ/ సూర్య	I I I/ న/ సూర్య
2a. యతి: హం-అ	హంసతూ	లికతల్ప	మలరిన	దంపతుల్	
	U I U/ ర/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	I I I I / నల / ఇంద్ర	U I U/ ర/ ఇంద్ర	
2b. ప్రాశయతి: వల్ల-రెల్ల		వల్లకా	డును చేరి	రెల్ల	నేడు
		U I U/ ర/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య
3a. యతి: కొ- కొ	కొడుకుకు	గోర్ముద్ద	కొసరి పె	ట్టెడియోగ	
	I I I I /నల /ఇంద్ర	U U I / త/ ఇంద్ర	I I I U/నగ/ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	
3b. ప్రాసయతి: మింకి-మంకు		మింకిపో	యె నుగదా	మంకు	విడక
		U I U/ ర/ ఇంద్ర	I I I U/నగ/ఇంద్ర	U I / హ/ సూర్య	I I I/ న/ సూర్య
4a. యతి: సా-స్వ	సామంత	నృప కోటి	స్వర్ణ మ	కుట దీప్త	
	U U I / త/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	U U I / భ/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	
4b. యతి: పా-పా		పాదముల్	తాకె క	పాల	ములను
		U I U	U U I / భ/ ఇంద్ర	U I / హ/ సూర్య	I I I/ న/ సూర్య

తేటగీతి.

1. యతి: ఎం – హ్రా	ఎంత	పాషాణ	హృది నీది	యూశ్వ	రుండ?
	U I / హ/ సూర్య	U U I / త/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	U I / హ/ సూర్య	U I / హ/ సూర్య
2. యతి: పం-ప	పంచ	భూతము	లోకరైన	పలుక	రేమి?
	U I / హ/ సూర్య	U U I / భ/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	I I I	U I / హ/ సూర్య
3. యతి: కా-క	కాల	చక్రము	కీ రోజె	కడమ	గతియొ?
	U I / హ/ సూర్య	U I I / భ/ ఇంద్ర	U U I / త/ ఇంద్ర	I I I/ న/ సూర్య	I I I/ న/ సూర్య
4. యతి: అ-ఆ	అక్క	టా! ఘోర	మునుయింక	ఆపు	టెవరు?
	U I / హ/ సూర్య	U U I / త/ ఇంద్ర	I I U I/ సల/ ఇంద్ర	U I / హ/ సూర్య	I I I/ న/ సూర్య

5.3 సీస పద్య నిర్మాణము

మీరు పైన గమనించినట్టుగా సీస పద్యం చాలాపెద్దది. ఒక సీస పద్యములో ఆటవెలదిని జతచేసి వ్రాస్తే 28 ఇంద్రగణాలు మరియు 24 సూర్యగణాలు, లేక తేటగీతిని జతచేసి వ్రాస్తే 32 ఇంద్రగణాలు మరియు 20 సూర్యగణాలుంటాయి. అదీకాక సీసము భాగంలో భావప్రకటనకు అవసరముంటే 4 కన్నా ఎక్కువ పాదాలు పెట్టవచ్చు. ఒక ఘటనను, సన్నివేశాన్ని, వాదోపవాదాలను, కథను, ప్రక్రియను, వర్ణనను, పద్యరూపంలో చెప్పాలంటే సీసపద్యం ఉపయుక్తము.

ఇంద్రసూర్యగణాలు వాడడమేకాకుండా ప్రాసయతి కూడా వాడవచ్చు కాబట్టి పద్యం వ్రాయడంలో వెసలుబాటు (flexibility) చాలా ఉంటుంది. పద్యాన్ని అలంకారాలు పెడుతూ చక్కని రసభావాలను పొదిగిస్తూ వినసొంపుగా పద్యాన్ని నిర్మించవచ్చు.

ఇప్పుడు పద్య నిర్మాణం చేద్దామా?

మొదట యతి పట్టింపులేకుండా పద్యపాదాలు కొన్ని వ్రాసి, కొంత అవగాహన సంపాదించుకున్న తరువాత యతి, ప్రాసయతి కలుపుకుంటూ వ్రాస్తే పద్యరచన సులువుగా వస్తుంది.

5.3.1 అభ్యాసము (5-a). యతి మైత్రి పట్టింపు లేకుండా



క్రింద ఇచ్చిన ఉదాహరణలను పరిశీలించి ఖాళీలను పూరించండి.

యతి మైత్రి పట్టింపు లేకుండా
1a, 2a, 3a, 4a - సీసపాదములో పెద్ద భాగము - ప్రయత్నిద్దాం.

ఇంద్ర **నల/నగ/సల/భ/ర/త**	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త
తెలుగు భా (నగ)	షామృతం (ర)	బహు మధు (నల)	రంబురా (ర)
లడ్డు జి (భ)	లేబీలు (త)	బాసుంది (త)	శ్రీఖండు (త)
గాంధీజి (త)	త్యాగంబు(త)	స్వాతంత్ర్య (త)	?
ఢిల్లీకి (త)	రాజైన (త)	తండ్రికి (భ)	?
భారత (భ)	దేశంబు(త)	?	?

యతి మైత్రి పట్టింపు లేకుండా 1b, 2b, 3b, 4b సీసపాదములో చిన్న భాగము - ప్రయత్నిద్దాం.			
ఇంద్ర **నల/నగ/సల/భ/ర/త**	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	సూర్య హ/న	సూర్య హ/న
శ్రీ గణే	ష యివిగో	కుడుము	?
కోకిల	కమ్మగా	?	?
శ్రీకృష్ణ	గోపాల	?	?
గౌతమే	?	?	?
భరత మా	?	?	?

5.3.2 సమాధానము (5-a). యతి లేక ప్రాసయతి పొసగిస్తూ

యతి లేక ప్రాసయతి మైత్రి చేస్తూ 1a, 2a, 3a, 4a పాదాలను ప్రయత్నిద్దాం.			
ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త
తెలుగు భా (నగ)	షామృతం (ర)	బహు మధు (నల) తీపిని (భ)	రమ్మురా (ర) గ్రోలరా (ర)
లడ్డు జి (భ)	లేబీలు (త)	బాసంది (త) స్ప్రైటు కో	శ్రీఖండు (త) కుల విందు
గాంధీజి (త)	త్యాగంబు(త)	బందిఖా (ర)	నను చేరె (సల)
ఢిల్లీకి (త)	రాజైన (త)	తల్లికి (భ)	బిడ్డయే (ర)
భారత (భ)	దేశంబు(త)	పాడిపం (ర)	టలకిల్లు (సల)

యతి లేక ప్రాసయతి మైత్రి చేస్తూ 1b, 2b, 3b, 4b పాదాలను ప్రయత్నిద్దాం.			
ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	ఇంద్ర నల/నగ/సల/భ/ర/త	సూర్య హ/న	సూర్య హ/న
శ్రీ గణే	శ యివిగో	కుడుము క్లేశ (హ)	శమన (న)
కోకిల	కమ్మగా	"కూ కు"	కూసె
శ్రీకృష్ణ	గోపాల	శ్రీ స	తి విభు
గౌతమే	మేశుడు	గంగ	తటిన
భరత మా	తకు వేల	ప్రణతు	లిడుదు

5.3.3 అభ్యాసము: భారత దేశ స్వాతంత్ర్యము



భారత దేశ స్వాతంత్ర్య పోరాటం పైన లేక మీకు ఇష్టమైన విషయం పైన ఒక సీసపద్యం వ్రాయండి.

సూర్య గణములు		ఇంద్ర గణములు					
న	హ	నల	నగ	సల	భ	ర	త
III	UI	IIII	IIIU	IIUI	UII	UIU	UUI

సీసం.

1a					
	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	
1b					
		ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
2a					
	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	
2b					
		ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
3a					
	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	
3b					
		ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
4a					
	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	ఇంద్ర	
4b					
		ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య

ఆ. వె.

1					
	సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
2.					
	సూర్య	సూర్య	సూర్య	సూర్య	సూర్య
3.					
	సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర
4.					
	సూర్య	సూర్య	సూర్య	ఇంద్ర	ఇంద్ర

లేక

తేటగీతి.

1.					
	సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
2.					
	సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
3.					
	సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య
4.					
	సూర్య	ఇంద్ర	ఇంద్ర	సూర్య	సూర్య

5.4 సీస పద్యకవనము

5.4.1 మాతృభూమి మహాన్ భారతకు

నా మాతృభూమి భారత దేశము స్వర్గముకన్నా గొప్పది. బారతదేశము తల్లిదండ్రులు, గురువు, దైవసమానమని, పెద్దల కడ నమ్రతతో ఉండవలెనని, చదువు, సంధ్య, సత్ప్రవర్తన నాకు నేర్పింది. ధర్మార్థకామముల ద్వారా మోక్షమును సంపాదించవలెనని బోధ చేసింది. ఆధ్యాత్మిక విషయాలలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారతదేశమున పుట్టుటే నా భాగ్యము. అలాంటి నా జన్మభూమి భారతదేశానికి మంత్రపురి మహాలక్ష్మి సకలైశ్వర్యముల ప్రసాదించుగాక.

My motherland, India, is superior even to Haven. India taught me that mother, father, and teacher are devine, and taught that I must be humble before elders. India gave me technical as well as spiritual education and taught me righteousness which helped me every step of the way in my life. May Mathenna Mahalakshmi Lordess always shower Her blessings on such a great country.

సీ. నన్నుగన్న జనని నా జన్మభూమియున్
మిన్న స్వర్గముకన్న మేరుకన్న
తల్లిదండ్రిగురువు దైవసమములని
పెద్దల కనువగు విధి తగునని
చదువుసంధ్యలు బుద్ధి సక్రమంబౌ బాట
భారతావని నేర్పె బంధురముగ
ధర్మార్థ కామముల్ తరియింప మోక్షమ్ము
సాధించ వలెనను బోధ జేసె

తే.గీ. సత్య ధర్మమార్గమ్ములే నిత్యమనుచు
భక్తివైరాగ్యనిధుల ప్రభాసమవుచు
ఖండ ఖండాంతరముల విఖ్యాతి గాంచు
భారతమున నే పుట్టుటే భాగ్యమయ్యె
అట్టి నా జన్మభూమిని అలుపు లేక
మంత్రపుర లక్ష్మి ఒసగును మహితనిధులు 30.

తెలియని పదాలకు అర్థాలు/Notes

నన్నుగ	**న్న జనని**	**నా జన్మ**	**భూమియున్**	
భ/ఇంద్ర	నల/ఇంద్ర	త / ఇంద్ర	ర/ఇంద్ర	
	మిన్న స్వ	**ర్గముకన్న**	**మేరు**	**కన్న**
	త / ఇంద్ర	సల/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
తల్లిదం	**డ్రిగురువు**	**దైవస**	**మములని**	
ర/ఇంద్ర	నల/ఇంద్ర	భ/ఇంద్ర	నల/ఇంద్ర	
	పెద్దల	**కనువగు**	**విధి త**	**గునని**
	భ/ఇంద్ర	నల/ఇంద్ర	న/సూర్య	న/సూర్య
చదువుసం	**ధ్యలు బుద్ధి**	**సక్రమం**	**బౌ బాట**	
నగ/ఇంద్ర	సల/ఇంద్ర	ర/ఇంద్ర	త / ఇంద్ర	
	భారతా	**వని నేర్పె**	**బంధు**	**రముగ**
	ర/ఇంద్ర		హ/సూర్య	న/సూర్య

ధర్మార్థ	కామముల్	తరియింప	మోక్షమ్ము	
త / ఇంద్ర	ర/ఇంద్ర	సల/ఇంద్ర	త / ఇంద్ర	
	సాధించ	వలెనను	బోధ	జేసె
	త / ఇంద్ర	నల/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య

యతులు/ప్రాసయతులు: న-నా; మి-మే; త-ద్రి; పె-వి; చ-స; భా-బం; ధ-త; సాధిం-బోధ.

సత్య	ధర్మమా	ర్గమ్ములే	నిత్య	మనుచు
హ/సూర్య	ర/ఇంద్ర	ర/ఇంద్ర	హ/సూర్య	న/సూర్య
భక్తి	వైరాగ్య	నిధుల	ప్రభాస	మవుచు
హ/సూర్య	త / ఇంద్ర	న/సూర్య	త / ఇంద్ర	న/సూర్య
ఖండ	ఖండాంత	రముల వి	ఖ్యాతి	గాంచు
హ/సూర్య	త / ఇంద్ర	నగ/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
భార	తమున నే	పుట్టుటే	భాగ్య	మయ్యె
హ/సూర్య	నగ/ఇంద్ర	ర/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
అట్టి	నా జన్మ	భూమిని	అలుపు	లేక
హ/సూర్య	త / ఇంద్ర	భ/ఇంద్ర	న/సూర్య	హ/సూర్య
మంత్ర	పుర లక్ష్మి	ఒసగును	మహిత	నిధులు
హ/సూర్య	సల/ఇంద్ర	నల/ఇంద్ర	న/సూర్య	న/సూర్య

యతులు/ప్రాసయతులు: సత్య-నిత్య; భ-ప్ర; ఖం-ఖ్యా; భా-భా; అ-అ; మం-మ.

5.4.2 ఆదరించిన అమెరికాకు

భారతదేశములో చదువు పూర్తి చేసికొని ఉద్యోగము దొరుకక నేను సతమతమౌతున్నప్పుడు, నాలోని ప్రతిభను గుర్తించి అమెరికా దేశము నాకు ఆశ్రయము ఇచ్చింది. కులమతజాతి భేదాలకతీతమైన అమెరికా నా నైపుణ్యతనే చూసి రాణింప గలిగే అవకాశాలనిచ్చింది. భార్య కూడా ఉన్నతోద్యోగాలు చేయగలిగింది. పిల్లలు చక్కగా చదువుకొని ప్రబుద్ధులు కాగలిగారు. కుటుంబసభ్యులకు సహాయము చేయ గలిగాను, భారతదేశానికి ఋడుతసాయము చేయగలిగాను. నాకు ఆశ్రయమిచ్చి ఇన్ని విధాల విజయాలను సమకూర్చిన అన్నపూర్ణలాంటి అమెరికా దేశానికి మంత్రపురి మహాలక్ష్మి సకలైశ్వర్యముల ప్రసాదించుగాక.

United States welcomed with open arms and a smiling face at a time when I was frustrated of not finding employment after graduation in India. USA gave me tremendous opportunities to excel without subjecting me to discrimination based on race, religion, or national origin. Being successful, I could be of help to my family members and as well as others India. I am ever grateful to the United States of America. May Goddess Manthenna Mahalakshmi bless the United States of America with victories.

సీ. భారతావనిలోన పట్టభద్రుడనౌచు
 ఉద్యోగయత్నమ్ము లుడుగు వేళ
మత్ప్రతిభను గాంచి మందహాసముతోడ
 రమ్మని అమెరికా ప్రాపుజూపె;
జాతిమతముల కతీతమౌ దేశమ్ము
 పాటవమ్మును మెచ్చి ప్రగతినొసగె
లక్ష్మీసరస్వతి లలితాంబికా మాత
 సిరిసంపదల నాకు వరములిడిరి

తెలియని పదాలకు అర్థాలు/Notes

తే.గీ. పిల్లపాపల చక్కంగ పెంచితినిట
సతియు ఉన్నతోద్యోగముల్ సంతరించె
తోడబుట్టిన వారికి తోడునయితి
భరత మాతకుడుత వలె బంధువైతి
అన్నపూర్ణయౌ అమెరికాకన్ని తీర్ల
మంత్రపుర లక్ష్మి ఒసగును మహితనిధులు 31.

భారతా	**వనిలోన**	**పట్టభ**	**ద్రుడనౌచు**	
ర/ఇంద్ర	సల/ఇంద్ర	ర/ఇంద్ర	సల/ఇంద్ర	
	ఉద్యోగ	**యత్నమ్ము**	**లుడుగు**	**వేళ**
	త/ఇంద్ర	త/ఇంద్ర	న/సూర్య	హ/సూర్య
మద్ప్రతి	**భను గాంచి**	**మందహా**	**సముతోడ**	
భ/ఇంద్ర	సల/ఇంద్ర	ర/ఇంద్ర	సల/ఇంద్ర	
	రమ్మని	**అమెరికా**	**ప్రాపు**	**జూపె;**
	భ/ఇంద్ర	నగ/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
జాతిమ	**తముల క**	**తీతమౌ**	**దేశమ్ము**	
భ/ఇంద్ర	నల/ఇంద్ర	ర/ఇంద్ర	త/ఇంద్ర	
	పాటవ	**మ్మును మెచ్చి**	**ప్రగతి**	**నొసగె**
	ర/ఇంద్ర	సల/ఇంద్ర	న/సూర్య	న/సూర్య
లక్ష్మీస	**రస్వతి**	**లలితాంబి**	**కా మాత**	
త/ఇంద్ర	భ/ఇంద్ర	సల/ఇంద్ర	త/ఇంద్ర	
	సిరిసంప	**దల నాకు**	**వరము**	**లిడిరి**
	సల/ఇంద్ర	సల/ఇంద్ర	న/సూర్య	న/సూర్య

యతులు/ప్రాసయతులు: భా-ప; ఉ-ఉ; మ-మం; ర-ప్రా; జాతి-తీత; పా-ప్ర; ల-ల; సిరి-వర.

పిల్ల	**పాపల**	**చక్కంగ**	**పెంచి**	**తినిట**
హ/సూర్య	భ/ఇంద్ర	త/ఇంద్ర	హ/సూర్య	న/సూర్య
సతియు	**ఉన్నతో**	**ద్యోగముల్**	**సంత**	**రించె**
న/సూర్య	ర/ఇంద్ర	ర/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
తోడ	**బుట్టిన**	**వారికి**	**తోడు**	**నయితి**
హ/సూర్య	భ/ఇంద్ర	భ/ఇంద్ర	హ/సూర్య	న/సూర్య
భరత	**మాతకు**	**డుత వలె**	**బంధు**	**వైతి**
న/సూర్య	భ/ఇంద్ర	నల/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
అన్న	**పూర్ణయౌ**	**అమెరికా**	**కన్ని**	**తీర్ల**
హ/సూర్య	ర/ఇంద్ర	నగ/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
మంత్ర	**పుర లక్ష్మి**	**ఒసగును**	**మహిత**	**నిధులు**
హ/సూర్య	సల/ఇంద్ర	నల/ఇంద్ర	న/సూర్య	న/సూర్య

యతులు/ప్రాసయతులు: పి-పెం; స-సం; తో-తో; భ-బం; అ-అ; మం-మ.

5.4.3 Mothers' Day. మాతృమూర్తులకు

ఈ పద్యాన్ని నేను **Mother's Day** సందర్భంగా వ్రాసాను. దీనిలో తల్లి ప్రేమ యొక్క ఔచిత్యాన్ని ప్రకటించడమే ముఖ్య ఉద్దేశ్యం. యశోదాకృష్ణులను తీసుకొని వారి మధ్య అనుబంధాన్ని చిన్న చిన్న పదాలలో పెట్టి పద్యాన్ని అల్లాను. ఈ పద్యంలో వివిధ విషయాలను (disjointed) పెట్టాలికాబట్టి సీసపద్యాన్ని ఎన్నుకున్నాను. ప్రాసయతులను గమనించండి. మీరూ ప్రయత్నించండి!

తననోటిలో సర్వ లోకాలను పెట్టుకొన్న వాడైనా కృష్ణుడు యశోదకు కొడుకే; అంతపెద్ద గోవర్ధనగిరి పర్వతాన్ని చిటికెనవేలుపైన లేపిన ఘనుడైనా తల్లికి కృష్ణుడింకా ఇంటికిరాలేదే అని బెంగ. కృష్ణుడు రేపల్లె ప్రతి ఇంట్లో వెన్న దొంగతనము చేసినా ఇంటికి రాగానే "తిరిగి తిరిగి వచ్చావు ఇదిగో ఈ వెన్న తిను" అని తల్లి పెడుతుంది. చెరువులో స్నానం చేస్తున్న గోపికల ఒడ్డుననున్న చీరలను నీ కొడుకు అపహరించాడని ఇంటికి వచ్చి ఫిర్యాదు చేసే వారిని తల్లి యశోద నా కొడుకు మంచివాడు మీరే అబద్ధాలు చెబుతున్నారని తిట్టి బయటకు పంపిస్తుంది.

తల్లికి తనకొడుకు రాజైనా పేదవాడైనా, చదువుకొన్న వాడైనా లేక చదువుకోనివాడైనా తల్లికి తన కొడుకులో గొప్పదనమే కనబడుతోంది. తన సుఖాన్ని కొడుకుకు కొరకు త్యాగంచేసి తను కష్టాలు పడుతుంది. తల్లి ప్రేమను మించింది ప్రపంచంలో ఏమైనా ఉంటుందా? ఉండదు.

Although Lord Krishna is almighty in whose mouth exists entire universe, he is just a son for Yashoda. Although Krishna stood Govardhana Giri mountain up on his little finger, mother Yashoda worries when Krishna is late returning home. Although Krishna enjoyed lots of butter stolen in neighbors' homes, when he returns home mother Yashoda gives butter. When Lord Krishna mischievously steels the cloths of Gopikas girls bathing in a lake and parents of those girls come to Yashoda and complain Yashoda tells them that they are jealous, hence lying and scolds them instead.

A mother sees only great things in a child, and defends at any cost, shows the same affection whether the child is rich or poor, educated or uneducated, good character of a thief. Mother spares her life for the happiness of her child. Is there anything in the world that's more precious than a mother's love? None!

సీ. తల్లి యశోదకు తనయుండె కృష్ణుండు
నోట లోకములన్ని నాటియున్న
గోవర్ధన గిరిని గోటితో నెత్తెడి
గోపాల కృష్ణయ్య గూర్చి బెంగ
ఇంల్లిల్ల పాల్వెన్న కొల్లగొట్టుట చాల
దన్నటుల యశోద వెన్న నొసగు
గోపికావస్త్రాల దోపిడి దొంగైన
చాడీలు చెప్పిన ఆడిపోయు

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes</u>

ఆ.వె. పేద రాజు జ్ఞాని భేద రహితముగ
మాతృమూర్తి చూచు మహితములనె
తనదు సుఖము నొసగి తపనను తాగొను
తల్లి ప్రేమ మించ కల్ల! ధరణి 32.

తల్లి య	**శోదకు**	**తనయుండె**	**కృష్ణుండు**	
భ/ఇంద్ర	భ / ఇంద్ర	సల/ఇంద్ర	త/ఇంద్ర	
	నోట లో	**కములన్ని**	**నాటి**	**యున్న**
	ర/ఇంద్ర	సల/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
గోవర్ధ	**న గిరిని**	**గోటితో**	**నెత్తెడి**	
త/ఇంద్ర	నల/ఇంద్ర	ర/ఇంద్ర	భ/ఇంద్ర	

	గోపాల	కృష్ణయ్య	గూర్చి	బెంగ
	త/ఇంద్ర	త/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
ఇల్లిల్ల	పాల్వెన్న	కొల్లగొ	ట్టుట చాల	
త/ఇంద్ర	త/ఇంద్ర	ర/ఇంద్ర	సల/ఇంద్ర	
	దన్నటు	ల యశోద	వెన్న	నోసగు
	భ/ఇంద్ర	సల/ఇంద్ర	హ/సూర్య	న/సూర్య
గోపికా	వస్త్రాల	దోపిడి	దొంగైన	
ర/ఇంద్ర	త/ఇంద్ర	భ/ఇంద్ర	త/ఇంద్ర	
	చాడీలు	చెప్పిన	ఆడి	పోయు
	త/ఇంద్ర	భ/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య

యతి/ప్రాసయతి: త-త; నోట-నాట; గో-గో; ఇల్లి-కొల్ల; గోపి-దోపి; చాడీ- ఆడి.

పేద	రాజు	జ్ఞాని	భేద ర	హితముగ
హ/సూర్య	హ/సూర్య	హ/సూర్య	భ/ఇంద్ర	నల/ఇంద్ర
మాతృ	మూర్తి	చూచు	మహిత	ములనె
హ/సూర్య	హ/సూర్య	హ/సూర్య	హ/సూర్య	హ/సూర్య
తనదు	సుఖము	నోసగి	తపనను	తాగొను
న/సూర్య	న/సూర్య	న/సూర్య	నల/ఇంద్ర	భ/ఇంద్ర
తల్లి	ప్రేమ	మించ	కల్ల!	ధరణి
హ/సూర్య	హ/సూర్య	హ/సూర్య	హ/సూర్య	న/సూర్య

యతులు/ప్రాసయతులు: మా-మ; త-త; తల్లి-కల్ల.

కొన్ని పదాల అర్థాలు: నోట లోకములన్ని నాటియున్న = నోటిలో సర్వలోకములు ప్రతిష్ఠింపబడి ఉన్నా; దోపిడి దొంగైన = పట్టపగలు దోచుకొనే వాడైనా; చాడీలు చెప్పువార్నాడిపోయు = పిర్యాదులచెప్పేవారిని చీవాట్లు పెడుతుంది; మహితము = గొప్పవిషయాలు;

5.4.4 విషాదం. హరిశ్చంద్ర.

[18]హరిశ్చంద్ర చక్రవర్తి చేతులు ఏవైతే భార్య చంద్రమతి తలపై తలంబ్రాలను పోసినవో అవే చేతులు ఈ నాడు ఆ భార్యచేతులు నఱకడానికి సిద్ధమైనవే; హంసతూలికా తల్పమును అలంకరించిన దంపతులీనాడు వల్లకాడుచేరారే; సత్యవాక్పాలనాదీక్ష కొడుకు లోహితునికి ప్రేమతో కొసరి ముద్దలు తినిపించ వలసిన దిశను అడియాశ చేసెగదా. సామంతరాజులు వంగి నమస్కారములు పెడుతున్నప్పుడు వారి కిరీటములనుండి పరావర్తనమయ్యే వెలుగు తాకే కాళ్ళు ఈ రోజు శ్మశానములో తలపుర్రెలను తాకుతున్నవిగదా. ఈశ్వరుడా నీ గుండె ఒక బండ. పంచభూతములారా! మీరూ ఏమి అనడము లేదే. ఈరోజు కాలచక్రానికే చివరిరోజేమో.

అమ్మా మంత్రపురి మహాలక్ష్మి నీవైనా ఈ అమానుష దావాగ్నిని ఆప రావా.

Today, emperor Harish Chandra's hands that raised to place sacred yellow rice (talambraalu) on his wife Chandramati's head during their wedding, raised to cut the same head with an axe. Today, the couple that were themselves studded ornaments to a royal bed made of Swan feathers in the royal palace, ended up in the most

[18]ఇది విషాదాన్ని వర్ణించే పద్యం. బరువైన "అయ్యోపాపం" అని చదువరులకు అనిపించే పదాలను అడుగడునా పెట్టాలి. తేటగీతిలో అన్ని పాదాలు ప్రశ్నార్థకంగానున్నవి. పద్యానికి ఇదొక విశేషాన్ని సమకూర్చుతుందని పెట్టాను.
ప్రహేళిక - పద్యంలో ఎక్కడకూడా హరిశ్చంద్రుడు, చంద్రమతి, లోహితుడు అని వాళ్ళ పేర్లు వాడకుండా, చదువరులకు "మీరేచెప్పుకోండి చూద్దాం" అన్నట్టుగా వ్రాసాను - ఇలాంటి పద్యాలను "ప్రహేళికలు" (puzzles with hidden answers) అంటారు

disheartening corpse-burning yard. The adorable moments of feeding little son Lohita were deprived of with the steadfast commitment to keeping the promise. Today, the feet of the emperor Harish Chandra that glittered reflections of light from golden crowns of bowing kings, are raking the skulls in the graveyard.

God, why is your heart so unkind today? Eternal elements – Earth, Air, Sky, Water, Fire – why are you so silent? Time, is it your end today? Mother Manthrapuri Mahalakshmi, why don't you please come and stop this havoc now.

తెలియని పదాలకు అర్థాలు/Notes

సీ. పచ్చని తలబ్రాలు పడతిపై దోసిళ్ళ
పోసిన హస్తముల్పూనె నఱుక
హంసతూలిక తల్పమలరిన దంపతుల్
వల్లకాడును చేరిరేల నకట
కొడుకుకు గోర్ముద్ద కొసరి పెట్టెడి యోగ
మింకిపోయెను గదా మంకు విడక
సామంత నృపకోటి స్వర్ణ మకుట దీప్త
పాదముల్ తాకె కపాలములను

తే.గీ. ఎంత పాషాణ హృది నీది యీశ్వరుండ?
పంచభూతములోకరైన పలుకరేమి?
కాలచక్రముకీ రోజె కడమ గతియొ?
మంత్రపురి లక్ష్మి ఘోరాగ్ని మాన్పరావ 33.

పచ్చని	**తలబ్రాలు**	**పడతిపై**	**దోసిల్ల**	
ర / ఇంద్ర	సల / ఇంద్ర	నగ / ఇంద్ర	త / ఇంద్ర	
	పోసిన	**హస్తముల్**	**పూనె**	**నఱుక**
	భ / ఇంద్ర	ర / ఇంద్ర	హ /సూర్య	న /సూర్య
హంసతూ	**లికతల్ప**	**మలరిన**	**దంపతుల్**	
ర / ఇంద్ర	సల / ఇంద్ర	నల / ఇంద్ర	ర / ఇంద్ర	
	వల్లకా	**డును చేరి**	**రేల**	**అకట**
	ర / ఇంద్ర	సల / ఇంద్ర	హ /సూర్య	న/సూర్య
కొడుకుకు	**గోర్ముద్ద**	**కొసరి పె**	**ట్టెడియోగ**	
నల / ఇంద్ర	త / ఇంద్ర	నగ / ఇంద్ర	సల / ఇంద్ర	
	మింకిపో	**యె నుగదా**	**మంకు**	**విడక**
	ర / ఇంద్ర	నగ / ఇంద్ర	హ /సూర్య	న /సూర్య
సామంత	**నృప కోటి**	**స్వర్ణ మ**	**కుట దీప్త**	
త / ఇంద్ర	సల / ఇంద్ర	భ / ఇంద్ర	సల / ఇంద్ర	
	పాదముల్	**తాకె క**	**పాల**	**ములను**
	ర / ఇంద్ర	భ / ఇంద్ర	హ / సూర్య	న / సూర్య

యతులు/ప్రాసయతులు: ప-పా; పో-ల్పూ; హం-అ; వల్ల – ఎల్ల; కొ-కొ; మింకి-మంకు; సా-స్వ; పా-పా.

తేటగీతి.

ఎంత	పాషాణ	హృది నీది	యీశ్వ	రుండ?
హ/సూర్య	త/ఇంద్ర	సల/ ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
పంచ	భూతము	లొకరైన	పలుక	రేమి?
హ/సూర్య	భ/ఇంద్ర	సల / ఇంద్ర	న/సూర్య	హ/సూర్య
కాల	చక్రము	కీ రోజె	కడమ	గతియొ?
న/సూర్య	భ/ఇంద్ర	త/ఇంద్ర	న/సూర్య	న/సూర్య
మంత్ర	పురి లక్ష్మి	ఘోరాగ్ని	మాన్ప	రావ?
హ/సూర్య	సల /ఇంద్ర	త/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య

యతులు/ప్రాసయతులు: ఎం-ఈ; పం-ప; కా-క; మం-మా.

హస్తముల్సాచె = చేతులు ముందుకు సాగినవి; హంసతూలిక తల్పమలరిన దంపతుల్ = హంసతూలికా తల్పమును అలంకరించిన భార్యాభర్తలు; వల్లకాడును చేరిరెల్ల నకట = అయ్యో ఈరోజు వల్లకాడును ఎలా చేరారు; యోగమింకిపోయేనుగదా = అదృష్టము లేకపోయెను కదా; మంకు విడక = పట్టుదల విడువక; సామంతనృపకోటి = ఎందరో సామంతరాజులు; స్వర్ణ మకుట దీప్త పాదముల్ = బంగారు కిరీటాల నుండి వచ్చేకాంతిని తగిలే పాదములు; తాకె కపాలములను = పుర్రెలను తాకుచున్నవి; పాషాణ హృది = బండలాంటి గుండె; మంత్రపురి లక్ష్మి = మంథెన్నగ్రామములోవెలసిన లక్ష్మీమాతా; ఘోరాగ్ని మాన్పరావ = హోరమైన అగ్నిని ఆర్పగ రావా?

5.4.5 దేశభక్తి. నా బంగారు భారత దేశము.

[19]నా కళ్ళల్లో భారతదేశం ఒక బంగారు దేశంగా తళుక్కుమన్నది; ఎటుచూసినా పచ్చని చెట్లవరుసలు కనపడుతున్నవి; గంగా మొదలైన నదులన్ని నిండుగా పారి దేశాన్ని సశ్యశ్యామలంగా చేస్తున్నట్టు; గ్రామాలలో కనుమేరవరకు పైర్లు ఉన్నట్టు, రైతన్న ఒక అన్నదాతగా, తోస్తున్నవి.

ప్రాణాలను కాపాడే ఆసుపత్రులు దిక్కుదిక్కులా వెలసినట్లు, అదృష్ట రేఖలు దేశమంతా విస్తరించి సౌభాగ్యాలను తెచ్చినట్లు నా కళ్ళల్లో కనపడుచున్నది.

భారతమాతకు జేజేలు. మంత్రపురి మహాలక్ష్మి నా కలలను తప్పక నెరవేస్తుంది.

My motherland India sparkled in my eyes as a golden country. I saw everywhere rows of green trees, rivers like Ganges are full and making every inch of the land fertile; villages are plush with crops and golden harvests revitalizing farmers as food suppliers of the world. I also saw lifesaving hospitals all over, and signs of fortunes spread all over bringing richness.

I pray for a victorious India. Manthrapuri Mahalakshmi Mother will surely bestow India with richness, wealth, and prosperity and make my dreams come true.

సీ. బంగారు దేశమై భరతమాత వెలిగి
కదలాడి మెరిసె నా కళ్ళ లోన
హరిత వృక్షంబుల హారంబులంతట
స్వచ్ఛ వీధులు శుద్ధ సౌరభముల
గంగాది నదులన్ని పొంగార పారుచు
మూలమూలలను సార భూమిచేయ
పసిడి పైర్ల మయము పల్లె సీమ వరలె
అన్నదాత భువి రైతన్నయయ్యె

తెలియని పదాలకు అర్థాలు/Notes

[19]ఈ పద్యం ఒక ఊహను లేక కలను తెలిపేది. కావున భూతవర్తమానభవిష్యత్ క్రియాపదాలను సరియైన విధంగా పద్యం చివరి వరకు పోషించాలి. గమనించండి. మీరూ ప్రయత్నించండి!

తే. ప్రాణముల పోయు వైద్యకేంద్రములు వెలిసె
భాగ్య రేఖలు ప్రబలె సౌభాగ్యమిడుచు
భరతమాతకు జేజేలు పలుకుచుంటి
మంత్రపురి లక్ష్మి నెరవేర్చు మన కలలను 34.

బంగారు	**దేశమై**	**భరతమా**	**త వెలిగి**	
త/ఇంద్ర	ర/ఇంద్ర	నగ/ఇంద్ర	నల/ఇంద్ర	
	కదలాడి	**మెరిసె నా**	**కళ్ళ**	**లోన**
	సల/ఇంద్ర	నగ/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
హరిత వృ	**క్షంబుల**	**హారంబు**	**లంతటా**	
నగ/ఇంద్ర	భ/ఇంద్ర	త/ఇంద్ర	భ/ఇంద్ర	
	స్వచ్ఛ వీ	**ధులు శుద్ధ**	**సౌర**	**భముల**
	ర/ఇంద్ర	సల/ఇంద్ర	హ/సూర్య	న/సూర్య
గంగాది	**నదులన్ని**	**పొంగార**	**పారుచు**	
త/ఇంద్ర	సల/ఇంద్ర	త/ఇంద్ర	భ/ఇంద్ర	
	మూలమూ	**లను సార**	**భూమి**	**చేయ**
	ర/ఇంద్ర	సల/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య
పసిడి పై	**ర్ల మయము**	**పల్లె సీ**	**మ వరలె**	
నగ/ఇంద్ర	నల/ఇంద్ర	ర/ఇంద్ర	నల/ఇంద్ర	
	అన్నదా	**త భువి రై**	**తన్న**	**యయ్యె**
	ర/ఇంద్ర	నగ/ఇంద్ర	హ/సూర్య	హ/సూర్య

యతులు/ప్రాసయతులు: బం-భ; క-క. హ-హా; స్వ-సౌ; గంగా-పొంగా; మూ-భూ; ప-ప; అన్న-తన్న.

ప్రాణ	**ముల పోయు**	**వైద్యకేం**	**ద్రములు**	**వెలిసె**
హ/సూర్య	సల/ఇం	ర/ఇంద్ర	న/సూర్య	న/సూర్య-
భాగ్య	**రేఖలు**	**ప్రబలె సౌ**	**భాగ్య**	**మిడుచు**
హ/సూర్య	భ/ఇంద్ర	నగ/ఇం	హ/సూర్య	న/సూర్య
భరత	**మాతకు**	**జేజేలు**	**పలుకు**	**చుంటి**
న/సూర్య	భ/ఇంద్ర	త/ఇంద్ర	న/సూర్య	హ/సూర్య
మంత్ర	**పురి లక్ష్మి**	**నెరవేర్చు**	**మన క**	**లలను**
హ/సూర్య	సల/ఇం	సల/ఇం	న/సూర్య	న/సూర్య

యతులు/ప్రాసయతులు: ప్రా-ద్ర; భా-భా; భ-ప; మం-మ.

హరిత వృక్షంబుల = పచ్చని చెట్ల; హారంబులంతటా = అందమైన వరుసలు అంతటా; స్వచ్ఛ వీధులు = శుభ్రమైన రోడ్డులు; శుద్ధ సౌరభముల = నిర్మలమైన పరిమళములతో; గంగాది = గంగ మొదలైన; పొంగారుగా = నిండుగా; ప్రబలె = విస్తరించె; మహిత = గొప్ప.

5.4.6 మంథని కీర్తి

ఈ పద్యమును నేను నా జన్మస్థలమైన మంథని గ్రామాన్ని ప్రశంసిస్తూ వ్రాసినది. మంథని వైదిక సంస్థ (హైదరాబాదు) ప్రారంభోత్సవ సమయములో "మంథని వైదిక సంస్థ – ధర్మశాల దర్శనం" అని అచ్చు వేయబడ్డ పుస్తకంలో "మంథెన్న నా? కాదు మహా మంథెన్న" అని నేను వ్రాసిన పద్య నాటకములోనిది ఈ పద్యము.

ఛందోబద్ధ పద్యరచన నేర్చుకొనండి. మీకూ ఇలాంటి చక్కని అవకాశాలు తప్పకుండా వస్తాయి.

ఆనాడు - మంథని గ్రామము త్రేతాయుగములో శ్రీరాముడు, సీతమ్మ, మరియు లక్ష్మణుడు కాలుమోపిన ఊరు. గౌతమ మహర్షి అలనాడే గౌతమేశదేవాలయాన్ని స్థాపించి మంతనిని ఒక పుణ్యక్షేత్రముగా చేసాడు. మంథని యజ్ఞయాగాలకు మారుపేరులా ఉండేది. పెన్ను పేపరు లేనినాడే ముద్దు బళంభట్టు అనే కవి మంథెన్న రామాయణము మరియు శివపురాణము అనే కావ్యాలను వ్రాసాడు.

నేడు – ప్రతి ఇంటిలోనూ సరస్వతీ అమ్మవారు ప్రత్యేక్షము. అన్నపూర్ణకు మంథెన్న ఒక అపర కాశి. సాక్షాత్తు లక్ష్మీ అమ్మవారు ఇక్కడ వెలిసి పురజనులకు ఎనలేని ఐశ్వర్యాలను ప్రసాదిస్తున్నది.

ఇలాంటి పుణ్య భూమిన పుట్టిన నేను ధన్యుడను.

Then - This is the place that in Thretha Yuga Sri Rama, Sita, Lakshmana, put their sacred footsteps. This is the place where the revered Maharshi Gauthama established Gauthamesha temple. This is the place that was an address for endless Yagnas and Yagas as documented in scriptures. This is the place that gave birth to Vara Kavi Sri Muddu Balambhattu (incidentally, the great grandfather of Sri Muddu Rajaiah, a renowned Avadhani in Telangana and Andhra Pradesh) who wrote Manthenna Ramayanamu and Siva Puranamu kavyas, at a time when paper and ink was unknown.

Now - This is the place where every house is blessed by Goddess Saraswathi, this place is renowned for education. This is the place which is another Kashi for Goddess Anna Purna known for bestowing devotees with unlimited food. This is place where Maha Lakshmi made a place of abode and blesses citizens with unending prosperity.

I am truly blessed by taking birth in such a place.

సీ. త్రేతాయుగంబున శ్రీరామ సీత ల
క్ష్మణులు పదమిడిన స్థానమిదియె
గౌతమ ఋషి నాడె గౌతమేశుని నిల్పి
పుణ్య క్షేత్రము మంత్రపురిని సేసె
అలుపుసొలపులేని యజ్ఞయాగాదులు
మంత్రపురికి నయ్యె మారు పేరు
కలము కమ్మ లు లేని కాలమందే వ్రాసె
కవి ముద్దు శివ రామ కావ్యములను
ఆ. చదువులమ్మ వాణి సాక్షాత్తు యింటింట,
అన్నపూర్ణ తల్లికపర కాశి,
వేల సిరుల నివ్వ వెలిసె మహాలక్ష్మి
ధన్యు నైతి యిట్టి ధాత్రి పుట్టి 35.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes</u>

త్రేతాయు	**గంబున**	**శ్రీరామ**	**సీత ల**	
UUI / త/ఇంద్ర	UII / భ/ఇంద్ర	UUI / త/ఇంద్ర	UIU / త/ఇంద్ర	
	క్ష్మణులు ప	**దమిడి న**	**స్థాన**	**మిదియె**
	IIII / నల/ఇంద్ర	IIII / నల/ఇంద్ర	UI / హ/సూర్య	III / న/సూర్య

గౌతము	ఋషి నాడె	గౌతమే	శుని నిల్చి	
UII / భ/ఇంద్ర	IIUI / సల/ఇంద్ర	UIU / ర/ఇంద్ర	IIUI / సల/ఇంద్ర	
	పుణ్య క్షే	త్రము మంత్ర	పురిని	సేసె
	UIU / ర/ఇంద్ర	IIUI / సల/ఇంద్ర	III / న/సూర్య	UI / హ/సూర్య
అలుపునొ	లపులేని	యజ్ఞయా	గాదులు	
IIII / నల/ఇంద్ర	IIUI / సల/ఇంద్ర	UIU / ర/ఇంద్ర	UII / భ/ఇంద్ర	
	మంత్రపు	రికి నయ్యె	మారు	పే రు
	UII / భ/ఇంద్ర	IIUI / సల/ఇంద్ర	UI / హ /సూర్య	UI / హ/సూర్య
కలము క	మ్మ లు లేని	కాలమం	దే వ్రాసె	
IIIU / నగ	IIUI / సల/ఇంద్ర	UIU / ర/ఇంద్ర	UUI / త/ఇంద్ర	
	కవి ముద్దు	శివ రామ	కావ్య	ములను
	IIUI / సల/ఇంద్ర	IIUI / సల/ఇంద్ర	UI / హ/సూర్య	III/న/సూర్య

యతులు/ప్రాసయతులు: త్రే-శ్రీ; క్మ-స్థా; గౌ-గౌ; పు-పు; అ-య; మం-మా; క-కా; క-కా.

చదువు	లమ్మ	వాణి	సాక్షాత్తు	యింటింట
III/న/సూర్య	UI / హ/సూర్య	UI / హ/సూర్య	UUI / త/ఇంద్ర	UUI / త/ఇంద్ర
అన్న	పూర్ణ	తల్లి	కపర	కాశి
UI / హ/సూర్య	UI / హ/సూర్య	UI / హ/సూర్య	III/న/సూర్య	UI / హ/సూర్య
వేల	సిరుల	నివ్వ	వెలిసె మ	హాలక్ష్మి
UI / హ//సూర్య	III/న/సూర్య	UI / హ/సూర్య	IIII / నల/ఇంద్ర	UUI / త/ఇంద్ర
ధన్య	నైతి	యిట్టి	ధాత్రి	పుట్టి
UI / హ/సూర్య	UI / హ/సూర్య	UI / హ/సూర్య	UI / హ/సూర్య	UI / హ/సూర్య

యతులు/ప్రాసయతులు: చ-సా; అ-అ; వే-వె; ధ-ధా.

5.4.7 లడ్డూలు బూరెలు – హాస్యము

ఈ పద్యమును నేను నా జన్మస్థలమైన మంథని గ్రామాన్ని ప్రశంసిస్తూ వ్రాసినది. మంథని వైదిక సంస్థ (హైదరాబాదు) ప్రారంభోత్సవ సమయములో "మంథని వైదిక సంస్థ – ధర్మశాల దర్శనం" అని అచ్చు్కవేయబడ్డ పుస్తకంలో "మంథెన్నునా? కాదు మహా మంథెన్న" అని నేను వ్రాసిన పద్య నాటకములోనిది ఈ పద్యము.

భోజనాల మీద ఏమి వ్రాసినా చదువరుల మనసు దోచుకుంటుంది. మీరూ ప్రయత్నించండి.

సన్నటి బూందీతో చేసిన లడ్డూలు, మంచినెయ్యిలో గోలించిన సొజ్జబూరెలు, బాసుంద్రీ, శీఖండు లాంటి మిఠాయీలు ప్రాణములతో సమానము. బిల్లవక్క ఉప్పిడిపిండి ఘుమఘుమలు ముక్కులోపడితే పొయ్యేప్రాణముకూడా ఆగుతుంది; బూడిగుమ్మడికాయ, బోడకాకరకాయ, పాలకూర తింటుంటే స్వర్గమే కనపడుతుంది. భోజనాలు పెట్టాలన్నా తినాలన్నా తెలుగు వారిదే పైచేయి.

దేవుడు తెలుగువాళ్లకు రుచులను ప్రసాదించి, తినుడు పంచుడు అని వరాన్ని ఇచ్చాడు. ఆవిధంగా రుచికరమైన పదార్థాలు తినడముతో తెలుగువాడి మేధస్సు అద్భుతముగా తయారయ్యింది. అట్టి గొప్ప మేధస్సు దివ్యమైన ఐశ్వర్యాలను తెచ్చింది.

Motichur laddus, sojja burelu made with pure ghee, baasundi, srikhand sweets are like life for Telugu people. Even the scent of snacks such as Billavakka and Uppidipindi will make a dying person come fully alive. Its feels like being in heaven when one eats Pumpkin, Bodakakara Kaya, and Pala Kura. Telugu people are known for eating

and feeding others. God Brahma gave a boon to Telugu people – eat tasty food and also share Having eaten such a tasty food for generations, Telugu people became highly intellectual. Such intellect brought them richness.

సీ. మోతిచూర్లడ్డులు మూకుట్లొ సొజబూర్లు
బాసుంది శ్రీఖండు ప్రాణ ప్రదము
బిళవక్క ఉప్పిడి పిండి ఘుమ ఘుమలు
పడ్డ నాసిక వోవు ప్రాణ మాగు
బూడ్డి గుమ్మడి కాయ బోడ కాకర కాయ
పాలకూరలు తిన్న స్వర్గ మిపుడె
సంతర్పణలు సహస్ర ప్రభోజనములు
పెళ్లి వడుగు తిండ్ల పెద్ద పీట
ఆ. వె. బ్రహ్మ రుచుల నిచ్చి పాలించె తెలుగోళ్ళ
వరమునిచ్చె తినుడు పంచుడనుచు
మెచ్చు తిండి పెంచె మేధ రసికతను
రంజు మేధ దెచ్చె రమ్య ప్రభలు 36.

తెలియని పదాలకు అర్థాలు/Notes

మోతిచూ	ర్లడ్డులు	మూకుట్లొ	సొజబూర్లు	
UIU / ర	UII / భ	UUI / త	IIUI / సల	
	బాసుంది	శ్రీఖండు	ప్రాణ	ప్రదము
	UUI / త	UUI / త	UI / హ	III / న
బిళవక్క	ఉప్పిడి	పిండి ఘు	మ ఘుమలు	
IIUI / సల	UII / భ	UII / భ	IIII / నల	
	పడ్డ నా	సిక వోవు	ప్రాణ	మాగు
	UIU / ర	IIUI / సల	UI / హ	IIUI / సల
బూడ్డి గు	మ్మడి కాయ	బోడ కా	కర కాయ	
UIU / ర	IIUI / సల	UIU / ర	IIUI / సల	
	పాలకూ	రలు తిన్న	స్వర్గ	మిపుడె
	UIU / ర	IIUI / సల	UI / హ	III / న
సంతర్ప	ణలు సహ	స్ర ప్రభో	జనములు	
UUI / త	IIIU/నగ	UIU / ర	IIII / నల	
	పెళ్లి వ	డుగు తిండ్ల	పెద్ద	పీట
	UII / భ	IIUI / సల	UI / హ	UI / హ

యతులు/ప్రాసయతులు: మో-మూ; బా-ప్రా; బి-పిం; ప-ప్రా; బూ-బో; పా-స్వ; సం-స్ర; పె-పె.

బ్రహ్మ	రుచుల	ని చ్చి	పాలిం చె	తెలు గోళ్ళ
UI / హ	III / న	UI / హ	UUI / త	IIUI / సల
వరము	నిచ్చె	తినుడు	పంచు	డనుచు
III / న	UI / హ	III / న	UI / హ	III / న

మెచ్చు	తిండి	పెంచె	మేధ ర	సికతను
UI / హ	UI / హ	UI / హ	UII / భ	IIII / నల
రంజు	మేధ	దెచ్చె	రమ్య	ప్రభలు
UI / హ	UI / హ	UI / హ	UI / హ	III / న

యతులు/ప్రాసయతులు: బ్రా-పా; వ-పం; మె-మే; రం-ర.

మోతీచూర్లడ్లు = సన్నటి బూందీతో చేసిన లడ్డూలు; మూకుట్లో మూకుట్లసోజబూర్లు = మూకుటిలో గోలించిన సొజ్జబూరెలు; నాసిక = ముక్కు; సంతర్పణ = అన్నదానము; సహస్రప్రభోజనము = వేయిమందికి (అంటే ఊరిలో అందరికి) భోజనము; పెద్దపీట = ప్రసిద్ధికెక్కినది.

5.4.8 దీపావళి

శుభములకు చిహ్నమైన దీపపు వరుసలు శోభాయమానముగా వెలుగుచుండగా, పార్వతి, సరస్వతి, మహాలక్ష్ములు దివ్యకాంతిగా వ్యాపించిగా, దారిద్ర్యమును సాగనంపి ఐశ్వర్యములకు స్వాగతము పలికే సుముహూర్త సమయము అవగా, ప్రతి ఇంటిలో గలగల నవ్వులు ఆప్యాయతలను కల్పించి దాగిఉన్న ప్రేమాభిమానాలు వ్యాపించాయి.

సత్యభామ ఈరోజే నరకాసురున్ని చంపింది, అలా దీపావళిని ఒక పెద్ద వరముగా భూమికి అయినది. మంత్రపురమున వెలసిన మహాలక్ష్మి మనకందరికీ సంపదలనివ్వగా ఆకాశమునంటేలా సంబరములను చేయండి.

While the lights symbolizing auspiciousness are glowing, while Goddesses Parvathi, Saraswathi, and Maha Lakshmi fill the earth with the divine brightness, while saying good bye to poverty and invite richness, there fills smiles and laughter in every home bringing out the hidden love and affection.

On this day, Lordess Bhulakshmi Satya Bhama killed the demon Narakasura and ended his atrocities. Today, Diwali festival day, perform celebrations sky high while the Lordess Mahalakshmi of Manthani showering fortunes.

సీ. శుభములకు ప్రతీక శోభాయమానమౌ
దీపాల పంక్తులు దీప్తి తనర
జ్యోతి స్వరూపులై ఓంకార శర్వాణి
వాణి మహాలక్ష్మి ప్రస్ఫుటిల్ల
సాగనంపి అలక్ష్మి స్వాగతము సిరికి
పలికెడి సుముహూర్త పర్వమవగ
గలగల నవ్వులే చెలిమికి చిగురులై
ప్రేమాభిమానాలు వెల్లివిరిసె

తెలియని పదాలకు అర్థాలు/Notes

తే. గీ. నరకునీనాడె సత్య సంహరణ సేసె
వచ్చె దీపావళీపర్వవరము భువికి
భార్గవీ మంత్రపుర లక్ష్మి భాగ్యమిడగ
అంబరములంట చేయుమా సంబరములు 37.

శుభముల	కు ప్రతీక	శోభాయ	మానమౌ	
IIII / నల	IIUI / సల	UUI / త	UIU / ర	
	దీపాల	పంక్తులు	దీప్తి	తనర
	UUI / త	UII / భ	UI / హ	III / న

జ్యోతి స్వ	రూపులై	ఓంకార	శర్వాణి	
UUI / త	UIU / ర	UUI / త	UUI / త	
	వాణి మ	హాలక్ష్మి	ప్రస్ఫు	టిల్ల
	UII / భ	UUI / త	UI / హ	UI / హ
సాగనం	పి అలక్ష్మి	స్వాగత	ము సిరికి	
UIU / ర	IIUI / సల	UII / భ	IIII / నల	
	పలికెడి	సుముహూర్త	పర్వ	మవగ
	IIII / నల	IIUI / సల	UI / హ	III / న
గలగల	నవ్వులే	చెలిమికి	చిగురులై	
IIII / నల	UIU / ర	IIII / నల	IIIU / నగ	
	ప్రేమాభి	మానాల	వెలికి	తీయ
	UUI / త	UUI / త	III / న	UI / హ

యతులు/ప్రాసయతులు: శు-శో; దీ-దీ; జ్యో-ఓం; వా-ప్ర; సా-స్వా; ప-పు; గల-చెలి; ప్రే-వె.

నరకు	నీనాడె	సత్య సం	హరణ	సేసె
III / న	UUI / త	UIU / ర	III / న	UI / హ
వచ్చె	దీపావ	ళీపర్వ	వరము	భువికి
UI / హ	UUI / త	UUI / త	III / న	III / న
భార్గ	వీ మంత్ర	పుర లక్ష్మి	భాగ్య	మిడగ
UI / హ	UUI / త	IIUI / సల	UI / హ	III / న
అంబ	రములంట	చేయుమా	సంబ	రములు
UI / హ	IIUI / సల	UIU / ర	UI / హ	III / న

యతులు/ప్రాసయతులు: నర-హర; వ-వ; భా-భా; అంబ-సంబ.

ప్రతీక = చిహ్నము; పంక్తులు = వరుసలు; తనర = ఉండగా; శర్వాణి = పార్వతి; వాణి = సరస్వతి; అలక్ష్మి = దారిద్ర్యము; పర్వమవగ = పుణ్యకాలము కాగా; చెలిమి = స్నేహము; వెలికి తీయ = దాగిఉన్న వాటిని బయటకు తీయగా; నరకుని+ఈనాడె = నరకునీనాడె = నరకాసురిని ఈరోజే; సత్య = సత్యభామ; సంహరణ సేసె = చంపెను; భార్గవీ మంత్రపుర లక్ష్మి = భృగుమహర్షి కూతురైన మంత్రపుర (మంథనీ) మహాలక్ష్మి; అంబరములు = ఆకాశము.

5.4.9 Congratulation - High School Graduation

[20]నీవు డిగ్రీని సంపాదించుకొన్న శుభసమయాన నీకు వేల అభినందనలు. కనుచూపుమేరకున్న విద్యలన్నిటినీ అలుపులేకుండా నేర్చుకో. కృషితో గొప్ప గొప్ప పనితనాలను నేర్చుకో. పవిత్రమైన చదువును మానవాళి అభ్యున్నతికి వాడు. నీ తల్లిదండ్రులు నీ గురించి గర్వపడేలాగా నడుస్తానని మరియు నీ దేశసౌభాగ్య ప్రతిష్ఠలను పెంపొందించడములో తోడ్పడుతానని ఇప్పుడే కంకణము కట్టుకో. మంథెన్న మహాలక్ష్మి నీకు ఎల్లప్పుడూ అండగా ఉండుగాక.

Many congratulations to you on this most auspicious Graduation Day. Learn all education and skills out there till the horizon relentlessly. Work hard, learn expert skills, and earn endless richness. Education is pious, strive to use it for the welfare and progress of mankind.

[20]ఒక విద్యార్థి (Adarsh Kulkani, son of Smt Kavitha Rangi and Sri Ashish Kulkarni, Fairfax, VA, USA) High school graduation celebration లో నేను వ్రాసి వినిపించిన పద్యము. ఇలాంటి చక్కని సందర్భములో మీరు గూడా ఒక పద్యము వ్రాసి పదిమందికి వినిపించండి. ప్రశంసలందుకొని కవయిత్రిగానో కవిగానో గుర్తింపు తెచ్చుకోండి.

Resolve right now with no hesitation that you will make your parents proud of you, that you will contribute to the nation's pride and riches. May Lordess Manthenna Mahalakshmi's blessings be always with you.

తెలియని పదాలకు అర్థాలు/Notes

సీ. పట్టాను నీవుసంపాదించు శుభవేళ
పదివేల జోహారు లిదిగొ గొనుము
కనుచూపు వరకున్న ఎనలేని విద్యల
ఆపోశనము పట్టుమలుపు లేక
పటుతర కృషి చేసి ప్రజ్ఞల సాధించు
పొందుము భాగ్యముల్ పొంగి పొరల
పరమ పవిత్రమౌ తరియించు విద్యతో
ప్రజల నుద్ధరియించ ప్రాకులాడు

తే. తల్లిదండ్రులు తలయెత్తి ధరన నడువ
దేశ కీర్తి సంపద సెల్ల దృఢము సేయ
కంకణముకట్టు మిప్పుడే శంకమాని
ఉండు మంథెన్న మహలక్ష్మి అండ నీకు. 38.

పట్టాను	**నీవుసం**	**పాదించు**	**శుభవేళ**	
UUI / త	UIU / ర	UUI / త	IIUI / సల	
	పదివేల	**జోహారు**	**లిదిగొ**	**గొనుము**
	IIUI / సల	UUI / త	III / న	III / న
కనుచూపు	**వరకున్న**	**ఎనలేని**	**విద్యల**	
IIUI / సల	IIUI / సల	IIUI / సల	UII / భ	
	ఆపోశ	**నము పట్టు**	**మలుపు**	**లేక**
	UUI / త	IIUI / సల	III / న	UI / హ
పటుతర	**కృషి చేసి**	**ప్రజ్ఞల**	**సాధించు**	
IIII / నల	IIUI / సల	UII / భ	UUI / త	
	పొందుము	**భాగ్యముల్**	**పొంగి**	**పొరల**
	UII / భ	UIU / ర	UI / హ	III / న
పరమ ప	**విత్రమౌ**	**తరియించు**	**విద్యతో**	
IIII / నల	UIU / ర	IIUI / సల	UIU / ర	
	ప్రజల ను	**ద్ధరియించ**	**ప్రాకు**	**లాడు**
	IIIU/నగ	IIUI / సల	UI / హ	UI / హ

యతులు/ప్రాసయతులు:

తల్లి	**దండ్రులు**	**తలయెత్తి**	**ధరన**	**నడువ**
UI / హ	UII / భ	IIUI / సల	III / న	III / న
దేశ	**కీర్తి సం**	**పద సెల్ల**	**దృఢము**	**సేయ**
UI / హ	UIU / ర	IIUI / సల	III / న	UI / హ
కంక	**ణముకట్టు**	**మిప్పుడే**	**శంక**	**మాని**
UI / హ	IIUI / సల	UIU / ర	UI / హ	UI / హ

ఉండు	మంథెన్న	మహలక్ష్మి	అండ	నీకు
UI / హ	UUI / త	IIUI / సల	UI / హ	UI / హ

యతులు/ప్రాసయతులు: త-ధ; దే-ధృ; కంక-శంక; ఉండు-అండ.

పట్టాను = డిగ్రీని; జోహారులు = అభినందనలు; ఆపోశనము = స్వాధీనము; పటుతర = ధృఢమైన; తరియించు = మోక్షాన్ని ప్రసాదించు; ఉద్ధరించ = పైకి ఎత్త; ప్రాకులాడు = విడువకుండా కృషి చేయుము; కంకణము కట్టు = నిశ్చయించు; శంకమాని = నిస్సందేహముగా.

5.4.10 కీ. శే. రావికంటి రామయ్యకు పద్యపుష్పమాల

[21]గౌతమేశ శతకము వ్రాసిన వాడా ఓ రామయ్యా! కవి శ్రేష్ఠుడా! నీదేనయ్యా గొప్ప కీర్తి అంటే. నగ్న సత్యము అనే శతకము వ్రాసిన నీ కలముతో నేటి సామాజంలోనున్న వాస్తవాలను బట్టబయలు చేసావు. దేశాదేశాలకు ఉపదేశాలైన నీ కవితలు నలువైపులా నీ కీర్తిని వెదజల్లుతుండగా, కవిరత్న బిరుదుతో మంత్రకూటవేమనవై భారతదేశ చరిత్రలో నిలిచిపో ఓ మంథెన్న కవి! నీ గొప్ప కవిత్వ రచనలు మంథెన్న గ్రామాన్ని పండితులకు పుట్టినిల్లని మరోసారి చాటుతున్నాయి.

కాంతుల వెదజల్లే నీ విగ్రహానికి ఈ భక్తుడు శిష్యుడు అల్లి వేసే పద్యపుష్పమాల.

Ramaiah sir, the poet who wrote Gauthamesha Shatakam, yours is the real fame. With “Nagna Satya” book you underscored the wrong things going on in today’s world. While your writings advise people how life ought to be, may you be well known with your titles “Kavi Ratna” and “Mantrakuta Vemana” and long live in the annals of the Indian history. Your poetry announces to the whole world that Manthani was once and is today the center for poets and poetesses.

Here is to your statue a garland of poem woven by your disciple.

తెలియని పదాలకు అర్థాలు/Notes

సీ. గౌతమేశ శతక కర్తవు రామయ్య
ఘనకీర్తి నీదయ్య కవివరేణ్య
నగ్న సత్య శతక నైపుణ్య కలముతో
కుండబద్దలు గొట్టి కుమతి మార్చి
దేశ దేశములకాదేశమౌ నీకైత
దశదిశల్ శాశ్వత యశము చిలుక
కవిరత్న బిరుదుతో ఘన మంత్రకూటవే
మనవయ్యి నిలువుమో మంథని కవి
ఆ. వె. మంత్రపురిని మరల మాన్య పురంబుగా
చాటెనయ్య నీదు మేటి కవిత
వెలుగులీను నీదు విగ్రహంబునకిదే
భక్త శిష్య పుష్ప పద్యమాల 39.

గౌతమే	శ శతక	కర్తవు	రామయ్య	
UIU / ర	IIII / నల	UII / భ	UUI / త	
	ఘనకీర్తి	నీదయ్య	కవివ	రేణ్య
	IIUI / సల	UUI / త	III / న	UI/హ

[21]నాకు చిన్నప్పుడు తెలుగు పద్యసాహిత్యం నేర్పిన గురువర్యులు కీ.శే. రావికంటి రామయ్య గారి విగ్రహము మా స్వగ్రామమైన మంథని లో ఆవిష్కరణ గావించిన సందర్భములో, వారి సుపుత్రుడు శ్రీ రావికంటి శ్రీనివాస్ ప్రచురించిన పుస్తకములో నేను వ్రాసిన కొన్ని పద్యములలో ఇది ఒకటి.

నగ్ను స	త్య శతక	నైపుణ్య	కలముతో	
UIU / ర	IIII / నల	UUI / త	IIIU / నగ	
	కుండబ	ద్దలు గొట్టి	కుమతి	మార్చి
	UIU / ర	IIUI / సల	III / న	UI/హ
దేశ దే	శములకా	దేశమౌ	నీకైత	
UIU / ర	IIIU / నగ	UIU / ర	UUI / త	
	దశదిశల్	శాశ్వత	యశము	చిలుక
	IIIU / నగ	UII / భ	III / న	III / న
కవిరత్న	బిరుదుతో	ఘన మంత్ర	కూటవే	
IIUI / సల	IIIU / నగ	IIUI / సల	UIU / ర	
	మనవయ్యి	నిలువుమో	మంథ	ని కవి
	IIUI / సల	IIIU / నగ	UI / హ	III / న

యతులు/ప్రాసయతులు: గౌ-క; ఘు-క; న-నై; కుం-కు; దే-దే; దశ-యశ; క-ఘు; మ-మం.

మంత్ర	పురిని	మరల	మాన్య పు	రంబుగా
UI / హ	III / న	III / న	UII / భ	UIU / ర
చాటె	నయ్యు	నీదు	మేటి	కవిత
UI / హ	UI / హ	UI / హ	UI / హ	III / న
వెలుగు	లీను	నీదు	విగ్రహం	బునకిదే
III / న	UI / హ	UI / హ	UIU / ర	IIIU / నగ
భక్త	శిష్య	పుష్ప	పద్య	మాల
UI / హ	UI / హ	UI / హ	UI / హ	UI / హ

యతులు/ప్రాసయతులు: మం-మా; చాటె-మేటి; వె-వి; భ-ప.

కర్తవు = వ్రాసినవాడివి; కవివరేణ్య = కవి శ్రేష్ఠుడా; కుండబద్దలు గొట్టి = రహస్యాని బట్టబయలు జేసి; కుమతి = చెడ్డ ఆలోచన గలవారిని; కైత = కవిత్వము; దశదిశల్ = అన్నిదిక్కులు; చిలుక = చల్లగా.

5.4.11 కొల్లారపు బుచ్చిరాధమ్మ - గరుడపురాణము.

[22]ప్రాపంచిక సుఖములను ఏదో విధంగా సంపాదిస్తానని పాపాలను మూటకట్టుకోకు. చనిపోయే వేళ్ళకు అయ్యో భగవంతుడా అని ప్రాయశ్చిత్తముకై ఉరుకులాడకు. పంచేద్రియములను అదుపులో పెట్టుకోక - చూడరానివి చూస్తూ, వినకూడనివి వింటూ, వాసన చూడగూడని వాటిని వాసన చూస్తూ, తినరాని పదార్ధములను తింటూ, తాకరాని వాటిని తాకుచూ – ఆ పంచేంద్రియాలకు బానిస అయి పాపములను మూటకట్టుకోకు. యమలోకము వెళ్ళిన తరువాత అక్కడ ఉన్న యమభటులు నీకు పూలమాల వేస్తారో లేక ముళ్లగదతో కొడతారో!

ప్రతి క్షణము ఏమి అడ్డము వచ్చినా స్థైర్యముతో సత్కర్మలనే ఆచరించు. నీటిబుడగలాంటి ప్రాణము ఏ క్షణము “ఠాప్” అని అంతమౌతుందో. మనిషి జన్మ మళ్ళా వస్తుందో రాదో.

Don’t amass sins with the pursuit of fulfilling materialistic desires one way or the other. Do not beg God for pardon while on the death bed. Don’t amass sins by doing wrong things letting the five senses (viewing, listening, smelling,

[22]మా మాతృమూర్తి కీర్తిశేషురాలు కొల్లారపు బుచ్చిరాధమ్మ పరమపదించిన దినములలో గరుడపురాణశ్రవణమప్పుడు నేను వ్రాసినది. మన జీవితాలలో ఒడుదొడుకులు రావడము సహజము. అలాంటి సమయాలలో వైరాగ్య దుఃఖ భావ పద్యాలను అనుభవిస్తూ వ్రాస్తే ఆ పద్యాలు సహజముగా వచ్చుటయే కాక మనసుకు ఎంతో శాంతిని చేకూరుస్తాయి

eating, touching) go uncontrolled. Put efforts starting now to avoid beatings on your back upon death by Yama assistants with mallets mounted with sharp nails. Only do good righteous things with courage. Remember this life is like a water bubble no one knows when it bursts. Who knows if or when you get this human birth again?

తెలియని పదాలకు అర్థాలు/Notes

సీ. ఐహిక సుఖములకై ప్రాకు లాడుచు
అఘముల నార్జించకలుపు లేక,
దేహాంత దిశచేరి దేవ దేవ యనుచు
ప్రాయశ్చితమునకై పరుగు లిడకు
పంచేంద్రియములకు పగ్గము వెయ్యక
బానిస కాకుమా వాటి వడికి
యమ కింకరులు నీకు యమ పట్టణములందు
పూల మాలిడిదురో ముళ్ళ గదయొ

ఆ.వె. దాన పుణ్య సత్య ధర్మార్ధ క్రియలను
ధరన చేయు మోయి ధైర్యముగను
బుద్బుదములు ప్రాణములని బుద్ధినెరుగు
మరల మరల రాదు మనిషి జన్మ 40.

ఐహిక	**సుఖముల**	**కై ప్రాకు**	**లాడుచు**	
UII / భ	IIII / నల	UUI / త	UII / భ	
	అఘముల	**నార్జించ**	**కలుపు**	**లేక,**
	IIII / నల	UUI / త	III/న	UI / హ
దేహాంత	**దిశచేరి**	**దేవ**	**దేవ**	**యనుచు**
UUI / త	IIUI / సల	UI / హ	UI / హ	III/న
	ప్రాయశ్చి	**తమునకై**	**పరుగు**	**లిడకు**
	UUI / త	IIIU/ నగ	III/న	III/న
పంచేంద్రి	**యములకు**	**పగ్గము**	**వెయ్యక**	
UUI / త	IIII / నల	UII / భ	UII / భ	
	బానిస	**కాకుమా**	**వాటి**	**వడికి**
	UII / భ	UIU / ర	UI / హ	III/న
యమ కింక	**రులు నీకు**	**యమ పట్ట**	**ణములందు**	
IIUI / సల	IIUI / సల	IIUI / సల	IIUI / సల	
	పూల మా	**లిదుడురో**	**ముళ్ళ**	**గదయొ**
	UIU / ర	IIIU / నగ	UI / హ	III/న

యతులు: ఐ – కై; అ-క; దే-దే; ప్రా-ప; పం-ప; య-య.

దాన	**పుణ్య**	**సత్య**	**ధర్మార్థ**	**క్రియలను**
UI / హ	UI / హ	UI / హ	UUI / త	IIII / నల
ధరన	**చేయు**	**మోయి**	**ధైర్య**	**ముగను**
III/న	UI / హ	UI / హ	UI / హ	III/న
బుద్బు	**దములు**	**ప్రాణ**	**ములని బు**	**ద్ధినెరుగు**
UI / హ	III/న	UI / హ	IIIU / నగ	IIII / నల
మరల	**మరల**	**రాదు**	**మనిషి**	**జన్మ**
III/న	III/న	UI / హ	III/న	UI / హ

యతులు: దా-ధ; ధ-ధై; బు-ము; మ-మ.

ఐహిక సుఖముల కై = ప్రాపంచిక సుఖములకై; అఘములు = పాపములు; ఆర్జించాకు = మూటకట్టుకోకు; దేహాంత దిశ = చనిపోయే సమయము; బుద్బుదము = నీటిబుడగ.

5.4.12 భక్తి – బీజాక్షరము “గం”

“గం” అనే పావన విఘ్నేశ్వర బీజాక్షరము పాపములను తొలంగించి మోహమును తగ్గించి మోక్షానిచ్చే నిచ్చెన. “గం గణపతి” అంటే గజముఖుడు సౌభాగ్య శాంతులను ఇస్తాడు. “గం గణాధ్యక్ష” అంటే గణముల మూలంగా వచ్చే ఇబ్బందులను తొలగించి సంపదలనిస్తాడు; గణపతి గొప్ప నర్తకుడు మరియు కవిపోషకుడు; కవీశ్వరుడు వ్యాసభాగవానుడు మహాభారతాన్ని చెప్పుచుండగా తన ఘంటముతో వ్రాసి మానవాళికి భారతాన్ని అందించిన మహోపకారి.

హేరంబా! మనిషి విజయాన్ని సాధించడానికి కావలసిన సిద్ధిబుద్ధుల ప్రాణేశ్వరా! గంగమ్మ పెద్దకొడుకా! మంథెన్న అగ్రహారాన వెలసిన ఓ వినాయకుడా! నీకు నమస్కారములు.

The sacred letter “Beejaaksharam” called “Gam” belonging to Lord Vighneshwara is so pious it cleanses away sins and breaks the dark wall of fascination. Chanting of “Gam Ganapathi” removes obstacles and brings peace and success into lives. Ganapathi is a dancer and caretaker of poets, who scripted the verses of one of the great Hindu epics the Maha Bharatha while the saint poet Bhagavan Vyasa Maharshi dictated.

Hey Heramba! Lovely husband of Siddhi (Goddesses for Success) and Buddhi (Goddesses for Intellect)! Elder son of Goddess Ganga (or Parvathi)! Caretaker of Manthani village! My namashkars to you.

తెలియని పదాలకు అర్థాలు/Notes

సీ. “గం” బీజ పావనాక్షరము పాప హరము
మోక్ష సోపానము మోహ శమము
“గం” గణపతి యన గజముఖ వరదుడు
సౌభాగ్య సంపత్తి శాంతి నొసగు
“గం గం” గణాద్యక్షు కారుణ్య గుణనిధి
గణ దోషముల బాపి కలిమి కూర్చు
“గం”భీర నర్తక కవిరాజ పోషక
వ్యాస భారత కావ్య వ్రాత గరిమ

తే. “గం” వినాయక హేరంబ కరివరాస్య!
“గం” విజయ సిద్ధి బుద్ధీశ కార్య ఫలద!
“గం”గ తనయాగ్రజా మూషికా విరాజ!
“గం” భజే మంత్రపురి వేల్ప గం! నమామి! 41.

గం బీజ	పావనా	క్షరము పా	ప హరము	
UUI / త	UIU / ర	IIIU / నగ	IIII / నల	
	మోక్ష సో	పానము	మోహ	శమము
	UIU / ర	UII / భ	UI/హ	III/న
గం గణ	పతి యన	గజముఖ	వరదుడు	
UII / భ	IIII / నల	IIII / నల	IIII / నల	
	సౌభాగ్య	సంపత్తి	శాంతి	నొసగు
	UUI / త	UUI / త	UI/హ	III/న
గం గం గ	ణాద్యక్షు	కారుణ్య	గుణనిధి	
UUI / త	UUI / త	UUI / త	IIII / నల	
	గణ దోష	ముల బాపి	కలిమి	కూర్చు
	IIUI / సల	IIUI / సల	III/న	UI/హ
గంభీర	నర్తక	కవిరాజ	పోషక	
UUI / త	UII / భ	IIUI / సల	UII / భ	
	వ్యాస భా	రత కావ్య	వ్రాత	గరిమ
	UIU / ర	IIUI / సల	UI/హ	III/న

యతులు: గం-క్ష; మో-మో; గం-గ; సౌ-శాం; గం-కా; గ-క; గం-క; వ్యా-వ్రా.

గం వి	నాయక	హేరంబ	కరివ	రాస్య
UI/హ	UII / భ	UUI / త	III/న	UI/హ
గం వి	జయ సిద్ధి	బుద్ధీశ	కార్య	ఫలద
UI/హ	IIUI / సల	UUI / త	UI/హ	III/న
గంగ	తనయాగ్ర	జా మూషి	కా వి	రాజ
UI/హ	IIUI / సల	UUI / త	UI/హ	UI/హ
గం! భ	జే మంత్ర	పురి వేల్ప	గం! న	మామి
UI/హ	UUI / త	IIUI / సల	UI/హ	UI/హ

యతులు: గం-క; గం-కా; గం-కా; గం-గం.

గం = విఘ్నేశ్వరబీజాక్షరం; పాపహరము = పాపములను తొలగించేది; సోపానము = నిచ్చెన; శమము = తగ్గించునది; కారుణ్య గుణనిధి = దయా సముద్రుడు; కలిమి = సంపదలు; కూర్చు = ఇచ్చును; కవిరాజ పోషక = కవులను ఆదరించేవాడు; కరివరాస్య = గజముఖ; సిద్ధిబుద్ధీశ = సిద్ధి మరియు బుద్ధుల భర్త; కార్యఫలద = చేసే పనికి ఫలితమునిచ్చువాడు; గంగతనయాగ్రజా = గంగమ్మ పెద్దకుమారుడా; మంత్రపురివేల్ప = మంథెన్న గ్రామంలో వెలసిన దేవా; నమామి = నమస్కారములు.

5.4.13 పరిణయము-మహతి వొజ్ఝుల & పార్థ కర్ణ.

[23]నేడు లక్ష్మీనారాయణులు చి. ల.సౌ. మహతి మరియు చి. పార్థుల వలె భార్యాభర్తల రూపములో ఒక ఆనందమయ జీవితాన్ని గడుపుటకై భువికి వచ్చారు. ప్రేమకు వారే చిరునామా. మంత్రపురి మహాలక్ష్మి వారిరువురుకి అమితమైన ఆశీస్సులను ఇచ్చుగాక.

Sri Mahalakshmi and Sri Maha Vishnu came to the earth today as Mahati and Partha to get married and lead a happy married life, Mahati and Partha are the address for love. Manthenna Maha Lakshmi is showering Her blessings upon them for infinite prosperity.

[23]I wrote this poem and read it to over 500 attendees in the wedding reception for Smt. Mahati Vojjhala and Sri. Partha Karna, in New Jersey, USA. I encourage all to learn chandassu and write such poems and present before audience. Thereby, be known as a poetess or poet in the community.

సీ. శ్రీమహాలక్ష్మి ఆశ్రిత పారిజాతమై
మహతిగా నేడె ఆమనిగ వచ్చె
పార్థుడే దిగివచ్చి పార్థసారధియౌచు
మహతితో మహితపు మనువు సలుప
ప్రేమలొలుకునట్టి ప్రియ భాషితములకు
చిరునామ వీరిదే శ్రేష్ఠమవగ
బంగారు నూరేళ్ళ పంట మదిన నిండ
పరిణయోత్సవములు పరిమళించె

తే. గీ. ఆకసంబంత పందిరి అలరుచుండ
బ్రాహ్మణోత్తమ వేద మంత్రాల నడుమ
ఏడడుగులను పేసిరి యెదలు కలిపి
మంత్రపుర లక్ష్మి వర్ధించె మహితనిధులు. 42.

శ్రీమహా	**లక్ష్మి ఆ**	**శ్రిత పారి**	**జాతమై**	
UIU / ర	UIU / ర	IIUI / సల	UIU / ర	
	మహతిగా	**నేడె ఆ**	**మనిగ**	**వచ్చె**
	IIIU / నగ	UIU / ర	III / న	UI / హ
పార్థుడే	**దిగివచ్చి**	**పార్థసా**	**రధియౌచు**	
UIU / ర	IIUI / సల	UIU / ర	IIUI / సల	
	మహతితో	**మహితపు**	**మనువు**	**సలుప**
	IIIU / నగ	IIII/నల	III / న	III / న
ప్రేమలొ	**లుకునట్టి**	**ప్రియ భాషి**	**తములకు**	
UII / భ	IIUI / సల	IIUI / సల	IIII / నల	
	చిరునామ	**వీరిదే**	**శ్రేష్ఠ**	**మవగ**
	IIUI / సల	UIU / ర	UI / హ	III / న
బంగారు	**నూరేళ్ళ**	**పంట మ**	**దిన నిండ**	
UUI / త	UUI / త	UII / భ	IIUI / సల	
	పరిణయో	**త్సవములు**	**పరిమ**	**ళించె**
	IIUI / సల	IIII / నల	III / న	UI / హ

యతి/ప్రాసయతులు: శ్రీ-శ్రి; మ-మ; పా-పా; మ-మ; ప్రే- ప్రి; చి-శ్రే; బం-పం; ప-ప

ఆక	**సంబంత**	**పందిరి**	**అలరు**	**చుండ**
UI / హ	UUI / త	UII / భ	III / న	UI / హ
బ్రాహ్మ	**ణోత్తమ**	**వేద మం**	**త్రాల**	**నడుమ**
UI / హ	UII / భ	UIU / ర	UI / హ	III / న
ఏడ	**డుగులను**	**పేసిరి**	**యెదలు**	**కలిపి**
UI / హ	IIII / నల	UII / భ	III / న	III / న
మంత్ర	**పుర లక్ష్మి**	**వర్ధించె**	**మహిత**	**నిధులు**
UI / హ	IIUI / సల	UUI / త	III / న	III / న

యతి/ప్రాసయతులు: ఆ-అ; బ్రా-త్రా; ఏ-ఎ; మం-మ.

ఆశ్రిత = నీడ; అలరుచుండ = పెలయుచుండ; మహిత = గొప్ప.

5.4.14 పరిణయము – ప్రశాంతి & అచ్యుత్

మా కుటుంబ సభ్యులు ప్రశాంతి కన్నెబోయిన – అచ్యుత్ చిట్టిమల్ల (కరీంనగర్) శుభ పరిణయ సందర్భములో వ్రాసి వినిపించింది. మీరు గూడా పద్యరచన నేర్చుకొని ఇలాంటి హృద్యమైన ఛందోబద్ధ పద్యకవిత్వాన్ని ఒక పెళ్లిలోనో, ఉపనయనములోనో, ఏదేని శుభ సందర్భములోనో వ్రాసి పదిమందికి వినిపించండి. కవయిత్రిగానో కవిగానో సమాజములో చక్కని గుర్తింపు తెచ్చుకొనండి.[24]

తెలియని పదాలకు అర్థాలు/Notes

సీ. క్షీరసాగరకన్య శ్రీమహా లక్ష్మియే
సౌభాగ్యరాశి ప్రశాంతి కాగ
యక్షాప్సరసలు తోడైనేడు దిద్దరే
శోభ జగతినిండి చోద్యమవగ
ముత్తైదువులు నీకు ముత్యాల హారతుల్
నొసగంగ రమ్ము నీ నోము పండె
తల్లి రమాదేవి తండ్రి వోదెలునిన్ను
ప్రేమామృతాబ్ధియై పేర్మి గూర్చ

తే. గీ. హంస నడకల రావమ్మ, అచ్యుతుండు
పెళ్లిపందిరిలో వేచె విష్ణువయ్యి
పూలవర్షమ్ము కురువ సంపూర్ణ శుభము
మంత్ర పురలక్ష్మి మీకిచ్చు మహితనిధులు 43.

క్షీరసా	గరకన్య	శ్రీమహా	లక్ష్మియే	
UIU / ర	IIUI / సల	UIU / ర	UIU / ర	
	సౌభాగ్య	రాశి ప్ర	శాంతి	కాగ
	UUI / త	UUI / త	UI / హ	UI / హ
యక్షాప్స	రసలు తో	డైనేడు	దిద్దరే	
UUI / త	IIIU / నగ	UUI / త	UIU / ర	
	శోభ జ	గతినిండి	చోద్య	మవగ
	UII / భ	IIUI / సల	UI / హ	III / న
ముత్తైదు	వులు నీకు	ముత్యాల	హారతుల్	
UUI / త	IIUI / సల	UUI / త	UIU / ర	
	నొసగంగ	రమ్ము నీ	నోము	పండె
	IIUI / సల	UIU / ర	UI / హ	UI / హ
తల్లి ర	మాదేవి	తండ్రి వో	దెలునిన్ను	
UII / భ	UUI / త	UIU / ర	IIUI / సల	
	ప్రేమామృ	తాబ్ధియై	పేర్మి	గూర్చ
	UUI / త	UIU / ర	UI / హ	UI / హ

యతి/ప్రాసయతులు: క్షీ-శ్రీ; సౌ-శాం; య-ఐ; శో-చో; ము-ము; నొ-నో; త-తం; ప్రే-పే.

[24] I wrote this poem and read it to over 200 attendees in the wedding reception for my family members Smt. Prashanti Kanneboina and Sri Srinivas Chittimalla, in Karimnagar, India. I encourage all to learn chandassu and write such poems and present before audience. Thereby, be known as a poetess or poet in the community.

హంస	నడకల	రావమ్మ,	అచ్చు	తుండు
UI / హ	IIII / నల	UUI / త	UI / హ	UI / హ
పెళ్లి	పందిరి	లో పేచె	విష్ణు	వయ్యి
UI / హ	UII / భ	UUI / త	UI / హ	UI / హ
పూల	వర్షమ్ము	కురువ సం	పూర్ణ	శుభము
UI / హ	UUI / త	IIIU / నగ	UI / హ	III / న
మంత్ర	పురలక్ష్మి	మీకిచ్చు	మహిత	నిధులు
UI / హ	IIUI / సల	UUI / త	III / న	III / న

యతి/ప్రాసయతులు: హం-అ; పె-వి; పూ-పూ; మం-మ.

చోద్యము = ఆశ్చర్యము; ప్రేమామృతాబ్ధి = ప్రేమ అను అమృత సముద్రము. మహిత = గొప్ప.

5.4.15 సన్మానము-ఢిల్లీ తెలుగు అకాడెమి

[25]ఢిల్లీ తెలుగు అకాడెమి నాయకత్వానికి తెలుగు భాషాభిమానుల నమస్కారములు. ఖండాంతరాలలో తెలుగు సంస్కృతి మరియు సాహిత్య పరిమళాలను భద్రముగా ఉంచే దీక్షబూని అమెరికాకు వచ్చి ఇచ్చట సాహిత్యామృతాన్ని చిలికే ఆలోచనలను కలిగిస్తూ సకలభాషలకు కిరీటమైన తెలుగు తల్లికే వెలుగైనారు.

నేడు అట్టి అసమాన సంస్థ అమెరికాకు వచ్చి, అడగకుండానే నేను నేర్పే ఛందోబోధనను కనుగొని సత్కరించడం నాకెంతో ప్రోత్సాహము కలిగించినది. వారికి మరియు సభలోనున్న తెలుగుభాషాభిమానులకు మంత్రపురి మహాలక్ష్మి ఎనలేని ఐశ్వర్యములనిచ్చుగాక.

Telugu language lovers' salute to Delhi Telugu Academy leadership. Having committed to preserving and promoting lovely Telugu literary works worldwide, the Academy team came to the US, and are promoting rich Telugu literary and cultural heritage. Such unparalleled Delhi Telugu Academy recognized me today for my teaching Telugu Chandassu which further strengthened my commitment to teach. May Goddess Manthenna Mahalakshmi's blessings be always be with Delhi Telugu Academy as well as the attendees today in the auditorium.

తెలియని పదాలకు అర్థాలు/Notes

సీ. "ఢిల్లీ తెలుగు అకాడెమి" నేతలకునివే
తెలుగు భాషాభిమానుల ప్రణతులు
ఘనమైన తెలుగు సంస్కార సంస్కృతి సౌర
భము ఖండఖండంబు భద్రపరచ
అమెరికా దేశాన అలరారు సాహిత్య
సుధలకై మథియించు స్ఫూర్తినొసగి
సర్వభాషలకును స్వర్ణమకుటమైన
తెలుగుమాతల్లికే వెలుగు యైరి

తే.గీ. అట్టి అసదృశ సంస్థయే అడగకుండ
వచ్చి నా పద్యబోధనాపటిమ గాంచి
సత్కరించ నాకెంతొ ప్రోత్సాహమయ్యె,
మంత్రపురి లక్ష్మి మీకిచ్చు మహితనిధులు! 44.

[25]పద్యరచనబోధన ద్వారా తెలుగు భాషామతల్లికి నేను చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఢిల్లీ తెలుగు అకాడెమీ వారు నాకు ప్రతిభా పురస్కార్ అవార్డ్ ఇచ్చిన సందర్భం లోనిది ఈ పద్యం.

"ఢిల్లీ తె	**లుగు అకా**	**డెమి" సేత**	**లకునిపే**	
UUI / త	IIIU / నగ	IIUI / సల	IIIU / నగ	
	తెలుగు భా	**షాభిమా**	**నుల ప్ర**	**ణతులు**
	IIIU / నగ	UIU / ర	III / న	III / న
ఘనమైన	**తెలుగు సం**	**స్కార సం**	**స్కృతి సౌర**	
IIUI / సల	IIIU / నగ	UIU / ర	IIUI / సల	
	భము ఖండ	**ఖండంబు**	**భద్ర**	**పరచ**
	IIUI / సల	UUI / త	UI / హ	III / న
అమెరికా	**దేశాన**	**అలరారు**	**సాహిత్య**	
IIIU / నగ	UUI / త	IIUI / సల	UUI / త	
	సుధలకై	**మథియించు**	**స్ఫూర్తి**	**నొసగి**
	IIIU / నగ	IIUI / సల	UI / హ	III / న
సర్వభా	**షలకును**	**స్వర్ణమ**	**కుటమైన**	
UIU / ర	IIII / నల	UII / భ	IIUI / సల	
	తెలుగుమా	**తల్లికే**	**వెలుగు**	**యైరి**
	IIIU / నగ	UIU / ర	III / న	UI / హ

యతులు/ప్రాసయతులు: ఢి-డె; తెలు-నుల;ఘు-స్కా; భ-భ; అ-అ; సు-స్ఫూ;స-స్వ; తెలు-వెలు.

అట్టి	**అసదృశ**	**సంస్థయే**	**అడగ**	**కుండ**
UI / హ	IIII / నల	UIU / ర	III / న	UI / హ
వచ్చి	**నా పద్య**	**బోధనా**	**పటిమ**	**గాంచి**
UI / హ	UUI / త	UIU / ర	III / న	UI / హ
సత్కి	**రించ నా**	**కెంతొ ప్రో**	**త్సాహ**	**మయ్యె,**
UI / హ	UIU / ర	UIU / ర	UI / హ	UI / హ
మంత్ర	పురి లక్ష్మి	మీకిచ్చు	మహిత	నిధులు!
UI / హ	**IIUI / సల**	**UUI / త**	**III / న**	**III / న**

యతులు/ప్రాసయతులు: అ-అ; వ-ప; స-త్సా; మ-మ.

ప్రణతులు = నమస్కారాలు; తెలుగు సంస్కార సంస్కృతి సౌరభము = తెలుగు సంస్కారపు మరియు సాంస్కృతిక పరిమళములు; అలరారు = రాజిల్లు; స్ఫూర్తి = ఆలోచన; ఒసగి = ఇచ్చి; స్వర్ణమకుటమై = బంగారు కిరీటమై; అసదృశ = సాటిలేని; పటిమ = నిపుణత; కాంచి = కనుగొని.



ఒక శిష్యురాలి మాట



పర్వతనేని శ్రీసత్య

M.Sc. (Mathematics), శతకకర్త "ఆత్మనివాసీ" శతకం.

నివాసం: చికాగో, అమెరికా; జన్మస్థలం: తెనాలి, గుంటూరుజిల్లా; ఇండియా.

నాకు శ్రీ కొల్లారపు ప్రకాశరావుశర్మ గారితో పరిచయము తెలుగు వెలుగులోని వారి మంథని పద్యసాధన గ్రూపు పైన వచ్చిన వ్యాసము ద్వారా కలిగింది. వారి బృందము వారు వ్రాసే పద్యాలను చదవాలనే కుతూహలము చూపిన మావారు పర్వతనేని ఆనందు మా దంపతులను మంథని గ్రూపులో చేర్చుకుంటారా అని అడగగానే సాదర ఆహ్వానము పలకటమే కాక పద్యము వ్రాయటము నేర్చుకోమని ప్రోత్సాహాన్ని అందించి అందులోని ఆనందాన్ని రుచి చూపించారు. వారి ప్రాంతములలోని వారికే కాక అందరికి నేర్పటానికి ఉద్యుక్తులై వారి ఉన్నతాదర్శాన్ని వ్యక్తపరిచారు. ఒక ప్రక్క తీరుబడి లేని ఉద్యోగ నిర్వహణలో వున్నా మాకై అర్ధరాత్రి వరకు మేలుకొని తగిన సూచనలిస్తు తెలుగు పద్యాన్ని నిలిపే ప్రయత్నము చేస్తున్న మహానుభావులు. ప్రతి సంవత్సరము అమెరికాలో పెరుగుతున్న పిల్లల కోసము పద్య నాటకాలు వ్రాసి పండుగలు జరుపుకొంటు ఆ సందర్భములో వేయించటము చేసి ప్రోత్సహిస్తున్నారు.

అంతేకాక ఈ పద్య రచనకు కావాల్సిన మూల సూత్రాలను సులభముగ అర్ధమయ్యే రీతిలో వ్రాసి అవి నేర్చుకోవటానికి తగిన అభ్యాసాలను ఇచ్చి వాటి సమాధానాలతో సహా పుస్తకాన్ని ప్రచురించడము ముదావహము

పద్య మొకటి రోజు వ్రాయంగ మరువకు

పాటవంబు నీకు ప్రాప్త మగును ....

అంటూ అభ్యాసము వల్ల నేర్చుకోలేనిది లేదని నొక్కి చెప్తూ ఉదాహరణలిచ్చారు. చిన్న చిన్న గణాలతో అభ్యాసాన్ని ప్రారంభించి, అర్ధ పాదము తాను మొదలు పెట్టి మిగిలిన సగము పూరించమంటు సాధన నివ్వటము అరటి పండు తొక్క తీసి నోటి కందించి తినమన్నంత తేలికగా వున్నది. పద్యాలలో కఠినమైన పదాలకు అర్ధాలు, తాత్పర్యము తెలుగు ఇంగ్లీషు లోకూడ వ్రాసి ప్రోత్సహించడము బాగుంది.

దైవ ప్రార్ధనలే కాక ప్రహ్లాదుని తిన్ననిభక్తి గురించి చక్కని నీతిని బోధించే సులభ శైలిలో ఒక్కో చంధస్సుకి తగిన ఉదాహరణ పద్యాలు వ్రాసారు. ఈపుస్తకము లో మనకు మంథని గ్రామాన్ని, వారి గురువులను వారి కవితలను కూడ ఉదాహరణకు వ్రాసి పద్యాలలో చూపించారు. నేర్చుకుంటున్న శ్రమ తెలియకుండా వివిధ విషయాలతో ఉదాహరణలిచ్చారు.

నేర్చుకోవాలని ఉత్సాహము చూపే వారు పెద్దలైన పిన్నలైనా ఈ పుస్తకము ద్వారా సఫలీకృతులు కాగలరు. ఈచక్కని పుస్తకాన్ని అందిస్తున్న మా గురువర్యులకు అభినందన వందనములతో

ఆ.వె. వందనము గురువర అందించి నావయ్య
జ్ఞాన దీపమీవు సర్వులకును
పద్య కవిత నిలుప పదికాలములలోన
తెలుగు వెలుగు లీన తీయ గాను

Chicago, USA.
18 December 2019

శిష్యురాలు
పర్వతనేని శ్రీసత్య



ఛందస్సులో మెళుకువలు నేర్పిన గురువు



శ్రీనివాసరావు అయినాపురపు
M.Tech. Computer Science., St. Louis, Missouri, USA.
వృత్తి: IT Software Consultant). ప్రవృత్తి: పద్యరచన, కథలు, వేదగణితము, ధ్యానశిక్షణ, "బాలవికాస్" సంస్థలో పిల్లలకు తెలుగు నేర్పుట.

ఛందస్సులో మెళుకువలు నేర్పిన గురువులు శ్రీమాన్ కొల్లారపు ప్రకాశరావు శర్మగారికి నమస్కారములు.

ప్రకాశరావు శర్మగారు. ఛందస్సు నేర్చుకోవాలనుకునే వారికోసం పద్య నియమాలు, అభ్యాసములతో కూర్చి పుస్తక రూపములో తీసుకుని వస్తున్నారని విని ఎంతో సంతోషించాను. వారు ఎంతో కార్యదీక్షతో 'పట్టు వదలని విక్రమార్కునిలా', 'సవ్యసాచి వలె', అకుంఠిత దీక్షతో, 'భగీరథ ప్రయత్నముగా', ఒక సత్రతువుగా ఈ పద్యరచనాబోధినిని, ఛందస్సు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారికోసము, ముద్రించ పూనుకోవడము మహదానందభరితము. ఇలాంటి ఒక పుస్తకమును కూర్చడము ఆషామాషీ వ్యవహారము కాదు. ఈ పుస్తకంలోని పద్యనియమాల వివరణ, అభ్యాసములు చూసినపుడు దీని వెనుక శ్రమ అర్థమవుతుంది. ఈ పుస్తకమును నేను ఆద్యంతమూ చదివానని చెప్పే కంటే, ఈ పుస్తకంలోని విషయములు నాలో చదువాలన్న కుతూహలం పెంచి పుస్తకంలోని ప్రతి పార్శ్వమును చూసేటట్లు చేసాయని చెప్పడము సమంజసము. పుస్తకములో నాలుగు జాతి, ఉపజాతి పద్యములు, నాలుగు వృత్త పద్యముల గురించి, అభ్యాసములతో సహా వివరించారు. యతిప్రాసలు, వాటిని సాధించడములో మెళుకువలు అరటి పండు వొలిచి పెట్టినట్లు విశదీకరించారు. గణముల గురించి, సాధారణముగా చేసే తప్పుల గురించి విడమర్చి తెలియజేసారు. పద్యములు వ్రాయుమని చదువరులను ఉత్సాహపరుస్తూ కొనసాగిన పుస్తకములోని అంశాలను నడిపించిన తీరు విశేషించి అభినందనీయము.

ఈ పుస్తకము గురించి అభిప్రాయము వ్రాయుమని ప్రకాశరావు శర్మగారు అడిగినప్పుడు అది నా పూర్వ జన్మ సుకృతముగా యెంచి, ముందుగా పద్య రూపములో వ్రాయాలనుకున్నాను. మళ్లీ "హనుమంతుడి ముందు కుప్పి గెంతులా?" అని, కాస్త ఒకడుగు వెనుకకు వేసినప్పటికీ, గురువు చెప్పిన విద్య చూపకపోతే, ఆ విద్యకు విలువేముంటుందనే తలపు నాచే పద్యములు (చివర పొందు పరచాను) వ్రాయ ప్రేరేపించాయి. ఇంతయేల? ఈ పుస్తకము తెలుగు ఛందస్సు నేర్చుకొన గోరు వారికి కరదీపికయై వెలుగొందగలదని త్రికరణశుద్ధితో ఉద్ఘాటించుటకు నాకెట్టి సంశయమూ లేదు. భాషాభిమానులు ఈ పుస్తకమును వినియోగించుకుని లబ్ధిని బడసెదరు గాక!

ఈ పుస్తకములో ఉదహరించిన పద్యములన్నీ సౌరభములొలికేవే అయినా, మచ్చుకు కొన్ని, నా మనసు దోచినవి ఇక్కడ ప్రస్తావిస్తాను. వీటిలో వాడిన శబ్దాలంకారములు, అర్థాలంకారాలు వివరిస్తూ పోతే పుటలు పెరిగే అవకాశముంది. కాన, క్రింది కొన్ని పద్యములు గమనిద్దాము.

తేటగీతి అధ్యాయములో...

- గురుశిష్యుల అనుబంధానికి ప్రతీకగా దేవుడే ప్రత్యక్షమైతే, తనగురించి ఏమీ అడగకుండా, శిష్యగణాలకి హిమాలయశిఖరాలయెత్తు పద్యసాహిత్యవిద్యల నిమ్మని అడుగుతాననడము నిస్వార్థమైన ప్రేమకు దర్పణము.
- బడితె పూజలే వద్దన్న బహుమతాయె అన్నది హస్యానికన్నా, అందులో వాస్తవము తొంగి చూస్తుంది.

కందపద్యాల అధ్యాయములో...

- పరహితము కోరేవారిని ప్రజలు పది కాలాలు గుర్తుంచుకుంటారనే భావముతో వ్రాసిన సర్వ లఘు కందము;
- తాను అవతారము దాల్చడానికి ఏదో కారణము చెప్పాలని ఖ్యాతిచే శాపము పొందినట్లు వ్రాస్తూ, "సాకేత రామ జన్మకు సాకే గద ..." అనడము;
- నన్నయ్య, తిక్కన వ్రాసిన పద్యాలే పద్యాలు కావు. (పూర్వ కవులను తక్కువ జేయడము ఉద్దేశ్యము ఎంత మాత్రమూ కాదన్నది సుస్పష్టం.) చక్కని ఛందోబద్ధ పద్యములు ఆసక్తితో ఎవరు వ్రాసినా కూడా అవి పద్యాలే అంటూ వ్రాయడానికి ప్రోత్సాహమివ్వడం; శర్మగారి అందమైన ఆలోచనలకు తార్కాణం.

చంపకమాల అధ్యాయములో...

- అధికారములోనున్న వాడు ఆగ్రహిస్తే, తల వంచడము ఒక్కోసారి అవసరము. దానిని నేర్పుగా తుఫాను గాలులకు తలవంచని చెట్లు నాశనమవుతాయి అన్న పోలికను జత చేయడము నీతిని ప్రభోదించే విధముగా ఉంది (కొండ అద్దమందు కొంచెమై యుండదా అన్నట్లు).

"అభ్యాసము కూసు విద్య" అన్నారు పెద్దలు. గురుశిష్యుల మనుగడ గూర్చి నా ఆలోచనను క్రింది పద్యము ద్వారా వ్యక్తపరచే ప్రయత్నం చేసాను. గురువు సూర్యుడైతే, ఆ వెలుగును గ్రహించి వెలిగే చంద్రుడు శిష్యుడు. చంద్రుడు తన వెన్నెలతో జనులను ఆనందింపజేసినా, ఆ కౌముది గురు కృపే కదా!

కం. ఒక దీపము వెలిగించును
నికరముగా వేలవేలు నెక్కొను శిఖలన్!
వికసించగ గురు భాస్కరు
వికిరణములు శశికివచ్చె వెన్నెల శోభై!

నెక్కొను = వ్యాపించు; వికిరణములు = ఎట్టి పదార్థము సహాయములేకయే శూన్యప్రదేశము ద్వారా వేడిగాని వెలుతురుగాని వ్యాపించు విధానము (Radiation).

ఏదైనా ఒక శాస్త్రములో జ్ఞానము కలిగి ఉండడము ఒక ఎత్తయితే, అర్థమయ్యేటట్లు చెప్పడం అంత సులువు కాదు. తలువని తలంపుగా మా జీవితములో ప్రవేశించి, మంచి ఆలోచనలను రేకెత్తించి, వెన్ను తట్టి, పద్యములు వ్రాయుమని మమ్ములను ప్రోత్సహించారు.

కం. తెలియుట ఒక వంతైనన్
తెలుపుట కాదంత సులువు తెలిసేటట్లున్!
తలపని తలపుగ వచ్చిరి
తలపులు మేటిగ కలుగగ తట్టిరి మమ్మున్!


ప్రకాశరావు శర్మ గురువు గారికి ధన్యవాదములతో,

భవదీయుడు,
శ్రీనివాసరావు అయినాపురపు

St. Louis, Missouri, USA
January 2, 2020



మంత్రపురి మణి - మన ప్రకాశ్ జీ



రాజవరం హరికిషన్
L.C.E. Civil Engineer, Irrigation (Retired).
రచయిత – పద్యములు, భజనలు. గౌతమేశ శతకము (అముద్రితము).
లక్ష్మీ నారాయణ వీధి, మంథని, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ.

అమేరికాలో స్థిరబడి, తెలుగును మరువక, సాహిత్య రంగంలో మరియు నాటక రంగంలో ప్రావీణ్యమునొందిన మాన్యులు. శ్రీ-కొల్లారపు ప్రకాశ్ గారు-గత 4 సంవత్సరములనుండి, సులభ శైలిలో ఛందోబద్ధపద్యములు వ్రాయుటకు మంథని పీపుల్స్ గ్రూప్ ద్వారా సమయము వెచ్చించి గురువైనందుకు, ప్రకాశ్ జీ కి అభినందనలు.


ఏడు పదులు దాటిన నాకు, పద్యరచన చేయుటకు, ఒక శతకము పూర్తి చేయుటకు అడుగున చేయూత నిచ్చినందుకు కృతజ్ఞతలు. ప్రకాశ్ గారు రచించిన పద్యరచనామృత బోధిని, పద్యములు వ్రాయువారికి వరమై, మార్గదర్శియై, చిరకాలము పద్యరచన సజీవంగా నిలవడానికి దోహదకారి అవుతుందని ఆశిస్తున్నాను.

తే.గీ.
గురువు నేర్పిన పదములు మరువ కుండ
పద సుమము లేరి వాణికి ప్రణతు లొసగి
కవిని కావలెనను కల కన్న నేను
తెలుగు పద్యము వ్రాసితి తేటగీతి

ఆ.వె.
సరళ సుందరమగు శబ్దముల కలిపి
పద్య రచన బోధ బాగు చేసి
మార్గ దర్శి కాగ మంత్ర పురి ప్రకాశ్
వందనీయుడాయె! ప్రణతు లివియె

***

తెనుగును పెంపుజేయ...



Yelisetty Chandrashekhar
M.Sc. Agriculture. Senior Manager. Central Bank of India (Retired).
Hyderabad

శ్రీ కొల్లారపు ప్రకాశ రావు శర్మ గారు రచించిన 'పద్య రచనామృత బోధిని' పుస్తకము చదివాను. మంథెన్న మహాలక్ష్మికృపకు పాత్రుడైన భక్తునివలె ఈ పుస్తకమును సోదాహరణముగా, అచ్చటచ్చట సందర్భపురస్సరముగా వివరించారు. ఈ పుస్తకము చదువగనే మనము కూడా పద్య రచనకు ఎందుకు ఉపక్రమించరాదో యను ఆపేశము కలిగితీరునని నా నిశ్చయము.

రచయిత ఈ పుస్తకము నందు ఒక్కొక్క పద్య శైలిని, తత్సంబంధ విషయభాగమును ఒక ప్రకరణ గా జేసి రచించారు. వీరికి తెలిసిన ఛందోవివరాలను యథాతథంగా రాసి పెట్టిన సాహసి. ఎదిగే తీగకు స్తంభము ఎట్లు ఉపకరించునో అట్లే పద్యరచనకు ఈ పుస్తకము ఎంతో ఉపయోగకరము. ఎన్నో అమూల్య విషయాలను ఇందు పొందు పరిచారు. ఛందస్సు నేర్చు కొనే వారికి ఒక దర్పణంలా ఉన్నది. అందరూ చదవడం వలన రచయిత ఆశించినంత కన్నా ఎక్కువ స్పందన కలుగు తుందను కొంటాను. ఇప్పుడున్న, ఈ కాలమాన పరిస్థితులలో తెలుగు భాషాభి వృద్ధినొందించ మరియు ఛందోబద్ధ పద్యరచనను ప్రోత్స హించడము చాలా కష్టమైన విషయము. కానీ శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గారికి తెలుగు భాష పైన మక్కువ ఎక్కువ, రచయిత తన వంతుగా ఈ సమస్యను ఎదుర్కోవడానికి మంచి ప్రయత్నం చేశారు. వీరికి ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు పుష్కళంగా ఉండాలని భగవంతుడిని కోరుచున్నాను.

నేను కూడా వీరిద్వారా పద్యరచన నేర్చుకొన్నందులకు గర్వముగా వున్నదని తెలుపుటకు సంతోష పడుతున్నాను.

ఉ.
ఒక్కొక పద్య శైలికని నొక్కొక పర్వము నిర్ణయించగన్
చక్కగ తెల్పపర్చిరట ఛందము గూర్చుట గ్రొత్త వారికిన్
నిక్కము నేర్వగా దలుచ నేంతయొ సౌఖ్యము నీదు పొత్తమున్
మక్కువ గల్గ దెన్గునకు మాన్యత గూర్చుట సాధ్యమే గదా

చ.
తనదగు జన్మ భూమి గురి దప్పక నామెరికాన యుండినన్
తెనుగును పెంపుజేయ కడు తీయని పద్యము లెన్నొ వ్రాయగా
ననువగు మార్గ మయ్యు యవధానపు ప్రక్రియ గూడి యొప్పుచు
న్వినయము వీడకుండ సెలవిత్తురు పీపులు పద్య గ్రూపునన్

విశ్వనగరాలలో ఎక్కడుంటేనేమి



రామడుగు వేణుగోపాల్
నివాస స్థలం: దోహా, ఖతార్, జన్మ స్థలం: మంథని (తెలంగాణ).
ఖతార్ పెట్రోలియం సంస్థలో ఇన్స్ట్రుమెంటేషన్ మెంటేషన్ ఇంజినీర్



అగ్రరాజ్యం అమెరికాలో వుంటూ ఆంగ్లభాష మాట్లాడుతూ కూడా మాతృభూమి పై ప్రేమతో మాతృభాషయైన తెలుగు పై అభిమానంతో మరియు ఆ మాతృభాష కొమ్మలు, ఫలములకన్నా వాటి మూలాలైన 'విత్తనాలు ఛందస్సు అని "వాటిని ఈ తరం మరియు భావితరాలకు పదిలంగా అందించే ప్రయత్నంలో భాగంగా "పద్యరచనామృత భోధిని" పుస్తకం అచ్చువేయించాలనుకోవడం, ఇలాంటి పుస్తకం ముద్రించాలనే తలంపు ఒక అద్భుతమైన యోచన.

> భావం వ్యక్తం చేసే ఆసక్తే ఉండాలి గాని
> విశ్వనగరాలలో ఎక్కడుంటేనేమి
> వాట్సాప్ తోడుగా శిక్షణ దండిగా అందగా
> పద్యసాహిత్యం వరదై పారదా!
> మణులు, మాణిక్యాల్లాంటి పద్యాలు

చిలికి చిలికి గాలివానైనట్లు దేశవిదేశాల్లో ఎక్కడున్నాసరే ఒక ఊరివారు ఒకచోట చేరడానికి అన్నట్లు ఛందోబద్ధ పద్యాలు వ్రాయడం లో మెళుకువలు, ప్రావీణ్యత నేర్పడటానికి మరియు అభ్యసించడానికి ఆసక్తిగల్గిన చర్చకు వేదిక "మంథని పీపుల్ పద్యసాధన" వాట్సాప్ బృందం 03/04/2017 న ఏర్పాటు. ఔరా! అనువిధంగా గుడ్ మార్నింగ్, గుడ్ నైట్ మెసేజీలు లేకుండా, కేవలం స్వరచనలైన పద్యాలను ప్రోత్సహిస్తూ, సంబంధంలేని పోస్టులను నియంత్రిస్తున్న తీరు ప్రశంసనీయం. గడచిన మూడు సంవత్సరాలలో రకరకాల అభ్యాసములతో బృందం సభ్యులందరినీ క్రమం తప్పకుండా ఉత్తేజపరుస్తూ, ఆసక్తి కలిగించే విధంగా విషయములనిస్తూ పద్యాలు వ్రాయిస్తున్న తీరు అమోఘం. భావ వ్యక్తీకరణ కూడా ఛందోబద్ధ పద్యాలరూపంలో వ్రాయగల నైపుణ్యతను నేర్పుతూ దాదాపుగా తొంభైకి పైగా కవులను చెక్కిన శిల్పి మా అన్నయ్య మరియు గురువుగారు ఐన శ్రీ కొల్లారం ప్రకాశరావుగారు ధన్యులు మరియు అభినందనీయులు.

***

మీకున్న జ్ఞానాన్ని పదిమందికి పంచుతూ ...



శోభా రమేష్ జోషి
హైదరాబాద్.
12 December 2019

పూజ్యులు, బ్రహ్మ శ్రీ కొల్లారపు ప్రకాష్ శర్మ అన్నయ్య గారికి మీ సోదరి శోభ నమస్సులు. మీరు విదేశంలో 40 సంవత్సరాల పైనే ఉంటూ మాతృభాషపై మీకున్న ఆదరాభిమానములకు చాలా సంతోషంగా ఉంది. మీకున్న జ్ఞానాన్ని పదిమందికి పంచుతూ మీరు సుదూర తీరాల్లో ఉన్నా మాకు పెన్నంటి ఉన్నట్టే ఉంది. ప్రతి నిత్యం సాంఘిక మాధ్యమాల్లో (WhatsApp groups లో) మీ సేవలందిస్తూ ఎంతో మందికి ఛందోబద్ధమైన పద్య రచనను నేర్పిస్తూ మాలో ఉన్న కళను బయటికి తీస్కో రావడంలో మీకు మీరే సాటి. ఇదే స్ఫూర్తి తో మీరు ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని మీరు ఆయురారోగ్యఐశ్వర్యములతో మాలో ఒకరిగా ఇదే ఉత్సాహంతో కలకాలం ఉండాలని ఆకాంక్షించే మీ సోదరి.

***

ప్రాచీన పద్యపు ప్రాముఖ్యతనెరిగి



నాగ అంబటిపూడి

స్వస్థలం : బేతంచర్ల, కర్నూలు జిల్లా,
నివాసం : హ్యూస్టన్, టెక్సాస్, అమెరికా

సీసం.

ప్రాచీన పద్యపు ప్రాముఖ్యతనెరిగి
పదుగురికి సదరు పరిమళమును
పంచి పద్యపు పరపతి పెంచ స్వయముగ
తానే గురువుగ రాదారిజూపె
గురులఘువులకు సుగుణసంపద యగచు
కొల్లారపుకులముకొమరుడగు ప్ర
కాశ రావు మనకు ఘనగురు దైవము
నిక్కమీ మాటలు నిష్ఠ తోడ

ఆ.వె.

పల్కిన పలుకులివె పరమసత్యములన
మనసు మెచ్చె తాను మనకు జేసి
నట్టి సేవ కెపుడు నామదిన గురుని
కరువుదీర కొల్తు ఘనముగాను

సీసం.

మత్తకోకిలతోడ మత్తుగా పాడించు
మత్తేభ నడకను మందలించు
శార్దూల శక్తిని శరముల బంధించు
ఆటవెలది యంబులాట నేర్పు
విలువల విలుకాడు విజ్ఞాన వీరుడు
కొల్లారపు కులము గొప్పతనము
కాయుప్రకాశుడు ఘనముగ పద్యాల
రచనజేయగలుగు రాచ బాట

ఆ.వె.

నిత్యముదెలుపు తను నియమిత గురువుగ
పదుగురికిని పద్య పరిమళములు
పంచి పరమ ప్రేమ ప్రకటన జేసెను
తెలుగు తల్లి పైన తేజరిల్ల !!!

***

అమెరికాలో ఉన్నత పదవులలో రాణిస్తున్నా...



పెద్దిరాజు పురుషోత్తమరావు

B.Tech. (Civil Engineering), Director, Business Development, MAK Infra Pvt. Ltd., Mumbai, Callista Reality Limited - Mumbai, Karam Enterprises, Mumbai. Ph: +91 9987 426 566

ఛందోబద్ధ పద్యాలు వ్రాయటము, చదవటము, శిష్యులకు నేర్పి వాళ్ళు వ్రాసినవి సరిచేస్తూ ప్రోత్సహిస్తూ వారితో చక్కని పద్యాలను వ్రాయించటములో శ్రీ కొల్లారపు ప్రకాశరావు గారు దిట్ట. అందుకు వారికి నమస్కారములు, అభినందనలు.

గత 43 సంవత్సరాలుగా అమెరికాలో ఎన్నో ఉన్నతపదవులు నిర్వహిస్తూ ఉన్నా, ప్రకాశరావు గారు తెలుగు భాషమీద ఎంతో పట్టుసాధించారు. ప్రపంచములో నలుమూలల ఉన్నతెలుగువారిని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రోగుచేసుకొని పద్యఛందస్సు నేర్పుతున్నారు. ఇప్పుడు ఈ పుస్తకము ద్వారా కొన్నివేల మంది పద్యసాహిత్యాభిమానులకు ఛందస్సు నేర్పాలనుకోవడము అత్యంత ప్రశంసనీయం. శ్రీ ప్రకాశరావుశర్మ గారు అటు అమెరికాలో ఇటు భారతదేశములో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. ఇది తెలుగు భాషాభిమానులు అందరూ గర్వపడే విషయం. పద్యరచనామృత బోధిని పుస్తకము సులభశైలిలో పద్యకవిత్వము నేర్చుకొనుటకు ఉపయోగపడుతుందని, తద్వారా ఎందరో పద్యకవులుగా తయారవుతారని ఆశిస్తూ ప్రకాశరావు శర్మగారికి మా మంథనీ పీపుల్ గ్రూపు తరఫున అభినందనలు తెలుపుతున్నాను.

***

భాషాభివృద్ధికొరకు బోధన



జక్కం వెంకటరమణ
B. Tech. Civil Engineering. Senior Manager, CARE Hospitals, Hyderabad.
జన్మస్థలం: మంథని, నివాసం: హైదరాబాద్.

శ్రీ కొల్లారపు ప్రకాష్ రావు శర్మ గారు మా గురువుగారవటం మా అదృష్టం. వృత్తిరీత్యా ఎంతో సమయం కేటాయించుచు కూడా తెలుగుభాషాభిమానుడవటంవలన తనవంతు కృషిని భాషాభివృద్ధికొరకు బోధన ద్వారా ఎంతోమందికి వారి కాంక్ష తీరునట్లు, ఛందోబద్ధంగా పద్యరచన నేర్పించిన ఘనత ఈయనకే సొంతం. చేయు తప్పులను తమంతటతామే తెలుసుకొని సరిదిద్దుకొని రాయుటకు సున్నితప్రవర్తనతో తెలియచేసేవారు. అందుచేతనే ఆయన తలపెట్టిన ఈ బృహత్కార్యము నిర్విఘ్నమై అందరి ప్రశంసలు, మన్ననలు పొందుచున్నది. నేను పద్యము రాయగల్గినానంటే ఆయన కృపవల్లనే.

గురుదక్షిణ అడగని ఈ దొడ్డమనసుగల గురువుదొరకటం నా పూర్వజన్మసుకృతం. ప్రశాంతవదనం, ప్రసన్నవాక్కులు ఆయనసొంతం.

ఈ పద్యరచనామృతబోధిని పుస్తకము పద్యసాహిత్యముపై ఆసక్తి ఉన్నవారిని మరింత ఉత్తేజపరుస్తుందని అనడములో ఏ మాత్రము అతిశయోక్తిలేదు. ఎంతో వ్రాయాలనివుంది కాని ఎంత వ్రాసినా తక్కువే. వినమ్రప్రణాములతో నా వలుకులివి.

***

సంజీవనాయ తవ శిష్య గనాశు లోకే!!



కొల్లారపు పాండు
BE, MIE, MCA & PG in Transportation, Civil Engineer
జన్మస్థలం:మంథని. మొబైల్:9948602855

శ్లోకం.
కొల్లారవంశ జలధేరవతీర్ణ చంద్ర!
శ్రీ నరసయ్య వరపుత్ర సులబ్దకిర్తే!
దేహి ప్రదేహి శుభధార్మిక బుద్ధి శక్తిం!
సంజీవనాయ తవ శిష్య గనాశు లోకే!!

శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గారి "పద్యారచనామృత భోధిని" ఈతరం వారికి పద్య కవిత్వం సులభమైన శైలిలో నేర్చుకొనడానికి ఎంతో ఉపయోగ పడుతుందనటానికి సందేహము లేదు. అందులో, యతి, ప్రాస నియమాలు అన్ని రకాలుగా పద్యసాధన చేయడానికి దిశ నిర్దేశించారు. "ఓ పంకజభవు సతివాణీ.... పద్యారాధనకు... ఈ పుస్తకమును తెలుగు బుధులకు అంకితమిస్తున్నాను అనడంలో, ఆయనకు ఉన్న ఎంతో మంది నేర్చుకోవాలి అనే తపన అభినందనీయం. ప్రతి చాప్టర్ లో అభ్యసమునకు, ప్రాక్టీసు కోసం కొన్ని excersices ఇచ్చారు. విఘ్నేశ్వర, ఇష్టదేవ, మాత, పితర వందనం మాతృ భూమి మంత్రపురి, మంథెనార్చితే, భారతదేశం మరియు అన్నదాత అమెరికా గురించి, ఇవి కాకుండా మంథని బొంది లడ్డూలు, బూరెలు, గుమ్మడికాయ కూర, చక్కిలాలు మరియు మంత్రపురి "మహాలక్ష్మి", ఘన కొల్లారపువంశ ప్రార్థన, గురుశిష్య భాగ్యంబు...శిష్య గణములకు హిమాలయ పర్వత శిఖరాల ఎత్తు పద్యసాహిత్యవిద్యలను ఇవ్వమని ఆ భగవంతుని కోరడం హర్షణీయం. చివరగా సహధర్మచారిణి "జలజ" గారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పటం అభినందనీయం. ఇంత మంచి పుస్తకాన్ని భావితరాలకు అంద చేయడం ముదవహనీయం, చిరస్మరణీయం.

భవదీయుడు,

కొల్లారపు పాండు

***

ఛందస్సు పరిచయం లేనివారికి సహితం...



అరుణ నారదభట్ల

ప్రముఖ కవయిత్రి, హైదరాబాదు.
రచనలు: "ఇన్నాళ్ళ మౌనం తరువాత" కృతి; వివిధ తెలుగు వార్తాపత్రికలు, మాసపత్రికలు.

పద్యరచన ఒక క్రమశిక్షణ పూర్వకమైన రచన. ఒక్కోరకం పద్యానికి ఒక్కో బాణి కూర్చుకున్నామంటే రచన మరింత తేలికౌతుంది. పద్యరచనకు మూలం ఛందస్సు గణాలు, యతి, ప్రాస మొదలగునవి. "పద్యరచనామృత బోధిని" పేరులోనే స్పష్టమౌతుంది ఇది ఒక అమృతబోధిని అని. అక్షర ప్రేమికులకు, కొత్తగా పద్యరచన చేయడం నేర్చుకోవాలనుకునే వారికి ఒక చక్కని సులభమార్గం ఈ గ్రంథం. తెలుగు భాష మాట్లాడే ప్రతిఒక్కరు ఈ గ్రంథం చదివారంటేచాలు పద్యకవిత్వంపై మక్కువ పెరిగి తేలికగా పద్యం రాయగలుగుతారు. ఛందస్సు పరిచయం లేనివారికి సహితం "యమాతారాజభానసలగం" తో మొదలుకొని గురువు, లఘువు, గణ విభజన, సూర్య, ఇంద్ర మొదలగు గణాలు ఎలా విభజన చేయాలన్న విషయాలతోపాటుగా వృత్తాలు, ఆటవెలది, తేటగీతి. సీస, కంద పద్యరచనలకు కావలసిన వివరణలను సామాన్యులకు కూడా కవిత్వం రాయాలనిపించేంతగా సులభతరం చేస్తూ పూజ్యులు "కొల్లారపు ప్రకాశరావు శర్మగారు" ఎంతో శ్రద్ధతో ఈ గ్రంథంలో సవిరణలతో ఉదహరించి పొందుపరిచారు.

> చ. సరళపు పద్యరీతులను శ్రద్ధగ నేర్వగ దోహదంబవన్
> నిరతము సాధనన్ సలుప నిత్యము నూత్న కవిత్వ మల్లగన్
> కరమున బట్టుడీ గణన గంధము నంటన చెంతనుండగా
> గురువులు వెంట నుండినటు గూర్చును జ్ఞాన ప్రకాశమొందగన్!

మంథిని పీపుల్ గ్రూపు ద్వారా తమ వృత్తపద్యాలను పరిచయం చేయడం తద్వారా ఆ గ్రూపుకు అనుబంధంగా పద్యసాధన గ్రూపు నిర్వహించి మా మంథినీ వారికే కాకుండా ప్రపంచ దేశాల్లోని ఎందరో తెలుగు భాషాభిమానులకు మరియు కవిత్వాభిమానులకు పద్యరచన గురువులయ్యారు వారు. పద్యరచన పట్ల తెలుగు భాష పట్ల, కవిత్వం పట్ల,ప్రాచీన సాహిత్యం పట్ల అభిమానం ఉన్న ప్రతి ఒక్కరికి ఈ గ్రంథం దోహదపడుతుంది. ఈ పద్యసాధన గ్రంథం మరెందరో అక్షరప్రేమికులు కవులుగా పద్యరచనజేయడానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేస్తూ గ్రంధకర్త పూజ్యులు శ్రీ ప్రకాశ్ రావు శర్మ గారికి హృదయపూర్వక అభినందనలు నమస్సులు.

***

గురుప్రకాశమ్ము దొరకు



అయినాపురపు రఘు

B. Tech., Process Engineer,
Ruwais, Abudhabi.

యమునా తీర తెమ్మెరల్లాంటి తేటగీతి పద్యాలు. శివుని జూటం నుండి ఉరికే గంగమ్మ పరవళ్ల సాటి సీసపద్యాలు, సాగరమధన సమానమ్మీ ఉత్పల, చంపక మాలలు, సాగర సంగమాన్ని మరపించు శార్దూల, మత్తేభాలు; ఎన్నో, ఎన్నెన్నో... పద్యాల ప్రవాహాలు, తనతో లతల్ని తోడ్కు పోయినట్లు, ఆ బాటలో పయనించే ఎన్నో శిష్య బృందాలు.

పద్య బృందావనంలో కృష్ణుడంటి శ్రీ ప్రకాష్ శర్మ గారు ..... ఉప్పెనంటి కాలకూటాన్ని, నారింజ పండంత చేసి గొంతులో ఉంచినట్టు, హాలాహలం రాని, మధనం అక్కర లేని అమృతంలా, అష్టాక్షరా, పంచాక్షరా..... తన అనుభవసారాన్ని సులభంగా కొన్ని పేజీల పుస్తకంలో పొందుపరచి 'పద్య రచనామృత భోధిని' గా మనకు అందించారు. దేశ భాషలందు తెలుగు భాషయే తలమానికం ఈ పుస్తకం చదివినవారికది కరతలామలకం.

కం. హరి చిక్కడంత సులువుగ
పరివిధముల పేడినన్, జపమ్ముల తోడన్.
విరివిగ దప్పిక తీర్చగ
గురుప్రకాశమ్ము దొరకు కొండంత! భువిన్.

***

తెలుగు తల్లి కిదియె వెలలేని మణిమాల



సువర్ణ (ఔరపల్లి) విజయ
Montreal, Canada.
శతకకర్త. కృష్ణ శతకము (అముద్రితము).

అద్భుతంగా రచించి, సరికూర్చి, సాధించిన పద్యరచనామృత బోధిని గురించి, ఈ పుస్తక రచయిత శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గారి గురించి, నేను రెండు మాటలు వ్రాయగలుగుట నా భాగ్యం గా భావిస్తున్నాను. ముఖ్యంగా అభినందించవలసిన విషయం ఏమిటంటే.. మాతృదేశంలో, చిన్నవయసులో నేర్చుకున్న తెలుగు భాషను, తిరిగి విదేశంలో పునశ్చరణ చేసుకొని, పట్టుబట్టి, క్షుణ్ణంగా అవగాహన పరచుకొని, పద్య రచనలు ప్రారంభించి, ఒక బోధిని పుస్తక రచన స్థాయికి చేరుట అత్యంత ప్రశంసనీయం.. అంతేకాక .. స్వయంకృషితోనే ఈ పరిపూర్ణత సాధించుట మరింత ముదావహం.

పద్యరచన బోధించు ప్రారంభం లోనే శిష్యురాలిగా చేరి అతికొద్దిగా వచ్చిన తెలుగు వ్యాకరణం తోనే పద్యరచన ప్రారంభించి, ఈ నాడు శతక రచన పూర్తిచేయగలిగే స్థితికి నన్ను తెచ్చిన ఘనత, గురువుగారైన శ్రీ కొల్లారపు ప్రకాశరావు గారికి మాత్రమే చెందుతుంది. సులభ బోధనా పద్ధతి, నిరంతరం అందించు ప్రోత్సాహం, సవరణలు సూచించి ముందుకు సాగించిన సహృదయత, స్నేహశీలత, వంటి అసమాన శిక్షణా పద్ధతులే... ముఖ్య కారణాలు. పుస్తకం లో ఉన్న ఒక్కొక్క పద్యం యొక్క పదవివరణ, పద్య భావం, గణ విభజనలు, అతి విపులంగా పేర్కొన్న విధానం, పద్యారచనాసక్తులను సులభ మార్గమున పయనింప జేయగలదు.

సీ.
పద్యరచన జేయు విద్య కోరెడి వారి
　ప్రథమ పుస్తకముగా ప్రతిభ గాంచు,
ప్రతిపద్య వివరణ పనస తొనలొలిచి
　ప్రీతి పళ్లెము నందు పేర్చి నట్లు,
అమృత గుళికలేను ఆరగించగ తగు
　మాధుర్యమును చిందు మనసు నిండు,
మంథెన్న వెలసిన మహలక్ష్మి మెచ్చెడు
　మాతృభాష సిరులు మధుర సుధలు

ఆ.వె
విఘ్న రాజు కిదియె విరిపూల గుచ్ఛము,
శారదాంబ కిదియె చరణ సుమము,
తెలుగు తల్లి కిదియె వెలలేని మణిమాల
వెలుగ వలయు నిదియె విలువ గలిగి

***

సులువుగా అందరికీ అర్థం అయ్యేవిధంగా...



సునిత చిల్లప్ప
M.A. Public Administration. Housewife.
Hyderabad, India

కందం.
రయముననె సాధకులకు ను
పయుక్తమగు తెనుగు రచన పద్యామృతమున్
చయముకు నందించిరి, యతి
శయంబుగా చదువరులకు చక్కగ నేర్పన్

పద్యరచనామృత బోధిని లోని ఛందస్సు సులువుగా అందరికి అర్థం అయేవిధంగా అద్భుతంగా ఉంది.

***

సులభరీతిలో పద్యరచనావిధానం




డా. గట్టు (దుద్దిళ్ళ) త్రివేణి
Ph. D., తెలుగు భాషోపాధ్యాయురాలు,
తెలంగాణ ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయిత

కం. కృషి వలన ఆశ తీరెను
కృషి వలన మన పురదేవి కృప లభియించెన్
కృషి వలన శిష్యగణముయు
కృషి వలన ప్రకాశ గురు సుకృతుడయ్యెనిలన్

ప్రకాశన్న గారు తెలుగుభాషపై మక్కువతో వృత్తి వేరైనప్పటికీ ప్రవృత్తిగా పద్యసాహిత్యాన్ని మరియు ఛందస్సును అధ్యయనం చేసారు. తాను పద్యరచనను అభ్యాసము చేస్తూ అనేకమంది శిష్యగణానికి పద్యరచనలో మెళుకువలు నేర్పిస్తూ ప్రోత్సహిస్తున్నారు. సందేహాలను పండితుల ద్వారా నివృత్తి చేసుకుంటూ అందరికీ ఆదర్శమైనారు. సులభరీతిలో పద్యరచనావిధానాన్ని ఉదాహరణలతో పద్యరచనామృతబోధిని పుస్తకము ద్వారా అందించడమనేది గొప్పప్రయత్నం. వీరి కృషిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వీరు ఇంకా అనేక రచనలు చేయాలని ఆకాంక్షిస్తున్నాను.

***

అభ్యాసముయే ప్రథమోపకరణముగా సులభశైలిలో



Dr. Srinivasa Prakash Regalla
M. Tech. (IIT Kanpur), PhD (IIT Delhi), Member: ASME, SAE, ISPO, TSI, M-IE (India)
Professor, Department of Mechanical Engineering
Birla Institute of Technology & Science Pilani (BITS Pilani), Hyderabad Campus

విద్య అబ్బుటకు ఉత్సుకతతో బాటు విజ్ఞులైన గురువుయును అవసరమన్నది సర్వవిదితము. నా మాతృభాష తెలుగు ఐననూ, ప్రాథమిక విద్య తెలుగులో నేర్చుకున్ననూ నేను 2017 ఉగాదికి పూర్వము ఇంత సునాయాసంగా, తప్పులు లేకుంగా ఛందోబద్ధ పద్యరచన చేయగలిగి ఉండెడివాడను కాదు. ప్రకాశన్న గారు ఆనాడు వాట్సపు మాధ్యమములో "మంథని పద్యసాధన సమూహము" ఏర్పరచి ఉచితముగా పద్యసాధన బోధించుట మొదలుపెట్టిన దరిమిలా, నేనేగాక నావంటి వారెందరో వివిధ వృత్తపద్యములు, జాతులు, ఉపజాతులు రోజుకు కనీసం ఒకటి చొప్పున రాసి తృప్తి చెందుచున్నారు. సమూహములో ఛందోబద్ధ పద్యరచన నేర్చినవారు కొందరు అష్టావధానములలో పృచ్ఛకులుగా వ్యవహరించి సంతృప్తి, పలువురి మన్ననలుయునూ పొందుచున్నారు. ఇది యంతయునూ ప్రకాశన్నగారి చలువ యనుటలో అతిశయోక్తి లేదు. ఆయన బోధన పటిమ అంత గొప్పది. అందులకే ఈ "పద్యరచనామృత బోధిని" పాఠకులునూ అదృష్టవంతులు. అభ్యాసముయే ప్రథమోపకరణముగా సులభశైలిలో రచించబడిన ఇందలి బోధనము చదువువారికి ఛందోవిద్య అమృతబిందువుల సమమై అందునని నమ్మకముగా చెప్పగలను.

UU/గగము	IIU/సగణము	IIII/నలము		
శ్రీకా	రము జు	ట్టి నడుప		
UU/గగము	UII/భగణము	IUI/జగణము	UII/భగణము	IIU/సగణము
శ్రీ కొ	ల్లారపు	ప్రకాశు	శిష్ట వ	చనులై
UU/గగము	IIU/సగణము	IIII/నలము		
కోకొ	ల్లలు నూ	త్న కవులు		
UII/భగణము	UII/భగణము	IIII/నలము	UU/గగము	IIU/గణము
చేకొని	పద్యర	చనలన	శేషో	త్సకులై

***

దక్షిణ కోరని గురువుకు



శ్రీరాంభట్ల దీప్తి పాటిల్
M.C.A.,
Houston, TX, USA

నేను Houston Telugu Culural Association వారి "తెలుగు బడి" లో పిల్లలకు తెలుగు నేర్పిస్తూ ఉంటాను. గృహిణిగా ఇద్దరు పిల్లలతో మరియు శ్రీవారితో ఆనందంగా ఉంటున్నాను. నేను ప్రతిరోజు పూజించే దైవం ఆదిగురువు దక్షిణామూర్తి స్వామి వారు, కొల్లారపు ప్రకాశ్ శర్మ అంకుల్ రూపంలో వచ్చి నన్ను అనుగ్రహించి పద్యసాధన గ్రూపులోనికి స్వాగతించారని ఎప్పుడు అనుకుంటాను. నిత్యం ఉత్సాహపరుస్తూ మా శిష్యబృందానికి జీవితంలో మరుపురాని ఎన్నో మధురస్మృతులను వెన్నమొక లాగా ఉంటు అందిచారని చెప్పడానికి ప్రియ శిష్యురాలిగా నేను చాలా గర్వపడుతున్నాను.

గురువులు ప్రకాశ్ శర్మగారికి తన పద్యరచనామృతబోధిని పుస్తక ఆవిష్కరణ సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయుచు వారు నేర్పిన చంధస్సు తో వారి గురించి నేను రాసిన చిన్న పద్యాలు.

కం. దక్షిణ కోరని గురువుకు
నక్షర కుసుమాల పద్య హారము నిడుదున్
సాక్షాత్తు గీమువేలుపు
కక్షయమౌ భక్తి తోడ నభివందనముల్.

చం. గురువును తల్లిదండ్రులుగ గొప్పగ దైవముగా దలంచుచున్
నిరతము పూజ్యులందిడిన నేయము విద్యలు శైక్షులెల్లరున్
సరగున నెమ్మి నమ్రతను సాధన జేయ ఘటించి భవ్యముల్
గురుతర కీర్తిచే భువనగోళమునందు రహించు హెచ్చుగన్

***

పద్య రాచనామృత బోధిని - అమృత గుళిక



రాధాకృష్ణ రేగళ్ళ
M.E. (IIT-Bombay), Civil Engineer, నివాసం: సింహపురి (Singapore)
జన్మ స్థలం: మంథని, జి: పెద్దపల్లి, తెలాంగాణ, ఇండియా

వికారి, మాఘ బ|| సప్తమి, 15 February, 2020

ఒక అధ్యాపకునిగా విద్యార్థులకి సులువుగా బోధించడానికి గురువు గారు ఎన్నో పూర్వ గ్రంధాలను తరచి చూడవలసి వస్తుంది. ఆ క్రమంలో వాటిలో ఎన్నో సందేహాలు వస్తుంటాయి. అలా సందేహాలన్నీ తీర్చుకుంటూ స్వంతంగా నోట్సు తయారు చేసుకుంటారు. ఉద్యోగ రీత్యా ఎంతో ఉన్నత స్థాయిలో క్షణం తీరిక లేకున్నా, వారు అరయ్యవ పడిలో, నేర్చుకున్న ఛందోబద్ధ పద్యరచనా పాటవాన్ని పది మంది ఔత్సాహికులకు పంచడానికి తాను స్వంతానికి తయారు చేసుకున్న నోట్సుని ఇతరుల సౌకర్యార్థం ముద్రించి ప్రాచుర్యం లోకి తేవాలనే సంకల్పం వారి నిస్వార్థ సేవా తత్పరతకి ప్రతీక.

ఛందోబద్ధ పద్యరచన పైన పూర్వ రచయితలు రచించిన శైలి ఇప్పటి ఆధునిక స్వయం అధ్యయన అవసరాలకి సరిపోదు. నేరుగా ఛందోబద్ధ పద్యరచన చేయడం నేర్చుకోవాలనుకునే నాలాంటి వారికి పూర్వ రచయితల పుస్తకాలని చివారికంటా చదివి అర్థం చేసుకోవడం అంత సులువు కాదు.

ఆధునిక స్వయం అధ్యయన అవసరాలకి సులువైన రీతిలో, Computer పుస్తకాల రచనా శైలిలో చదివే వారికి అలవోకగా అర్థం అయ్యే రీతిలో సాగిన విషయ వివరణ క్రమం అసామాన్యం. ఈ పుస్తకము బహుళ ప్రాచుర్యం బొంది, ముందు తరాలవారికి ఎంతో ఉపయుక్తంగా ఉండి, పాఠశాలల్లో తెలుగు నేర్చుకునే విద్యార్థులకి పాఠ్య పుస్తకంగా పనికి వచ్చే లాగా తీర్చి దిద్దిన మా గురువు గారు శ్రీ కొల్లారం ప్రకాష్ రావు శర్మ గారికి హృదయ పూర్వక నమస్సుమాంజలులు.

***

6. కంద పద్యము

ఈ వారం నేర్చుకొనేది కంద పద్యం. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసినతరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- కంద పద్య లక్షణాలు.
- యతి, ప్రాస సులువుగా కలపడానికి – చిట్కాలు
- సందర్భోచితంగా పద్యాన్ని వ్రాయడం
- ఛందోబద్ధమైన కంద పద్యం వ్రాయడం.

6.1 కంద పద్యలక్షణాలు

కందం వ్రాసినవాడే కవి అని నానుడి. కందపద్యం అతి చిన్నగా ఉన్నా, నియమాలు మాత్రం అన్నీ పద్యాలకన్నా ఎక్కువ. కందపద్యములో 4 మాత్రలున్న గణాలను మాత్రమే వాడాలి.

క్రింది గణాలను వాటిలోనున్న మాత్రలను పరిశీలించండి. ఏ ఏ గణములలో మాత్రలను లెక్కించితే 4 అవుతాయో ఆ ఆ గణాలను మాత్రమే కందద్యాలలో వ్రాయవచ్చు. వేరే గణములు పనికిరావు.

గణము	మాత్రలు	కందంలో వాడవచ్చా	గణము	మాత్రలు	కందంలో వాడవచ్చా
య I U U	5	వాడరాదు	భ U I I	4	*
ర U I U	5	వాడరాదు	జ I U I	4	*
త U U I	5	వాడరాదు	స I I U	4	*
న I I I	3	వాడరాదు	మ U U U	6	వాడరాదు
నల I I I I	4	*			
నగ I I I U	5	వాడరాదు			
గగ U U	4	*			
అంటే కందపద్యంలో నల, గగ, భ, జ, స గణాలు మాత్రమే వాడాలి.					

కంద పద్యములో వాడ గలిగే గణములు.

నల I I I I	గగ U U	భ U I I	జ I U I	స I I U

పద్యస్థాయిలో నియమాలు:

- 4 పాదాలుఉండాలి.
- చాతుర్మాత్రా గణాలనే (నల, గగ, భ, జ, స) వాడాలి.
- యతి మరియు ప్రాస నియమము కలదు. ప్రాసయతి చెల్లదు.
- బేసి గణస్థానంలో జ గణముండరాదు.
- పద్యము మొదటి పాదంలో మొదటి అక్షరం లఘువైతే అన్నిపాదాలలో మొదటి అక్షరం లఘువే ఉండాలి. అలాగే, పద్యము మొదటి పాదంలో మొదటి అక్షరం గురువైతే అన్నిపాదాలలో మొదటి అక్షరం గురువే అయి ఉండాలి.

పాదస్థాయిలో నియమాలు:

- 1, 3 పాదాలలో – 3 గణాలుండాలి.
- 2, 4 వ పాదాలలో – 5 గణాలుండాలి.
- 2, 4 వ పాదాలలో – యతిస్థానం 4వ గణ ప్రథమాక్షరం
- 2, 4 వ పాదాలలో – చివరి అక్షరంగా గురువుండాలి.

6.2 కందపద్య విశ్లేషణ

ఒక కందపద్యాన్ని మీకు విశ్లేషణ చేసి అందులో పద్యలక్షణాలను ఎలా పెట్టానో విపులీకరిస్తాను.

క. కలిమిన మునిగిన లోభిని
కడహీనపు కాకివోలె కాంచుదురు జనుల్
తళతళ లాడెడి ఫలములు
కడ కొమ్మ వెలయ క్షుధితుడు కస్సను లక్ష్మీ

1. ప్రాస: లి బేసి గణాలలో జ-లేదు	1	2	3		
	కలిమిన I I I I 1+1+1+1 =4 మాత్రలు (నల)	మునిగిన I I I I 1+1+1+1 = 4 మాత్రలు (నల)	లోభిని U I I 2+1+1 = 4 మాత్రలు (భ)		
2. యతి: క-కా. ప్రాస: డ పాదం చివరన గురువు "కుల్" 6 వ గణం: నల బేసి గణాలలో జ-లేదు	4	5	6	7	8
	కడహీ I I U 1+1+2=4 మాత్రలు (స)	నపు కా I I U 1+1+2=4 మాత్రలు (స)	కివోలె I U I 1+2+1=4 మాత్రలు (జ)	కాంచుదు U I I 2+1+1 = 4 మాత్రలు (భ)	రు జనుల్ I I U 1+1+2=4 మాత్రలు (స)
3. ప్రాస: ళ బేసి గణాలలో జ-లేదు	1	2	3		
	తళతళ I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	లాడెడి U I I 2+1+1 = 4 మాత్రలు భ	ఫలములు I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**		
4. యతి: క-కా. ప్రాస: డ. పాదం చివరన గురువు "క్ష్మీ" 6 వ గణం: నల బేసి గణాలలో జ-లేదు	4	5	6	7	8
	కడ కొ I I U 1+1+2=4 మాత్రలు (స)	మ్మ వెలయ I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	క్షుధితుడు I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	కస్సను U I I 2+1+1 = 4 మాత్రలు భ	లక్ష్మీ U U 2+2=4 మాత్రలు గగ

ఇంకనొక కందపద్యం విశ్లేషణ చేసి దానిలో పద్యలక్షణాలను ఎలా పొందుపరచానో వివరిస్తాను. శ్రద్ధగా చూడండి.


కందం.

1. ప్రాస: ల బేసి గణాలు: జ కాదు.	1	2	3
	అల పై I I U 1+1+2=4 మాత్రలు (స)	కుంతం U U 2+2=4 మాత్రలు (గగ)	బందున U I I 2+1+1 = 4 మాత్రలు (భ)

2. యతి: అ-ఐ (తల్లిపై = తల్లివి+ఐ లోని ఐ తో) ప్రాస: లి పాదం చివరన గురువు "వన్" బేసి గణాలలో జ-లేదు	4	5	6	7	8
	అలిగితి I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	వానా U U 2+2=4 మాత్రలు (గగ)	డు తల్లి I U I 1+2+1 = 4 మాత్రలు (జ)	పైమము U I I 2+1+1 = 4 మాత్రలు (భ)	కావన్ U U 2+2=4 మాత్రలు (గగ)
3. ప్రాస: డు బేసి గణాలలో జ-లేదు.	1	2	3		
	కడుగుచు I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	నఘముల I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	తిరుపతి I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**		
4. యతి: వె-వేం ప్రాస: ల పాదం చివరన గురువు "క్ష్మి" బేసి గణాలలో జ-లేదు	4	5	6	7	8
	వెలసెను I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	విభవము I I I I 1+1+1+1 = 4 మాత్రలు **(నల)**	లనీయ! I U I 1+2+1 = 4 మాత్రలు (జ)	వేంకట U I I 2+1+1 = 4 మాత్రలు (భ)	లక్ష్మి. U U 2+2=4 మాత్రలు (గగ)

కంద పద్యాలను ఎలా వ్రాయాలో చర్చించేముందు కొన్ని ప్రశ్నలిస్తాను. అవి సాధించే ప్రయత్నం చేయండి.

6.2.1 అభ్యాసం (6-a). చతుర్మాత్రా గణాలను గుర్తించండి



క్రింద ఇచ్చిన పదాలలో మాత్రలను లెక్కించి చతుర్మాత్రా గణాలను గుర్తించండి. ఏ ఏ గణాలను కందపద్యములలో వాడవచ్చో తెలుపండి.

ఉదా:

చెట్టు UI (హ) 2+1=3	తరువు III (న) 1+1+1= 3	వృక్షము UII (భ) 2+1 +1 = 4	వృక్షంబు UUI (త) 2+2+1 = 5	భూరూహం UUU (మ) 2+2+2=4	వృక్షం UU (గగ) 2+2 = 4


తపసి	తపోధ	ముని పుం	ఋషి	యోగీశ్వ
పట్టణం	నగరము	పురంబు	ఊరు	గ్రామం
క్షేమం	సేమము	బాగో	చక్కగ	కుశలం
లక్ష్మి	పాల స (ముద్ర)	క్షీరా(బ్ధి)	జలజా	విష్ణుప్రి
బాంగరు	పసిడి	సువర్ణ	పుత్తడి	హిరణ్య

6.2.2 సమాధానము (6-a)

* = కందపద్యములో వాడవచ్చు

తపసి I I I 1 + 1 + 1 = 3	* తపోధ IUI 1+2+1 = 4	* ముని పుం I I U 1+1+2 = 4	ఋషి I I 1+1 = 2	యోగీశ్వ U U I 2+2+1 = 5
పట్టణం UIU 2+1+2 = 5	* నగరము I I I I 1+1+1+1 = 4	* పురంబు I U I 1+2+1 = 4	ఊరు U I 2+1 = 3	* గ్రామం U U 2+2 = 4
* క్షేమం U U 2+2 = 4	* సేమము U I I 2+1+1 = 4	* బాగో U U 2+2 = 4	* చక్కగ U I I 2+1+1 = 4	* కుశలం I I U 1+1+2 = 4
* లక్ష్మి U U 2+2 = 4	* పాల స (ముద్ర) U I I 2+1+1 = 4	క్షీరా(బ్ధి) U U I 2+2+1 = 5	* జలజా I I U 1+1+2 = 4	విష్ణుప్రి UUI 2+2+1 = 5
* బాంగరు U I I 2+1+1 = 4	పసిడి I I I 1 + 1 + 1 = 3	* సువర్ణ IUI 1+2+1 = 4	* పుత్తడి U I I 2+1+1 = 4	* హిరణ్య IUI 1+2+1 = 4

6.2.3 అభ్యాసం (6-b). గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి



క్రింద ఇచ్చిన గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి. షరతు: అన్ని పదాలు అడవిలో జంతువులకు సంబంధించినవై ఉండాలి. ఐనంత వరకు పర్యాయపదాలను వాడే ప్రయత్నం చేయండి.

నల గణము: IIII	హరిణము	గజముల	?	?	?
గగ గణము: UU	గర్జిం	?	?	?	?
భ గణము: UII	కోతులు	?	?	?	?
జ గణము: IUI	(మృ)గరాజు	?	?	?	?
స గణము: IIU	మృగరా(జు)	?	?	?	?

6.2.4 సమాధానము (6-b)

నల గణము: IIII	హరిణము	గజముల	అరుపుల	మృగములు	ఎలుగులు
గగ గణము: UU	గర్జిం	నక్కల్	పులుల్	సింహం	భల్లూ(కం)
భ గణము: UII	కోఁలు	జింకలు	వ్యాఘ్రము	సింహము	గర్జన
జ గణము: IUI	(మృ)గరాజు	(పె)ద్ద దుప్పి	జిరాఫి	(సిం)హగర్జ(న)	(హూం)కరించి
స గణము: IIU	మృగరా(జు)	హరిణుల్	పులిపి(ల్ల)	(సిం)హకిషో(రము)	అరుపుల్

6.3 కంద పద్య నిర్మాణము

మీరు పైన గమనించినట్టుగా కంద పద్యం చాలా చిన్నది. ఒక పద్యంలో 64 మాత్రలు మాత్రమే ఉంటాయి నాలుగే పాదాలుంటాయి. చాలా నియమాలుంటాయి. అయినా కవులకు కందమంటే ప్రాణం. ఎందుకు? నా అనుభవము ప్రకారము ఒక ఏబది కందపద్యాలు మీరు వరుసగా వ్రాసిన తరువాత మీకు కావలసిన గణాలకు సరిపడే పదాలు సహజంగా (like reflex action) యథాస్థానాల్లో పడతాయి.

కందపద్యం సాధారణంగా ఎప్పుడు వ్రాస్తారు? ఒక విషయం (point) చెప్పడానికి; ఉదాహరణకు, ఒక నీతి మాట చెప్పడానికి. ఒక శాపము లేక వరం ఇవ్వడానికి గాని.

ఇప్పుడు పద్య నిర్మాణం చేద్దామా?

మొదట యతి ప్రాసలకు పట్టింపులేకుండా కొన్ని పద్యపాదాలు వ్రాసి, కొంత అవగాహన సంపాదించుకున్న తరువాత యతి కలుపుకుంటూ వ్రాస్తే పద్యరచన సులువుగా వస్తుంది.

6.3.1 అభ్యాసం (6-c). 1, 3 పాదాలను వ్రాయండి.



1, 3 పాదాలను ప్రయత్నించండి. అర్థవంతముగా ఉండాలి సుమా! గమనిక: ఈ పాదాల్లో యతి ఉండదు. గుర్తుంచుకొనండి: కంద పద్యములో వాడ గలిగే గణములు. నల (I I I I), గగ (U U), భ (U I I), జ (I U I), స (I I U).

1 నల/గగ/భ/జ/స	2 నల/గగ/భ/జ/స	3 నల/గగ/భ/జ/స
తెలుగున (నల)	వ్రాయగ (భ)	గర్వము (భ)
పర భా (స)	షల గౌ (స)	రవమున్ (స)
మామిడి (భ)	రసంబు (జ)	?
లక్ష్మీ (గగ)	?	?
గాంధీ (గగ)	?	?
ఎండలు (భ)	?	?
రావణ (భ)	?	?
పాపపు	?	?
పున్నమి	?	?

రాముని	?	?
ఋషులును	?	?
భారత	?	?
స్వర్గము	?	?

6.3.2 సమాధానము. (6-c)

1 నల/గగ/భ/జ/స	2 నల/గగ/భ/జ/స	3 నల/గగ/భ/జ/స
తెలుగున (నల)	వ్రాయగ (భ)	గర్వము (భ)
పర భా(స)	షల గౌ (స)	రవమున్ (స)
మామిడి (భ)	రసంబు (జ)	? మధురము (నల)
లక్ష్మి (గగ)	? కటాక్ష (జ)	? భాగ్యము (భ)
గాంధీ (గగ)	? మహాత్మ్మ (జ)	? భారత (భ)
ఎండలు (భ)	? మండెన్ (గగ)	? కణకణ (నల)
రావణ (భ)	? బ్రహ్మ కు (భ)	? తోడై (గగ)
పాపపు (భ)	? సౌమ్మిది (భ)	? వలదను (నల)
పున్నమి (భ)	? చంద్రుని (భ)	? సొగసుల్ (స)
రాముని (భ)	? గాంచెన్ (గగ)	? జానకి (భ)
ఋషులును (నల)	? మునులును (నల)	? సలిపిరి (నల)
భారత (భ)	? దేశము (భ)	? నందున్ (గగ)
స్వర్గము (భ)	? నరకము (నల)	? నిచటే (స)

6.3.3 అభ్యాసం (6-d). 2వ , 4వ పాదాలను వ్రాయండి



యతి మైత్రి చేస్తూ 2వ, 4వ పాదాలను వ్రాయండి. 6 వ గణము జ గణము లేక నల గణము ఉండాలి. పాదాంతాక్షరం గురువు కావాలి. నల (I I I I), గగ (U U), భ (U I I), జ (I U I), స (I I U).

4 నల/గగ/భ/స	5. నల/గగ/భ/జ/స	6 నల /జ	7 నల/గగ/భ/స	8 గగ /స
పద్యము (భ)	హృద్యము (భ)	గ వ్రాయు (జ)		
లక్ష్మి (గగ)	నే నీ (గగ)			
పర భా (స)	షల గౌ (స)	రవించు (జ)		
అర్జును (భ)	డస్త్రము (భ)			
మామిడి (భ)	రస			
స్వర్గము (భ)	వేరే (గగ)			
గాంధీ (గగ)	నెహ్రూ (గగ)			
పున్నమి (భ)	చంద్రుని (భ)			
రాముని (భ)	గాంచె			
ఋషులును (నల)	మునులును (నల)			
భారత (భ)	దేశము (భ)			

6.3.4 సమాధానము (6-d)

4 నల/గగ/భ/స	5. నల/గగ/భ/జ/స	6 నల /జ	7 నల/గగ/భ/స	8 గ /స
పద్యము (భ)	హృద్యము (భ)	గ వ్రాయు (జ)	ప్రతిభన్	బొందెన్
లక్ష్మీ (గగ)	నే నీ (గగ)	శరణము (నల)	లబ్ధం (గగ)	బవ్వన్ (గగ)
పర భా (స)	షల గౌ (స)	రవించు (జ)	పావన (భ)	మనుచున్ (స)
అర్జును (భ)	డస్త్రము (భ)	ల దాల్చ (జ)	నని మూ (స)	ర్ఛించెన్ (గగ)
మామిడి (భ)	రస మొ (స)	ప్పెనమృత (నల)	మాధు (గగ)	ర్యంబున్ (గగ)
స్వర్గము (భ)	వేరే (గగ)	ల నీకు? (జ)	సరసము (నల)	లుండన్ (గగ)
గాంధీ (గగ)	నెహ్రూ (గగ)	లు చనిరి (నల)	కారా (గగ)	గారా (గగ)
పున్నమి (భ)	చంద్రుని (భ)	సొగసులు (నల)	పూచెను (భ)	చెలిలో (స)
రాముని (భ)	గాంచెన (భ)	ట సీత (జ)	రమ్యత (భ)	నొప్పెన్ (గగ)
ఋషులును (నల)	మునులును (నల)	వెడలిరి (నల)	ఇంద్రా (గగ)	దులకున్ (స)
భారత (భ)	దేశము (భ)	న గనరె (నల)	వాత్స (గగ)	ల్యాబ్ధుల్ (గగ)

6.3.5 అభ్యాసం 6-e. వన్యమృగాల మీద కందపద్యం వ్రాయండి



వన్యమృగాల మీద లేక మీకిష్టమైన అంశం మీద ఒక ఛందోబద్ధ కందపద్యం వ్రాయండి.

1.	1 నల/గగ/భ/స	2 నల/గగ/భ/జ/స	3 నల/గగ/భ/స		
2.	4 నల/గగ/భ/జ/స	5 నల/గగ/భ/స	6 నల/జ	7 నల/గగ/భ/స	8 గగ/స
3.	1 నల/గగ/భ/స	2 నల/గగ/భ/జ/స	3 నల/గగ/భ/స		
4.	4 నల/గగ/భ/జ/స	5 నల/గగ/భ/స	6 నల/జ	7 నల/గగ/భ/స	8 గగ/స

6.3.6 సమాధానము (6-e)

భావము: ప్రజలారా వన్యమృగాలకు స్థావరమైన అడవులను మీరు కొట్టివేస్తే అడవులను వదలి మీరున్న వీధులలోనికి ఆ మృగాలు వచ్చేస్తాయి. పచ్చని అడవులు లక్ష్మి అమ్మవారి ప్రతిరూపాలు. చెట్లని పెంచండి. కొట్టివేయకండి.

కం. మృగముల వాసంబటవుల
తెగబూనిన నేగి అవియె తిరుగును వీధుల్;
నిగనిగ లాడెడి తరువులు
జగదంబా! నీదు దివ్య సంపద లక్ష్మీ

1.	**నల**	**గగ**	**నల**		
	మృగముల	వాస	మ్బటవుల		
2.	**స**	**స**	**నల**	**నల**	**గగ**
	తెగబూ	నిన సే	గి అవియె	తిరుగును	వీధుల్
3.	**నల**	**భ**	**నల**		
	నిగనిగ	లాడెడి	తరువులు		
4.	**స**	**గగ**	**జ**	**భ**	**గగ**
	జగదం	బా! నీ	దు దివ్య	సంపద	లక్ష్మీ

యతులు: తె-తి; జ-సం.

ప్రాస: గ-గ-గ-గ.

వాసంబు+అటవులు = వాసంబటవులు = నివాసము అడవులు; తెగబూనిన = కొట్టివేసినచో

6.3.7 అభ్యాసం (6-f). ఒక నీతి మాట చెప్పే కందాన్ని వ్రాయండి.



ఒక నీతి మాట చెప్పే ఛందోబద్ధ కందాన్ని వ్రాయండి

1.	1 నల/గగ/భ/స	2 నల/గగ/భ/జ/స	3 నల/గగ/భ/స		
2.	4 నల/గగ/భ/జ/స	5 నల/గగ/భ/స	6 నల/జ	7 నల/గగ/భ/స	8 గగ/స
3.	1 నల/గగ/భ/స	2 నల/గగ/భ/జ/స	3 నల/గగ/భ/స		
4.	4 నల/గగ/భ/జ/స	5 నల/గగ/భ/స	6 నల/జ	7 నల/గగ/భ/స	8 గగ/స

6.3.8 సమాధానము (6-f)

భావము: గొప్పలకు పోయి అప్పులుచేసి దివాలా తీసేవారి తప్పులను నీవే సరిచేయాలి మహాలక్ష్మీ.

కం. గొప్పలకై అప్పులు చడి
చప్పుడు గాకుండ జేసి చతికిలబడు వా
ర్తప్పుల ఒప్పుగ ఒప్పగ
చప్పున దయ గూర్చ వేమి? జననీ లక్ష్మీ.

1.	**భ**	**గగ**	**నల**		
	గొప్పుల	కై అ	ప్పులు చడి		
2.	**భ**	**గగ**	**జ**	**నల**	**స**
	చప్పుడు	గాకుం	డ జేసి	చతికిల	బడు వా
3.	**భ**	**భ**	**భ**		
	ర్తప్పుల	ఒప్పుగ	ఒప్పగ		
4.	**భ**	**స**	**జ**	**స**	**గగ**
	చప్పున	దయ గూ	ర్చ వేమి?	జననీ	లక్ష్మీ

యతులు: చ-చ; చ-ర్చ. ప్రాస: ప్ప-ప్పు-ప్పు-ప్పు.

6.4 కందపద్యకవనము

6.4.1 అంకితం

కం. పంకజభవుసతివాణీ
కైంకర్యోపాసనఫలకవితలపొత్తం
బింకని పద్యారాధన
కంకితమౌ తెలుగు బుధుల కంకిత మిత్తున్ 45.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

పంకజ	**భవుసతి**	**వాణీ**		
భ/4	నల/4	గగ/4		
కైంక	**ర్యోపా**	**సనఫల**	**కవితల**	**పొత్తం**
గగ/4	గగ/4	నల/4	నల/4	గగ/4
బింకని	**పద్యా**	**రాధన**		
భ/4	గగ/4	భ/4		
కంకిత	**మౌ తెలు**	**గు బుధుల**	**కంకిత**	**మిత్తున్**
భ/4	భ/4	నల/4	భ/4	గగ/4

యతులు: కైం-క; కం-కం. ప్రాస: ంక-ంక-ంక-ంకి.

6.4.2 మాతృదేవోభవ -1

మాతృమూర్తీ! నీ ప్రేమామృతమును నాకు అమితముగా ఇచ్చావు. నీ చల్లని దీవెనల బలముతో నాకు క్రోట్ల శుభాలు కలుగుతాయి.

Mother! You gave me unlimited love. With your blessings I will have unlimited auspicious things in my life.

కం. తల్లీ నీ ప్రేమామృత
మెల్లలు లేకుండ నాకు నిచ్చితివే, నీ
చల్లని దీవెనల వలన
కొల్లలుగా ప్రాప్తమౌను క్రోటి శుభంబుల్ 46.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

తల్లీ	**నీ ప్రే**	**మామృత**		
గగ/4	గగ/4	భ/4		
మెల్లలు	**లేకుం**	**డ నాకు**	**నిచ్చితి**	**వే, నీ**
భ/4	గగ/4	జ/IUI	భ/4	గగ/4
చల్లని	**దీవెన**	**ల వలన**		
భ/4	భ/4	నల/4		
కొల్లలు	**గా ప్రా**	**ప్తమౌను**	**క్రోటి శు**	**భంబుల్**
భ/4	గగ/4	జ/IUI	భ/4	గగ/4

యతులు: ఎ-ఇ; కొ-క్రో. ప్రాస: ల్లీ-ల్ల-ల్ల-ల్ల

6.4.3 మాతృదేవోభవ -2

మాతృమూర్తీ! నీవు చేసిన పూజలు, పునస్కారాలు, యాత్రలు, నాకు జ్ఞానాన్ని ప్రసాదించి నన్ను ఒక కవిని చేసాయి. పట్టుదలతో నీవు ఎందరినో ఎదురుకొని సాధించిన విజయాలు "నిరంతర కృషి అపజయాలను అణచివేస్తుంది" అని నాకు తెలియచేస్తుంది.

Mother! I became a poet as a result of your prayers, worshipping, and visiting temples all over India multiple times. Your victories by facing people at any level tell me that "Relentless efforts subdue losing battles."

కం. నీ పుణ్య యాత్ర పూజలు
నా పాలిటి జ్ఞానమవుచు నను కవిజేసెన్
చూపెను నీలోని ధృతియె
"ఆపని యతనమున శమనమౌ అపజయముల్" 47.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes</u>

నీ పు	**ణ్య యాత్ర**	**పూజలు**		
గగ/4	జ/IUI	భ/4		
నా పా	**లిటి జ్ఞా**	**నమవుచు**	**నను కవి**	**జేసెన్**
గగ/4	స/4	నల/4	నల/4	గగ/4
చూపెను	**నీలో**	**ని ధృతియె**		
భ/4	గగ/4	నల/4		
ఆపని	**యతనము**	**న శమన**	**మౌ అప**	**జయముల్**
భ/4	నల/4	నల/4	భ/4	స/4

యతులు: నా-న; ఆ-ఔ; ప్రాస: పు-పా-పె-ప.

6.4.4 పితృదేవోభవ -1

నాన్నగారు! మీరు కృషినే నమ్మి ఎన్నెన్నో సాధించారు. మీ చరిత్రయే నా జీవన సిద్ధాంతమై బాధలను సంతోషంగా ఎదుర్కొని పైకి వచ్చాను.

Father! You came up in your life believing in hard work. I adapted your way of life and fought with toughest situations and yet prevailed.

కం. సాధించితి వెన్నెన్నో
మోదముతో కృషిని నమ్మి ముందుకు చని, నీ
గాధయె సిద్ధాంతంబై
బాధల నే గెలిచి వృద్ధి బడసిన వాడన్ 48.

తెలియని పదాలకు అర్థాలు/Notes

సాధిం	**చితి వె**	**న్నెన్నో**		
గగ/4	స/4	గగ/4		
మోదము	**తో కృషి**	**ని నమ్మి**	**ముందుకు**	**చని, నీ**
భ/4	భ/4	జ/IUI	భ/4	స/4
గాధయె	**సిద్ధాం**	**తంబై**		
భ/4	గగ/4	గగ/4		
బాధల	**నే గెలి**	**చి వృద్ధి**	**బడసిన**	**వాడన్**
భ/4	భ/4	జ/IUI	నల/4	గగ/4

[26]యతులు: మో-ముం; బా-బ; ప్రాస: ధిం-ద-ధ-ధ.

6.4.5 పితృదేవోభవ -2

ఊరిలో (లక్కే పూరములో) ఎన్నో క్లిష్టమైన పంచాయతులకు ఒక పెద్దమనిషిలా తీర్పును చెప్పారు. సత్యధర్మమార్గములో మీరు చరించి నన్నుగూడా చరించేటట్లు ప్రభావితము చేసిన మీకు నా నమస్సుమాంజలులు.

As an arbitrator in the village (Lakkepur) you settled several complicated disputes. You always followed legal, ethical, and moral paths and also influenced me to follow you with the same courage. My salute to you.

కం. ఊరిన పంచాయతులకు
సూరిగ తీర్పుల చెబితివి శూరాగ్రేశా
సారించి సత్యధర్మము
ధీరునిగా నను మలచిన ధీమతి వీవే 49.

తెలియని పదాలకు అర్థాలు/Notes

ఊరిన	**పంచా**	**యతులకు**		
భ/4	గగ/4	నల/4		
సూరిగ	**తీర్పుల**	**చెబితివి**	**శూరా**	**గ్రేశా**
భ/4	భ/4	నల/4	గగ/4	గగ/4
సారిం	**చి సత్య**	**ధర్మము**		
గగ/4	జ/IUI	భ/4		
ధీరుని	**గా నను**	**మలచిన**	**ధీమతి**	**వీవే**
భ/4	భ/4	నల/4	భ/4	గగ/4

[26]ద, ధ, థ అక్షరాలు పరస్పరంగా ప్రాసకు చెల్లే అక్షరాలు. ప్రాసకే కాక యతికి కూడా చెల్లుతాయి. పద్య రచనలో ఈ అక్షరాలు పాదంలో 2 వ అక్షరముగా వాడితే వెసులుబాటు (flexibility) చాలా ఉంటుంది.

6.4.6 భక్తి. గణపతి, మీనాక్షి, వాణి, లక్ష్మి.

శివకుమారుడగు గణపతిని అనేకరకాలుగా ప్రార్థించాను కనుక విఘ్నములను రానీయడు. పార్వతి, సరస్వతి, గణపతులతో కలిసి వచ్చి నా రచనలను ప్రకాశింప జేయుము లక్ష్మి!

I prayed Lord Vighneshwara severally so He will avert all obstacles. Lordess Lakshmi! Kindly accompany Lordess Parvathi, Saraswathi, and Lord Ganapathi and shed your divine light on my poetry.

క. రానీయడు విఘ్నములను
నానా రీతుల కొలిచితి నటరాజసుతున్!
మీనాక్షి వాణి గణపతి
తో నా రచనలు వెలుంగ తోడగు లక్ష్మి. 50.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

రానీ	**యడు వి**	**ఘ్నముల ను**		
గగ/4	స/4	నల/4		
నానా	**రీతుల**	**కొలచితి**	**నటరా**	**జ సుతున్**
గగ/4	భ/4	నల/4	స/4	స/4
మీనా	**క్షి వాణి**	**గణపతి**		
గగ/4	జ/4	నల/4		
తో నా	**రచనలు**	**వెలుంగ**	**తోడగు**	**లక్ష్మి**
గగ/4	నల/4	జ/4	భ/4	గగ/4

యతులు: నా-న; తో-తో. ప్రాస: నీ-నా-నా-నా.

6 వ గణాలు: కొలిచితి = నల; వెలుంగ=జ.

కొన్నిపదాలకు అర్థాలు: నానా = చాలా; నటరాజసుతున్ = శివుని కుమారుడగు గణపతిని.

6.4.7 పద్యసాధన

హృదయానికి హత్తుకొపోయే పద్యాలను వ్రాసే పరిశ్రమకు తయారుకండి. శ్రద్ధతో సాధన చేస్తే ఈ ప్రపంచములో సాధ్యము కాని విద్య ఏదీ లేదంటాను.

Get ready now to compose hearty Telugu poems. Nothing is impossible in this world when there is a commitment in your soul.

క. హృద్యంబౌ పద్యంబుల
సేద్యంబొనరించ మీరు సిద్ధము గారే!
సాధ్యము గానిది యిలనే
విద్యయె లేదందు శ్రద్ధ వెలసినయెడలన్. 51.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

హృద్యం	**బౌ ప**	**ద్యంబుల**		
గగ/4	గగ/4	భ/4		
సేద్యం	**బొనరిం**	**చ మీరు**	**సిద్ధము**	**గారే!**
గగ/4	స/4	జ/4	భ/4	గగ/4

సాధ్యము	**గానిది**	**యిలనే**		
భ/4	భ/4	స/4		
విద్యయె	**లేదం**	**దు శ్రద్ధ**	**వెలసిన**	**యెడలస్.**
భ/4	గగ/4	జ/4	నల/4	స/4

యతులు: సే-సి; వి-వె. ప్రాసలు: ద్యం, ద్యం, ధ్య, ద్య. 6 వ గణములు: చ మీరు = జ గణము, దు శ్రద్ధ = జ గణము.

6.4.8 ప్రోత్సాహము.

చదువరులు విని ఆనందించేలా అందమైన కందపద్యములను అల్లండి. చింతలు వోయి హృదయము చందనపు పందిరియై, సుగంధ పుష్ప పరిమళాలను వర్షించాలి.

Write hearty poems in Kanda poem style that removes any pain in the heart and replaces it with the soothing sandalwood porch showering fragrance of flowers in the heart.

క. కందపు పద్యములల్లుడి,   తెలియని పదాలకు అర్థాలు/Notes:
అందముగా శ్రోతలు విని ఆనందింపన్
రందిని విడి హృది చందన
పందిరియై కుసుమగంధ వర్షము లిడగన్ 52.

కందపు	**పద్యము**	**లల్లుడి,**		
భ/4	భ/4	భ/4		
అందము	**గా శ్రో**	**తలు విని**	**ఆనం**	**దింపన్**
భ/4	గగ/4	నల/4	గగ/4	గగ/4
రందిని	**విడి హృది**	**చందన**		
భ/4	నల/4	భ/4		
పందిరి	**యై కుసు**	**మగంధ**	**వర్షము**	**లిడగన్**
భ/4	భ/4	జ/4	భ/4	స/4

యతులు: అం-ఆ; పం-వ. ప్రాస: 0ద-0ద-0ది-0ది. 6 వ గణములు: తలు విని = నల గణము; మగంధ= జ గణము.

శ్రోతలు = వినెడివారు; ఇడగన్=ఇవ్వగా.

6.4.9 నీతిపద్యం. కడహీనపు కాకి

హే మంథెన్న మహాలక్ష్మి! ఎన్నెన్నో తళతళలాడుతున్న ఫలాలు ఎక్కడో కొస కొమ్మన అందకుండా ఉంటే ఎలాగైతే ఆకలితో ఉన్నవాడు కోపగిస్తాడో, అదే విధంగా పిల్లికి బిచ్చం వేయని ధనవంతుడిని లోకులు ఒక కాకిలాగా ఎవరికీ అక్కరరానివాడిలాగా చూస్తారు కదా!

People trash a stingy rich person like a hungry man curses looking up a tree with a fruit at an unreachable height.

క. కలిమిన మునిగిన లోభిని   తెలియని పదాలకు అర్థాలు/Notes:
కడహీనపు కాకివోలె కాంచుదురు జనుల్
తళతళ లాడెడి ఫలములు
కడ కొమ్మ వెలయ క్షుధితుడు కస్సను లక్ష్మీ 53.

గమనిక: ప్రాస లి-డ-ళ-డ (అభేద ప్రాసము) వాడాను. ఇలా మీరు కూడా వాడవచ్చు.

కలిమిన	**మునిగిన**	**లోభిని**		
నల/4	నల/4	భ/4		
కడహీ	**నపు కా**	**కివోలె**	**కాంచుదు**	**రు జనుల్**
స/4	స/4	జ/4	భ/4	స/4
తళతళ	**లాడెడి**	**ఫలములు**		
నల/4	భ/4	నల/4		
కడ కొ	**మ్మ పెలయ**	**క్షుధితుడు**	**కస్సను**	**లక్ష్మీ**
స/4	నల/4	నల/4	భ/4	గగ/4

యతులు: క-కా; క-క. ప్రాస: లి-డ-ళ-డ. (అభేద ప్రాసము)

6 వ గణాలు: కివోలె =జ ; ఫలములు = నల.

కలిమిన = ఐశ్వర్యంలో; క్షుధితుడు = ఆకలితోనున్నవాడు.

6.4.10 నీతి - నిరతము తలతురు

తన బ్రతుకు తాను గొప్పగా జీవించిన శ్రీమంతుడుని ఊళ్ళో ప్రజలు మరచిపోవుట సహజము. అదే, సహాయము చేసేవాడు శ్రీమంతుడైనా బీదవాడైనా ప్రజలు ఎల్లప్పుడు తలుచుకొంటారు.

People forget a man, even if rich and affluent, who is merely enjoying his own luxurious life. On the other hand, people remember forever someone who is resourceful to others whether rich or poor.

క. పురజనుల మరపు సహజము
ధర సిరి గల తన బ్రతుకును తనరెడి మనుజున్
పరహితమగు ఘన కరముల
నిరతము తలతురు జనులిల నిజముగ లక్ష్మీ. 54.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

పురజను	**ల మరపు**	**సహజము**		
నల/4	నల/4	నల/4		
ధర సిరి	**గల తన**	**బ్రతుకును**	**తనరెడి**	**మనుజున్**
నల/4	నల/4	నల/4	నల/4	స/4
పరహిత	**మగు ఘన**	**కరముల**		
నల/4	నల/4	నల/4		
నిరతము	**తలుతురు**	**జనులిల**	**నిజముగ**	**లక్ష్మీ**
నల/4	నల/4	నల/4	నల/4	గగ/4

యతులు: ధ-త; ని-ని. ప్రాస: ర-ర-ర-ర.

6 వ గణాలు: బ్రతుకును = నల; జనులిల = నల.

సిరి గల = శ్రీమంతముతో; తనరెడి = హాయిగా ఉండెడి; ఘన = గొప్ప; కరముల = చేతులను; నిరతము = ఎల్లప్పుడు.

6.4.11 కర్మవచ్చు కాటికి లక్ష్మీ

నాది అది, నాది ఇది, ఇకపైన ఇవన్నీ శాశ్వతముగా నావి మాత్రమే అనే స్వార్థపర మోహపు భావన నాకు రానీయకు. నాది నాది అనుకునేవన్నీ ఒక రోజు పరులకొఱకు వదలి నేను వద్దూ వద్దూ అన్నా నా కర్మ ఒక్కటే శ్మశానముకు నావెంట వస్తుంది కదా మహాలక్ష్మీ. ఉదార నిస్వార్థ మోహరహిత గుణములను ఇచ్చి మంచి కర్మలు నాతో చేయించు.

Hey Mother! Maha Lakshmi! Kindly don't let the feeling of selfishness and extreme attachment to materialistic things dominate me. Someday I will have to leave all materialistic things behind on the earth, and whether I want to or not, I must carry only my Karma forward. Kindly give me a philanthropic life filled with good deeds.

క. నాదది నాదిది నాదిక
నాదేయను భావమీకు నామదికెపుడున్
నాదెల్ల పరులకై, నే
కాదన్నను కర్మవచ్చు కాటికి లక్ష్మీ. 55.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

నాదది	**నాదిది**	**నాదిక**		
భ/4	భ/4	భ/4		
నాదే	**యను భా**	**వమీకు**	**నామది**	**కెపుడున్**
గగ/4	స/4	జ/4	భ/4	స/4
నాదె	**ల్ల పరుల**	**కై, నే**		
గగ/4	నల/4	గగ/4		
కాద	**న్నను క**	**ర్మవచ్చు**	**కాటికి**	**లక్ష్మీ.**
గగ/4	స/4	జ/4	భ/4	గగ/4

యతి: నా-నా; కా-కా. ప్రాస: ద-దే-దె-ద.

6వ గణము: వమీకు= జ గణము; ర్మవచ్చు = జ గనము.

6.4.12 భారత దేశము నాది

ఈ భారత దేశము నాది. దేశయశుస్సును తారలను తాకేటంతగా చేస్తాను. ఒక పౌరునినిగా దేశ అభివృద్ధిని కాపాడుతానని శంఖమును పూరించి మరీ ప్రకటిస్తున్నాను మహా లక్ష్మీ.

India is my country. I will make the country's pride sky high. I am announcing aloud that I will preserve and protect the progress of the county.

క. భారత దేశము నాదిది
తారల అంచులు యశస్సు తాకగ చేతున్
పూరించెద శంఖమిపుడు
పౌరునిగా చేయ ప్రగతిపాలన లక్ష్మీ 56.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

భారత	**దేశము**	**నాదిది**		
భ/4	భ/4	భ/4		
తారల	**అంచులు**	**యశస్సు**	**తాకగ**	**చేతున్**
భ/4	భ/4	జ/4	భ/4	గగ/4

పూరిం	చెద శం	ఖమిపుడు		
గగ/4	స/4	నల/4		
పౌరుని	గా చే	య ప్రగతి	పాలన	లక్ష్మీ
భ/4	గగ/4	నల/4	భ/4	గగ/4

యతి: తా – తా; పౌ-పా. ప్రాస: ర-ర-రిం-రు.

6 వ గణము: యశస్సు = జ గణము; య ప్రగతి = నల.

ప్రగతి = అభివృద్ధి; పాలన = కాపాడుట.

6.4.13 సంతోషపు యోగంబున

సంతోషసమయములో నేనంటే నేనని వందమంది పైపైన పడతారు. అదే దుఃఖసమయము వచ్చినప్పుడు నేనునీకున్నాను అని నిజమైన స్నేహితుడు వచ్చి చేరుతాడు.

In joyous times scores of people will cling to you to share the happiness. However, in times of sorrow, only the real friend will stay come forward and stay with you without abandoning you.

క. సంతోషపు యోగంబున
పంతంబుగ వందమంది పై పై బడరే
సంతాపము పైపైబడ
చెంతను విడక నిజ సఖుడు చేరును లక్ష్మీ 57.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

సంతో	షపు యో	గంబున		
గగ/4	స/4	భ/4		
పంతం	బుగ వం	దమంది	పై పై	బడరే
గగ/4	స/4	జ/4	గగ/4	స/4
సంతా	పము పై	పైబడ		
గగ/4	స/4	భ/4		
చెంతను	విడక ని	జ సఖుడు	చేరును	లక్ష్మీ
భ/4	నల/4	నల/4	భ/4	గగ/4

యోగంబున = కాలములో; నిజ సఖుడు = నిజమైన స్నేహితుడు.

6.4.14 దత్తపది - యేసు మేరీ, సిలువ, చర్చి

[27]మాధవా! భయంకరమైన కాళీయ సర్పాన్ని క్రింద కూలపడవేసి దాన్ని వశము చేసుకొన్నావు. అట్టి మాయనే నీ సుమధురమైన కథ. లక్ష్మీ! జగద్పాలిని! గోపికల ప్రేమసంభాషణలలో కథానాయకుడుగానున్న నీ పతిని నేను ఏమని స్తుతించగలుగుతాను?

Lord Vishnu! Your mystic stories as Sri Krishna are so thrilling and sweet. When you were a small child you fought with a cruel and giant serpent Kaaleeyudu and brought him down to surrender. Hey Manthenna Mahalakshmi, I don't have words to praise Your Husband Who was a hero in the love chats and thoughts amongst thousands of Gopikas.

[27]ఈ పద్యము దత్తపది: యేసు మేరీ, సిలువ, చర్చి – అనే పదాలను అన్యార్థములలో వాడి ఆ పద క్రమంలో వ్రాయాలనేది సమస్య. ఈ పదాలను ఎలా అన్యార్థాలలో ఉపయోగించానో గమనించండి. దత్తపదులలో భావమునకు అంతగా ప్రాముఖ్యత ఉండదు. మీరు కూడా ఈ దత్తపదిని ప్రయత్నించండి. తప్పులు పోతాయేమో అని భయపడకండి

క. మీ మా"యే సు"మధుర కథ
పా"మే రీ"తిగ నొరిగెను భా"సిలువ" శమై
భామల వలపుల "చర్చి"తు
నేమని నీ విభు బొగడెద నేలెడి లక్ష్మీ. 58.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

నీ మా	**యే సుమ**	**ధుర కథ**		
గగ/4	భ/4	భ/4		
పామే	**రీతిగ**	**నొరిగెను**	**భాసిలు**	**వ శమై**
గగ/4	భ/4	జ/4	భ/4	స/4
భామల	**వలపుల**	**చర్చితు**		
భ/4	జ/4	భ/4		
నేమని	**నీ విభు**	**బొగడెద**	**నేలెడి**	**లక్ష్మీ**
భ/4	భ/4	నల/4	భ/4	గగ/4

ఒరిగెను = క్రింద వాలెను; భాసిలువశమై = చూసేవారిని చకితులను చేసేవిధముగా వశమై; విభు= పతి; ఏలెడి = కాపాడెడి.

6.4.15 సృష్టి వేద్యము లక్ష్మీ

తీయనైన కోకిలపాట మరియు అబ్బో అనిపించుకొనే లడ్డూలు బూరెల వంటి మాయాజాలమును ప్రేయసి తన ప్రియుడి పైన విసిరి వేయుటయే గదా లక్ష్మీ మాతా నీ శృష్టి పరంపరకు రహస్యము.

Hey Goddess Maha Lakshmi! A woman throwing a net of romantic attraction, as melodious as a bird's singing and as sweet as laddus, jilebis, and burelu, on a lover is your miracle for running this world. Isn't it?

క. తీయని కోకిల పాట
బ్బో యను లడ్డుల్ జిలేబి బూరెల సమమౌ
మాయాజాలము ప్రేయసి
వేయుటయే నీదు సృష్టి వేద్యము లక్ష్మీ 59.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

తీయని	**కోకిల**	**పాట**		
గగ/4	భ/4	గగ/4		
బ్బో యను	**లడ్డుల్**	**జిలేబి**	**బూరెల**	**సమమౌ**
భ/4	గగ/4	జ/4	భ/4	స/4
మాయా	**జాలము**	**ప్రేయసి**		
గగ/4	భ/4	భ/4		
వేయుట	**యే నీ**	**దు సృష్టి**	**వేద్యము**	**లక్ష్మీ.**
భ/4	గగ/4	జ/4	భ/4	గగ/4

యతి: బ్బో -బూ; వే-వే. ప్రాస: య, య, యా, యు.

6 వ గణము: జిలేబి – జ గణము; దుస్సృష్టి – జ గణము.

సమమౌ = సమానమయ్యేటి; వేద్యము = రహస్యము.

6.4.16 శబ్దాలంకారము – ప్ప.

శిష్యులు చేసిన తప్పులను చూసికూడా అవి సరిగ్గా ఉన్నవని అనెడి గురువును, కొడుకు తప్పును సమర్థించని తల్లిని, తప్పులను కప్పిపుచ్చెడి తండ్రిని ప్రపంచములో ఎన్నడైనా గొప్ప అని అంటారా? నువ్వే చెప్పమ్మా మహాలక్ష్మి.

People never praise a teacher who doesn't correct mistakes of his students, a mother who doesn't support her son even if guilty, a father who hides son's wrong doings. Isn't that so, Mother Maha Lakshmi?

క. తప్పుల నొప్పను గురువును,
తప్పుల నొప్పని తలవని తల్లిని, తప్పు
ల్కప్పెడి అప్పను, గొప్పగ
ఎప్పుడు సెప్పుదురె? సెప్పు మిప్పుడె లక్ష్మి. 60.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

తప్పుల	**నొప్పను**	**గురువును,**		
భ/4	భ/4	నల/4		
తప్పుల	**నొప్పని**	**తలవని**	**తల్లిని,**	**తప్పు**
భ/4	భ/4	నల/4	భ/4	గగ/4
ల్కప్పెడి	**అప్పను,**	**గొప్పగ**		
భ/4	భ/4	భ/4		
ఎప్పుడు	**సెప్పుదు**	**రె? సెప్పు**	**మిప్పుడె**	**లక్ష్మి.**
భ/4	భ/4	జ/4	భ/4	గగ/4

యతి: త-త; ఎ-ఇ. ప్రాస: ప్పు – ప్పు – ప్పె; ప్పు.

తప్పులనొప్పను = తప్పులను+ఒప్పు+అను = తప్పులను సరియైనవే అనే;

తప్పులనొప్పని = తప్పులను+ఒప్పని = తప్పులను మంచి అనని;

తప్పుల్కప్పెడి = తప్పులు+కప్పెడి = తప్పులను దాచిపెట్టెడి;

అప్ప = తండ్రి; సెప్పు=చెప్పుము.

6.4.17 చల్లగ తరియింపజేసె జన్మల లక్ష్మి

హే మహాలక్ష్మి! నీ విభుడైన శ్రీకృష్ణుడు అల్లరిచేష్టలతో గొల్ల యిళ్లల్లో వెన్నను దొంగిలిస్తూ వారికి జన్మవిముక్తి గావిస్తున్నాడు.

Lordess Mahalakshmi! Your Husband Sri Krishna is stealing not merely butter from the homes of shepherds; he is actually taking away their sins and granting salvation.

క. తల్లీ నీ విభు కన్నం
డల్లరి చేష్టల నతిశయ మాడుచు వెన్నన్
గొల్లల యింట హరించుచు
చల్లగ తరియింపజేసె జన్మల లక్ష్మి. 61.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

తల్లీ !	**నీ విభు**	**కన్నం**		
గగ/4	భ/4	గగ/4		
డల్లరి	**చేష్టల**	**నతిశయ**	**మాడుచు**	**పెన్నస్**
భ/4	భ/4	నల/4	భ/4	గగ/4
గొల్లల	**యింట హ**	**రించుచు**		
భ/4	భ/4	భ/4		
చల్లగ	**తరియిం**	**పజేసె**	**జన్మల**	**లక్ష్మీ.**
భ/4	స/4	జ/4	భ/4	గగ/4

కన్నండు = చిన్ని కృష్ణుడు; అతిశయమాడుచు = మిక్కిలిగా చేస్తూ; తరియింపజేసే = ముక్తికలిగిస్తున్నాడు.

6.4.18 కార్యసుఫల దాయని లక్ష్మీ

హే మాతా! మహాలక్ష్మీ! నిన్ను ఎలా పూజిస్తే నన్ను కరుణిస్తావో స్పష్టముగా తెలియని వాడను. నన్ను కరుణిస్తావని నిన్నే నమ్మాను, సరియైన ఆలోచనలను కార్యసిద్ధిని కలిగించే తల్లీ.

Hey Lordess Mahalakshmi! I lack clarity on how to worship you so you will be pleased. I surrender to You with full faith that You will give me the right thoughts and grant my wishes.

క. దేవేరి నీ ఉపాసన

సేవిధముగ జేయతగునొ యెఱుగని వాడన్

కావగ నిను నమ్మితి, స

ద్భావభరిత కార్యసుఫల దాయని లక్ష్మీ 62.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

దేవే	**రి నీ ఉ**	**పాసన**		
గగ/4	జ/4	భ/4		
సేవిధ	**ముగ జే**	**యతగునొ**	**యెఱుగని**	**వాడన్**
భ/4	స/4	నల/4	నల/4	గగ/4
కావగ	**నిను న**	**మ్మితి, స**		
భ/4	స/4	స/4		
ద్భావభ	**రిత కా**	**ర్యసుఫల**	**దాయని**	**లక్ష్మీ**
భ/4	స/4	నల/4	భ/4	గగ/4

ఉపాసన = దైవచింతనము; ఎరుగని వాడన్ = తెలియని వాడిని; సద్భావ భరిత = మంచితనముతో నిండిన; కార్యసుఫల = కార్య సిద్ధి.

6.4.19 సాకే గద ఖ్యాతి వలన శాపము లక్ష్మీ

దుష్టసంహారము చేయడానికి ఆ భగవంతుడు నానా రూపాలను ధరించి భూలోకానికి వస్తాడు. రాక్షస సంహారం చేయడానికి శ్రీమహావిష్ణువు అయోధ్యరామయ్యగా జన్మనెత్తాడు. ఆ అవతారాలకు ఏదో ఒక కారణము చెప్పుకోవాలి కనుక శ్రీ మహావిష్ణువు ఖ్యాతి (దక్షప్రజాపతి కూతురు) చే శాపము పొందాడు.

Lord Sri Maha Vishnu incarnates Himself and comes to the earth in many forms to destroy the evil and restore peace. The real reason for the incarnation as Sri Rama was to destroy demons such as Ravana. The curse Lord Vishnu received from Khyati was merely an excuse for an avatar such as Sri Rama. Isn't that so Sri Maha Lakshmi?

క. లోకముల కావుటకునా
లోకేశుడు పుడమిన బహు రూపుండయ్యెన్
సాకేత రామ జన్మకు
సాకే గద ఖ్యాతి వలన శాపము లక్ష్మీ 63.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

లోకము	**ల కావు**	**టకునా**		
భ/4	జ/4	స/4		
లోకే	**శుడు పుడ**	**మిన బహు**	**రూపుం**	**డయ్యేన్**
గగ/4	నల/4	నల/4	గగ/4	గగ/4
సాకే	**త రామ**	**జన్మకు**		
గగ/4	జ/4	భ/4		
సాకే	**గద ఖ్యా**	**తి వలన**	**శాపము**	**లక్ష్మీ**
గగ/4	స/4	నల/4	భ/4	గగ/4

పుడమిన = భూమిపై; బహురూపుండయ్యెన్ = ఎన్నో రూపాలు దాల్చాడు; సాకేత = అయోధ్య.

6.4.20 వెలసెను విభవములనీయ! వేంకటలక్ష్మీ

తల్లీ! వేంకట లక్ష్మీ! ఆనాడు నీవు వైకుంఠములో శ్రీమహావిష్ణువుపైన అలుగుట ఒక మిష మాత్రమే కదా ఈ నాడు తిరుపతిలో వెలసి ప్రజల పాపాలను కడిగివేయడానికి.

Hey! Venkata Lakshmi Lordess! Your getting upset on Lord Sri Mahavishnu once upon a time was just an excuse so as to come to the earth and settle in Tirupati to cleanse the sins of masses today. Isn't that so?

క. అల వైకుంఠంబందున
అలిగితి వానాడు తల్లిపై మము కావన్
కడుగుచునఘముల తిరుపతి
వెలసెను విభవములనీయ! వేంకటలక్ష్మీ. 64.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

అల వై	**కుంఠం**	**బందున**		
స/4	గగ/4	భ/4		
అలిగితి	**వానా**	**డు తల్లి**	**పై మము**	**కావన్**
నల/4	గగ/4	జ/4	భ/4	గగ/4
కడుగుచు	**నఘముల**	**తిరుపతి**		
నల/4	నల/4	నల/4		
వెలసెను	**విభవము**	**లనీయ!**	**వేంకట**	**లక్ష్మీ**
నల/4	నల/4	జ/4	భ/4	గగ/4

వైనము = మిష; అఘముల = పాపముల; విభవము = ఐశ్వర్యము.

6.4.21 Happy New Year. క్షేమద లక్ష్మీ

పోయిన సంవత్సరము ఇక పోయిందిలే అనకుండా ఒక పాఠముగా గ్రహింతును. కష్టనష్టాలకు నన్ను గురిచేసిన వాటిని నేను మరువకుండా చేయుము మహాలక్ష్మీ!

On the turn of this new year, I will not say the past year gone is gone; I will take it as a lesson. Hey Mother Mahalakshmi! Kindly help me not to easily forget the things that caused me loss and grief last year, so I can avert them this year.

క. పోయిన సంవత్సరమిక
పోయెను పో! యనక పాఠముగ గైకొనెదన్
చేయియె కాలెను పెనములు!
చేయకుమవి మరుచునట్లు క్షేమద లక్ష్మీ. 65.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

పోయిన	**సంవ**	**త్సరమిక**		
భ/4	గగ/4	నల/4		
పోయెను	**పో! యన**	**క పాఠ**	**ముగ గై**	**కొనెదన్**
భ/4	భ/4	జ/4	స/4	స/4
చేయియె	**కాలెను**	**పెనములు!**		
భ/4	భ/4	నల/4		
చేయకు	**మవి మరు**	**చునట్లు**	**క్షేమద**	**లక్ష్మీ.**
భ/4	నల/4	జ/4	భ/4	గగ/4

గైకొనెదను = స్వీకరించుదును; క్షేమద = క్షేమమును కలుగజేసు; చేయియె కాలెను పెనముల = కష్టనష్టములకు గురి చేసినవి (జాతీయము).

6.4.22 దత్తపది – పెగ్గు, సిగ్గు, ముగ్గు, విగ్గు

ఇది దత్తపది పద్యము. ఇచ్చిన పదములు: పెగ్గు నిగ్గు, సిగ్గు, ఎగ్గు, ముగ్గు, విగ్గు. ఈ పదాలను ఇదే క్రమములో వాడి పద్యాన్ని వ్రాయాలి. నేను ఈ విధముగా పూరించాను. పరిశీలించండి. మీరూ ఒక పద్యాన్ని ప్రయత్నించండి.

నేనే గొప్ప పని చేస్తున్నాననుచు పెళ్ళికొడుకు పెగ్గులపై పెగ్గులు వేసి ముగ్గట్టుకు తాకి అడ్డము పడి (ముగ్గట్టుకు తాకి అడ్డము పడుట అనేది ఒక జాతీయము. బూమికి అతుక్కొని ఉన్న ముగ్గు ఎత్తుగా ఉన్న వస్తువని భ్రమపడి దానిని తాకి క్రింద పడుట) తన బట్టతలపైనున్న విగ్గును క్రిందపడవేసుకొనగా అది చూసిన పెళ్లిపిల్ల చిటపటలాడింది.

A bridegroom, feeling proud, took several drinks with no fear of shame or blame, and tripped over decorative drawings on the floor that appeared protruding to his drunken eyes. The wig on his head dropped to the floor; the embarrassed bride got furious.

క. "పెగ్గు"లు "నిగ్గు"చు వేసెను
"సిగ్గు" పడక పెళ్ళి కొడుకు చెందక ఎగ్గుల్
"ముగ్గు"న కడ్డము పడి తన
"విగ్గు"ను తల జార వధువు ప్రేలుచు మండెన్ 66.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

పెగ్గులు	**నిగ్గుచు**	**వేసెను**		
భ/4	భ/4	భ/4		
సిగ్గు ప	**డక పె**	**ళ్ళి కొడుకు**	**చెందక**	**ఎగ్గుల్**
భ/4	స/4	నల/4	భ/4	గగ/4

ముగ్గున	కడ్డము	పడి తన		
భ/4	భ/4	నల/4		
విగ్గును	తల జా	ర వధువు	ప్రేలుచు	మండెస్
భ/4	స/4	నల/4	భ/4	గగ/4

యతి: సి-చెం; వి-ప్రే; ప్రాస: గ్గు-గ్గు-గ్గు-గ్గు; 6 వ గణము: ళ్ళి కొడుకు = నల; రవధువు = నల.

నిగ్గుచు = తానే గొప్ప అనుకొంటూ; ఎగ్గుల్ = దోషములు; ప్రేలుతు = చిటపటలాడుతు.

6.4.23 నన్నయ తిక్కన

[28]నన్నయ తిక్కనలాంటి మహా కవులు వ్రాసిన పద్యములే పద్యములు కావు. ఛందోబద్ధముగా చక్కని పద్యముల వ్రాయ ఆసక్తి ఉన్నవారు ఎవరు వ్రాసిన అవి పద్యములే.

Poems written by scholars such as Nannaya Bhattarakudu and Tikkana Somayaajulu are not only recognized as poems; even those written by amateurs are poems as long chandassu rules are followed.

క. వాసిగ నన్నయ తిక్కన
వ్రాసిన పద్యములె పద్య రచన లనకు మోయ్
చేసిన నెవ్వడు ఛందో
భాసురమౌ పద్యసరళి పద్యముగాదే 67.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

వాసిగ	నన్నయ	తిక్కన		
భ/4	భ/4	భ/4		
వ్రాసిన	పద్యము	లె పద్య	రచనల	నకు మోయ్
భ/4	భ/4	జ/4	నల/4	స/4
చేసిన	నెవ్వడు	ఛందో		
భ/4	భ/4	గగ/4		
భాసుర	మౌ ప	ద్యసరళి	పద్యము	గాదే
భ/4	గగ/4	నల/4	భ/4	గగ/4

యతి: వ్రా – ర; భా – ప; ప్రాస: సి-సి-సి-సు. 6 వ గణము: లేపద్య = జ గణము; ద్యసరళి = నల.

వాసిగ = గొప్పగా; భాసురమౌ = చక్కని; పద్య సరళి = ధార.

6.4.24 ఉపాధ్యాయ దినోత్సవము.

ఒక విద్యార్థి నేర్చుకోవలసినవన్నీ బోధించి తమ శిష్యగణమును చక్కగా తీర్చిదిద్దే గురువులకు సదా నా పాదాభివందనములు.

I bow to teachers. I bow to the guru who shares students with skills that ought to be acquired. I bow to the feet of the guru who grooms students with qualities such as dedication, devotion, and determination to succeed in life.

[28]నా చిన్నప్పుడు (1968, 11వ తరగతి, ZPHS, మంథని, జిల్లా పెద్దపల్లి) నాకు తెలుగు పద్యసాహిత్యం నేర్పిన గురువర్యులు కీ.శే. రావికంటి రామయ్య గారి విగ్రహము మా స్వగ్రామమైన మంథని లో ఆవిష్కరణ గావించిన సందర్భములో విడుదల చేసిన పుస్తకములో నేను వ్రాసిన కొన్ని పద్యములలో ఇది ఒకటి. రావికంటి రామయ్య సార్ నన్ను పద్యరచన ప్రోత్సహిస్తూ అన్న మరచిపోలేని మాటలు

క. ప్రణతులుపాధ్యాయులకును
ప్రణతులు సంవేద్య విద్య పంచు గురువుకున్
ప్రణమిల్లుదు గురు పదముల
గుణశాలుల తీర్చిదిద్దు గురువులకెపుడున్ 68.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

ప్రణతులు	**పాధ్యా**	**యులకును**		
నల/4	గగ/4	నల/4		
ప్రణతులు	**సంవే**	**ద్య విద్య**	**పంచు గు**	**రువుకున్**
నల/4	గగ/4	జ/4	భ/4	స/4
ప్రణమి	**ల్లుదు గురు**	**పదముల**		
స/4	నల/4	నల/4		
గుణశా	**లుల తీ**	**ర్చిదిద్దు**	**గురువుల**	**కెపుడున్**
స/4	స/4	జ/4	నల/4	స/4

యతి: ప్ర – పం; గు-గు. ప్రాస: ణ- ణ- ణ- ణ. 6 వ గణములు: ద్యవిద్య = జ గణము; ర్చిదిద్దు = జ గణము.

ప్రణతులు = నమస్కారములు; సంవేద్య విద్య = నేర్చుకొనదగినవి; గుణశాలుల = నిపుణుల.

6.4.25 హాస్యం. చక్కిలాలు.

అప్పుడే గోలిస్తున్న చక్కిలాలను మూకుడునుండి తీసీ తీయగానే వాటికి ఎగబడాలి. కాస్తా వెన్నను, పచ్చడిని పూసి కఱ కఱ మని మజాగా కొఱుకుము.

Run for “Chakkilaalu” while they are just taken out from the frying skillet. Spread some fresh butter and pickle on a chakkilam and take a bite and chew sounding “Kara kara kara”,

క. వేయించిన చక్కిలముల
వాయిదిగీ దిగకముందె వాయించవలెన్
మాయగ వెన్నను పచ్చడి
రాచి కొఱుకు కఱ కఱ కఱ రంజించంగన్ 69.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

వేయిం	**చిన చ**	**క్కిలముల**		
గగ/4	స/4	నల/4		
వాయిది	**గీ దిగ**	**కముందె**	**వాయిం**	**చవలెన్**
భ/4	భ/4	జ/4	గగ/4	స/4
మాయగ	**వెన్నను**	**పచ్చడి**		
భ/4	భ/4	భ/4		
రాయి, కొ	**ఱుకు కఱ**	**కఱ కఱ**	**రంజిం**	**చంగన్**
భ/4	నల/4	నల/4	గగ/4	గగ/4

యతులు: వా-వా; రా-రం. ప్రాస: యిం-యి-య-యి. 6వ గణములు: కముందె = జ గణము; కఱకఱ-నల.

వేయించిన = నూనెలో గోలించిన; వాయి = ఒక తడవలో చేసినది; వాయించవలెన్ = తినవలెను; మాయగ= ఒక పొరలాగా; రంజించంగ = మజాగా.



7. ఉత్పలమాల పద్యము

ఈ వారం నేర్చుకొనేది ఉత్పలమాల పద్యం. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసినతరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- ఉత్పలమాల పద్య లక్షణాలు.
- యతి, ప్రాస సులువుగా కలపడానికి – చిట్కాలు
- సందర్భోచితంగా పద్యాన్నివ్రాయడం
- ఛందోబద్ధమైన ఉత్పలమాల పద్యం వ్రాయడం.

వృత్తపద్యాలలో ప్రసిద్ధమైనవి ఉత్పలమాల, చంపకమాల, శార్దూలవిక్రీడితము, మత్తేభవిక్రీడితము. ఈ పద్యాల గుఱించి, వీటి లక్షణాలగుఱించి, తరువాత ఈ పద్యాలను ఎలావ్రాయాలో వివరిస్తాను.

ఈ పద్యాలను వృత్తాలంటారు. ఎందుకు? వృత్త (circle-cyclic; something that goes around and repeats) పద్యంలో గణాలు పునరావృతం (repeat) అవుతావి. మొదటి పాదంలో ఏ గణాలుంటాయో, అవే గణాలు మిగతాపాదాలలో కూడా వస్తాయి. వృత్త పద్యాల్లో నాల్గుపాదాలుంటాయి. భావ ప్రకటనకు నాల్గుపాదాలు సరిపోకుంటే ఎక్కువ పాదాలు కూడా వ్రాయవచ్చు.

7.1 ఉత్పలమాల పద్యలక్షణాలు

పద్యస్థాయిలో నియమాలు:

- 4 పాదాలుఉంటాయి.
- ప్రాస నియమము కలదు. ప్రాసయతి చెల్లదు.

పాదస్థాయిలో నియమాలు:

- ప్రతి పాదంలో వరుసగా భ-ర-న-భ-భ-ర-వ గణాలుంటాయి.
- యతి నియమము కలదు. యతిస్థానము 10 వ అక్షరం

7.2 ఉత్పలమాల పద్య విశ్లేషణ

ఒక ఉత్పలమాల పద్యాన్ని మీకు విశ్లేషణ చేసి అందులో పద్యలక్షణాలను ఎలా పెట్టానో విపులీకరిస్తాను.

	భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
1	సజ్జను	లార మం	త్రపురి	సాధుజ	నాగ్ర ర	సజ్జులా	ర మీ
2	బొజ్జగ	ణేశుకున్	భజన	భుక్త సు	భాషిత	నాట్యకే	ళితో
3	కజ్జుర	కజ్జకా	య మధు	ఖాజలు	మోదకు	లారగిం	పగా
4	ఒజ్జయు	నైన పే	ల్బు ముద	మొందుచు	కుర్వడె	మీకు భా	గ్యముల్

యతులు: 1 వ పాదం: స-సా; 2 వ పాదం: బో-భు; 3 వ పాదం: క-ఖా; 4 వ పాదం: ఒ-ఒం (ముదమొందిన = ముదము+ఒందిన లో ఒం తో యతి).

ప్రాస: జ్జ; జ్జ; జ్జు; జ్జ

ఇంకనొక ఉత్పలమాల పద్యం విశ్లేషణ చేసి దానిలో పద్యలక్షణాలను ఎలా పొందుపరచానో వివరిస్తాను. శ్రద్ధగా చూడండి.

	భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
1	మంగళ	సుప్రభా	తము స	మర్ధ గు	రోత్తమ	సాయి నా	థ నీ
2	ప్రాంగణ	మందు పే	చు నిజ	భక్తుల	పాలన	సేయ లే	ప్రభో;
3	నింగిన	పక్షి జా	లములు	నేలన	వృక్ష చ	రంబు నిన్	నుతిం
4	పంగ కృ	తార్థత	న్నొసగ	మంత్ర పు	రేశ్వర	సాయి లె	మ్మికన్

యతులు: 1 వ పాదం: మం – మ; 2 వ పాదం: ప్రాం-భ; 3 వ పాదం: నిం-నే; 4 వ పాదం: ంప-మం.

ప్రాస: ంగ, ంగ, ంగి, ంగ.

చిట్కా: పాదంలో ప్రథమాక్షరంగా ఒక సంయుక్తాక్షరాన్ని వాడితే యతిస్థానంలో ఆ సంయుక్తాక్షరంలోనున్న ఏ హల్లుతో నైనా యతి మైత్రి చేసే అవకాశాలు చాలా ఉంటాయి. అలాగే పాదంచివరన పొల్లు (న్, ల్) లేక పూర్ణబిందువు (ం) తో ముగిస్తే, ఆ పొల్లు అక్షర హల్లుతో గాని లేక తరువాతి పాద ప్రథమాక్షరంతో గాని యతి మైత్రి చేసే అవకాశాలు చాలా ఉంటాయి.

ఉదాహరణకు: పై పద్యము 3 వ పాదం చివరన పూర్ణబిందువు "ం" ను 4 వ పాద ప్రథమాక్షరమైన "పం" తోకలిపి చదివితే "మ్పం" అనే శబ్దం వస్తుంది. కనుక యతి స్థానంలో మ తో లేక ప తో యతి కుదిరే హల్లులను వాడవచ్చు. దీన్ని "బిందు యతి" అంటారు.

అలాగే, ప్రాసాక్షారం సంయుక్తాక్షరమో, ద్విత్తాక్షరమో అయితే ప్రాసకు సరిపడే పదాలు దొరకడం మొదట్లో కష్టమౌతుంది. ఉదాహరణకు "సంస్థలు పేరుమోసినవి" అని ఒక ఉత్పమాల పద్యం మొదలు పెట్టారనుకొండి, ప్రాసకు సరిపడే పదాలు దొరకడం కష్టము.

ఉత్పలమాల పద్యాలను వ్రాసేముందు వాటిలో వాడే గణాల పై అవగాహన సంపాదించుకోవాలి. కొన్ని ప్రశ్నలిస్తాను. అవి సాధించే ప్రయత్నం చేయండి.

7.2.1 అభ్యాసం (7-a). గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి

క్రింద ఇచ్చిన గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి.

షరతు: అన్ని పదాలు మహా భారతానికి సంబంధించినవై ఉండాలి. వీలైనంత వరకు పర్యాయపదాలను వాడే ప్రయత్నం చేయండి.



భ గణము: UII	అర్జును	(ఫల్గు)ణా యిక (ఆపునీ)	(శ్వేత)వాహన	(ధ)నుంజయు(డా)	(కి)రీటికి
భ గణము: UII	యుద్ధము	?	?	?	?
ర గణము: UIU	కృష్ణుడున్	?	?	?	?
ర గణము: UIU	రాయబా(రము)	?	?	?	?
న గణము: III	మయస(భలో)	?	?	?	?
న గణము: III	సమర(మునన్)	?	?	?	?
వ IU	సుయో(ధన)	?	?	?	?
వ IU	(సా)ర్వభౌ(మా)	?	?	?	?


7.2.2 7.2.2 సమాధానము (7-a)

భ గణము: UII	అర్జును	(ఫల్గు)ణా యిక (ఆపునీ)	(శ్వేత)వాహన	(ధ)నుంజయు(డా)	(కి)రీటికి
భ గణము: UII	యుద్ధము	పోరున	(ర)ణంబిది	(సమ)రంబున	(పె)నుంగుట
ర గణము: UIU	కృష్ణుడున్	(యదు)భూషణా	సారధ(య్యె)	(దా)మోదరా	కంస హా(రి)
ర గణము: UIU	రాయబా(రము)	(శ్రీ)కృష్ణ రా(యబారము)	(రాజ్య)భాగమున్	రాజ్యభా(గమున్)	యుద్ధమున్
న గణము: III	మయస(భలో)	(దుర్యో)ధనుని	కొలను	(పరా)భవము	(సభా)భవన(ము)
న గణము: III	సమర(మునన్)	(సభాభ)వనము	(ద్రౌ)పతిని	(పాం)డవులు	నకుల (సహ)
వ IU	సుయో(ధన)	వృకో(దరుడు)	(భీ)మసే	(శి)శుపా(ల)	యుధి(ష్ఠిర)
వ IU	(సా)ర్వభౌ(మా)	(కు)రువృ(ద్ధుల్)	(ద్రౌ)పతిన్	(స)భకీ(డ్చి)	(కు)రులన్

7.3 ఉత్పలమాల పద్య నిర్మాణము

ఉత్పలమాల పద్యంలో పాదానికి 20 అక్షరాలచొప్పున మొత్తం 80 అక్షరాలుంటాయి; ఈ అక్షర నియతితో కవి అనుకున్న భావాన్ని సంపూర్ణంగా ఇమిడ్చాలి. తమాషా ఏమిటంటే 80 అక్షరాల పద్యాన్ని తాత్పర్యం చెప్పడానికి 8000 అక్షరాలుకూడా కొన్నికొన్నిసార్ల సరిపోవు. అదే తెలుగు పద్య గరిమ. పద్యంలో జాతీయాలు (idioms), పెద్ద పెద్ద అర్థాలనిచ్చే చిన్న చిన్న పదాలను, సరియైన సమాసాలు వాడితే పద్యానికి అందాన్ని అద్దడమే కాకుండా నియమిత అక్షరాలలో పద్యాన్ని చక్కగా పూరించవచ్చు.

7.3.1 అభ్యాసము (7-b). యతి పట్టింపు లేకుండా



యతి పట్టింపు లేకుండా క్రింది ఉత్పలమాల పద్య పదాలను ప్రయత్నించండి.

	భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
1	కమ్మని	పాయసం	బు నెయి	బూరెలు	గారెలు	లడ్డు ఖా	జలన్
2	వద్దని	అంగలా	ర్చిన సు	యోధను	డెవ్వని	మాట ?	?
3	స్తంభము	నుండి ఉ	ట్టి పడి	చీల్చె హి	రణ్యుని	ప్రేవు?	?
4	వ్రాయుడు	పద్యముల్	కవన	?	?	?	?
5	ద్రవ్యము	పెక్కు యు	న్న?	?	?	?	?
6	క్షీరస	ముద్ర ?	?	?	?	?	?
7	రాముడు	రాజ్యభో	?	?	?	?	?
8	బంగరు	?	?	?	?	?	?
9	మట్టిన	?	?	?	?	?	?
10.	విష్ణువి	?	?	?	?	?	?

7.3.2 సమాధానము (7-b)

గమనిక: యతి పట్టింపు లేకుండా

	భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
1	కమ్మని	పాయసం	బు నెయి	బూరెలు	గారెలు	లడ్డు ఖా	జలన్
2	వద్దని	అంగలా	ర్చిన సు	యోధను	డెవ్వని	మాట లా	లకిం
3	స్తంభము	నుండి ఉ	ట్టి పడి	చీల్చె హి	రణ్యుని	ప్రేవుల	న్నిటిన్
4	వ్రాయుడు	పద్యముల్	కవన	ధారల	నేకము	పారుచుం	డగా
5	ద్రవ్యము	పెక్కు యు	న్నచిరు	దానము	సైనను	సేయగా	వలెన్
6	క్షీరస	ముద్ర మం	దు జని	యించెను	లక్ష్మియె	లోకర	క్షయై
7	రాముడు	రాజ్యభో	గముల	వీడన	రణ్యము	జేరె న	క్కటా
8	బంగరు	జింక పెం	ట పరు	గెత్తెను	రాముడు	కార్యదీ	క్షుడై
9	మట్టిన	బుట్టి న	ట్టి ది శ	రీరము	జేరును	మట్టినే	సుమా
10.	విఘ్నవి	నాయకున్	తలువ	గా దరి	జేరవు	విఘ్నముల్	గదా

7.3.3 అభ్యాసము (7-c). యతి మైత్రి పొసగే పదాలను వ్రాయండి.



క్రింది పదాలకు యతి మైత్రి పొసగే పదాలను వ్రాయండి. షరతు: అన్నీ భ గణాలయ్యుండాలి (కారణం? ఉత్పలమాలలో యతి 10 వ అక్షరము అంటే 4 వ గణమైన భ-గణములోని ప్రథమాక్షరము.

త్రాసుప (డు)	తాటక	రాముల	భ్రాతలు	దైత్యకు(లంబునన్)	స్థానిక
ప్రాణభ(యంబు)	ఆ_________	పా_________	అ_________	?	?
లాస్యము	లా_________	డప్పు_________	(క)ళా_________	?	?
క్షోభను (సీత)	?	?	?	?	?
వ్యాసమ (హర్షి)	అ_________	యా_________	?	ఆ_________	హైం_________

7.3.4 సమాధానము (7-C)

త్రాసుప (డు)	**తాటక**	**రాముల**	**భ్రాతలు**	**దైత్యకు(లంబున)**	**స్థానిక**
ప్రాణభ(యంబు)	ఆపద	పావన	అప్సర(స)	శ్రావణ	స్వార్థము
లాస్యము	లాహిరి	డప్పులు	(క)ళావతి	డస్సిన	లౌక్యము
క్షోభను (సీత)	శోకము	కూసెను	చూడగ	సూతపు (రాణ)	కుత్తును
వ్యాసమ (హర్షి)	అర్చన	యామని	వాకిట	ఆపద	హైందవ

7.3.5 అభ్యాసము (7-d). ప్రాస కలిసే పదాలను వ్రాయండి.

క్రింది పదాలకు ప్రాస కలిసే పదాలను వ్రాయండి. షరతు: అన్నీ భ గణాలయ్యుండాలి. (కారణం? ఉత్పలమాల ప్రతిపాదములో మొదటి గణమైన భ-గణములో రెండవ అక్షరము ప్రాస.)

త్రాసుప (డు)	ప్రాణభ(యంబు)	క్షేమస(మాచార)	క్షోభను (సీత)	పావన	వాలిని
మోసము	బాణము	మామిడి	లాభము	బ్రోవుమ(ని)	పాలన
?	?	?	?	?	?
?	?	?	?	?	?
?	?	?	?	?	?
?	?	?	?	?	?

7.3.6 సమాధానము (7-d)

త్రాసుప (డు)	ప్రాణభ(యంబు)	క్షేమస(మాచార)	క్షోభను (సీత)	పావన	వాలిని
మోసము	బాణము	మామిడి	లాభము	బ్రోవుమ(ని)	పాలన
గాసము	రాణిని	కౌముది	లోభికి	కావుము	ఆడుట (న్యాయమా)
మోసెడి	శ్రేణియు	ప్రాకృత	ఈ భువి	జీవన(మే)	వేళయు
(రా)కాసిని	వాణికి	సామెత	ఆభర(ణమ్ములన్)	రావయ (రాఘవా)	పాడుదు
భాసిలు	ప్రాణుల(లోన)	రామయ	శోభలు (వ్యాప్తి చెంది)	సేవలు (చేసికొందు)	పోలిన

7.3.7 అభ్యాసం (7-e). భక్తియుత ఉత్పలమాల పద్యము ప్రయత్నించండి

ఒక భక్తియుత ఉత్పలమాల పద్యము ప్రయత్నించండి.

	భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
1							
2							
3							
4							

7.3.8 సమాధానము (7-f)

నిశ్చలమైన భక్తితో తిన్నడు శివునికి మాంసము పెట్టి కన్నుకు కన్నిచ్చాడు. తనకొఱకు ఏమీ కోఱలేదు. సర్వవ్యాప్తియైన పరబ్రహ్మకు మేలైన బక్షాలు గాని పచ్చిమాంసము గాని ఒక్కటే గదా. భక్తి ప్రధానము.

ఉ. తిన్నని భక్తి నిశ్చలము, దీటుగలేరిల! చూపు! శంభుకున్
కన్నుకు కన్నునిచ్చి తనకై యిసుమంతయునేమి కోరకన్
తిన్నడు కన్నడాయె, హరు నిర్గుణ బ్రహ్మము సర్వరూపుకున్
మిన్నగు భక్ష్యముల్ పలలమిచ్చిన నొక్కటె మంథెనార్చితే!

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU	Notes
త్రిన్నని	భక్తి ని	శ్చలము,	దీటుగ	లేరిల!	చూపు! శం	భుకున్	యతులు: తి-దీ; క-క్రై; న్తి-ని; మి-మి. ప్రాస: న్న-న్ను-న్న-న్న
కన్నుకు	కన్నుని	చ్చి తన	క్రై యిసు	మంతయు	నేమి కో	రకన్	
త్రిన్నడు	కన్నడా	యె, హరు	నిర్గుణ	బ్రహ్మము	సర్వరూ	పుకున్	
మిన్నగు	భక్ష్యముల్	పలల	మిచ్చిన	నొక్కటి	మంథెనా	ర్చితే!	

దీటుగ = పోటీగా; ఇల = ప్రపంచములో; ఇసుమంత=ఏమాత్రము; నిర్గుణ = గుణాతీతుడైన; బ్రహ్మము = దైవము; మిన్నగు = శ్రేష్ఠమైన; పలలము = మాంసము.

7.3.9 అభ్యాసం (7-g). దేశభక్తిని ప్రకటించే ఉత్పలమాల.



ఒక దేశభక్తిని ప్రకటించే ఛందోబద్ధ ఉత్పలమాల పద్యం ప్రయత్నించండి.

	భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
1							
2							
3							
4							

యతులు: ________ __________; ________ __________; ________ __________; ________ __________

ప్రాస: ________ __________ ________ __________

7.3.10 సమాధానము (7-g)

భావము: ఎందరి ప్రాణత్యాగమో ఎందరి కష్టఫలమో భారతదేశానికి బానిస సంకెళ్ళు తెగి స్వాతంత్ర్యము వచ్చింది. భారతదేశము నాదే అని గర్వంతో పెద్ద ఏనుగునెక్కి చాటిస్తాను. మాకు సామరస్యము, శాంతి, వైభవాన్ని ప్రసాదించు మంత్రపురి మహాలక్ష్మి.

ఉ. ఎందరి ప్రాణదానమొ మరెందరి కష్టఫలంబొ బానిసా
బంధము త్రుంచె ఈ దినము, భారత దేశము నాదె నాదె, జై
హిందు జయంబు నీదె యని, హెచ్చిన యేనుగు నెక్కి చాటుదున్;
పొందు, ప్రశాంతి, వైభవము బ్రోవుము లక్ష్మి సుమంథెనార్చితే

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
ఎందరి	ప్రాణదా	నమొ మ	రెందరి	కష్టఫ	లంబొ బా	నిసా
బంధము	త్రుంచె ఈ	దినము,	భారత	దేశము	నాదె నా	దె, జై
హిందు జ	యంబు నీ	దె యని,	హెచ్చిన	యేనుగు	నెక్కి చా	టుదున్;
పొందు, ప్ర	శాంతి, వై	భవము	బ్రోవుము	లక్ష్మి సు	మంథెనా	ర్చితే

యతులు: ఎం-ఎం; బం-భా; హిం-హె; పొం-బ్రో.

ప్రాస: ంద-ంధ; ందు; ందు.

7.4 ఉత్పలమాల పద్యకవనము

7.4.1 భక్తి - సాయి లెమ్మికన్

సాయి ప్రభో! నీకు మంగళ సుప్రభాతములు. నీ సన్నిధిలో వేచియున్న పరమ భక్తులను కాపాడగా లెమ్ము. ఆకాశంలో పక్షులు నేలపై సకల ప్రాణులు నిన్ను ప్రార్థించుచుండగా కోరిన కోర్కెలు తీర్చుటకై ఇక లే ఓ మంథనీ అగ్రహారములో నెలకొన్న సాయినాథా.

Hey Sai Baba! Most auspicious good morning to you. Kindly wake up to protect your disciples waiting for you in your temple. Birds in the sky and all living creatures on the ground are praying for you. Hey Sai the God for Manthani village, please wake up and bestow us to fulfill our desires.

ఉ. మంగళ సుప్రభాతము సమర్థ గురూత్తమ సాయినాథ నీ
[29]ప్రాంగణమందు వేచు నిజభక్తుల పాలన సేయ లే ప్రభో;
నింగిన పక్షి జాలములు నేలన వృక్షచరంబు నిన్ నుతిం
పంగ కృతార్థతన్నొసగ మంత్రపురీశ్వర సాయి లెమ్మికన్ 70.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
మంగళ	సుప్రభా	తము స	మర్థ గు	రూత్తమ	సాయి నా	థ నీ
ప్రాంగణ	మందు వే	చు నిజ	భక్తుల	పాలన	సేయ మే	లుకో;
నింగిన	పక్షి జా	లములు	నేలన	వృక్ష చ	రంబు నిన్	నుతిం
పంగ కృ	తార్థత	న్నొసగ	మంత్ర పు	రీశ్వర	సాయి లె	మ్మికన్

యతులు: మం-మ; ప్రా-భ; నిం-నే; మ్పం – మం (నుతింపంగ=నూతిమ్పంగ) . ప్రాస: ంగ, ంగ, ంగి, ంగ.

నీ ప్రాంగణమందు = నీ గుడిలో; పాలన చేయ = కాపాడుటకై; నింగిన = ఆకాశంలో; పక్షి జాలములు = పక్షి సమూహములు; నేలన = భూమిపై; వృక్షచరంబు = సెట్లు మిగతా ప్రాణులు; నిన్ నుతిం పంగ = నిన్ను ప్రార్థిస్తుండగా; కృతార్థతన్నొసగ = సఫలతను ఇవ్వగా; మంత్ర పురీశ్వర సాయి = మంథనీ గ్రామంలో నెలకొన్న సాయీశ్వర; లెమ్మికన్ = మేల్కొనుము.

7.4.2 తిన్నడు – ఎందులకు?

[30]ఎంగిలి నీటితో స్నానమిచ్చి పూజలు పునస్కారాలు ఏమీ చేయక, బొక్కలతోకూడిన మాంసమును పెట్టి, శివలింగాన్ని ఎడమకాలితో తన్నిన తలతిక్క బోయవాడికి సులువుగా మోక్షమిచ్చి, ఎన్నెన్నో తపస్సులను చేసే జ్ఞానులను మాత్రము ఎందుకు పట్టించుకోడు నీ పుత్రుడు శివుడు మహాలక్ష్మి?

Tinnadu neither worshipped your son Lord Siva's lingam properly nor performed any prayers. Instead, Tinnadu washed Siva Lingam with water that he carried in his mouth from a nearby creek, offered Lord Siva raw meat, and even kicked Siva's Lingam with his foot. Despite all this Lord Siva gave salvation (moksham) to Tinnadu while, simply ignoring His devotees who have been praying him for ages. Why is that so Manthenna Mahalakshmi?

ఉ. పుక్కిటి నీట స్నానమిడి, పూజలు సేయక మాంసఖండముల్
బొక్కలతోడ నిచ్చి, శివమూరితినో పెడకాల తన్నెడిన్
తిక్క కిరాతు తిన్ననికి తేరగ మోక్షమునిచ్చు; కానడే?
పెక్కు తపస్సులన్ సలుపు విజ్ఞుల నీ సుతు మంథెనార్చితే. 71.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

[29]సంయుక్తాక్షరాన్ని ప్రథమాక్షరముగా వాడాను. యతి స్థానములో ప తో లేక ర తో యతి పొసిగే పదాలను వాడే వెసలుబాటు ఉంటుంది.

[30]ఈ పద్యము మరియు తరువాతి పద్యము గమనించండి. మొదటి పద్యములో ప్రశ్న, రెండవ పాపద్యములో సమాధానమును పెట్టాను.

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
పుక్కిటి	నీట స్నా	నమిడి,	పూజలు	సేయక	మాంసఖం	డముల్
బొొక్కల	తోడ ని	చ్చి, శివ	మూరితి	నో పెడ	కాల త	న్నెడిన్
తిక్క కి	రాతు తి	న్ననికి	తేరగ	మోక్షము	నిచ్చు; కా	నడే?
పెక్కు త	పస్సులన్	సలుపు	విజ్ఞుల	నీ సుతు	మంథెనా	ర్చితే

యతులు: పూ-పూ; బొ-మూ; తి-తే; పె-వి. ప్రాస: క్కి-క్క-క్క-క్కు.

పెడకాల=ఎడమకాలుతో; తేరగ = సులువుగా; కానడే = పట్టించుకొనడే; పెక్కు = చాలా; విజ్ఞుల =జ్ఞానులను.

7.4.3 తిన్నడు – ఇందులకు.

తిన్నని భక్తి నిశ్చలము. అప్రమేయము. తనకొరకు ఏమీ కోరక కన్నుకు కన్నుయిచ్చి భక్త కన్నప్ప అయ్యాడు. అణువు నుండి అజాండము వరకు వ్యాపించిన ఆ పరబ్రహ్మకు భక్తిశ్రద్ధలతో మాంసాన్ని ఇచ్చినా భక్ష్యాలను పెట్టినా ఒకటే. కదా మంథెన్న మహాలక్ష్మి?

The devotion of Tinnadu is steadfast with comparison. He replaced Lord Siva's bleeding eyes with his own with no expectations and became known as Kannadu. Lord Siva is devoid of attributes and omnipresent. Since He is in everything it makes no difference to Him whether He is offered delicious sweets or raw meat. Isn't that so Mahalakshmi?

ఉ. తిన్నని భక్తి నిశ్చలము, దీటుగలేరిల! చూపు! శంభుకున్ తెలియని పదాలకు అర్థాలు/Notes:
కన్నుకు కన్నునిచ్చి తనకై యిసుమంతయునేమి కోరకన్
తిన్నడు కన్నడాయె, హరు నిర్గుణ బ్రహ్మము సర్వరూపుకున్
మిన్నగు భక్ష్యముల్ పలలమిచ్చిన నొక్కటె మంథెనార్చితే! 72.

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
తిన్నని	భక్తి ని	శ్చలము,	దీటుగ	లేరిల!	చూపు! శం	భుకున్
కన్నుకు	కన్నుని	చ్చి తన	కై యిసు	మంతయు	నేమి కో	రకన్
తిన్నడు	కన్నడా	యె, హరు	నిర్గుణ	బ్రహ్మము	సర్వరూ	పుకున్
మిన్నగు	భక్ష్యముల్	పలల	మిచ్చిన	నొక్కటె	మంథెనా	ర్చితే!

యతులు: తి-దీ; క-కై; న్తి-ని; మి-మి. ప్రాస: న్న-న్ను-న్న-న్న.

నిశ్చలము = కదలనిది; దీటుగ = పోటీగా; ఇల = ప్రపంచములో; శంభుకు = శివునకు; ఇసుమంత=ఏమాత్రము; నిర్గుణ = గుణాతీతుడైన; బ్రహ్మము = దైవము; సర్వ = అన్ని; మిన్ను = శ్రేష్టమైన; పలలము = మాంసము.

7.4.4 భక్తి. చక్కదనంబు పల్చబడి

వయసు మీదపడి అందము తగ్గి, పెద్దపెద్ద కండ్లు చిన్నవై పోయి, మధుమేహము, రక్తపోటులాంటి జబ్బులతో ఇష్టమైన పదార్థాలను తినలేక పోయే స్థితి మీదికి వచ్చినా, ఇక ఈ ఉరుకులు పరుగులను ఆపి సంతోషంతో నీ చరణాలే దిక్కని చేరరు గదా. మంథెన్న పవిత్రమైన మంథెన్న గ్రామ ప్రజలచే పూజింపబడెడి లక్ష్మీ అమ్మా వెంటనే వీరికి సరియైన జ్ఞానము ప్రసాదించి కాపాడుము.

Even after getting so old that body charm is lost, eyes get shrunk, unable to eat desired food due to diseases such as sugar and BP common at old age, ignorant people still keep running after materialistic things instead of “bhagavat chintana” seeking shelter in Your lotus feet. Kindly enlighten and save them, Hey Maha Lakshmi Jagadamba worshipped by the pious citizenry of Manthani.

ఉ. చక్కదనంబు పల్చబడి చారెడు కన్నులు చిమ్మెడౌచు తా
మిక్కిలిప్రీతికూడు యెటు మెక్కగ నోచని ప్రాయమొందినన్
మక్కువ మీర నీ చరణమాత్రయె దిక్కని చేర రక్కటా;
గ్రక్కున జ్ఞానమిచ్చి యిక గావవె లక్ష్మి సుమంథెనార్చితే 73.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
చక్కద	నంబు ప	ల్చబడి	చారెడు	కన్నులు	చిమ్మె డౌ	చు తా
మిక్కిలి	ప్రీతి కూ	డు యెటు	మెక్కగ	నోచని	ప్రాయమొం	దినన్
మక్కువ	మీర నీ	చరణ	మాత్రయె	దిక్కని	చేర ర	క్కటా;
గ్రక్కున	జ్ఞానమి	చ్చి యిక	గావవె	లక్ష్మి సు	మంథెనా	ర్చితే

గణవిభజన: యతులు: చ-చా; మి-మె; మ-మా; గ్ర-గా. ప్రాస: క్క, క్కి, క్కు, క్కు

చక్కదనంబు పల్చబడి = అందము తగ్గి; చారెడు కన్నులు చిమ్మెడౌచు = ఒకప్పటి చారెడంత పెద్ద కండ్లు ఇప్పుడు చిమ్మె డంత కూడుకొని పోయి; తా మిక్కిలి ప్రీతి కూడు = తను అతి యిష్టమైన మిఠాయిలాంటి పదార్థములను; యెటు మెక్కగ నోచని = ఏవిధంగా తిన నోచుకోని; ప్రాయమొందినన్ = వయస్సు మీదపడ్డా; మక్కువ మీర = హృదయము లో చాలా ప్రేమ భక్తులు నింపుకొని; నీ చరణమాత్రయె దిక్కని = నీ పాద పద్మముల తప్ప వేరే మార్గము లేదని; చేర రక్కటా = అయ్యో చేరరు కదా; గ్రక్కున జ్ఞానమిచ్చి = వేగిరగా వీరికి జ్ఞానమునిచ్చి; యిక గావవె = ఈ పైన నువ్వే కాపాడుము; లక్ష్మి సుమంథెనార్చితే = పవిత్రమైన మంథెన్న గ్రామ ప్రజలచే పూజింపబడెడి లక్ష్మి అమ్మా.

7.4.5 వైరాగ్యం. చాపగ కాళ్ళు కాటి దిశ

కాటికి కాళ్ళు చాచే వయసు రాక ముందే నువ్వు ఈ లోకము విడిచి పోయిన సమయంలో నీ సంతాప సభలో నల్గురు నీ గురించి ఏమని గొప్పగా ఉపన్యాసమియ్యాలో ఆ ఉపన్యాసమును ఇప్పుడె వ్రాసి పెట్టుకొని ఆ విధంగా ప్రతి క్షణము ఇప్పుడి నుండే నడచుకో. మహా లక్ష్మి! మాకు ఆశ్రయమిచ్చి జ్ఞానవంతులను చేయుము.

Write down your own eulogy speech with all the great things you want people to speak of you after you die. Do all your deeds as per that speech while you are able and before bed ridden.

ఉ. చాపగ కాళ్ళు కాటి దిశ సఖ్యత పొందక ముందె, నీదు సం
తాప సభన్ జనుల్ కడకు దాటిన నీ యెడ భాషణంబులై
ఏపుగ సెప్పు వాక్యముల నెల్ల లిఖించు ప్రతిక్షణంబునన్
ప్రాపును గూర్చి మమ్ము సిరి ప్రజ్ఞుల సేయవె మంతెనార్చితే! 74.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
చాపగ	కాళ్ళు కా	టి దిశ	సఖ్యత	పొందక	ముందె, నీ	దు సం
తాప స	భన్ జనుల్	కడకు	దాటిన	నీ యెడ	భాషణం	బులై
ఏపుగ	సెప్పు వా	క్యముల	నెల్ల లి	ఖించు ప్ర	తిక్షణం	బునన్
ప్రాపును	గూర్చి మ	మ్ముసిరి	ప్రజ్ఞుల	సేయవె	మంతెనా	ర్చితే!

యతులు: చా-స; తా-దా; ఏ-ఎ; ప్రా-ప్ర. ప్రాస: ప, ప,పు; పు.

చాపగ కాళ్ళు = నిస్సహాయ స్తితిలో మంచంలో పడియుండి; కాటి = స్మశానము; దిశ = దిక్కు; సఖ్యము = తోడు; పొందక ముందె = కాక ముందే; సంతాప సభ; జనుల్ = నల్గురు; కడకు = చివరకు; దాటిన = చనిపోయిన; నీ యెడ = నీగురించి; భాషణంబులై = ఉపన్యాసాలై; ఏపుగ = గొప్పగ; సెప్పు = చెప్పెటి; లిఖించి = వ్రాసికొని; చను = నడచుకో; క్షణక్షణం = ఎల్లప్పుడు; ప్రాపును కూర్చి = ఆశ్రయమిచ్చి; సిరి = ప్రజ్ఞుల = జ్ఞానవంతులను; సేయవె = చేయుము మంథెనార్చితే = మంథెన్న గ్రామ ప్రజలచే పూజింపబడెడి ఓ మహాలక్ష్మి.

7.4.6 భక్తి. బొజ్జగణాధిప.

మంథనీగ్రామ ఉత్తమ ప్రజలారా! మీరు వివిధ రుచులు తెలుయుటలో ఆరితేరినవారు. మీ గణపయ్యను భజన భోజనాలతో, ప్రేమపూర్వకమైన మాటలతో, నృత్యనాట్యాలతో, కజ్జూరము, కరియాలు, ఖాజాలు, మోదకులు మొదలైన నైవేద్యాలతో సంతోషపరిస్తే మీజీవితాలలో ఆ గణపతి మీకు భాగ్యాలను ప్రసాదించడా? తప్పక ప్రసాదిస్తాడు.

Hey, nice citizenry of Manthani village, you have a great taste for a variety of things that color up lives. If you please Lord Ganesha with bhajans, food, sweet talk, dances, and offerings such as delicious fruits and sweets, wouldn't He bless you with prosperity? He will!

ఉ. సజ్జనులార మంత్రపురి సాధు జనాగ్ర రసజ్ఞులార మీ
బొజ్జగణేశుకున్ భజన భుక్త సుభాషిత నాట్యకేళితో
కజ్జుర కజ్జకాయ మధు ఖాజలు మోదకు లారగింపగా
ఒజ్జయు నైన వేల్పు ముదమొందుచు గూర్చడె మీకుభాగ్యముల్? 75.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
సజ్జను	లార మం	త్రపురి	సాధు జ	నాగ్ర ర	సజ్ఞులా	ర మీ
బొజ్జగ	ణేశుకున్	భజన	భుక్త సు	భాషిత	నాట్యకే	ళితో
కజ్జుర	కజ్జకా	య మధు	ఖాజలు	మోదకు	లారగిం	పగా
ఒజ్జయు	నైన వే	ల్పు ముద	మొందుచు	గూర్చడె	మీకుభా	గ్యముల్

యతులు: స-సా; బొ-భు; క-ఖా; ఒ-ఒం. ప్రాస: జ్జ, జ్జ, జ్జు, జ్జ.

సజ్జనులార = ఉత్తములారా! మంత్రపురి = మంత్రపురి గ్రామపు; సాధు జన = శాంతియుత ప్రజలారా; అగ్ర రసజ్ఞులారా = రుచులు తెలియుటలో ఆరితేరినవారా; భుక్త = తిండి; సుభాషిత = సంతోషమైన మాటలు; నాట్యకేళితో = నాట్యము ఆటపాటలతో; ఆరగింపుతో = నైవేద్యముతో; ఒజ్జయు నైన వేల్పు = శ్రేష్టమైన దేవుడు; ముదమొందుచు = సంతోషపడుచు.

7.4.7 పద్యనాటకము. ప్రహ్లాద చరిత్ర.

[31]హే! మంథెన్న ప్రజలతో పూజలందుకొనే లక్ష్మీ! నీ భర్త ఏదో మాయ జేసి నా సుపుత్రుడిని ఒక గండములో పడవేసినాడు. ఎన్నో విధాల బుదరగించినా హింసించినా హరి ఒక్కడే దేవుడు నేను కాదు అంటున్నాడు. హే విష్ణు పత్నీ! లక్ష్మీ! యిదే నా ప్రతిజ్ఞ! హరి నాతో వైరమును ఇకనైనా ఆపకుంటే నేను హరిని చంపుట సత్యము.

Hey Lakshmi! Wife of Vishnu!! Your Husband mesmerized my naïve and humble son (Prahlaada) and put him in harms-way. I tried to pamper my son as well as cruelly punish him; yet, he continues to say that Vishnu is the God but not me. Here is my declaration – I will kill Your Husband if He doesn't immediately stop His rivalry with me.

ఉ. గారడి జేసి నీ విభుడు గండము దెచ్చెను నా సుపు త్రు కై
ఊరడి, క్రూరముల్ బడిసి ఒప్పడు వేల్పుగ నన్ మనంబునన్
నూరియు పోసె నీపతి తనొక్కడె దైవము నేను కాదటన్
(హే విష్ణు పత్నీ! లక్ష్మీ! యిదే నా ప్రతిజ్ఞ! .....)
వైరము నాపకున్న హరి భంజనె తథ్యము మంథెనార్చితే 76.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

[31]ఇది సంబోధనాత్మకమైనది. నేను అమెరికాలో వర్జీనియా మంథనీ గజానన్ మండలి గణపతి నవరాత్రుల సందర్భంలో భక్తప్రహ్లాద గద్యపద్యనాటకం వ్రాసి ఈ పద్యాన్ని ఆ నాటకంలో హిరణ్యకశిపుడు అన్నట్టు వ్రాసాను. అప్పుడే మంథనీ అగ్రహారమున్నట్లు అక్కడ లక్ష్మీ అమ్మవారున్నట్లు ఊహించి వ్రాసాను. మీరుపద్యములు సృష్టించినప్పుడు "ఇలా కూడా అయ్యుండవచ్చు" అని ఊహించి వ్రాయవచ్చు. బుధజనులకు సమ్మతంగా ఉండాలి సుమా! రవి పోని చోటికి కూడా కవిపోవును అనేది నానుడికదా! సార్థకం చేయండి.

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
గారడి	జేసి నీ	విభుడు	గండము	దెచ్చెను	నా సుపు	త్రు కై
ఊరడి,	క్రూరముల్	బడిసి	ఒప్పడు	వేల్పుగ	నన్ మనం	బునన్
నూరియు	పోసె నీ	పతి త	నొక్కడె	దైవము	నేను కా	దటన్
(హే విష్ణు పత్నీ! లక్ష్మీ! యిదే నా ప్రతిజ్ఞ! .....)						
వైరము	నాపకు	న్న హరి	భంజనె	తథ్యము	మంథెనా	ర్చితే

యతులు: గా-గం; ఊ-ఒ; నూ-నొ; వై-భం. ప్రాస: ర-ర-రి-ర.

కొన్ని పదాల అర్థాలు: గారడి = మాయ; ఊరడి = బుదరగింపు; క్రూరముల్ = కఠినచర్యలు; బడిసి ఒప్పడు = అనుభవించి కూడా ఒప్పుకోడు; వేల్పుగ = ఈశ్వరునిలాగా; మనంబునన్ = హృదయములో; నూరియు పోసె = మనసును మార్చాడు; హరి భంజనె = హరిని సంహరించడము; తథ్యము = నిజము.

7.4.8 దేశభక్తి. రాజులు దుష్ట మార్గమున

అయ్యో! అధికారులు స్వార్థపరులై, మాయా కుతంత్ర పథకాలతో ప్రజలనుమభ్యపెట్టి దేశసంపదను దొంగిలించి ప్రజల భవిష్యత్తును రాళ్లకు రప్పలకు వేస్తున్నారు గదా! ఓ దుష్టశిక్షణ జేసే మహాలక్ష్మి ఇక నీవే మమ్మల్ని కాపాడాలి.

Those in power are robbing the national wealth, are unstoppably selfish and misleading public with fictitiously shining plans. These ill motives are destroying endeavors of people. Hey Maha Lakshmi amma worshipped by citizenry of sacred Manthani, you are known for destroying evil, I beg for your protection.

ఉ. రాజులు దుష్ట మార్గమున రాజ్యరమన్ హరియించి మాయ వి
బ్రాజిత మార్గమందున నిరంతర మక్కట! స్వార్థబుద్ధులై
రాజసమొప్పు మా ప్రగతి రాళ్లకు రప్పల కేసి రక్కటా!
ఓ జగదంబ దుష్టశమనోజ్వలనాయిక మంథెనార్చితే ! 77.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
రాజులు	దుష్ట మా	ర్గమున	రాజ్యర	మన్ హరి	యించి మా	య వి
బ్రాజిత	మార్గమం	దున ని	రంతర	మక్కట!	స్వార్థబు	ద్ధులై
రాజస	మొప్పు మా	ప్రగతి	రాళ్లకు	రప్పల	కేసి ర	క్కటా!
ఓ జగ	దంబ దు	ష్టశమ	నోజ్వల	నాయిక	మంథెనా	ర్చితే !

ప్రతిపదార్థం: రాజులు దుష్ట మార్గమున = అధికారులు అక్రమంగా; రాజ్యరమన్ హరియించి = దేశసంపదను స్వంత జేబుల్లో వేసుకొని; మాయ విబ్రాజిత మార్గమందున = మాయ మాటలతో మెరుస్తున్న తోవలో; రాజస మొప్పు = ఏదో సాధించాలనే కోరికతో ప్రయాసపడే; మా ప్రగతి = మా అభివృద్ధి; రాళ్లకు రప్పల కేసి రక్కటా = అధోగతి పాలు చేశారు కదా; ఓ జగదంబ = హే మంథెన్న మహాలక్ష్మి; దుష్టశమన = దుష్టతనమును నాశనము చేసే; ఉజ్వల = ప్రకాశించుచున్న; నాయిక = అష్టనాయిక (రుక్మిణి, సత్యభామ, జాంబవతి, కాళింది, మిత్రవింద, యాజ్ఞవతి, భద్ర, లక్షణ) కలయికయైన లక్ష్మి అమ్మవారు; మంథెనార్చితే = పవిత్ర మంథెన్న గ్రామ ప్రజలచే పూజింప బడేటి అమ్మా.

7.4.9 నీతి - జన్మ తరించున? మంథెనార్చితే

పతితులను పావనము జేయు గంగలో పుట్టి జీవించి గిట్టిన చేప గంగయొక్క ఔన్నత్యమును గుర్తించనిది కాన దానికి మోక్షము లభించదు. అట్లే, వేదఘోష ప్రతిధ్వనించే ఇంట్లో వేల జన్మలెత్తినా భక్తిశ్రద్ధలతో ఆ వేదాలను వినకుంటే మోక్షము వచ్చునా జగదంబా మాతా?

Fish, even after living its entire life in the holy waters of Ganges River does not get salvation due to ignorance of and indifference toward the holiness of Ganges. Likewise, a human born even a thousand times in a house filled with pious vibrations of most sacred Vedic chanting will not get salvation when that human doesn't pay attention to Vedic chant with bhakti and shraddha.

[32]ఉ. జన్మము పుణ్యగంగజలధాయల నుండి చరించు మత్స్యమున్
జన్మతరింప నోచదది జాహ్నవిమాన్యత జ్ఞానహీనమై,
చిన్మయ వేదఘోష మతిజేరికనుండిన తాపసింట వే
జన్మము లెత్తినన్, కమల! జన్మ తరించున? మంథెనార్చితే. 78.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
జన్మము	పుణ్య గం	గ జల	ధాయల	నుండి చ	రించు మ	త్స్యమున్
జన్మత	రింప నో	చదది	జాహ్నవి	మాన్యత	జ్ఞానహీ	నమై,
చిన్మయ	వేదఘో	ష మతి	జేరిక	నుండిన	తాపసిం	ట వే
జన్మము	లెత్తినన్,	కమల!	జన్మ త	రించునె?	మంథెనా	ర్చితే.

యతులు: జ-ధా; జ-జా; చి-చె; జ-జ. ప్రాస: న్మ-న్మ-న్మ-న్మ.

మత్స్యము = చేప; జాహ్నవి = జహ్ను ఋషి కూతురు = గంగ; మాన్యత = గొప్పదనము; జ్ఞానహీనమై = జ్ఞానము లోపించి; చిన్మయ = హృదయంలో ధ్యానించుకొనే; తాపసి+ఇంట = తాపసింట = ముని ఇంటిలో.

7.4.10 శృంగారము. రాధాకృష్ణులు.

కృష్ణుడీరోజు మా వాడకు రాడేమో అనుకొనే గోపిక కృష్ణుడు రావడం చూసి నన్నెవరూ చూడరులే అనుచు కృష్ణున్ని ముద్దుపెట్టుకొన్నది. ఆవరించిన మోహమునుండి పుట్టిన యౌవన శృంగార వేడుక తొణికిసలాడుచుండగా, ఆ హృదయాలు తీక్ష్ణమైన పరిమళ ప్రణయరాగముతో నిండి ఉయ్యాలలూగినవి.

A Gopika, missing Krishna, worried if He would ever show up in her neighborhood that day, When Krishna surprised her, she kissed him unconsciously. Their hearts were filled with romantic melody and fragrance in ecstasy.

ఉ. వాడకు నేడు రాడనెడి వ్యాకులగోపిక కృష్ణుగాంచి, నన్
చూడగ లేరులెమ్మనుచు చుంబన సేసెను ముగ్ధచిత్తయై,
వేడుక మోహనావృతజ విభ్రమముల్ చెలగంగ, అయ్యెదల్
వాడి సుగంధగుచ్ఛరతిరాగము నిండెను డోలలాడుచున్ 79.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
వాడకు	నేడు రా	డనెడి	వ్యాకుల	గోపిక	కృష్ణు గాం	చి, నన్
చూడగ	లేరులె	మ్మనుచు	చుంబన	సేసెను	ముగ్ధచి	త్తయై,
వేడుక	మోహనా	వృతజ	విభ్రమ	ముల్ చెల	గంగ, అ	య్యెదల్
వాడిసు	గంధగు	చ్ఛరతి	రాగము	నిండెను	డోలలా	డుచున్

యతులు: వా-వ్యా; చూ-చుం; వే-వి; ల్వా-రా. ప్రాస: డ-డ-డు-డి.

వ్యాకుల = కలత పడుచుండెడి; మోహనావృతజ = చుట్టుముట్టిన మోహమునుండి పుట్టిన; విభ్రమము = శృంగారము; చెలగంగ = యౌవనము తొణికాడు చుండగా; వాడి = పదునాసైన; గుచ్ఛ = పూమొగ్గలు; రాతిరాగము = ప్రణయరాగము; డోలలాడుచున్ = ఊయలలూగుచు.

[32]న్మ ప్రాసాక్షరముగా వాడాను. దీన్ని దుష్కర ప్రాసాలంకారము అంటారు. దుష్కరము = Difficult

7.4.11 నీతి - ఘోర పరాయ కుసంప్రదాయముల్

ప్రపంచం భారతదేశ సంస్కృతిని తలమానికంగా భావిస్తుంది. భారతదేశ ప్రజలు దారుణమైన విదేశ సంస్కారాల వెంట పడగా పాములు, ఎలుకలు, తేనెటీగ లాంటివి దాపురమౌతాయి. దూరపుకొండలు నునుపు అనే భ్రాంతిని నీవే దూరము చేయాలి తల్లీ! మంత్రపురి మహాలక్ష్మి

The world adores Indian culture. Indian are going after glitter of western culture and thus inviting snakes, rats, honey bees. Hey Mother! Manthenna Mahalakshmi! Please remove the illusion that distant mountains are smooth

ఉ. భారత సంస్కృతిన్ పరమ భాగ్యముగా గొనె దేశదేశముల్;
కోరిరి లక్ష్మి! నేడు ప్రజ కుత్సితకల్మష సంప్రదాయముల్
చేరె భుజంగమూషికలు "ఛెయ్యని" కుట్టెడి తేనెటీగలున్;
దూరపు కొండ భ్రాంతిని విదూరమొనర్చవె మంథెనార్చితే 80.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
భారత	సంస్కృతిన్	పరమ	భాగ్యము	గా గొనె	దే శదే	శముల్;
కోరిరి	లక్ష్మి నే	డు ప్రజ	కుత్సిత	కల్మష	సంప్రదా	యముల్
చేరె భు	జంగమూ	షికలు	"ఛెయ్యని"	కుట్టెడి	తేనెటీ	గలున్;
దూరపు	కొండ భ్రాం	తిని వి	దూరమొ	నర్చవె	మంథెనా	ర్చితే!

యతులు: భా-భా; కో-కు; చే-ఛె; దూ-దూ. ప్రాస: ర-రి-రె-ర.

కుత్సిత = నీచమైన; భుజంగము = పాము; విదూరము = చాలా దూరము.

7.4.12 రాముడు కృష్ణుడున్ నుదిటి వ్రాతను

వారి వారి కర్మానుసారము భూమిపై పుట్టి ఒక్క సుఖాలనే అనుభవించకుండా శ్రీ రాముడు అడవిలో 14 సంవత్సరములు గడిపాడు మరియు శ్రీకృష్ణుడు చెఱసాలలో పుట్టాడు. అలాంటి కష్టములను అనుభవించినా, ఈ ప్రపంచానికి ఒక పుణ్య చరిత్రను అందజేసారు. అమ్మా మహాలక్ష్మి నేను చేసే ప్రతి పని కూడా వారిలానే సుందరముగా ఉండేటట్లు చూడుము,

Sri Rama spent 14 years of his prime time in the forest and Sri Krishna was born a jail based on their Karma. Despite the hardship, they left a legacy for people behind to follow. Hey Maha Lakshmi! Please see that all my deeds in my life are as beautiful as Rama's and Krishna's.

ఉ. రాముడు కృష్ణుడున్ నుదిటి వ్రాతను బట్టియె కర్మ బద్ధులై
కామిత సౌఖ్యముల్ బడక కానలలో, చెఱసాల చేరియున్
భూమి చరాచరంబులకు పుణ్యచరిత్రములిచ్చి వెళ్లిరో
శ్రీ మహాలక్ష్మి! నా క్రియల చెల్వము సేయవె మంథెనార్చితే! 81.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
రాముడు	కృష్ణుడున్	నుదిటి	వ్రాతను	బట్టియె	కర్మ బ	ద్ధులై
కామిత	సౌఖ్యముల్	బడక	కానల	లో, చెఱ	సాల చే	రియున్
భూమి చ	రాచరం	బులకు	పుణ్యచ	రిత్రము	లిచ్చి వె	ళ్లిరో
శ్రీ మహా	లక్ష్మి! నా	క్రియల	చెల్వము	సేయవె	మంథెనా	ర్చితే!

యతులు: రా-వ్రా; కా-కా; భూ-పు; శ్రీ-చె. ప్రాస: ము-మి-మి-మ.

7.4.13 విద్యవిశేష లక్ష్మి

ఉ. విద్య విశేష లక్ష్మి, ఘన బీజము కాసుల కామధేనువున్
విద్య జగత్ ప్రబుద్ధులుగ వెల్గగ సేసెడి సిద్ధ మంత్రమున్
విద్య యె సుస్థిరంబు నిను వీడని సొత్తు నచోర హార్యమౌ
విద్య, వివేకమిచ్చి రమ! వేగమె కావుము మంథెనార్చితే! 82.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
విద్య వి	శేష ల	క్ష్మి, ఘన	బీజము	కాసుల	కామధే	నువున్
విద్య జ	గత్ ప్రబు	ద్ధులుగ	వెల్గగ	సేసెడి	సిద్ధ మం	త్రమున్
విద్య యె	సుస్థిరం	బు నిను	వీడని	సొత్తు న	చోర హా	ర్యమౌ
విద్య, వి	వేకమి	చ్చి రమ!	వేగమె	కావుము	మంథెనా	ర్చితే!

యతులు: వి-బీ; వి-వె; వి-వీ; వి-వే. ప్రాస: ద్య-ద్య-ద్య-ద్య.

ఘన = గొప్ప; కాసుల = డబ్బుల; ప్రభుద్ధులు = విజ్ఞానవంతులుగా; సిద్ధమంత్రమున్ = ఫలప్రదము; న చోర హార్యమౌ = దొంగిలింపబడలేనిది.

7.4.14 దేశభక్తి. భారత దేశము నాదె నాదె

[33]ఎందరి ప్రాణత్యాగమో ఎందరి కష్టఫలమో భారతదేశానికి బానిస సంకెళ్ళు తెగి స్వాతంత్ర్యము వచ్చిన ఈ రోజు. భారతదేశము నాదే అని గర్వంతో పెద్ద ఏనుగునెక్కి చాటిస్తాను. మాకు సామరస్యము, శాంతి, వైభవాన్ని ప్రసాదించు మంత్రపురి మహాలక్ష్మి.

The slavery chain of India was cut, independence was achieved, and independence of India was established with sacrifices of lives of several men and woman and the painful hard work of many others. I will announce to the world atop a huge elephant that India is mine now and will shout aloud Jai Hind! Jai Hind! Hey Manthenna Maha Lakshmi, worshipped by pious Manthenna citizenry, please bestow India with oneness, peace and prosperity.

ఉ. ఎందరి ప్రాణదానమొ మరెందరి కష్టఫలంబొ బానిసా
బంధము త్రుంచె ఈ దినము, భారత దేశము నాదె నాదె, జై
హిందు జయంబు నీదె యని, హెచ్చగు యేనుగు నెక్కి చాటుదున్;
పొందు, ప్రశాంతి, వైభవము బ్రోవుము లక్ష్మి సుమంథెనార్చితే 83.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
ఎందరి	ప్రాణదా	నమొ మ	రెందరి	కష్టఫ	లంబొ బా	నిసా
బంధము	త్రుంచె ఈ	దినము,	భారత	దేశము	నాదె నా	దె, జై
హిందు జ	యంబు నీ	దె యని,	హెచ్చగు	యేనుగు	నెక్కి చా	టుదున్;
పొందు, ప్ర	శాంతి, వై	భవము	బ్రోవుము	లక్ష్మి సు	మంథెనా	ర్చితే

యతులు: ఎం-ఎం; బం-భా; హిం-హె; పొం-బ్రో. ప్రాస: ంద-ంధ-ందు-ందు.

బంధము= సంకెళ్ళు; హెచ్చగు = పెద్దదైన; పొందు = సామరస్యము;

[33]ఈ పద్యమును నేను ఆగస్టు 15, 2017 భారత స్వాతంత్ర్య దినోత్సవము నాడు వ్రాసి, నేను నడిపించే మంథని పీపుల్ పద్యాసాధన whatsapp బృందములో పెట్టినది. మీరూ ప్రయత్నించండి

7.4.15 భక్తి. విద్యలు. మంథెనార్చితే

విద్యలు బుద్ధులను ఇచ్చెటి దేవతా నీకు కోటి దండాలు. నా జోలెలో నీవు విద్యాబిక్షను వేయగానే చీకటి భస్మమైపోయినది. తెలుసుకోదలచిన వన్నీ నేర్చుకున్న తరువాత నా హృదయములో జ్ఞానమనే దీపము వెలిగింది. మంథెన్న మహాలక్ష్మి రూపములోనున్న సరస్వతీ మాతా, మాకు చక్కని ఛందోవిద్యను అందించుము.

Hey Goddess Saraswathi Maata in the form of Manthenna Mahalakshmi, please gives us knowledge and wisdom. When you throw a boon of education in my begging bag, all the darkness is gone and lamps of knowledge are lit in my heart.

ఉ. విద్యలు బుద్ధులీయగల వేలుప! నీకివె కోటి దండముల్
విద్యను జోలెనుంచ అవివేకపు చీకటి భస్మమౌను, సం
వేద్యములన్నియున్ దెలియ వెల్గు మనంబున జ్ఞానదీపికల్
విద్యల తల్లి శారద! సువిద్యలు మాకిడు మంథెనార్చితే! 84.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
విద్యలు	బుద్ధులీ	యగల	వేలుప!	నీకివె	కోటి దం	డముల్
విద్యను	జోలెనుం	చ అవి	వేకపు	చీకటి	భస్మమౌ	ను, సం
వేద్యము	లన్నియున్	దెలియ	వెల్గు మ	నంబున	జ్ఞానదీ	పికల్
విద్యల	తల్లి శా	రద! సు	విద్యలు	మాకిడు	మంథెనా	ర్చితే!

యతులు: వి-వే; వి-వే; వే-వె; వి-వి. ప్రాస: ద్య-ద్య-ద్య-ద్య.

సంవేద్యములు = తెలుసుకోదగినవి; దీపికల్ = జ్యోతులు.

7.4.16 భక్తి. మంథెనార్చితే!

లక్ష్మి కృపతో తడసిన మనసుతో మనలను ఒక వరదలాగా చేరితే ఆ వచ్చే ఐశ్వర్యాని ఎన్ని ఆనకట్టలు కట్టినా ఆపలేవు. అదే ఆమెకు కోపము వస్తే తను వెళ్ళి తన అక్క అయిన జేష్టలక్ష్మిని పంపిస్తుంది. మంతెన్న మహాలక్ష్మి నీ ఆశ్రయాన్ని కోరుతున్నాను, నాకు నిర్మలమైన భక్తిని ప్రసాదించుము.

When Mahalakshmi, Goddess of wealth, has kindness in Her heart for us, prosperity will flood into our lives that no obstacles can stop. On the other hand, if She gets angry up on us for our ill deeds, She will go away and send Her older sister Jeshta Lakshmi to fill misery in our lives. Hey, Goddess Mahalakshmi, I beg for Your kind shelter, kindly bestow me with pious devotion in my heart toward you.

ఉ. ఆపగ జాలవెన్నయిన అడ్డగు కట్టలునున్న లక్ష్మియే
ఆపగ రీతి జేరిన కృపార్ద్ర మనంబున; నామె ఆత్మలో
కోపముబూన తాను చని కోమలి జేష్ఠకు స్థానమిచ్చు; నీ
ప్రాపును కోరితిన్ విమల భక్తి నొసంగవె మంథెనార్చితే! 85.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
ఆపగ	జాలవె	న్నయిన	అడ్డగు	కట్టలు	నున్న ల	క్ష్మియే
ఆపగ	రీతి జే	రిన కృ	పార్ద్ర మ	నంబున;	నామె ఆ	త్మలో
కోపము	బూన తా	ను చని	కోమలి	జేష్ఠకు	స్థానమి	చ్చు; నీ
ప్రాపును	కోరితిన్	విమల	భక్తి నొ	సంగవె	మంథెనా	ర్చితే!

యతులు: ఆ-అ; ఆ-ఆ; కో-కో; ప్రా-భ. ప్రాస: ప-ప-ప-పు.

ఆపగ రీతి = నీటి వరద వలె; కృపార్ద్ర = కృప+ఆర్ద్ర = కృపతో తడిసిన; ప్రాపును = ఆశ్రయాన్ని; విమల = నిర్మలమైన.

7.4.17 చూచి తృణంబె గాద! మంథెనార్చితే.

హే మంథెన్న మహాలక్ష్మీ! చిన్ని కృష్ణున్ని చూడగానే అశాంతి దూరమౌతుంది, తలలో నెమలికన్ను, చేతిలో దొంగతనం చేసిన వెన్న చూడగానే నా మనస్సును కృష్ణుడు హరించినట్లుగా అనిపిస్తుంది. అయినా, నాలో మరిగిన కామ క్రోధములను కృష్ణుడు దూరం చేయనప్పుడు నేను ఏం చూసినా దానివలన ప్రయోజనము ఏమీ లేదు గదా తల్లీ. నాకు సరియైన మార్గం నువ్వే చూపాలి.

It's mesmerizing to see Krishna with a peacock feather in His head and butter that He stole from a neighbor; that steals my heart. However, if that seeing doesn't destroy the worldly desire and anger deep rooted in me, my looks have no meaning. Hey Mahalakshmi, worshipped by the citizenry of Manthani village, kindly tell me how to see Lord Krishna.

ఉ. చూచిన శాంతిదాయకము చోద్యము కన్నని దర్శనంబునన్
దోచెను మానసంబు తలదోసిన పింఛము దొంగ వెన్న, నా
కాచిన పుష్కలంబులగు కామము క్రోధము త్రెంచకున్న నే
చూచి తృణంబె గాద! సిరి చూపుము మార్గము మంథెనార్చితే. 86.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
చూచిన	శాంతిదా	యకము	చోద్యము	కన్నని	దర్శనం	బునన్
దోచెను	మానసం	బు తల	దోసిన	పింఛము	దొంగ వె	న్న, నా
కాచిన	పుష్కలం	బులగు	కామము	క్రోధము	త్రెంచకు	న్న నే
చూచి తృ	ణంబె గా	ద! సిరి	చూపుము	మార్గము	మంథెనా	ర్చితే.

యతులు: చూ- చో; దో-దు; కా-కా; చూ-చూ. ప్రాస: చి-చె-చి-చి.

చోద్యము = ఆశ్చర్యము; తలదుర్మిన = నెత్తిలోపెట్టుకున్న; పింఛము = నెమిలీక; కాచిన = మరిగిన

7.4.18 నీతి. మంథెనార్చితే

ఒక బంగారు పాత్రలో విషాన్ని మట్టిపాత్రలో అమృతాన్ని పడితే, తెలివి గొప్పగా లేనివాడయినా మట్టిపాత్రలో ఉన్న అమృతాన్నే కోరుకుంటాడు. ఒకటి ఉత్తమమా కాదా అనేది దాని నాణ్యతపైన ఉంటుందే తప్ప అది దేనిలో ఉందో దాన్నిపట్టి కాదు. మంథెన్న అగ్రహార ప్రజలు నిత్యము పూజించే మహాలక్ష్మీ! సముద్రతనయా! అత్యుత్తమ జీవనమనే అమృతాన్ని నాకు పోయుము.

If a golden bowl is filled with poison and mud pot is having touches of pious nectar, even an illiterate will go for the mud pot. Value is hidden inside the substance but not the container holding it. Hey Manthenna Mahalakshmi, please fill my life with nectar like quality of life.

ఉ. పుత్తడి పాత్రలోన విషమున్ ఘటమందమ్ము తంబు జేర్చగా
చిత్తము లేనివాడయిన చేరు ఘటంబునకున్ రయంబుగా,
ఉత్తమమెల్ల నాణ్యతన నుండు, మరుండదు బాహ్యమందు, స
ర్వోత్తమ జీవనామృతము బోయుము సింధుజ మంథెనార్చితే. 87.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
పుత్తడి	పాత్రలో	న విష	మున్ ఘట	మందమ్ము	తంబు జే	చగా
చిత్తము	లేనివా	డయిన	చేరు ఘ	టంబున	కున్ రయం	బుగా,
ఉత్తమ	మెల్ల నా	ణ్యతన	నుండు, మ	రుండదు	బాహ్యమం	దు, స
ర్వోత్తమ	జీవనా	మృతము	బోయుము	సింధుజ	మంథెనా	ర్చితే.

యతులు: పు- మున్; చి-చే; ఉ-నుం; ర్వో-బో. ప్రాస: త్త-త్త-త్త-త్త.

పుత్తడి = బంగారము; ఘటము+అందు+అమృతంబు = ఘటమందమృతంబు = మట్టి కుండలో అమృతమును; చిత్తములేని వాడయిన = ధ్యాసలేకుండా ఉన్నవాడయినా, రయంబుగా = వెంటనే; ఉత్తమమెల్ల = శ్రేష్ఠమైనదెప్పుడు; నాన్యతనన్+ఉండు=నాన్యతననుండు = తన విలువలో ఉంటుంది; మరి+ఉండదు = మరుండదు = కాని ఉండదు; బాహ్యమందు = బయటిరూపంలో; సర్వోత్తమ జీవనామృతము = అత్యుత్తమమైన జీవనమనబడే అమృతాన్ని; సింధుజ = సముద్రమునుండి ఉద్భవించినది = లక్ష్మీదేవి.

7.4.19 ప్రార్థన. సిరి మంథెనార్చితే

దేవుడు అన్ని జీవులకు ముందున్న వస్తువులను చూడడానికి చూపిచ్చాడు. అలాకాకుండా, మానవులకు దుర్లభమైన దూరదృష్టినిచ్చాడు. కాని మానవులము పాపపు ఆలోచనాపొరలు కప్పడంతో సద్విచారణ కోల్పోవుచున్నాము. మంథెన్న అగ్రహార ప్రజలచే పూజింపబడే మహాలక్ష్మీ, దోషాలను కడిగి మా దృష్టిని నిర్మలం చేసి ముందుచూపుతో భవిష్యత్తును తీర్చిదిద్దుకొనే శక్తిని ప్రసాదించు.

God gave eyes to all living creatures but He gave humans a unique ability to visualize what's coming down the pike and plan properly for success. Layers of sins are covering our ability to see through. Hey Mahalakshmi! kindly cleanse away our thoughts and give us an ability to become successful in our lives.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

ఉ. చూపది దేవుడిచ్చె కనుచూపుగ లోకపు ప్రాణికోటికిన్,
ప్రాపుగ మానవాళికియె ప్రాప్తము జేసెను దూరదృష్టులన్
పాపపు చింత దొంతరలు బైర్లను గప్పెను మాదుచూడ్కులన్;
చూపుల దోషముల్ కడిగి చూడగనీ సిరి మంథెనార్చితే. 88.

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
చూపది	దేవుడి	చ్చె కను	చూపుగ	లోకపు	ప్రాణికో	టికిన్,
ప్రాపుగ	మానవా	ళికియె	ప్రాప్తము	జేసెను	దూరదృ	ష్టులన్
పాపపు	చింత దొం	తరలు	బైర్లను	గప్పెను	మాదుచూ	డ్కులన్;
చూపుల	దోషముల్	కడిగి	చూడగ	నీ సిరి	మంథెనా	ర్చితే.

యతులు: చూ-చూ; ప్రా-ప్రా; పా-బై; చూ-చూ; ప్రాస: ప-పు-ప-పు.

లోకపు ప్రాణికోటికిన్ = ప్రపంచములో అన్నిప్రాణులకు; ప్రాపుగ = ఆశ్రయమిస్తూ; మానవాళికియె = మనుష్యులకు మాత్రమే; ప్రాప్తము = లభించునట్లు; దొంతరలు = పొరలు; బైర్లను = చీకట్లను; చూడ్కులన్ = దృష్టులను.

7.4.20 నిర్మలభాసిత మంథెనార్చితే

నిర్మలమైన చిరునవ్వుతో ఎల్లప్పుడు కనబడే మంథెన్న మహాలక్ష్మీ నీవు సృష్టిలో ఎవరికి ఏమి ఇస్తావో చిత్రముగానున్నది. ప్రాణములేని చెక్కబొమ్మలకు అందమైన వస్త్రాలను చుట్టి దుర్లభమైన మానవజన్మ ఎత్తిన ఎందరికో కనీసము కట్టుకొనుటకు సరైన బట్టలను కూడా ప్రసాదించవు. బ్రతికి ఉన్నవారికి పూరిగుడిసెనిచ్చి చనిపోయినావారికి మాత్రము తాజ్ మహల్ లాంటి పాలరాతి సమాధులనిస్తావు.

Hey Mahalakshmi! It's intriguing to observe what You bestow people with. You give a lifeless manikin beautiful clothes while no decent cloths to precious human beings. That also resembles Your blessings the dead with some of the most expensive graves like the Taj Mahal while giving huts to living humans.

ఉ. జీవము లేని బొమ్మలకు చిత్రవిచిత్రపు వస్త్రమిచ్చి, ఏ
భావన కందనట్టి బహు భాగ్యపు మానవ జన్మధారినిన్
కావక వస్త్రహీనునిగ గమ్మని శాపమొసంగ న్యాయమా?
చావని వారికిన్ గుడిసె, సౌధసమాధియు ప్రాణహీనుకున్
నీవిడ చోద్యమాయె సిరి! నిర్మలభాసిత మంథెనార్చితే. 89.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

భ / UII	ర / UIU	న / III	భ / UII	భ / UII	ర / UIU	వ / IU
జీవము	లేని బొ	మ్మలకు	చిత్రవి	చిత్రపు	వస్త్రమి	చ్చి, ఏ
భావన	కందన	ట్టి బహు	భాగ్యపు	మానవ	జన్మధా	రినిన్
కావక	వస్త్రహీ	నునిగ	గమ్మని	శాపమొ	సంగ న్యా	యమా?
చావని	వారికిన్	గుడిసె,	సౌధస	మాధియు	ప్రాణహీ	నుకున్
నీవిడ	చోద్యమా	యె సిరి!	నిర్మల	భాసిత	మంథెనా	ర్చితే.

యతులు: జీ-చి; భా-భా; కా-క; చా-సౌ; నీ-ని. ప్రాస: వ-వ-వ-వ-వి.



8. చంపకమాల పద్యము

ఈ వారం నేర్చుకొనేది చంపకమాల పద్యం. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసినతరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- చంపకమాల పద్య లక్షణాలు.
- యతి, ప్రాస సులువుగా కలపడానికి – చిట్కాలు
- సందర్భోచితంగా పద్యాన్నివ్రాయడం
- ఛందోబద్ధమైన చంపకమాల పద్యం వ్రాయడం.

8.1 చంపకమాల పద్యలక్షణాలు

పద్యస్థాయిలో నియమాలు:

- 4 పాదాలుఉంటాయి.
- ప్రాస నియమము కలదు. ప్రాసయతి చెల్లదు.

పాదస్థాయిలో నియమాలు:

- ప్రతి పాదంలో వరుసగా న-జ-భ-జ-జ-జ-ర గణాలుంటాయి.
- యతి నియమము కలదు. యతిస్థానము 11 వ అక్షరం

8.2 చంపకమాల పద్య విశ్లేషణ

ఒక చంపకమాల పద్యాన్ని మీకు విశ్లేషణ చేసి అందులో పద్యలక్షణాలను ఎలా పెట్టానో విపులీకరిస్తాను.

చ.　అసురుడు నాకతాయి మహిషా సురుని న్వధియించి నీ కృపా
　　ర్ద్రసుధల శాంతిసఖ్యత ధరన్ నెలకొల్పితివమ్మ దుర్గ! మా
　　కు సిరులఖండ భాగ్యముల గుప్పుము లక్ష్మి నమస్సుమాంజుల
　　మ్మ, సుమపదంబులన్ విడువమమ్మ మనంబున మంథెనార్చితే!

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

	న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
1	అసురు	డు నాక	తాయి మ	హిషాసు	రుని న్వ	ధియించి	నీ కృపా
2	ర్ద్ర సుధ	ల శాంతి	సఖ్యత	ధరన్ నె	లకొల్పి	తివమ్మ	దుర్గ! మా
3	కు సిరు	లఖండ	భాగ్యము	ల గుప్పు	ము లక్ష్మి	నమస్సు	మాంజల
4	మ్మ, సుమ	పదంబు	లన్ విడు	వమమ్మ	మనంబు	న మంథె	నార్చితే!

యతులు: 1 వ పాదం: అ-అ (మహిషాసుర = మహిష+అసుర), యతి అసుర లోని అ తో.

2 వ పాదం: ర్ద్ర – రన్; 3 వ పాదం: కు-గు; 4 వ మ్మ-మ.

ప్రాస: సు, సు, సి, సు.

ఇంకనొక చంపకమాల పద్యం విశ్లేషణ చేసి దానిలో పద్యలక్షణాలను ఎలా పొందుపరచానో వివరిస్తాను. శ్రద్ధగా చూడండి.

చ. కొనిన హరీశ నామమును కోయును నాలుకదేమి చోద్యమో
వినిన సిరీశ భాగవత వింతలు బందిగ చిత్ర హింసలే
కనినను విష్ణుమందిరము కాళ్ళను తెంచు దయావిహీనమే
కొనుమిక బుద్ధి, లక్ష్మి! సుతుకున్ హరె పేల్చని మంథెనార్చితే!

	న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
1	కొనిన	హరీశ	నామము	ను కోయు	ను నాలు	కదేమి	చోద్యమో;
2	వినిన	సిరీశ	భాగవ	త వింత	లు, బంది	గ చిత్ర	హింసలే;
3	కనిన	ను విష్ణు	మందిర	ము, కాళ్ళ	ను త్రెంచు	దయావి	హీనుడై;
4	కొనుమి	క బుద్ధి,	లక్ష్మి! సు	తుకున్ హ	రె పేల్చ	ని మంథె	నార్చితే!

యతులు: 1 వ పాదం: కొ-కో; 2 వ పాదం: వి-విం; 3 వ పాదం: క-కా; 4 వ పాదం: కొ-కున్.

ప్రాస: ని, ని, ని, ను.

చిట్కా: పాదంలో ప్రథమాక్షరంగా ఒక సంయుక్తాక్షరాన్ని వాడితే, యతిస్థానంలో ఆ సంయుక్తాక్షరంలోనున్న ఏ హల్లుతో నైనా యతి మైత్రి చేసే అవకాశాలు చాలా ఉంటాయి. అలాగే పాదం చివరన పొల్లు (న్, ల్) లేక పూర్ణబిందువు (O) తో ముగిస్తే, ఆ పొల్లు అక్షర హల్లుతో గాని లేక తరువాతి పాద ప్రథమాక్షరంతో గాని యతి మైత్రి చేసే అవకాశాలు చాలా ఉంటాయి.

చంపకమాల పద్యాలను వ్రాసేముందు వాటిలో వాడే గణాల పై అవగాహన సంపాదించుకోవాలి. కొన్ని ప్రశ్నలిస్తాను. అవి సాధించే ప్రయత్నం చేయండి.

8.2.1 అభ్యాసము (8-a). గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి



క్రింద ఇచ్చిన గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి.

షరతు: అన్ని పదాలు భక్తిరసానికి సంబంధించినవై ఉండేట్టుగా చూడండి. వీలైనంత వరకు పర్యాయపదాలను వాడే ప్రయత్నం చేయండి.

న గణము: III	కరుణ	?	?	?	?
జ గణము IUI	(ప)రమార్థ(ము)	?	?	?	?
భ గణము: UII	ముక్తినొ(సంగు)	?	?	?	?
జ గణము IUI	ఫలంబు	?	?	?	?
జ గణము IUI	(ఫ) లతోయ(ముల్)	?	?	?	?
జ గణము IUI	(చల్ల) నిచూపు(లన్)	?	?	?	?
ర గణము UIU	విష్ణువున్	?	?	?	?

8.2.2 సమాధానము (8-a)

న గణము: III	కరుణ	కృపన	శరణ(ము)	పదయు(గలీ)	వరద
జ గణము IUI	(ప)రమార్థ(ము)	కృపార(సము)	శరణ్య(ము)	పరబ్ర(హ్మ)	పరాత్ప(రా)
భ గణము: UII	ముక్తినొ(సంగు)	మోక్షము	(నీ)రాజన	(రా)రా హను(మా)	రాఘవ
జ గణము IUI	ఫలంబు	ప్రసాద(ము)	నివేద(న)	(శేయ)స్కరంబు	(అ)భయమి(చ్చు)
జ గణము IUI	(ఫ)లతోయ(ముల్)	(మంత్రో)పదేశ(ము)	(జ)లజాక్షి	(కోరిక)ల దీర్చు	
జ గణము IUI	(చల్ల)నిచూపు(లన్)	(అ)న్నమయ్య	(కొ)నియాడు	భజించు	(నమ)స్కరించి
ర గణము UIU	విష్ణువున్	అర్చనల్	పూజలన్	పుణ్యముల్	పాపముల్

8.3 చంపకమాల పద్య నిర్మాణము

చంపకమాల పద్యంలో పాదానికి 21 అక్షరాలచొప్పున మొత్తం 84 అక్షరాలుంటాయి; ఈ అక్షర నియతితో కవి అనుకున్న భావాన్ని సంపూర్ణంగా ఇమిడ్చాలి. తమాషా ఏమిటంటే 84 అక్షరాల పద్యాన్ని తాత్పర్యం చెప్పడానికి 8400 అక్షరాలుకూడా కొన్నికొన్నిసార్ల సరిపోవు. అదే కవిత్వ గరిమ. పద్యంలో జాతీయాలు (idioms), పెద్ద పెద్ద అర్థాలనిచ్చే చిన్న చిన్న పదాలను, సరియైన సమాసాలు వాడితే పద్యానికి అందాన్ని అద్దడమే కాకుండా నియమిత అక్షరాలలో పద్యాన్ని చక్కగా పూరించవచ్చు.

[34]ఉత్పలచంపకమాలల నిర్మాణములు దగ్గర దగ్గరగా ఉంటాయి.

8.3.1 అభ్యాసము (8-b). యతి పట్టింపు లేకుండా



యతి పట్టింపు లేకుండా చంపకమాల పద్య పాదాలను వ్రాయండి.

	న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
1	టపట	ప చిన్కు	లున్ పడ	గ నుక్కి	రిబిక్కి	రి నయ్యె	పక్షులున్
2	వలద	ని అంగ	లార్చిన	సు యోధ	ను డెవ్వ	ని మాట	?
3	ప్రకట	న జేసి	రయ్య ప్ర	తి పక్ష	పు?	?	?
4	కవన	ము చేయి	పద్యము	కు?	?	?	?
5	ద్రవిణ	ము పెక్కు	యు న్న?	?	?	?	?

[34]చిట్కా: కొందరు నా శిష్యులు అంటూ ఉంటారు, "గురువుగారూ నాకు జ-గణ పదాలు దొరకడం కష్టంగా ఉన్నది. ఏమైనా ఉపాయమున్నదా?" అని. ఒక ఉపాయమున్నది. మీకు ఉత్పలమాలలో వ్రాయడం సౌకర్యంగాఉంటే, ఉత్పలమాల పాదప్రథమ గణమైన భ (UII) గణాన్ని నల (IIII) గా వ్రాయండి. అంతే! క్రింద విపులీకరణ చూడండి

ఉత్పలమాల (భరనభభరవ)	వద్దని (UII)	అంగలా	ర్చిన సు	వాదన	నాపడు	మూర్ఖుడే	లనో
చంపకమాల (నజభజజజర)	వలదని (IIII)	అంగలా	ర్చిన సు	వాదన	నాపడు	మూర్ఖుడే	లనో

6	క్షయ మ	ది కాద	?	?	?	?	?
7	రఘువ	రు రాజ్య	భో ?	?	?	?	?
8	ప్రణతు	లు ?	?	?	?	?	?
9	ద్విపద	లు ?	?	?	?	?	?
10.	క్షణిక	ము డబ్బు	?	?	?	?	?

8.3.2 సమాధానము (8-b)

గమనిక: యతి పట్టింపు లేకుండా

	న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
1	టపట	ప చిన్కు	లున్ పడ	గ నుక్కి	రిబిక్కి	రి నయ్యె	పక్షులున్
2	వలద	ని అంగ	లార్చిన	సుయోధ	ను డెవ్వ	ని మాట	లెక్కచే
3	ప్రకట	న జేసి	రయ్య ప్ర	తిపక్ష	పు మంత్రు	లు బల్ల	గుద్దుచున్
4	కవన	ము చేయి	పద్యము	కు చంద	పు చంద	నమెల్ల	పూయుడీ
5	ద్రవిణ	ము పెక్కు	యు న్న క	డు సోమ	రి పోతు	గ మా రు	పోవుగా
6	క్షయ మ	ది కాద	సంపద	సుభిక్ష	త కంటి	కి కాన	రానిచో
7	రఘువ	రు రాజ్య	భో గము	త్యజించె	తృణంబు	వలెన్ మ	హాత్ముడై
8	ప్రణతు	లు తల్లి	దండ్రుల	కు జీవి	త పార	ము నేర్పు	బాధకున్
9	ద్విపద	లు తియ్య	గుండు వి	న వీను	ల సొంప	గు పద్య	రా జముల్
10.	క్షణిక	మధర్మ	పార్జన	లు గుప్త	ముగాన	వి ఆవి	రౌ గదా

8.3.3 అభ్యాసము (8-c). న-గణ పదాలకు యతి మైత్రి పొసగే జ -గణ పదాలు

క్రింద ఇచ్చిన (న-గణ) పదాలకు యతి మైత్రి పొసగే (జ -గణ) పదాలు వ్రాయండి.



(గమనిక: న-గణంలోని ప్రథమాక్షరంతో జ-గణంలోని గురువుతో యతి మైత్రి)

1	**చంపకమాలలో మొదటి పదం**	**యతిస్థానంలో వాడ గలిగే జ-గణ పదం**				
2	టపట (ప)	కటాక్ష	(ఒ)క ఢంక	?	?	?
3	వదురె(డి)	కపాళ	కృపాళు	?	?	?
4	ప్రకట(న)	కళామ(తల్లి)	పరాశ(రా)	?	?	?
5	కవయి(త్రుల్)	సుఖంబు	?	?	?	?
6	ద్రవిణ(ము)	పరాత్ప(ర)	?	?	?	?
7	క్షయ మ(ది)	ప్రకార(ము)	?	?	?	?
8	రఘువ (ర)	(ప్రహ)లాదు	?	?	?	?
9	ద్విపద	కవీంద్ర	?	?	?	?
10	క్షణిక	ప్రజాహి(తం)	?	?	?	?

8.3.4 సమాధానము (8-d)

1	చంపకమాలలో మొదటి పదం	యతిస్థానంలో వాడ గలిగే జ-గణ పదం				
2	టపట (ప)	కటాక్ష	(ఒ)క డ్డంక	తటస్థ(పడెన్)	బటాణి	పొటేలు
3	వదురె(డి)	కపాళ	(ఇ)ది భార(త)	కపర్ది(నీ)	సభాస(దుల్)	ప్రవాహ
4	ప్రకట(న)	పలాయ(నం)	(ఇ)ది భైర(వ)	పరాశ(రా)	(ఇ)ది పౌర్ణి	పొలమ్ము
5	కవయి(త్రుల్)	సుఖంబు	(రా)మ కైక	(బ)హు కౌతు (కుడు)	సగౌర(వ)	ప్రకాశ (రావు)
6	ద్రవిణ(ము)	పరాత్ప(ర)	తద్దైక(సింధు)	(త)న దారి(న)	ప్రధాన	(స)తి ద్రౌప(ది)
7	క్షయ మ(ది)	ప్రసార(ము)	(శి)వకావ్య(ము)	(సి)రి కౌస(ల)	బకాసు(ర)	విచార(ము)
8	రఘువ (ర)	(ప్ర)హలాదు	(ఒ)క రౌతు	సురాసు(రుల్)	మలాయి(కోఫ్త)	(వీ)రు ద్రావి
9	ద్విపద	కవీంద్ర	జితేంద్ర	మతిభ్ర	హ్రదిన్ స(దా)	(అ)ది వేద
10	క్షణిక	ప్రజాహి(తం)	(అ)ది సౌర(భం)	ప్రకార	తుషార	అఘుంబు

8.3.5 అభ్యాసము (8-e). ప్రాస కలిసే పదాలను వ్రాయండి.



క్రింది పదాలకు ప్రాస కలిసే పదాలను వ్రాయండి. షరతు: అన్నీ న-గణాలయ్యుండాలి.

1	న (III)	న (III)	న (III)	న (III)	న (III)	న (III)
2	టపట(ప)					
3	వదురె(డి)					
4	కవయి(త్రుల్)					
5	క్షయ మ(ది)					
6	రఘువ (ర)					
7	ప్రణతు					
8	ద్విపద					

8.3.6 సమాధానము (8-e)

1	న (III)	న (III)	న (III)	న (III)	న (III)	న (III)
2	టపట(ప)	కపివ(ర)	శపథ	(గా)లిపట(ము)	అపుడ(రిగె)	(అ)ట్టి పృథివి
3	వదురె(డి)	సుధల(ను)	కద్రువ	మథన(ము)	పదిలె(ము)	వదల(ను)
4	కవయి(త్రుల్)	పవన	భువిన	(రా)ఘువ క(రుణా)	భవ స(ముద్ర)	శ్రవణ
5	క్షయ మ(ది)	అయిన	భయము	అయినను	గయుని(కి)	చయము
6	రఘువ (ర)	సు ఘుడియ	రఘుపతి	అఘములు	లఘువు	(ఘు)లుఘులు
7	ప్రణతు	గుణవతి	అణిగి(మణిగి)	క్షణము	ఫణితి	కణక (ణ)
8	ద్విపద	(రా)మ పద	కపట	కృపను	(మా)తృపరి (చర్య)	నృపుడు

8.3.7 అభ్యాసం (8-f). కలగాపులపు (jumbled) పదాల్ని న-జ-భ-జ-జ-జ-ర క్రమములో పెట్టండి



క్రింద ఒక చంపకమాల పద్యంలోని పదాలను మిశ్రమం (jumble) చేసిపెట్టాను. వాటిని సరియైన క్రమంలో (న-జ-భ-జ-జ-జ-ర) పెట్టండి.

1	ఉరక (న)	లు పట్టు (జ)	చుండు న (భ)	ది ఒడ్డు (జ)	వాడికిన్ (ర)	క ముగ్గు (జ)	లు తోచ (జ)
2	దొరికి	న నావ	రమౌ భ	రీతి, న	వ చక్ర	మాయ దొం	ను దుర్భ
3	ర దారు	సేసి ప	తరల	లక్ష్మి, నీ	ల చేర్చె	డి మోక్ష	విముక్తు
4	నావ వి	వర ప	రమే? సి	డవన్ త	ద పద్మ	రి! మంథె	నార్చితే!

8.3.8 సమాధానం (8-f)

	న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
1	ఉరక	లు పట్టు)	చుండు న	ది ఒడ్డు	లు తోచ	క ముగ్గు	వాడికిన్
2	దొరికి	న నావ	రీతి, న	ను దుర్భ	రమౌ భ	వ చక్ర	మాయ దొం
3	తరల	విముక్తు	సేసి ప	ర దారు	ల చేర్చె	డి మోక్ష	లక్ష్మి, నీ
4	వర ప	ద పద్మ	నావ వి	డవన్ త	రమే? సి	రి! మంథె	నార్చితే!

8.3.9 అభ్యాసము (8-g). ఇష్టదైవం పైన ఛందోబద్ధ చంపకమాల ప్రయత్నించండి



మీ ఇష్టదైవం పైన ఒక ఛందోబద్ధ చంపకమాల పద్యం ప్రయత్నించండి.

	న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
1							
2							
3							
4							

8.3.10 సమాధానము (8-g)

భావన (Central idea): మహిషాసురిని హతమార్చి లోకములో శాంతిని నెలకొలిపావు. మాకు అఖండ సిరిసంపదలను ఇమ్ము మంత్రపురిన వెలసిన మహాలక్ష్మీ అనే భావన రావాలి.

చ. అసురుడు నాకతాయి మహిషాసురుని న్వధియించి నీ కృపా
ర్ద్ర సుధల శాంతి సఖ్యత ధరన్ నెలకొల్పితివమ్మ దేవి! మా
కు సిరులఖండ భాగ్యముల గుప్పుము లక్ష్మి నమస్సుమాంజల
మ్మ, సుమ పదంబులన్ విడువమమ్మ మనంబున మంథెనార్చితే!

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
అసురు	డు నాక	తాయి మ	హిప్రాసు	రుని న్వ	ధియించి	నీ కృపా
ర్ద్ర సుధ	ల శాంతి	సఖ్యత	ధరన్ సె	లకొల్పి	తివమ్మ	దుర్గ! మా
కు సిరు	లఖండ	భాగ్యము	ల గుప్పు	ము లక్ష్మి	నమస్సు	మాంజల
మ్మ, సుమ	పదంబు	లన్ విడు	వమమ్మ	మనంబు	న మంథె	నార్చితే!

యతులు: అ-అ; ర్ద్ర-రన్; కు-గు; మ్మ-మ.   ప్రాస: సు, సు, సి, సు.

8.4 చంపకమాల పద్యకవనము

8.4.1 పద్యములల్లుచు మాల వేయుదున్

నేను వ్రాసే పద్యములు సుగంధ అమృత సెలయేరు వలె సాగాలని సరస్వతీ అమ్మవారికి మ్రొక్కుతున్నాను. నాకు ప్రాణమునిచ్చిన తల్లిదండ్రులకు ఎల్లప్పుడు నమస్కారములు. జ్ఞానదీపాలు అయిన కవిపండితగురుశ్రేణికి నా నమస్కారాలు. తెలుగు తల్లికి నమస్కరించి పద్యమాలను వేస్తాను.

I salute Goddess Sarasvati praying Her to bless me so I can compose a flow of nectar filled Telugu poems. I salute to my mother and father for giving me this life. I salute my teachers and gurus who enlightened and shaped me what I am today. I salute Telugu literature mother and offer her a garland of Telugu poems.

[35]చ. ప్రణతులు వాగధీశ్వరికి పద్య సుగంధ ఝురామృతంబుకై   తెలియని పదాలకు అర్థాలు/Notes:
ప్రణతులు తల్లిదండ్రులకు ప్రాణప్రదాతలు వారికెప్పుడున్
ప్రణతులు జ్ఞానదీప్త గురు ప్రౌఢులు సత్కవిపండితాళికిన్
ప్రణతులు తెన్గు తల్లికివె పద్యములల్లుచు మాల వేయుదున్.   90.

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
ప్రణతు	లు వాగ	ధీశ్వరి	కి పద్య	సుగంధ	ఝురామృ	తంబుకై
ప్రణతు	లు తల్లి	దండ్రుల	కు ప్రాణ	ప్రదాత	లు వారి	కెప్పుడున్
ప్రణతు	లు జ్ఞాన	దీప్త గు	రు ప్రౌఢు	లు సత్క	వి పండి	తాళికిన్
ప్రణతు	లు తెన్గు	తల్లికి	వె పద్య	ములల్లు	చు మాల	వేయుదున్

యతులు: ప్ర-ప; ప్ర-ప్రా; ప్ర-ప్రౌ; ప్ర-ప. ప్రాస: ణ-ణ-ణ-ణ.

ప్రణతులు = నమస్కారాలు; వాక్+ అధి+ ఈశ్వరి = వాగధీశ్వరి = సరస్వతి; ఝూరామృతంబు = అమృత సెలయేరు; జ్ఞానదీప్త = జ్ఞానమనెడు దీపము; ప్రౌఢులు=నిపుణులు. .

8.4.2 TANA 2019. న్యస్తాక్షరి

అవధాన చక్రవర్తీ! నాకు ఈ రకమైన (చంపకమాల) పద్యమును చెప్పండి.

1 వ పాదం 21వ అక్షరము: "డీ" ఉండాలి; 2 వ పాదం 11వ అక్షరము: "సీ" ఉండాలి; 3 వ పాదం 7 వ అక్షరము: "తా" ఉండాలి; 4 వ పాదం 17 వ అక్షరము: "నా" ఉండాలి.

[35]చిట్కా: పాదంలో ప్రథమాక్షరంగా ఒక సాయుక్తాక్షరాన్ని వాడితే యతిస్థానంలో ఆ సంయుక్తాక్షరంలోనున్న ఏ హల్లుతో నైనా యతి మైత్రి చేసే అవకాశాలు చాలా ఉంటాయి. అలాగే పాదం చివరన పొల్లు (న్, ల్) లేక పూర్ణబిందువు (ం) తో ముగిస్తే, ఆ పొల్లు అక్షర హల్లుతో గాని లేక తరువాతి పాద ప్రథమాక్షరంతో గాని యతి మైత్రి చేసే అవకాశాలు చాలా ఉంటాయి.

పద్య భావం ఇలా ఉండాలి: ఈ అవధానం కాగానే తిరిగి వెళుతున్న రసిక ప్రేక్షక మహాశయులు ఒకరితోనొకరు ఈ అవధానం గుఱించి ఏమని గుసగుసలు ముచ్చట్లు పెట్టుకుంటారో పద్యరూపంలో వర్ణించండి.

Avadhaana Chakravarthi! Please render a poem in Champakamala chandassu wherein (i) "Taa" "Naa" "Dee" "Cee" letters must appear at positions 21, 11, 7, and 17 in the 1st, 2nd, 3rd, and 4th stanzas of the poem respectively; and (ii) the poem must describe the comments of the audience while leaving the auditorium at the conclusion of this Avadhanamu.

[36]చ. కవివర యిట్టిపద్యమును కమ్మని కైతగ మాకుసెప్పు! "డీ"
చివరకునాది పాదమున, "సీ" యతి రెండవ పంక్తినొప్పు, మూ
డవ చరణంబు "తా" కనబడంగను యేడవదై తనర్చి; నా
ల్గవ వరుసన్ పదేడునను రమ్యతనొప్పెడు "నా" ను చేర్చి ఈ
కవులును సూరులేమనుచు క్రమ్మఱి పోదురొ మాకు తెల్పుమా. 91.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
కవివ	ర యిట్టి	పద్యము	ను కమ్మ	ని కైత	గ మాకు	సెప్పు! "డీ"
చివర	కునాది	పాదము	న, "సీ" య	తి రెండ	వ పంక్తి	నొప్పు, మూ
డవ చ	రణంబు	"తా" కన	బడంగ	ను యేడ	వ దైత	నర్చి; నా
ల్గవ వ	రుసన్ ప	దేడున	ను రమ్య	తనొప్పె	డు "నా" ను	చేర్చి ఈ
కవులు	ను సూరు	లేమను	చు క్రమ్మ	ఱి పోదు	రొ మాకు	తెల్పుమా.

యతులు: క-క; చి-సీ; డ-డం; ల్గ-ర; క-క్ర. ప్రాస: వి-వ-వ-వ-వు.

ఇట్టిపద్యము = చంపకమాలను; ఆదిపాదమున = మొదటిపాదములో; సూరులు = రసికులైన అవధాన శ్రోతలు; క్రమ్మరిపోదురొ = తిరిగి వెళ్ళుతారో.

8.4.3 భక్తి. మంథెనార్చితే!

దుష్టుడైన మహిషాసురుడనే రాక్షసున్ని వధించి, నీ అమృతమనే కృపతో శాంతి మిత్రుత్వములను ధరలో నిలిపితివి కదా దేవీ! మాకు తరగని సిరులను ప్రసాదించుము. మంథని గ్రామప్రజలచే పూజింపబడే శ్రీ మహాలక్ష్మీ! నీ బంగారు పాదాలను విడను పద్మవాసినీ.

Goddess Mahalakshmi worshipped by the citizenry of Manthani village, you destroyed cruel Mahishaasura and established peace, harmony, and love in the world. Kindly bestow us with limitless fortunes. I will not leave your golden feet, Hey! Mahalakshmi abode in a lotus flower.

చ. అసురుడు నాకతాయి మహిషాసురుని న్వధియించి నీ కృపా
ర్ద్ర సుధల శాంతి సఖ్యత ధరన్ నెలకొల్పితివమ్మ దుర్గ! మా
కు సిరులఖండ భాగ్యముల గుప్పుము తల్లి! నమస్కరించి నీ
పసిడి పదంబులన్ విడువ పంకజ వాసిని మంథెనార్చితే! 92.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

[36]Telugu Association of North America (TANA) మహాసభలు Washington, DC. (July 4-6, 2019). కొన్ని మిలియన్ల డాలర్ల ఖర్చుతో భారీ యెత్తున జరిగాయి. దాదాపు 16,000 మంది 3 రోజుల వేడుకలలో పాల్గొన్నారు. తెలుగుభాషామతల్లికి పెద్దపీట వేసిన ఈ సందర్భములోని అష్టావధానములో ఒక పృచ్ఛకుడిగా పాల్గొనే అదృష్టం నాకు కలిగింది. అవధాని: అవధాన చక్రవర్తి శ్రీ. మేడసాని మోహన్ గారు. సంచాలకులు: డా. శ్యామలానంద ప్రసాద్ గారు. న్యస్తాక్షరి పృచ్ఛకుడు: శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గారు. సాధారణంగా న్యస్తాక్షరి ప్రశ్నను ఒక వాక్యంగా అడుగుతారు. ప్రత్యేకత ఉండాలని నేను పద్యరూపంలో నా ప్రశ్నను వేసాను. మరొక ప్రత్యేకత ఏంటంటే అవధానిని ఏఏ అక్షరాలు ఎక్కడెక్కడ ఉండేట్టుగా పద్యం చెప్పమన్నానో నేను వ్రాసిన ప్రశ్న పద్యంలో గూడా ఆఆ అక్షరాలు (డీ, సీ, తా, నా) నేనడిగిన స్థానాలలో ఉండేట్టుగా నా పద్యాన్ని వ్రాసాను. పరిశీలించండి.

గమనిక: ఈ పుస్తకములో అన్ని పద్యములు నేను స్వయముగా వ్రాసినవే పెట్టడము వలన అవధాని గారు చెప్పిన పద్యమును ఇక్కడ పెట్టలేదు. అవధాని డా. మేడసాని మోహన్ గారు చెప్పిన అద్భుతమైన న్యాస్తాక్షరి పద్యము చూడగోరువారు నాకు e-Mail పంపగలరు.

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
అసురు	డు నాక	తాయి మ	హిపాసు	రుని న్వ	ధియించి	నీ కృపా
ర్ద్ర సుధ	ల శాంతి	సఖ్యత	ధరన్ నె	లకొల్పి	తివమ్మ	దుర్గ! మా
కు సిరు	లఖండ	భాగ్యము	ల గుప్పు	ము తల్లి	నమస్క	రించి నీ
పసిడి	పదంబు	లన్ విడు	వ పంక	జ వాసి	ని మంథె	నార్చితే!

యతులు: అ-అ; ర్ద్ర-రన్; కు-గు; మ్మ-మ. ప్రాస: సు, సు, సి, సు.

అసురుడు = రాక్షసుడు; ఆతతాయి = దుష్టుడు; కృపార్ద్ర = కృపతో తడిసిన; సుధల = అమృతముతో; ధరన్ = భూమిపైన; నెలకొల్పితివమ్మ = నిలిపినావమ్మా; సిరులఖండ భాగ్యముల = తరగని ఐశ్వర్యములను; గుప్పుము = ప్రసాదింపుము.

8.4.4 భక్తి. విడవన్ తరమా రమ? మంథెనార్చితే!

ఉరకలు పెట్టెడి నది మధ్యలో మునుగుతున్న వానికి ఒక నావ దొరికితే ఒడ్డును చేరటానికై ఎలాగైతే వాడు ఆ నావను విడవకుండా గట్టిగా పట్టుకోంటాడో, ఆ విధంగా మహాలక్ష్మీ! నీ పాదపద్మములనే నావ నాకు దొరికింది. నన్ను ఈ దుర్భరమైన జనన మరణ చక్రమునుండి విముక్తిని చేయగలిగే అట్టి నావను నేను వదులుతానా?

Like the one who totally gets lost in the middle of a furious river finds a boat approaching is relieved of fear and tightly holds on to the boat, Manthenna Mahalakshmi amma varu! I found you who came to destroy the mysterious cycle of life and death, and take me to moksha. How can I afford to leave my grip on your lotus feet - the moksha boat?

చ. ఉరకలు పెట్టుచుండు నది ఒడ్డులు తోచక ముస్గు వాడికిన్
దొరికిన నావ రీతి, నను దుర్భరమౌ భవ చక్ర మాయ దొం
తరల విముక్తు సేసి పర దారుల చేర్చెడి మోక్షలక్ష్మి, నీ
వర పదపద్మనావ విడవన్ తరమే సిరి? మంథెనార్చితే! 93.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
ఉరక	లు పెట్టు	చుండు న	ది ఒడ్డు	లు తోచ	క ముస్గు	వాడికిన్
దొరికి	న నావ	రీతి, న	ను దుర్భ	రమౌ భ	వ చక్ర	మాయ దొం
తరల	విముక్తు	సేసి ప	ర దారు	ల చేర్చె	డి మోక్ష	లక్ష్మి,నీ
వరప	దపద్మ	నావ వి	డవన్ త	రమే సి	రి? మంథె	నార్చితే!

యతులు: ఉ-ఒ; దొ-దు; త-దా; వ-వన్. ప్రాస: ర, రి, ర, ర.

ఉరకలు పెట్టుచుండు నది ఒడ్డులు = పరవళ్ళుతొక్కుచున్న నది ఒడ్డులు; ముస్గు వాడికిన్ = మునిగిపోయేవాడికి; దొరికిన నావ రీతి = ఒక నావ దొరికిన విధంగా; దుర్భరమౌ భవ చక్ర మాయ = భరింపరాని జననమరణ మాయ; దొంతరల విముక్తు సేసి = పొరలను తొలగించి; పర దారుల = మోక్షమునకు తీసికెల్లే దారుల; చేర్చెడి = కలిపెడి; మోక్షలక్ష్మి = మోక్షమును ప్రసాదించే మహాలక్ష్మి; నీ వరపదపద్మనావ = వరమైన నీ పాద పద్మమను నావను; విడవన్ తరమే? = విడువ సాధ్యమే?

8.4.5 నీతి. ధర్మనందనుడు. మంథెనార్చితే

ధర్మరాజులా ఎల్లప్పుడు శాంతితో చక్కగా ఆలోచించే వాడికి ఒక పెద్ద సమస్య ఎదురైనా ఆ సమస్యను నలుగురికి మంచి చేసేదిలా పరిష్కారము చేస్తాడు. అదే దుర్యోధనుడువంటి ఒక బుద్ధి నశించిన వాడికి లోకోపకారమైన పరిష్కారము ఇచ్చినా దానిలో బాధలు మరియు తప్పులు ఉన్నట్టుగానే చూస్తాడు. మాకు చక్కగా ఆలోచించే శక్తిని ప్రసాదించుము బుద్ధి ప్రదాతవైన ఓ మహాలక్ష్మీ.

If a calamity occurs to someone who is a calm and positive thinking person like Dharma Raju, he will use that opportunity to come up with a solution that's beneficial to the world. At the same time, even if a solution useful to the

world is offered to an ill thinker, like Duryodhana, he will only see sorrow and fault in the solution. Hey Mahalakshmi, the grantor of wisdom to all, please give me the ability to think calmly and positively like Dharma Raju.

చ. సతతము సద్విచారములు శాంతియుతంబుగ సేయువానికో
సతమతమౌ సమస్యొ ఒుగ చక్కని మేలుగ మల్చుచుండు; నో
మతిసుతి లేని వాడతి సమగ్ర పరిష్కృతమందు కాంచునో
కుతిలము; ధర్మనందనుడు క్రోధ దురాత్ము సుయోధనున్ విధిన్;
సుతి మతి గూర్చుమమ్మ సిరి! శోభిలు ధీప్రద మంథెనార్చితే! 94.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
సతత	ము సద్వి	చారము	లు శాంతి	యుతంబు	గ సేయు	వానికో
సతము	తమౌ స	మస్యొ ఒు	గ చక్క	ని మేలు	గ మల్చు	చుండు; నో
మతిసు	తి లేని	వాడతి	సమగ్ర	పరిష్కృ	త మందు	కాంచునో
కుతిల	ము; ధర్మ	నందను	డు క్రోధ	దురాత్ము	సుయోధ	నున్ విధిన్ ;
సుతి మ	తి గూర్చు	మమ్మ సి	రి! శోభి	లు ధీప్ర	ద మంథె	నార్చితే!

యతులు: స-శాం; స-చ; కు-క్రో; సు-శో. ప్రాస: త-త-తి-తి-తి.

సతతము=ఎల్లప్పుడు; సతమత = వేధించెడి; ఒఱుగ=చేరగా; మతిసుతి లేని = బుద్ధి సరిగా లేని; అతి = గొప్ప; సమగ్ర = సంపూర్ణ; పరిష్కృతము = సమాధానము (solution); కాంచు=చూచు; కుతిల = బాధ; సుతి మతి గూర్చుము = బుద్ధిని మనసుకు కూర్చుము; ధీప్రద = బుద్ధిని ఇచ్చెడి.

8.4.6 సందేశం. మంథెనార్చితే

అధికారములో ఉన్నవాడు కోపముతో గంతులు వేస్తూ ఒక మాట అంటే సరే అని తల ఊపాలి. లేకుంటే వాడు నష్టము చేసి వెళతాడు. తుఫాను తన గాలి ఎటు వీస్తే అటు వంగని చెట్లను ధ్వంశము చేస్తుందిగదా. మాకు సరైన విచారణ మరియు సమయస్ఫూర్తినివ్వు అమ్మా మహాలక్ష్మి.

When an angry man in a powerful position jumps up and down with anger and says something, if you don't nod your head, he will harm you. It's like a storm that destroys steadfast trees and pardons trees swinging with the turbulence. Hey Mother Mahalasksmi kindly bestow us with an ability to respond to adverse situations appropriately.

చ. అతి బలవంతు డాగ్రహము నాపక తాండవ మాడ, నీవు న
మ్రతన శిరంబు నూపనన భ్రష్టమొనర్చు, అదేలయన్న మా
రుతము తుఫానుగా లయ విరుద్ధము నిక్కెడి చెట్ల గూల్చదా?
మతి సుతి గూర్చి లక్ష్మి యిల మమ్ముల గావవె మంథెనార్చితే 95.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
అతి బ	లవంతు	డాగ్రహ	ము నాప	క తాండ	వ మాడ	నీవు న
మ్రతన	శిరంబు	నూపన	న భ్రష్ట	మొనర్చు,	అదేల	యన్న మా
రుతము	తుఫాను	గా లయ	విరుద్ధ	ము నిక్కె	డి చెట్ల	గూల్చదా?
మతి సు	తి గూర్చి	లక్ష్మి యి	ల మమ్ము	ల గావ	వె మంథె	నార్చితే

యతులు: అ-ఆ; మ్ర-భ్ర; రు-రు; మ-మ. ప్రాస: తి-త-త-తి.

ఆగ్రహము = కోపము; తాండవమాడ= గంతులు వేయుచుండగా; నమ్రతన = మర్యాదతో; భ్రష్టమొనర్చు = నష్టముచేయును; మారుతము = గాలి; లయ = ప్రవాహము; నిక్కెడి = వంగకుండా ఉండెడి; కూల్చు = విరుచు; మతి సుతి = సరైన విచారణ.

8.4.7 ప్రార్థన. కావవె వీడక మంథెనార్చితే

అలనాడు కురుక్షేత్రయుద్ధము ముగిసిన తరువాత రథము తోలుతున్న త్రికాలజ్ఞాని శ్రీకృష్ణుడు అర్జునుని మొదట క్షేమముగా దింపి ఆ తరువాత తను దిగుతాడు. ఆ రథము భీష్మద్రోణాది యోధుల అస్త్రశస్త్రాగ్నితో కూడి ఉన్నదిగాన కృష్ణపరమాత్మ దిగినంత వరకు ఆగి ఆ తరువాత ప్రేలిపోయి దగ్ధమౌతుంది. మంత్రపురి మహాలక్ష్మీ! "కలి రథము" అనే నా జీవనమును కృష్ణ పరమాత్మ కాపాడినట్టుగా నీవునూ నన్ను వీడకుండా కాపాడుము.

Right after the righteousness sought after Kurukshetra war, Lord Sri Krishna, an incarnation of Lord Sri Maha Vishnu, saved the life of Arjuna while stepping out of the chariot used for fighting in the war. How? The chariot was bombarded by the most destructive weapons of Bhishma and Drona; however, nothing happened to the chariot nor the riders in it, since Lord Krishna was in it. But, all the energy was stored in the chariot which must explode at some point.

At the end of the war, after the Chariot was parked, per the instructions of Lord Krishna, one who knows the past, present, and future, Arjuna stepped out of the chariot first. After confirming that Arjuna is at a safe distance, Lord Sri Krishna stepped out, and the chariot exploded reaching the skies. Hey Maha Lakshmi amma, worshipped by the citizenry of pious Manthenna village, my life is like a chariot, energized by powerful ill forces of Kali. Kindly stay with me and protect me in every step.

చ. అల కురు ధర్మసంగర సమాప్తిని స్యందనమాపి భక్త వ
త్సలు హరి పార్థునిన్ తొలుత ధాత్రిన దింపియె తాదిగెన్; మహా
పలులయ ద్రోణభీష్మశరభంజన యాహుతి పాత్రమైన ఆ
బలిరథ మాకసం బదర వక్కలు ముక్కల భస్మమయ్యె; నా
కలిరథ జీవమున్ కమల కావవె వీడక మంథెనార్చితే 96.

<u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
అల కు	రు ధర్మ	సంగర	సమాప్తి	ని స్యంద	న మాపి	భక్త వ
త్సలు హ	రి పార్థు	నిన్ తొలు	త ధాత్రి	న దింపి	యె తాది	గెన్; మహా
పలుల	య ద్రోణ	భీష్మ శ	ర భంజ	న యాహు	తి పాత్ర	మైన ఆ
బలిర	థ మాక	సం బద	ర వక్క	లు ముక్క	ల భస్మ	మయ్యె; నా
కలిర	థ జీవ	మున్ కమ	ల కావ	వె వీడ	క మంథె	నార్చితే

యతులు: అ-ఆ; త్స-ధా; ప-భం; బ-వ; క-కా. ప్రాస: ల-లు-లు-లి-లి.

అల కురు ధర్మసంగర సమాప్తిని = ఆనాడు కురుక్షేత్ర యుద్ధము చివరన; స్యందనము = రథము; భక్త వత్సలు హరి = శ్రీకృష్ణుడు రథమును ఆపి; ప్రార్థునిన్ = అర్జునున్ని; తొలుత = మొట్టమొదట; ధాత్రిన = భూమిమీద; దింపియె = దింపిన తరువాతనే; తాదిగెన్ = శ్రీకృష్ణుడు దిగినాడు; కదా = కాదా; పలు లయ = ఎన్నో ప్రళయాలతో కూడుకున్న; ద్రోణభీష్మ శర = ద్రోణుని మరియు భీష్ముని బాణాలతో; భంజన యాహుతి పాత్రమైన = దెబ్బలు మరియు అగ్నికి గురైన; యా బలి రథ మాకసం బదర = ఆ బలి పీఠమైన రథము ఆకాశము అదిరేటట్లుగా; వక్కలు ముక్కల భస్మమయ్యె = చిన్నచిన్న ముక్కలుగా మరియు భస్మముగా అయిపోయింది; నా కలి రథ జీవమున్ = కలి కల్మశాలతో కూడియున్ననా జీవితాన్ని; కమల = లక్ష్మి ; కావుము వీడక = నన్ను విడువకుండా కాపాడుము; మంథెనార్చితే = మంథెన్న అగ్రహార ప్రజలచే పూజింపబడెటి జగదంబ.

8.4.8 సామాజిక స్పృహ - మంథెనార్చితే

"ఈ భూమికి ఒక అతిథిగా మాత్రమే ఓ నాల్గు రోజులకోసం వచ్చాము" అని తలవకుండా మనుషులు అనే క్రూర రాక్షసులు విచక్షణ కోల్పోయి పంచ భూతాలను మాలిన్యం (pollute) చేస్తున్నారు. అతిథ్యమిచ్చిన వారి ఇంటి కప్పునే ధ్వంసము చేయుట తగునా? ఇట్టి కృతఘ్నులైన మానవులకు జ్ఞానాన్ని ప్రసాదించమ్మా, ఓ మంథెన్న ప్రజల పూజలందుకొనే ఓ మహాలక్ష్మీ!

People are tampering with Mother Nature without realizing that they are merely visitors for a few days on the mother earth. Is it acceptable to destroy the roof of someone else's house that was provided to you as a shelter? Hey Mahalakshmi, kindly bestow wisdom to these thankless humans.

చ. "అతిథులమేము భూమిక" ని ఆగక మానవ క్రూర రాక్షసుల్
మతి చెడి పంచభూతముల మంటల ద్రోసెద రెంత హీనులో
పతనము సేతురే తమకు ప్రాపునొసంగిన ఇంటి కప్పులన్
సతతము లక్ష్మి సౌమ్యమగు జ్ఞానమునీయవె మంథెనార్చితే. 97.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
అతిథు	లమేము	భూమిక	ని ఆగ	క మాన	వ క్రూర	రాక్షసుల్
మతి చె	డి పంచ	భూతము	ల మంట	ల ద్రోసె	ద రెంత	హీనులో
పతన	ము సేతు	రే తమ	కు ప్రాపు	నొసంగి	న ఇంటి	కప్పులన్
సతత	ము లక్ష్మి	సౌమ్యమ	గు జ్ఞాన	మునీయ	వె మంథె	నార్చితే.

యతులు: అ-ఆ; మ-మం; ప-ప్రా; స-జ్ఞా. ప్రాస: తి-తి-త-త.

అతిథులము+ఏము = అతిథులమేము = అతిథులము మేము; భూమికి+అని = భూమికని; ప్రాపునొసంగిన = రక్షణను ఇచ్చిన.

8.4.9 సామాజిక స్పృహ - మంథెనార్చితే

హే మహా లక్ష్మి! బ్రతికి ఉండగా తల్లిదండ్రులకు పిడికెడు అన్నము కూడా పెట్టక, వారిని మతిభ్రమణము చేసి, ఏడిపించి, ఆ తల్లిదండ్రులు చనిపోగానే పిండాలు, తర్పణాలు, కాకులు, గద్దలు, అని తెగ ఆర్భాటము చేసినంత మాత్రాన పితృదేవతలు ఆ పిల్లలను దీవిస్తారా? నీవే చెప్పు.

Hey Mahalakshmi! Will ancestors bless the children who didn't bother giving a piece of meal to their parents when alive and rather tortured them, but perform death rituals making it a big deal?

చ. బ్రతికియు నుండ కన్న తన వారికి గుప్పెడు కూడుబెట్టకన్
మతిసుతి తప్పజేసి చెడు మానస బాధలద్రోసివేసియున్
గతమవ పిండ, తర్పణము, కాకులు, గద్దలు నంచు ప్రేలగన్
పితృతతి యేల దీవెనల పెట్టును? హే సిరి! మంథెనార్చితే. 98.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
బ్రతికి	యు నుండ	కన్న త	న వారి	కి గుప్పె	డు కూడు	బెట్టకన్
మతిసు	తి తప్ప	జేసి చె	డు మాన	స బాధ	ల ద్రోసి	వేసియున్
గతమ	వ పిండ,	తర్పణ	ము, కాకు	లు, గద్ద	లు నంచు	ప్రేలగన్
పితృత	తి యేల	దీవెన	ల పెట్టు	ను? హే సి	రి! మంథె	నార్చితే.

యతులు: బ్ర-వా; మ-మా; గ-కా; పి-పె. ప్రాస: తి-తి-త-తృ.

గుప్పెడు = పిడికెడు; క్షోభ = వేదన; గతమవ = చనిపోయిన తరువాత; పిండ తర్పణము = ప్రేతాత్మకు పెట్టే అన్నము విడిచే నీళ్ళు; ప్రేలగన్ = ఆర్భాటము చేయగా; తతి = సమూహము.

8.4.10 కోపము వలదు - మంథెనార్చితే

ఇతరులు చేసిన పొరపాటుకు క్రోధము తెచ్చుకోవడము తనను తాను శిక్షించుకొన్నట్లే. ఎగిరిదుంకి మనస్సుకు సంతాపము తెచ్చుకోవడము మంటపై అలిగి భగ్గుమనే నిప్పుకను మింగినట్లే. నాకు చిరుబురుమనే మనస్తత్వము రాకుండా చూసి సుస్థిరమైన దయా గుణాన్ని ప్రసాదించు మహాలక్ష్మి.

Getting angry on other's mistakes and thus getting stressed out is a self-punishment. It's like swallowing a piece of hot charcoal after getting angry on an oven. Hey Mahalakshmi! Please keep short temper away from me and instead bestow me with lots of patience so I can calmly handle situations without getting angry.

చ. పరులొనరించి నట్టి పొరపాటుల కాగ్రహ చిత్తయుక్తులై,
మరిమరి చిందులేయుచును మానసబాధల కౌగిలింతురే
బరబర మంటపై అలిగి భగ్గను నిప్పును మ్రింగు కైవడిన్!
చిరుబురు లాడుతత్వమును చేరగ నుండక జూడు లక్ష్మి, సు
స్థిర కరుణాగుణం బొసగి సేమము గూర్చవె మంథెనార్చితే . 99.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
పరులొ	నరించి	నట్టి పొ	రపాటు	ల కాగ్ర	హ చిత్త	యుక్తులై,
మరిమ	రి చిందు	లేయుచు	ను మాన	సబాధ	ల కౌగి	లింతురే
బరబ	ర మంట	పై అలి	గి భగ్గ	ను నిప్పు	ను మ్రింగు	కైవడిన్!
చిరుబు	రు లాడు	తత్వము	ను చేర	గ నుండ	క జూడు	లక్ష్మి, సు
స్థిర క	రుణాగు	ణం బొస	గి సేమ	ము గూర్చ	వె మంథె	నార్చితే.

యతులు: ప-పొ; మ-మా; బ-భ; చి-చే; స్థి-సే. ప్రాస: రు-రి-ర-రు-ర

పరులు = ఇతరులు; ఒనరించిన = చేసిన; కైవడిన్ = విధంగా.

8.4.11 ధర్మసుకర్మలె మంథెనార్చితే

స్వర్ణయుగాలుగా కొనియాడబడే రాజ్యభోగాలు కాలగర్భములో కలిసిపోయాయి, చెప్పుకోదగ్గ నాగరికతలు భూమిపొరలలో నలిగిపోయాయి, హృదయానికి హత్తుకొపోయే కమ్మని కావ్య రచనలు కాలప్రవాహధాటికి చెదిరి పోయాయి. ఈ లోకములో ఒక్క ధర్మకర్మలే శాశ్వతమని తలుస్తాను మహాలక్ష్మి.

Golden eras dissolved in time, great civilizations were buried in earth's layers, hearty poetries smeared away with the flow of time. I believe that the only thing eternal is the good deeds that follows life after life.

చ. కలిసెను కాలగర్భమున కాంచన వైభవ రాజ్యభోగముల్
నలిగెను పృథ్వి దొంతరల నాణ్యపు జీవన నాగరీకముల్
మలిగెను దివ్యకావ్యరసమాధురివాక్కులు కాలధాటికిన్
తలుతును శాశ్వతంబు సిరి! ధర్మసుకర్మలె మంథెనార్చితే. 100.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
కలిసె	ను కాల	గర్భము	న కాంచ	న వైభ	వ రాజ్య	భోగముల్
నలిగె	ను పృథ్వి	దొంతర	ల నాణ్య	పు జీవ	న నాగ	రీకముల్
మలిగె	ను దివ్య	కావ్యర	స మాధు	రి వాక్కు	లు కాల	ధాటికిన్
తలుతు	ను శాశ్వ	తంబు సి	రి! ధర్మ	సుకర్మ	లె మంథె	నార్చితే.

యతులు: క-కా; న-నా; మ-మా; త-ధ. ప్రాస: లి-లి-లి-లు.

పృథ్వీదొంతరల = భూమిపొరలలో; నాణ్యపుజీవననాగరీకముల్ = చెప్పుకోదగ్గ సంస్కృతులు; కాలధాటికిన్=కాలప్రవాహ దాడికి; సుకర్మ = పుణ్యకర్మలు.

8.4.12 ప్రార్థన - సత్వర నాకిడు మంథెనార్చితే

ఒక నది తనను పూజిస్తే పొంగిపోకుండా దూషిస్తే బాధపడ కుండా తన గమ్యమైన సముద్రముకై ఆగకుండా గబగబా కార్యార్థియై వెళ్ళుతుంది. నా మనసు పొగడ్తలకు విమర్శలకు చలించి కార్యసాధనా దక్షతను భంగపరుస్తుంది. నాకు ఆ నదికి ఉన్నటువంటి నిశ్చలకార్యదీక్షాగుణమును ప్రసాదించు ఇష్టకామ్యార్థఫలప్రదాత మంథెన్న మహాలక్ష్మి

A river doesn't get excited when worshipped or hurt when abused; it just moves forward to reach the ocean, its destination. My mind, flattered and depressed with situations, is losing focus on the goal. Hey Mother Mahalakshmi, known for fulfilling desires, kindly give me the resolute nature of the river.

[37]చ.　కొలచిన సంతసించకను, కూర్చిన భ్రష్టత భాధనొందకన్　　తెలియని పదాలకు అర్థాలు/Notes:
గలగల పారు వాహినులు గమ్యము జేరగ లెక్కజేయకన్
కలత, క్షణైకహర్షములు నామనసున్ చపలంబు చేసె, నే
సడలితి కార్యదక్షతన సర్వఫలప్రద పద్మవాస, త
త్సలిల ప్రవాహ దీక్ష బహు సత్వర నాకిడు మంథెనార్చితే.　101.

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
కొలచి	న సంత	సించక	ను, కూర్చి	న భ్రష్ట	త భాధ	నొందకన్
గలగ	ల పారు	వాహిను	లు గమ్య	ము జేర	గ లెక్కజే	యకన్
[38]కలత,	క్షణైక	హర్షము	లు నామ	నసున్ చ	పలంబు	చేసె, నే
సడలి	తి కార్య	దక్షత	న సర్వ	ఫలప్ర	ద పద్మ	వాస, త
త్సలిల	ప్రవాహ	దీక్ష బ	హు సత్వ	ర నాకి	డు మంథె	నార్చితే.

యతులు: కొ-కూ; గ-గ; న్క-నా; స-స; స్స-స. ప్రాస: ల-ల-ల-డ-లి.

భ్రష్టత = మలినము చేయుట; వాహినిలు = నదులు; క్షణైక = తాత్కాలికమైన; చపలంబు = అస్థిరత్వము; సడలితి = చలించినాను; దక్షత = నిపుణత; తత్+సలిల = తత్సలిల = అట్టి నీటి లాంటి; దీక్ష = పట్టుదల, సత్వర = తొందరగా.

[37]1. భావము ఎక్కువ ఉన్నచో 4 కన్నా ఎక్కువ పాదాలు పెట్టవచ్చు. దీన్ని చంపక మాలిక అంటారు.
2. ప్రాస ల-ల-ల-డ-లి అక్షరాలతో చేసాను. మీరు పద్యము వ్రాసేటప్పుడు ఈ అభేద ప్రాసము (ల-ళ-డ) ఉపయోగిస్తే మీకు ప్రాస పొసగటానికి వెసలుబాటు (flexibility) చాలా ఉంటుంది.

[38]2వ పాదము "న్" తో ముగిసి 3వ పాదము "క" తో మొదలయింది కనుక 3 వ పాదము ప్రథమాక్షరము "న్క" అని పరిగణించి 3వ పాదములో "న" లేక "క" తో యతిమైత్రి కుదుర్చవచ్చు

8.4.13 ధైర్యమిడుమబ్ధిజ ప్రాణద మంథెనార్చితే

శిశిర ఋతువులో సూర్యరశ్మి తగ్గి చెట్ల ఆకులు రాలుతాయి. అది చూసి వనము కాస్తా బాధ పడినా, "వసంతకాలము వచ్చేస్తుంది, అప్పుడు కొగ్రొత్త ఆకులు, పచ్చని చిగుళ్ళు చాలా వస్తాయిలే" అని ఒక ధైర్యముతో ముందుకు నడుస్తుంది. ఇవ్విధమైన ధైర్యాన్ని నాకు గూడా ప్రసందించు సముద్రతనయా ప్రాణదాతా మహాలక్ష్మి.

In the fall season, due to the shortage of sunlight, tree loses all its beautiful green leaves. Yet, the tree remains bold and optimistic by saying "well, spring is just around the corner which will bring me new blossom and fresh green leaves". Maha Lakshmi, please bestow us with this kind of positive spirit and optimism.

చ. దినకరు శీతకన్నుపడి దీనగతిన్ వని శీతలమ్ములో
తన సుకుమార పత్రములు ధాత్రిన ఎండుచు పండి కూలినన్
"ఘనముగ వచ్చునామని సకాలము పచ్చదనంబు దెచ్చు లే"
యను విధి నాకు ధైర్యమిడుమబ్ధిజ ప్రాణద మంథెనార్చితే. 102.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

న / III	జ / IUI	భ / UII	జ / IUI	జ / IUI	జ / IUI	ర / UIU
దినక	రు శీత	కన్ను ప	డి దీన	గతిన్ వ	ని శీ త	లమ్ములో
తన సు	కుమార	పత్రము	లు ధాత్రి	న ఎండు	చు పండి	కూలినన్
"ఘనము	గ వచ్చు	నామని	సకాల	ము పచ్చ	దనంబు	దెచ్చు లే"
యను వి	ధి నాకు	ధైర్యమి	డు మబ్ధి	జ ప్రాణ	ద మంథె	నార్చితే

యతులు: ది-దీ; త-ధా; ఘు-కా; య-అ. ప్రాస: న-న-న-ను.

దినకరు=సూర్యుడు; శీతకన్ను = చిన్నచూపు. శీతలమ్ములో = చలికాలము (శిశిర ఋతువు) లో; ధాత్రి = భూమి; ఆమని = వసంత కాలము;

అబ్ధిజ = సముద్రములో పుట్టినది =లక్ష్మి; ప్రాణద = జీవమును ప్రసాదించునది.



9. శార్దూలవిక్రీడిత పద్యకవనము

ఈ వారం నేర్చుకొనేది శార్దూలవిక్రీడిత పద్యము. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసినతరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- శార్దూల పద్య లక్షణాలు.
- యతిప్రాసలు సులువుగా కలపడానికి – చిట్కాలు
- సందర్భోచితంగా పద్యాన్నివ్రాయడం
- ఛందోబద్ధమైన శార్దూల పద్యం వ్రాయడం.

9.1 శార్దూల పద్యలక్షణాలు

పద్యస్థాయిలో నియమాలు:

- 4 పాదాలుఉంటాయి.
- ప్రాస నియమము కలదు. ప్రాసయతి చెల్లదు.

పాదస్థాయిలో నియమాలు:

- ప్రతి పాదంలో వరుసగా మ-స-జ-స-త-త-గ గణాలుంటాయి.
- యతి నియమము కలదు. యతిస్థానము 13 వ అక్షరం

9.2 శార్దూలవిక్రీడిత పద్య విశ్లేషణ

ఒక శార్దూల పద్యాన్ని మీకు విశ్లేషణ చేసి అందులో పద్యలక్షణాలను ఎలా పెట్టానో విపులీకరిస్తాను.

శా. స్వచ్ఛంబౌ నిజమిత్ర బృందమిట నిన్ సౌజన్యమర్థింపగా,
ఇచ్ఛా జ్ఞాన క్రియాది శక్తులధికం బీయమ్మ కామేశ్వరీ,
తుచ్ఛంబౌ లఘుచింతనల్ తొలగనీ దోషంబులన్ వీడ నీ
గుచ్ఛంబుల్ బహు యిత్తు నమ్మ దయతో కూర్చమ్మ పే సౌఖ్యముల్.

	1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
	మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
1	స్వచ్ఛంబౌ	నిజమి	త్ర బృంద	మిట నిన్	సౌజన్య	మర్థింప	గా,
2	ఇచ్ఛా జ్ఞా	న క్రియా	ది శక్తు	లధికం	బీయమ్మ	కామేశ్వ	రీ,
3	తుచ్ఛంబౌ	లఘుచిం	తనల్ తొ	లగనీ	దోషంబు	లన్ వీడ	నీ
4	గుచ్ఛంబుల్	కడు యి	త్తు నమ్మ	దయతో	కూర్చమ్మ	పే సౌఖ్య	ముల్.

యతి: 1వ పాదము: స్వ- సౌ; 2వ పాదము ఇ- బీ (అధికంబు+బీయమ్మ లో ఈ తో); 3 వ పాదము తు-దో; 4 వ పాదము గు-కూ

ప్రాస: చ్ఛం-చ్ఛా; చ్ఛం; చ్ఛం

ఇంకనొక శార్దూలపద్యం విశ్లేషణ చేసి దానిలో పద్యలక్షణాలను ఎలా పొందుపరచానో వివరిస్తాను. శ్రద్ధగా పరిశీలించండి.

ఒక వ్యక్తిని గురించి పద్య కవిత్వం వ్రాసేటప్పుడు ఆ వ్యక్తి పేరు, గొప్పదనమేమిటి, మొదలయినవి ఆ పద్యంలో వచ్చేటట్టు చూడాలి. పద్యంలో తప్పనిసరి వాడవలసిన పదాల లఘువులు, గురువులు, గణాలు, పరిశీలించి ఆ పదాలు పద్య పాదంలో ఎక్కడ

ఇముడుతాయో చూడాలి. సాధ్యమైనంత వరకు పాద ప్రథమాక్షరంగా సంయుక్తాక్షరాన్ని వాడితే యతి పొసగించడం సులువుగా ఉంటుంది.

ఉదాహరణకు ఈ క్రింది పద్యాని పరిశీలించండి. ఈ పద్యాన్ని నేను నా ప్రియాతిప్రియమైన శిష్యుడు శ్రీ రంగి సత్యనారాయణ (కేంద్రీయ విద్యాలయం, హైదారబాద్), జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు (National Best Teacher Award) భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ చేతులమీదుగా అందుకొన్న సందర్భంలో నేను వ్రాసిన పద్యము.

దీనిలో తప్పనిసరి ఉండవలసిన పదాలు:

సత్యనారాయణా = UI UUI U = UI త గ. కావున స ముందు ఒక గురువును పెడితే UUI UUI U = తతగ అవుతుంది. శార్దూలంలో వాడవచ్చు.

రాష్ట్రపతి = UIII = UI II. "రా" ముందు లఘువును మరియు "తి" తరువాత గురువును పెట్టగలిగితే మనకు జ-స గణాలు తయారవుతాయి. శార్దూలానికి చక్కగా పనికి వస్తుంది.

సంస్కృతము = UIII = UI II. "సం" ముందు ఒక లఘువును, "తము" తరువాత" ఒక గురువు వచ్చేట్టుగా చూస్తే మనకు జ-స గణాలు తయారవుతాయి.

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
		సంస్కృ	తము			

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
				సత్య	నారాయ	ణా

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
		రాష్ట్ర	పతి			

శా. యావద్భాషల యందు సంస్కృతము వజ్రాక్రాంతమై వెల్గుచు
న్రావా నా ప్రభ విస్తరించుమన నార్యా సత్యనారాయణా!
సేవా దక్షత పండితుండవయి భాసిల్లన్, ప్రభోదించు నీ
ప్రావీణ్యంబును మెచ్చి రాష్ట్రపతి సంభావించు నిన్నీ యెడన్.

	1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
	మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
1	యావద్భా	షల యం	దు సంస్కృ	తము వ	జ్రాక్రాంత	మై వెల్గు	చు
2	[39] న్రావా నా	ప్రభ వి	స్తరించు	మన నా	ర్యా సత్య	నారాయ	ణా!
3	సేవా ద	క్షత పం	డితుండ	వయి భా	సిల్లన్, ప్ర	భోదించు	నీ
4	ప్రావీణ్యం	బును మె	చ్చి రాష్ట్ర	పతి సం	భావించు	నిన్నీ యె	డన్.

యతులు: 1 వ పాదం: యా-ఆ (వజ్ర+ఆక్రాంత లోని ఆ తో యతి); 2 వ పాదం: న్రా-ర్యా; 3 వ పాదం: సే-సి; 4 వ పాదం: ప్రా-భా.


ప్రాస: వ, వా, వా, వీ.

[39] చిట్కా: 2 వ పాదం చివరన "న్" ఉన్నది; ఆ "న" కార పొల్లును 2 వ పాదంలోని"రా" తో సంయుక్తం చేసి "న్రా" అని వ్రాసాను. ఇప్పుడు యతి స్థానం లో న-కారం లేక ర-కారం యతిమైత్రి చేసే అవకాశాలు చాలా ఉంటాయి.

శార్దూల పద్యాలను వ్రాసేముందు వాటిలో వాడే గణాల పై అవగాహన సంపాదించుకోవాలి. కొన్ని ప్రశ్న లిస్తాను. అవి సాధించే ప్రయత్నం చేయండి.

9.2.1 అభ్యాసము (9a). మ-స-జ-స-త-త-గ గణపదాలు.

మీరు చదువుల గురించి కొన్ని శార్దూల పద్యములు వ్రాస్తున్నారు. ఆ పద్యములలో మ-స-జ-స-త-త-గ గణాలు వాడాలి. అభ్యాసముకొరకు క్రింద ఇచ్చిన గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి. చదువులకు సంబంధించినవై ఉండాలి. ప్రయత్నించండి.



	గణము	గణమునకు సరిపోయే పదము				
1	మ UUU	ఉత్తీర్ణుం(డు)	సంపాదిం(చు)	విద్యాబు(ద్ధి)	సంప్రాప్తం(బౌ)	గుర్తించెన్
2	మ UUU	విద్యాబు(ద్ధుల్)	?	?	?	?
3	స IIU	చదువుల్	కలమో	?	?	?
4	జ IUI	పరీక్ష	?	?	?	?
5	త UUI	(ఉ)పాధ్యాయు	?	?	?	?
6	గ U	(వి)ద్యా(బుద్ధిన్)	?	?	?	?

9.2.2 సమాధానము (9-a)

	గణము	గణమునకు సరిపోయే పదము				
1	మ UUU	ఉత్తీర్ణుం(డు)	సంపాదిం(చు)	విద్యాబు(ద్ధి)	సంప్రాప్తం(బౌ)	గుర్తించెన్
2	మ UUU	విద్యాబు(ద్ధుల్)	పాఠంబుల్	పాఠ్యాంశం(బు)	(సం)పేద్యంబుల్	ఇంటెర్నె(ట్టు)
3	స IIU	చదువుల్	కలమో	(గ)నితశా(స్త్ర)	(సంపే)ద్యములున్	(కా)గితముల్
4	జ IUI	(ప)ఠకంబు	ఖగోళ	చరిత్ర	(పా)రశాస్త్ర(ము)	రసాయ(న)
5	త UUI	(ఉ)పాధ్యాయు	భూగోళ	రేఖాగ(ని)	సాధించు(ము)	ప్రార్థించు
6	గ U	((వి)ద్యా(బుద్ధిన్)	(విద్యా)బు(ద్ధి)	(వి)ద్యా(బుద్ధి)	(పాఠం)బుల్	పా(ఠంబు)

9.3 శార్దూల పద్య నిర్మాణము

శార్దూల పద్యపాదము మ-స-జ-స-త-త-గ యుక్తమై 19 అక్షరాలతో ఉంటుంది. 11 గురువులుంటాయి. శార్దూల పద్యం వ్రాయడం కష్టమని చాలా మంది అంటూఉంటారు. మీరు శార్దూలపద్యములను గమనిస్తే వాటిలో పొల్లు అక్షరాలు, దీర్ఘములతోనున్న పదాలు, సంయుక్తాక్షరాలున్న పదాలు, మరియు సంస్కృత తత్సమతద్భవ పదాలు ఎక్కువగా కనబడతావి. మీరు శార్దూల పద్యములు వ్రాస్తునప్పుడు కూడా సాధ్యమైనంత వరకు అలాంటి పదాలను వాడితే పద్యము పాదము నిర్మించడము సులభమౌవుతుంది.

9.3.1 అభ్యాసము (9-b). యతి పట్టింపు లేకుండా.



యతి పట్టింపు లేకుండా శార్దూలపద్య పాదాలను వ్రాయండి.

	మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
1	విద్యాదా	నము క	న్న నేది	కలదీ	భూమీ స	ముద్రాన్త	మున్
2	విద్యాసుం	డెపుడున్	తన వి	ద్య ప్రశం	సింపండు	?	?
3	ఆకాశం	బున పే	ల చుక్క	?	?	?	?
4	పాండిత్యం	బునకున్	?	?	?	?	?
5	సాహిత్యం	?	?	?	?	?	?
6	ప్రారబ్ధం	?	?	?	?	?	?
7	పద్యంబుల్	?	?	?	?	?	?

9.3.2 సమాధానము (9-b)

గమనిక: యతి పట్టింపు లేకుండా

	మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
1	విద్యాదా	నము క	న్న నేది	కలదీ	భూమీ స	ముద్రాన్త	మున్
2	విద్యాంసుం	డెపుడున్	తన వి	ద్యను తా	కీర్తింప	బోడున్ గ	దా
3	ఆకాశం	బున పే	ల చుక్క	ల కళల్	పెల్వొల్ల	వోయెన్ సు	మా
4	పాండిత్యం	బునకున్	సదాద	రణముల్	తగ్గంగ	పోపేటి	కిన్
5	సాహిత్యం	బిది క	న్న తల్లి	కడు సే	వించంగ	నీ భాగ్య	మే
6	ప్రారబ్ధం	బిదియే	మీ చేదు	మకటా	తప్పింప	లేడెవ్వ	డున్
7	పద్యంటొ	క్కటి వ్రా	సి వేసి	ప్రతిది	నం పండి	తుండయ్యి	పో

9.3.3 అభ్యాసము (9-c). మ-గణ పదాలకు యతి మైత్రి పొసగే త - గణ పదాలు

క్రింద ఇచ్చిన (మ-గణ) పదాలకు యతి మైత్రి పొసగే (త -గణ) పదాలు వ్రాయండి.



(గమనిక: మ-గణంలోని ప్రథమాక్షరంతో త-గణంలోని ప్రథమాక్షరముతో యతి మైత్రి పొసగవలె.

	మొదటి పదం (మ-గణం)	యతి పొసగే త-గణ పదాలు				ప్రాస కు సరిపోయే మ-గణ పదాలు		
1	విద్యాదా							
2	ఆకాశం							
3	పాండిత్యం							
4	సాహిత్యం							
5	శ్రీవాణీ							

9.3.4 సమాధానము (9-c)

	మొదటి పదం (మ-గణం)	యతి పొసగే త-గణ పదాలు				ప్రాసకు సరిపోయే మ-గణ పదాలు		
1	విద్యాదా	వృక్షంబు	(అ)ర్పించంగ	భీష్మప్ర(తి)		పద్యంబుల్	హృద్యమ్మా	సేద్యంబీ
2	ఆకాశం	ఐశ్వర్య	ఔన్నత్య	ప్రాముఖ్య		ప్రాకారం	శ్రీకారం	అక్రూరుం(డు)
3	పాండిత్యం	ప్రాచీన	పౌరోహి(తుం)	స్వాతంత్ర్య		కౌండిన్యా	చండీయా(గ)	అండాకా(ర)
4	సాహిత్యం	శైలేష	క్షామంబు	జై జై గ(ణే)		ఆహా నా	ఆహింసా (ప్రవృ)	రాహిత్యం
5	శ్రీవాణీ	రేచుక్క	క్లేశంబు	సీతా స్వ		రావే నా	ఈ వీణన్	నా వాలం(బు)

9.3.5 అభ్యాసం (9-d). ఇష్టదైవము



మీ ఇష్టదైవము పైన ఒక ఛందోబద్ధ శార్దూల పద్యం ప్రయత్నించండి.

	1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
	మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
1							
2							
3							
4							

9.3.6 సమాధానము (9-d)

శా. శ్రీమాతా లలితాంబికా శుభ కరీ చిద్రూపి సింహాసి నీ
కామాక్షీ కరుణా రసామృత ఝరీ కాత్యాయనీ మంగళం!
భామా మంగళ సూత్ర రక్షిణి సుసౌభాగ్య ప్రదాయీశ్వరీ
క్షేమైశ్వైర్యద నీకు మంగళము! లక్ష్మీ! మంథెన భ్రాజితే

9.4 శార్దూలవిక్రీడితములు

9.4.1 విఘ్నేశ్వర స్తుతి

విఘ్నేశ్వరా! నిన్నేనమ్మాను. విఘ్నాలను తొలగించి నా భావాలను పద్యరూపములో చక్కగా పొదుపరచేటట్లు చూడు. మాతృభాషసేవానిరతుడనై ఈ పుస్తకమువ్రాసాను. నా చేయి పట్టుకొని నడిపించు.

Hey! Ganesha! Please remove all obstacles and help me turn my thoughts into poems as I write. I am writing this book as a service to my mother tongue Telugu. Please hold my hand and fill my path with light.

శా. శ్రీవిఘ్నేశ్వరనిన్ను నమ్మి తిని నే, ఛేదించి విఘ్నంబులన్
భావంబుల్ బహుసుందరంపు కృతులై వర్ధిల్ల దీవించుమా
సేవాభావము మాతృభాషకని నే చిత్రించితిన్ పొత్తమున్
నీవే నా కయి త్రోవచూప వెలుగుల్ నింపంగ నే వేడితిన్ 103.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
శ్రీవిఘ్నే	శ్వరని	న్ను నమ్మి	తిని నే,	ఛేదించి	విఘ్నంబు	లన్
భావంబుల్	బహుసుం	దరంపు	కృతులై	వర్ధిల్ల	దీవించు	మా
సేవాభా	వము మా	తృభాష	కని నే	చిత్రించి	తిన్ పొత్త	మున్
నీవే నా	కయి త్రో	వచూప	వెలుగుల్	నింపంగ	నే వేడి	తిన్

యతులు: శ్రీ-ఛే; భా-వ; సే-చి; నీ-నిం; ప్రాస: వి-వం-వా-వే.

9.4.2 ఇష్టదైవస్తుతి

అమ్మా! లక్ష్మీ! తెలిసియో తెలియకనో నేను నా బాల్యంలో సరస్వతీ అమ్మవారిని ఉద్దేశించి వ్రాయబడిన “తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్” అనే పద్యాన్ని నీ ముందు నిలబడి ఎప్పుడూ చదివే వాడిని. అందుకేనేమో నాకు సిరిసంపదలతోబాటు చక్కని విద్యను కూడా ప్రసాదించావు. ఇప్పుడు నేను తెలుగు పద్య సాహిత్యపరిరక్షణముకై రచించిన ఈ పుస్తకమునకు హద్దులులేని విజయములను ప్రసాదించుము.

Lordess Maha Lakshmi! In my childhood, with ignorance, I used to chant the poem “Tallee ninnu dalanchi pustakamu chetan” standing before You, not knowing that the poem was rather written addressing Lordess Saraswathi but not You. Perhaps that’s the reason You bestowed me with both wealth and education. Now, kindly bless me again so that I shall succeed with my efforts in saving Telugu poetry.

శా. “తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్” బాల్యమందుండ, నే
వల్లెల్ వేసితి లక్ష్మి! నీ గుడిన ఆ వాణీ స్తుతిన్ మూఢునై,
చల్లంగా విని యిచ్చినావు చదువుల్ సౌభాగ్యముల్ ద్రవ్యముల్;
తల్లైనట్టి తెనుంగు పద్య గరిమన్ దక్కించు యజ్ఞంబులో
ఎల్లల్లేని జయంబులన్ కరుణతో ఈయంగ నే వేడెదన్ 104.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
"తల్లీ ని	న్ను దలం	చి పుస్త	కము చే	తన్" బాల్య	మందుండ,	నే
వల్లెల్ వే	సితి ల	క్ష్మి! నీ గు	డిన ఆ	వాణీ స్తు	తిన్ మూ	ధునై
చల్లంగా	విని యి	చ్చినావు	చదువుల్	సౌభాగ్య	ముల్ ద్రవ్య	ముల్
తల్లైన	ట్టి తెనుం	గు పద్య	గరిమన్	దక్కించు	యజ్ఞంబు	లో
ఎల్లల్లే	ని జయం	బులన్ క	రుణతో	ఈయంగ	నే వేడె	దన్

యతులు: త-తన్; వ-వా; చ-సౌ; త-ద; ఎ-ఈ. ప్రాస: ల్లీ-ల్లె-ల్లం-ల్లై; ల్ల.

9.4.3 జై జవాన్. My salute to soldiers.

సిపాయి దేశరక్షణకొఱకు తన భార్యాపిల్లలను చాలా కాలము వదిలి తన ప్రాణాలను లెక్కించకుండా పోరాడుతాడు. అట్టి త్యాగము ఎన్ని రాశుల సిరులను పోసి ప్రశంసించినా సరితూగదు.

A soldier puts his own life in danger and leaves behind his beloved spouse and children to go to faraway places in order to protect his country. No amount of money and praise could honor such a true patriot.

శా. దేశక్షేమము నెంచి పిల్లలు సతిన్ దీర్ఘంబుగా వీడి యే
మాశింపండు గదా సిపాయి తనదౌ ప్రాణంబు లెక్కించకన్,
తా శక్త్యంతము మేర పోరు సలుపున్ ధర్మంబు జేకూర్చగన్,
రాశుల్ ద్రవ్యములెంత పోసి యిడుచున్ శ్లాఘించినన్ తూగునా! . 105.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
దేశక్షే	మము నెం	చి పిల్ల	లు సతిన్	దీర్ఘంబు	గా వీడి	యే
మాశింపం	డు గదా	సిపాయి	తనదౌ	ప్రాణంబు	లెక్కించ	కన్,
తా శక్త్యం	తము మే	ర పోరు	సలుపున్	ధర్మంబు	జేకూర్చ	గన్,
రాశుల్ ద్ర	వ్యములెం	త పోసి	యిడుచున్	శ్లాఘించి	నన్ తూగు	నా!

యతులు: దే-దీ; ఆ-ప్రా (ప్రాతాది విరామం); తా-ధ; రా- శ్లా. ప్రాస: శ-శిం-శ-శు

9.4.4 భక్తి. విఘ్నరాజంనమో

భక్తుల కోరికల దీర్చి వరాలనొసగే హేరాంబా! రాముడు ధర్మరాజు మొదలైన మహాపురుషులచే పూజలందుకొన్నవాడా, క్రూరుడై ఆకతాయిగా ఉన్న మూషికాసురున్ని అంతము చేసి లోకములో దుఃఖాన్ని నివారించినవాడా, ఇహపరములలో ధన్యతను కూర్చు మంత్రపురిలో నెలకొన్న విఘ్నేశ్వరుడా, నీకు వందనములు.

I pray the almighty Ganesha who fulfills the desires of people, who was prayed by pious people such as Sri Rama and Yudhishtara, who bestows people with prosperity, who killed demon Mushikaasura and protected the universe, who helps achieve success in this world and beyond, who made Manthani as his abode.

శా. హేరంబా కరుణాకటాక్ష వరదా! హే భక్త కామ్యార్థదా
శ్రీరామార్యయుధిష్ఠరాదివినుతా శ్రీరాజ్యలక్ష్మీప్రదా!
క్రూరోద్యుక్తస మూషికాసురహరా లోకార్తి నిర్మూలకా
పారావార కృతార్థ మంత్రపుర వేల్పా విఘ్నరాజా నమో . 106.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
హేరంబా	కరుణా	కటాక్ష	వరదా!	హే భక్త	కామ్యార్థ	దా
శ్రీరామా	ర్యయుధి	ష్ఠరాది	వినుతా	శ్రీరాజ్య	లక్ష్మీప్ర	దా!
క్రూరోద్యు	క్తస మూ	షికాసు	ర హరా	లోకార్తి	నిర్మూల	కా
పారావా	ర కృతా	ర్థ మంత్ర	పుర వే	ల్పా విఘ్న	రాజా న	మో.

యతులు: హే-హే; శ్రీ-శ్రీ; క్రూ-లో; పా-ల్పా. ప్రాస: రం-రా-రో-రా.

కామ్యార్థదా = కోరినవి ఇచ్చువాడు; లక్ష్మీప్రదా = ఐశ్వర్యములను ఇచ్చువాడు; క్రూరోద్యుక్తస = క్రూరభావముతో ఎగిసిపడే గుణముండిన; హరా = అంతముచేసినవాడా; లోకార్తి = ప్రపంచములోని దుఖమును; పారావార = ఇహపర; కృతార్థ = ధాన్యత కూర్చెడి; వేల్పా = ప్రభూ.

9.4.5 స్తోత్రము. శ్రీలక్ష్మి లోకేశ్వరీ.

విష్ణుమూర్తి హృదయములో నెలకొన్న మహాలక్ష్మి! బలహీనులై (దుర్వాసమహాముని శాపముతో) స్వర్గలోక దేవతలు నిన్ను ప్రార్థింపగా నీ కడగంటి చూపులతో వారికి సకల శక్తులను ఇచ్చినావు. ఇటు భూలోకములో నీ భక్తులకు వివిధ రకాలుగా వారి వారి కోరికలను తీరుస్తావు. నీవు నిజముగా సకలలోకములకు దేవతవు.

Hey Mahalakshmi living in the heart of Sri Mahavishnu! With a mere glance of your sight you energized weak devatas (who were cursed by Durvaasa Mahamuni). Here on the earth, you bestow your devotees fulfilling their desires and giving prosperity. You are truly the caretaker of all lokas.

శా. దీనావస్థనదేలి దేవతలు ప్రార్థింపన్, దయామూర్తిపై
కానంగన్ కడగంట నీ కనులతో కల్గెన్ గదా వీర్యముల్;
నానా రీతుల భక్తకోటి కి సదా న్యాయంబుచేకూర్తువే!
శ్రీనారాయణహృద్విలాసరమణీ శ్రీలక్ష్మి లోకేశ్వరీ. 107.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
దీనావ	స్థనదే	లి దేవ	తలు ప్రా	ర్థింపన్, ద	యామూర్తి	పై
కానంగన్	కడగం	ట నీ క	నులతో	కల్గెన్ గ	దా వీర్య	ముల్;
నానా రీ	తుల భ	క్తకోటి	కి సదా	న్యాయంబు	చేకూర్తు	వే!
శ్రీనారా	యణహృ	ద్విలాస	రమణీ	శ్రీలక్ష్మి	లోకేశ్వ	రీ.

యతులు: దీ-ర్థిం; కా-క; నా-న్యా; శ్రీ-శ్రీ. ప్రాస: నా-నం-నా-నా.

కానంగన్ = చూడగానే; వీర్యముల్ = శక్తి; హృద్విలాస రమణీ = హృదయరాణీ.

9.4.6 నీతి. లక్ష్మి త్రికాలేశ్వరీ

కోపములో ఉన్నప్పుడు మాట్లాడినచో ఎన్నో కష్టాలు నష్టాలు వస్తాయి. అలాగే, అత్యంత సంతోషములో ఉన్నప్పుడు దానమివ్వకు; ఇచ్చినచో ధనము చాలా జారవిడుచుకుంటావు. మహాలక్ష్మి! నాకు ఏ వేళలో ఎలా మాట్లాడాలో అలాంటి మాటలు ఇమ్ము.

If you talk while in uncontrolled anger, you will say wrong things and invite troubles and losses. Likewise, don't commit donations when you are in the ocean of happiness; if you do, you may give away even your shirt. Hey Mahalakshmi, kindly give me the skill to control myself and say the right things in anger and happiness.

శా. కోపంబోపకపోని వేళ మదిలో క్రోధాగ్నితో మండుచున్
తాపం బొందుచు నుత్తరంబొసగ పల్నష్టంబు కష్టంబులున్
చూపన్నీవకు దాన శీలతను సంతోషాబ్ధిలోదేలుచున్
ప్రాపున్గూర్చుచు యుక్త వాక్కు లిడుమా లక్ష్మీ త్రికాలేశ్వరీ 108.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
కోపంబో	పకపో	ని వేళ	మదిలో	క్రోధాగ్ని	తో మండు	చున్
తాపం బొం	దుచు ను	త్తరంబి	వగ ప	ల్నష్టంబు	కష్టంబు	లున్
చూపన్నీ	వకు దా	న శీల	తను సం	తోషాబ్ధి	లోదేలు	చున్
ప్రాపున్గూ	ర్చుచు యు	క్త వాక్కు	లిడుమా	లక్ష్మీ త్రి	కాలేశ్వ	రీ

యతులు: కో-క్రో; న్తా- ల్న; న్పూ – 0తో(=న్తో); ప్రా-ల. ప్రాస: పం-పం-ప-పు.

కోపంబోపక = కోపంబు+ఓపక = కోపమును అదుపులో పెట్టుకోలేని సమయములో; తాపంబొందుచు = మనసుదహించుచుండగా; ఉత్తరంబివగ = స్పందించగా; పల్నష్టంబు = పల్ + నష్టంబు = చాలా నష్టము; దానశీలత = దానములు చేసే గుణము; సంతోషాబ్ధిలో = సంతోషసముద్రములో; తేల = తేలుతూ ఉండగా; ప్రాపు = శరణము; యుక్త = సరియగు; త్రికాలేశ్వరీ = భూతభవిష్యద్వర్తమానములకు దేవతా.

9.4.7 కవి వర్యులు శ్రీ గజానన్ తామన్ – సాకేత రామాయణము

శ్రీ గజానన్ గుణవంత రావు తామన్ గారు (మంథని), మీరు చక్కని రామగాధను "సాకేత రామాయణము" అనబడే కావ్యములో హృదయానికి హత్తుకోపోయే కవితలుగా అల్లినారు. ఈ కావ్యమును చదివిన భక్తులకు వారి వారి కోరికలు తీరుతాయి. తెలుగు సాహిత్య సాధకులకు మీ పుస్తకము చక్కని మార్గదర్శకము ఔతుంది.

Sri Gajaanan Gunavanthrao Taman, you have written the story of Rama in your book "Saketha Ramayanam" with a heart- touching poetry. Those who read your book shall be bestowed with their desires. Your book will become an inspiration for those trying to reach new heights in their writing.

శా. సౌమ్యంబౌ రఘురామ గాధ కృతిగా సాకేత నామంబుతో
రమ్యంబొప్పగ వ్రాసితీవు హృదులన్ రంజిల్ల గాజేయుచున్;
కామ్యార్థంబుల నిచ్చి బ్రోచు విలసత్ కావ్యమ్ము భక్తావళిన్ !
గమ్యంబున్ వెస చేర శిష్యులకు మార్గంబౌను మీ పొత్తమున్ 109.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
సౌమ్యంబౌ	రఘురా	మ గాధ	కృతిగా	సాకేత	నామంబు	తో
రమ్యంబొ	ప్పగ వ్రా	సితీవు	హృదులన్	రంజిల్ల	గా జేయు	చున్;
కామ్యార్థం	బుల ని	చ్చి బ్రోచు	విలసత్	కావ్యమ్ము	భక్తావ	ళిన్ !
గమ్యంబున్	వెస చే	ర శిష్యు	లకు మా	ర్గంబౌను	మీ పొత్త	మున్

యతులు: సౌ-సా; ర-రం; కా-కా; గ-ర్గం. ప్రాస: మ్యం-మ్యం-మ్యా-మ్యం.

సౌమ్యం = సాత్వికభావముగల; కృతి = కావ్యములా; రమ్యంబొప్పగ = సౌందర్యముగా; రంజిల్ల = సంతోషపరచ; కామ్యార్థంబులను = కోరిన కోరికలను; విలసత్ = ప్రకాశించు; గమ్యంబున్ = చేరుకోవాలనుకొన్న; వెస = త్వరగా; పొత్తమున్ = పుస్తకము.

9.4.8 దేవతల మొర

ఓ విష్ణుమూర్తీ; శాపగ్రస్తులమై దేవతలము మా చైతన్య సౌందర్య రూపాలను పోగొట్టుకొని నిర్వీర్యులమై ఉన్నాము. బలి చక్రవర్తి స్వర్గ సింహాసనాన్ని ఆక్రమించుకొని మమ్ములను దుఃఖసముద్రములో త్రోచినాడు. నీ ఆశ్రయముకై వచ్చాము. మా పూర్వ వైభవము మాకు కలుగజేసి మమ్ము కాపాడుము.

Hey Maha Vishnu! Having been cursed (by Durvasa Mahamuni) we Devathas lost all our strength, vigor, and are suffering. Then, Bali Chakravarthi, successfully completed (Vishwajeet) yagam and occupied Haven. We Devathas came to you to for rescue. Kindly give our original strength, wealth, vigor, and save us.

శా. శాపగ్రస్తులమైన దేవతలమో సర్వేశ రక్షించు! మా
రూపంబుల్ వికృతంబులయ్యె, బలిరాట్ క్రూరాత్మ యాగమ్ముతో
సోపానంబును వీడె స్వర్గమిదిగో శోకాబ్ధిలో దేలె, నీ
ప్రాపుస్జేరితిమయ్య! పూర్వ విభవమ్మందించుమో మాధవా 110.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
శాపగ్ర	స్తులమై	న దేవ	తలమో	సర్వేశ!	రక్షించు!	మా
రూపంబుల్	వికృతం	బులయ్యె,	బలిరాట్	క్రూరాత్మ	యాగమ్ము	తో
సోపానం	బును వీ	డె, స్వర్గ	మిదిగో	శోకాబ్ధి	లో దేలె,	నీ
ప్రాపుస్జే	రితిమ	య్య పూర్వ	విభవ	మ్మందించు	మో మాధ	వా

యతులు: శా-స; రూ-క్రూ; సో-శో; ప్రా-అం. ప్రాస: ప-పం-పా-పు.

శాపగ్రస్తులమై = శాపమును పొందినవారమై; సర్వేశ=విష్ణుమూర్తీ; వికృతంబునయ్యె = క్షీణించిపోయినవి; బలిరాట్ = బలిచక్రవర్తి; సోపానంబును వీడె = మెట్టునుండి క్రిందికి జారింది; నీ ప్రాపుస్జేరితిమి = నీ ఆశ్రయము చేరినాము; విభవమ్ము = ఐశ్వర్యము.

9.4.9 భక్తి - మంథెన భ్రాజితే

ఓ మంత్రపురి మహాలక్ష్మీ! అమ్మా లలితాంబికా! శుభములనిచ్చుదానా, సర్వావస్థలలో నాతో ఉండుదానా, దయ అనే అమృత ధారవు, స్త్రీల మాంగల్యము కాపాడుదానా, ఐశ్వర్యములను ప్రసాదించుదానా, నీకు మంగళము.

Lalitambika! You are the one Who grants prosperity, Who protects being present in all states of mind (awaken, semi consciousness, and sleeping), Who has eyes that grant wishes with just a glance, Who is kind like a smooth flow of nectar, Who protects a woman's mangalasutra (signifying husband's life), Who bestows people with prosperity, Hey Goddess Manthrapuri Mahalakshmi! Victory to You.

శా. శ్రీమాతా లలితాంబికా శుభ కరీ చిద్రూపి సింహాసి నీ
కామాక్షీ కరుణా రసామృత ఝరీ కాత్యాయనీ మంగళం!
భామా మంగళ సూత్ర రక్షిణి సుసౌభాగ్య ప్రదాయీశ్వరీ
క్షేమైశ్వర్యద నీకు మంగళము! లక్ష్మీ! మంథెన భ్రాజితే 111.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
శ్రీమాతా	లలితాం	బికా శు	భ కరీ	చిద్రూపి	సింహాసి	నీ
కామాక్షీ	కరుణా	రసామ్ము	త ఝరీ	కాత్యాయ	నీ మంగ	ళం!
భామా మం	గళ సూ	త్ర రక్షి	ణి సుపౌ	భాగ్య ప్ర	దాయిశ్వ	రీ
క్షేమైశ్వై	ర్యద నీ	కు మంగ	ళము! ల	క్ష్మీ! మంథ	న భ్రాజి	తే

యతులు: శ్రీ-చి; కా-కా; భా-భా; క్షే-క్ష్మీ; ప్రాస: మా-మా-మా-మై.

శుభకరీ = శుభములు చేయుదానా; చిద్రూపి= జాగ్రత్, స్వప్న, సుషుప్తు అన్ని రూపాలలో నాలో ఉన్న దానా; కామాక్షి = చూపులతోనే కోరిన కోరికలను తీర్చుదానా; భ్రాజితే = ప్రకాశించుదానా.

9.4.10 Happy New Year.

[40]పోయిన సంవత్సరముకు స్వేఛ్ఛను ఇచ్చి శుభము పలుకుచూ క్రొత్తసంవత్సరము వచ్చినది. నిర్మలమైన మనసులతో మిత్రులము ఇచ్చట మా మధ్య ప్రేమభావాలు పెంపొంద కోరుతూ చేరాము. మేముచేసే పనులలో మాకు చక్కని ఆసక్తి, కావలసిన జ్ఞానము, పనిని చేయగలిగే శక్తిని మాకు ఇమ్ము. మాలోని దోషములను తీయుము. అల్పమైన విలువలేని ఆలోచనలను తొలగించుము. నీకు మేమిచ్చే పుష్ప గుఛ్ఛాలను స్వీకరించి మాకు ఎనలేని సౌఖ్యములను ప్రసాదించుము.

Auspicious New Year arrived saying good bye to the previous year. We friends got together here in the pursuit of love, happiness and success. Kindly bestow us with determination to achieve things in our lives, as well as knowledge and ability to accomplish them. Kindly stop us from getting preoccupied with simple little things and remove imperfections within us so we can focus on significant matters. Please accept this bouquet of flowers and bless us with prosperity.

శా. స్వేఛ్ఛన్స్వేయ గతమ్ము నూతన శుభాశీస్సిన వర్షంబహో,
స్వచ్ఛంబౌ నిజమిత్ర బృందమిట నిన్ సౌజన్యమర్థింపగా,
ఇఛ్ఛాజ్ఞానక్రియాదిశక్తులధికంబీయమ్మ కామేశ్వరీ,
తుఛ్ఛంబౌ లఘుచింతనల్ తొలగనీ, దోషంబులన్ వీడ పూ
గుఛ్ఛంబుల్ కయిసేసి కొల్చెదను చేకూర్చంగ వే సౌఖ్యముల్ 112.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
స్వేఛ్ఛంబౌ	య గత	మ్ము నూత	న శుభా	శీస్సిన	వర్షంబ	హో
స్వచ్ఛంబౌ	నిజ మి	త్ర బృంద	మిట నిన్	సౌజన్య	మర్థింప	గా,
ఇఛ్ఛాజ్ఞా	న క్రియా	ది శక్తు	లధికం	బీయమ్మ	కామేశ్వ	రీ,
తుఛ్ఛంబౌ	లఘుచిం	తనల్ తొ	లగనీ,	దోషంబు	లన్ వీడ	పూ
గుఛ్ఛంబుల్	కయిసే	సి కొల్చె	దను చే	కూర్చంగ	వే సౌఖ్య	ముల్.

యతులు: స్వే-శీ; స్వ-సౌ; ఇ-బి; తు-దో; గు-కూ. ప్రాస: ఛ్ఛ; చ్ఛం; ఛ్ఛా; ఛ్ఛం; ఛ్ఛం

స్వేఛ్ఛన్స్వేయ గతమ్ము = జరిగిపోయిన కాలానికి స్వస్తి చెప్పగా; స్వచ్ఛంబౌ = నిర్మలమైన; సౌజన్యము = కలిసిమెలసి ఉండడము; అర్థింపగా = ప్రార్థింపగా; ఇఛ్ఛాజ్ఞానక్రియాది = ఆసక్తి, జ్ఞానము, చైతన్యం, మొదలయిన; కామేశ్వరీ = కోరిన కోరికలను తీర్చే మహాలక్ష్మీ; తుఛ్ఛము = అల్పమయిన విలువలేని = కొఱగాని; లఘు = చిన్న చిన్న; చింతన = ఆలోచనలు; గుఛ్ఛంబులు = పూలగుత్తులు.

[40]ఈ పద్యమును నేను వాషింగ్టన్ డి.సి. లో 2016 నూతన సంవత్సర వేడుక సందర్భంలో వ్రాసి సభలో ఆత్మీయులకు వినిపించింది. వచ్చే నూతన సంవత్సరానికి మీరూ ఇలాంటి పద్యము వ్రాసి ఒక కవిగా లేక కవయిత్రిగా గుర్తింపు తెచ్చుకొనండి.

9.4.11 భక్తి – దుర్గామాత

అనేకములైన ఉదయిస్తున్న సూర్యులను ప్రోగుచేసి మిరుమిట్లుగొలిపే క్రాంతితో, అనంతమైన పరమశివుని శక్తికి క్రోటి రేట్లు ఎక్కువ శక్తిని ఉపయోగిస్తూ ఆత్మీయతను మంచి వారికి మరియు భయమును దుర్మార్గులకు అమృత స్వరూపిణియైన దుర్గ తెచ్చినది. ఇక ప్రపంచమంతా ఆనందమే.

Goddess Durga came to the earth with a shine of a thousand rising suns put together, and with a power a million times more intense than that of Lord Siva. She, brought terror to the evil and mother's love to the good. Now only happiness prevails in the universe.

శా. ఉద్యద్భానుల వేలగూర్చి భువికై ఉద్దండ తేజంబుతో
సద్యోజాతుని శక్తి కోట్ల తడవల్ సంధానముస్జేయుచున్,
హృద్యంబున్ వరధాత్రిగా సుజనుకున్భీతిన్ దురాత్మాళికై,
ఆద్యంతామృతదుర్గ తెచ్చె! ఇల నిత్యానంద సౌభాగ్యమే! 113.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
ఉద్యద్భా	నుల వే	లగూర్చి	భువికై	ఉద్దండ	తేజంబు	తో
సద్యోజా	తుని శ	క్తి కోట్ల	తడవల్	సంధాన	ముస్జేయు	చున్,
హృద్యంబున్	వరధా	త్రిగా సు	జనుకు	న్భీతిన్ దు	రాత్మాళి	కై
ఆద్యంతా	మృతదు	ర్గ తెచ్చె!	ఇల ని	త్యానంద	సౌభాగ్య	మే!

యతులు: ఉ-ఉ; స-సం; హృ – న్భీ; ఆ-త్యా; ప్రాస: ద్య-ద్యో-ద్యం-ద్యం.

ఉద్యద్భానుల = ఉదయించుచున్న సూర్యుల; వేల గూర్చి = అనేకముగా ప్రోగుచేసి; ఉద్దండ తేజంబు = మిరిమిట్లుగొలిపే తేజస్సుతో; సద్యోజాతుని = శివుని; సంధానమున్ చేయుచున్ = ప్రయోగిస్తూ; హృద్యంబున్ వరధాత్రిగా సుజనులకు = ఆత్మీయత భూమాతగా మంచివారికి; భీతిన్ దురాత్మాళికిన్ = దుర్మార్గులకు భయమును.

9.4.12 భక్తి – గారెల్ బూరెల్

కుచేలుడిచ్చిన చారెడటుకులకే సంతోషపడి శ్రీకృష్ణుడు కుచేలుని దరిద్ర్యమును నిర్మూలించి అతనికి సకల భోగభాగ్యాలను ప్రసాదించాడు. కాని నేను మిక్కిలి ఆసక్తితో గారెలు బూరెలు పాయసము నైవేద్యము పెడుతున్నా నా మ్రొక్కులను తీర్చడము లేదు. నా పూజలో లోపమేమున్నదో నీవే చెప్పుము మహా లక్ష్మీ.

Just for offering a handful of flattened rice, Sri Krishna gave instant prosperity to Kuchela. But, I am offering lots of sweet and hot naivedyamu and He never fulfills my desires. Mahalakshmi, please tell me the flaw in my prayers.

శా. దారిద్ర్యంబును పారద్రోలి సకలార్థంబా కుచేలాప్తుకున్
చారెండే అటుకుల్ గ్రహించి హరి; తాన్ నా మ్రొక్కు దీర్చండు నేన్
గారెల్బూరెలు పాయసంబు నిరతిన్ నైవేద్య మర్పించినన్!
శ్రీరంగార్చన లోన లోపమెచటో శ్రీలక్ష్మి చూపించవే. 114.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
దారిద్ర్యం	బును పా	రద్రోలి	సకలా	ర్థంబా కు	చేలాప్తు	కున్
చారెండే	అటుకుల్	గ్రహించి	హరి; తాన్	నా మ్రొక్కు	దీర్చండు	నేన్
గారెల్బూ	రెలు పా	యసంబు	నిరతిన్	నైవేద్య	మర్పించి	నన్!
శ్రీరంగా	ర్చన లో	న లోప	మెచటో	శ్రీలక్ష్మి	చూపించ	వే.

యతులు: దా-ర్థం; న్చా-నా; న్గా-నై; శ్రీ-శ్రీ. ప్రాస: రి-రెం-రె-రం.

సకలార్థంబు = కోరుకొన్నవన్నీ; కుచేలాప్తుకున్ = ఆప్తుడైన కుచేలునికి; నిరతిన్ = మిక్కిలి ఆసక్తితో; శ్రీరంగార్చన = విష్ణు పూజ.

9.4.13 ప్రార్థన - పాళీ యాటయె లక్ష్మి!

దేనినైనా చూడాలంటే పైకి ఉన్న రెండు కండ్లు మాత్రమే చాలు. కాని దానిలో ఉన్న అంతరార్థాన్ని గ్రహించాలంటే మన లోపలనున్న జ్ఞాననేత్రము అవసరము. అజ్ఞానముతో చిన్న పాపడు పాముతో చెలగాడినట్టు అయ్యో! పెద్దలు జ్ఞానరహితులై పాపముతో ఆడుకుంటారే. ఈ జీవన విధానము ఒక పాములు నిచ్చెనలతో గూడిన ఆట కదా! మహా లక్ష్మి, జ్ఞానప్రదా, నీవే మాకు సరియైన జ్ఞానాన్ని ఇచ్చి రక్షించాలి తల్లీ.

Just eyes are adequate to see something; however, to understand the same thing we need wisdom. Like a small child playing with a snake, adults commit sins unknowingly. This life is like the “Vaikuntha Pali” or “Snakes and Ladders” game with ladders to climb up and snakes to bring down with the right or wrong steps. Hey Lordess Mahalakshmi! Kindly give us the necessary wisdom and save us.

[41]శా. చూడంగోరిన మాత్రకైన కనులే చూడంగ చాలున్గదా
చూడన్ మర్మములన్న మానసికచక్షుల్ గావలెన్, పాముతో
బాలుండాడెడి రీతి పెద్దలకటా పాపక్రియల్ జేతురే,
పాళీయాటయె జీవనమ్ము! కమలా! పాలించు జ్ఞానప్రదా 115.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
చూడంగో	రిన మా	త్రకైన	కనులే	చూడంగ	చాలున్గ	దా
చూడన్ మ	ర్మముల	న్న మాన	సికచ	క్షుల్ గావ	లెన్, పాము	తో
బాలుండా	డెడి రీ	తి పెద్ద	లకటా	పాపక్రి	యల్ జేతు	రే,
పాళీ యా	టయె జీ	వన మ్ము	కమలా!	పాలించు	జ్ఞానప్ర	దా

యతులు: చూ-చూ; చూ-క్షుల్; బా-పా; పా-పా. ప్రాస: డం-డన్-లుం-ళీ.

మర్మము = దాగి ఉన్న సత్యము; మానసికచక్షుల్ = మనో (జ్ఞాన) నేత్రము; పాళీయాట = నిచ్చనలు పాములతో కూడియున్న పరమపద సోపాన పటము ఆట; కమలా = లక్ష్మీ; పాలించు = రక్షించు; జ్ఞానప్రదా= జ్నానమునిచ్చు తల్లి.

9.4.14 భక్తి. వీరా! శ్రీ రఘువంశరత్న మకుటా!

రారా! ఓ శ్రీరామ చంద్రా! శ్రేష్ఠమైన రఘువంశమునకే రత్నకిరీటమైన వీరుడా! సర్వవేదములను తెలిసినవాడా! రావణ కుంభకర్ణాది రాక్షస సముద్రాన్ని నిర్మూలించడానికి వైరము పెంచుకున్నవాడా! లక్ష్మణ ఆంజనేయులతో స్తుతింపబడెడి వాడా! మహాసాధ్వి సీతమ్మకు ప్రియుడా! రామకృపాసముద్రుడా! కరుణతో మమ్ము కాపాడరారా!

[41]అభేదప్రాస ఉపయోగము గమనించండి - ప్రాస: డం-డన్-లుం-ళీ. ఇలా వాడితే పద్యము సులువుగా వ్రాయడములో ఉపయుక్తమౌతుంది.

Hey Lord Rama! You are truly a diamond-studded crown for the renowned Raghu family heritage. You are the One who knows the Vedas inside-out, One who abolished infinitely numbered demons such as Rawana and Kumbhakarna; You are Vishnu, You are the one being praised by the great Lakshmana and Hanuman, and You are the one being loved by the pious Sita who is an incarnation of Goddess Sri Mahalakshmi; You are known for unlimited kindness; please protect us.

శా. వీరా! శ్రీ రఘువంశరత్న మకుటా! వేదాంతవిజ్ఞానధీ
సారా! రావణకుంభకర్ణ బహుదుస్స్వాధ్యక్షపాటంతకా!
శౌరీ! లక్ష్మణవాయుపుత్ర వినుతా సాధ్వీమహీజాప్రియా!
రారా! రామదయాకృపాబ్ధి! కరుణన్ రక్షించి మమ్మేలరా. 116.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
వీరా! శ్రీ	రఘువం	శ రత్న	మకుటా!	వేదాంత	విజ్ఞాన	ధీ
సారా! రా	వణకుం	భకర్ణ	బహు దు	స్స్వాధ్యక్ష	పాటాంత	కా
శౌరీ! ల	క్ష్మణ వా	యుపుత్ర	వినుతా	సాధ్వీ మ	హీజా ప్రి	యా
రారా! రా	మ దయా	కృపాబ్ధి	కరుణన్	రక్షించి	మమ్మేల	రా.

యతులు: వీ-వే; సా-స్వా; శౌ-స్వా; రా-ర. ప్రాస: రా-రా-రీ-రా.

శ్రీ రఘువంశ రత్న మకుటా = శ్రేష్ఠమైన రఘువంశమునకు రత్నకిరీటం వంటివాడా; వేదాంతవిజ్ఞానధీసారా = వేదములు సర్వము తెలిసినవాడా; క్షపాటాంతకా = రాక్షసులను అంతము చేసినవాడా; శౌరీ=నారాయణా; వాయుకుమార = హనుమ; వినుతా = స్తుతించబడెదివాడా; సాధ్వీ = పతివ్రత; మహీజ = భూమినుండి పుట్టిన సీత; అబ్ధి = సముద్రుడు.

9.4.15 రంగి సత్యనారాయణ సంస్కృతాంధ్ర కవి

[42]శిష్యా! సత్యనారాయణా! సంస్కృతాంధ్ర బాషాకోవిదుడా! నేను సూచించిన స్వల్పమైన దోషములను అతి నమ్రతతో మరియు పట్టుదలతో సరిచేసుకుంటూ తెలుగు ఛందస్సును గబగబా నేర్చుకొంటున్నావు. నీ కవిత్వనైపుణ్యత ఆనందకరము. అశేషమైన కవిత్వాలను మరియు కావ్యాలను నీవు వ్రాయుమని దీవిస్తున్నాను.

Satyanarayana! You are an outstanding scholar in both Sanskrit and Telugu languages, you are correcting the errors I am pointing out to you sincerely with tremendous dedication and determination and quickly learning Telugu chandassu. Your Telugu poetry is exemplary. My hearty blessings are always with you while you write beautiful Telugu poems and write books.

శా. దోషంబుల్ సవరించితీవు ధృతితో, తూచంగ నే భూసురా
భేషై ఒప్పెను నీ కవిత్వ పటిమల్, వీక్షింప నానందమే!
భాషా భూషణ! సంస్కృతాంధ్ర కవి రూపా సత్యనారాయణా!
శ్లేషప్రస్తుతకావ్యముల్ కవనముల్ సేయంగ నా దీవెనల్. 117.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

[42]నేను "మంథని పీపుల్ పద్య సాధన వాట్సప్ బృందం" ను స్థాపించి ఎందరికో ఛందస్సు నేర్పగలగడానికి మూల కారణమైన సంస్కృతాంధ్ర పండితుడు, నా ప్రియశిష్యుడు బ్ర. శ్రీ. రంగి సత్యనారాయణ గారు, నేను సూచించిన ఛందోదోషాలను అతి శ్రద్ధతో సరిచేసుకొన్నప్పుడు నేను సంతసించి ఆయన పైన వ్రాసిన పద్యం. పద్యములో సత్యనారాయణ అని రావాలి. (రూ)పా సత్యనారాయణా త-త-గ గణాలు కలిసేటట్టు పద్యాని వ్రాసాను. పరిశీలించండి.

మ / UUU	స / IIU	జ / IUI	స / IIU	త / UUI	త / UUI	గ / U
దోషంబుల్	సవరిం	చితీవు	ధృతితో,	తూచంగ	నే భూసు	రా
భేషై ఒ	ప్పెను నీ	కవిత్వ	పటిమల్,	వీక్షింప	నానంద	మే!
భాషా భూ	షణ! సం	స్కృతాంధ్ర	కవి రూ	పా సత్య	నారాయ	ణా!
శ్లేషప్ర	స్తుతకా	వ్యముల్ క	వనముల్	సేయంగ	నా దీపె	నల్.

యతులు: దో-తూ; భే-వీ; భా-పా; శ్లే-సే. ప్రాస: షం-షై-షా-ష.

ధృతితో: పట్టుదలతో; పటిమ = నైపుణ్యత.



10. మత్తేభవిక్రీడిత పద్యము

ఈ వారం నేర్చుకొనేది మత్తేభావిక్రీడిత పద్యము. ఈ పాఠం చదివి, అభ్యాసాలను సాధన చేసినతరువాత మీరు ఏం నేర్చుకుంటారు?

- మత్తేభ పద్య లక్షణాలు.
- యతిప్రాసలు సులువుగా కలపడానికి – చిట్కాలు
- శార్దూలపద్యం వ్రాయడం సులువుగా వస్తే దాన్ని ఆసరాగా తీసుకొని మత్తేభ పద్యం ఎలా వ్రాయడం
- ఛందోబద్ధమైన మత్తేభ పద్యం వ్రాయడం.

10.1 మత్తేభవిక్రీడిత పద్యలక్షణాలు

పద్యస్థాయిలో నియమాలు:

- 4 పాదాలుఉంటాయి.
- ప్రాస నియమము కలదు. ప్రాసయతి చెల్లదు.

పాదస్థాయిలో నియమాలు:

- ప్రతి పాదంలో వరుసగా స-భ-ర-న-మ-య-వ గణాలుంటాయి.
- యతి నియమము కలదు. యతిస్థానము 14 వ అక్షరం

10.2 మత్తేభవిక్రీడిత పద్య విశ్లేషణ

ఒక మత్తేభ పద్యాన్ని మీకు విశ్లేషణ చేసి అందులో పద్యలక్షణాలను ఎలా పెట్టానో విపులీకరిస్తాను.

మ. ఉడుతే కొండలు బండలన్ కదిపి యే యుద్ధంబుగావించె, రా
ముల స్వచ్ఛంబగు వేలిముద్రల గొనెన్ మోయంగ వేజన్మలన్
బుడుతండో మరి ఆఢ్యుడో అనకనే బ్రోచున్ పరబ్రహ్మ, నన్
కడుభక్తిన్ ఫలపుష్పతోయ యుతమౌ కార్యంబు సేయించవే.

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
స/ IIU	భ/ UII	ర/ UIU	న/ III	మ/ UUU	య/ IUU	వ/ IU
ఉడుతే	కొండలు	బండలన్	కదిపి	యే యుద్ధం	బుగావిం	చె, రా
ముల స్వ	చ్ఛంబగు	వేలిము	ద్రల గొ	నెన్ మోయం	గ వేజ	న్మలన్
బుడుతం	డో మరి	ఆఢ్యుడో	అనక	నే బ్రోచున్	పరబ్ర	హ్మ, నన్
కడుభ	క్తిన్ ఫల	పుష్పతో	య యుత	మౌకార్యం	బు సేయిం	చవే

యతి: 1వ పాదము: ఉ, యు; 2వ పాదము ము-మో; 3 వ పాదము బు-బ్రో; 4 వ పాదము క-కా.

ప్రాస: డు-ల- డు-డు

ఇంకనొక మత్తేభపద్యం విశ్లేషణ చేసి దానిలో పద్యలక్షణాలను ఎలా పొందుపరచానో వివరిస్తాను. శ్రద్ధగా పరిశీలించండి.

మ. చదువుల్ సింధువు లోతుగా చదివినన్, శాస్త్రంబులన్నేర్చినన్,
పదిమందిన్ గని భీతినొంది పలుకుల్ పారంగ లేకున్న నె
వ్విధి సాధించగలండె? మేటి పలు సంపేద్యంబులున్ వ్యర్థముల్!
చదువే చాలదు లక్ష్మి! నాకునిడుమా శౌర్యప్రతాపంబులన్

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
చదువుల్	సింధువు	లోతుగా	చదివి	నన్ శాస్త్రం	బులన్నే	ర్చినన్
పదిమం	దిన్ గని	భీతినొం	ది పలు	కుల్ పారం	గ లేకు	న్న నె
వ్విధి సా	ధించగ	లండె? మే	టి పలు	సంపేద్యం	బులున్ వ్య	ర్థముల్
చదువే	చాలదు	లక్ష్మి! నా	కునిడు	మా శౌర్య	ప్రతాపం	బులన్.

యతులు: చ-శా; ప-పా; వ్వి-పే; చ-శౌ. ప్రాస: దు-ది-ధి-దు.

10.3 మత్తేభవిక్రీడిత పద్య నిర్మాణము

మత్తేభవిక్రీడిత పద్యపాదము స-భ-ర-న-మ-య-వ గణయుక్తమై 20 అక్షరాలతో ఉంటుంది. శార్దూల పద్యము వలె మత్తేభ పద్యము గూడా వ్రాయడం కష్టమని చాలా మంది అంటూ ఉంటారు. మీరు మత్తేభ పద్యములను గమనిస్తే వాటిలో పొల్లు అక్షరాలు, దీర్ఘములతోనున్న పదాలు, సంయుక్తాక్షరాలున్న పదాలు, మరియు సంస్కృత తత్సమతద్భవ పదాలు ఎక్కువగా కనబడతావి. మీరు మత్తేభ పద్యములు వ్రాస్తునప్పుడు కూడా సాధ్యమైనంత వరకు అలాంటి పదాలను వాడితే పద్యము అల్లడము సులభమౌవుతుంది.

మత్తేభ పద్యాలను వ్రాసేముందు వాటిలో వాడే గణాల పై అవగాహన సంపాదించుకోవాలి. కొన్ని ప్రశ్న లిస్తాను. అవి సాధించే ప్రయత్నం చేయండి.

10.3.1 అభ్యాసం (11-a). స-భ-ర-న-మ-య-వ గణాలకు సరిపడే పదాలు వ్రాయండి.



క్రింద ఇచ్చిన గణాలకు సరిపడే పదాలు లేక పదభాగాలు వ్రాయండి.

స/ IIU	అరయన్	?	?	?	?
భ/ UII	విద్య వి(వేక)	?	?	?	?
ర/ UIU	పద్యగ(ద్యము)	?	?	?	?
న/ III	జనక	?	?	?	?
మ/ UUU	విద్యాబు(ద్ధు)	?	?	?	?
య/ IUU	పరీక్షల్	?	?	?	?
వ/ IU	ఎలా	?	?	?	?

10.3.2 సమాధానము (11-a)

స/ IIU	అరయన్	సమయ(స్ఫూర్తి)	కవితల్	గురువుల్	(అ)మెరికా
భ/ UII	విద్యలు	పద్యము	ప్రాణము	భక్తి ప్ర(పత్తి)	లండను
ర/ UIU	పద్యముల్	ప్రాణముల్	లక్ష్మణా	రామచం(ద్ర)	క్యాలిఫో(ర్ని య)
న/ III	జనక	కలము	హనుమ	హరిణ(ము)	టిబెటు
మ/ UUU	విద్యాబు(ద్ధు)	పారంబుల్	పద్యంబుల్	శ్రీరాముం(డు)	న్యూ ఢిల్లీ
య/ IUU	పరీక్షల్	హరీశుం(డు)	వరంగ(ల్లు)	సమానం	(హై)దరాబా(దు)
వ/ IU	ఎలా	బలం	శ్రమం	(ప్రా)ణముల్	(కె)నడా

10.3.3 అభ్యాసము (11-b). యతి పట్టింపు లేకుండా



యతి పట్టింపు లేకుండా మత్తేభపద్య పాదాలను పూరించండి.

	స/ IIU	భ/ UII	ర/ UIU	న/ III	మ/ UUU	య/ IUU	వ/ IU
1	శ్రవణా	నందము	చేసిచూ	పితివి	కర్ణంబుల్	ప్రసన్నం	?
2	పిలవం	గన్ పలు	కేడివా	డు గదా	సీతా వ	ల్లభుం?	?
3	గురువుల్	చెప్పెడి	విద్యల	న్నియును	సంకో?	?	?
4	చదువుల్	చెప్పెటి	వారలె	ల్ల గురు	?	?	?
5	కరుణన్	ప్రాణము	తీసి తా	టక?	?	?	?
6	కవితల్	రోజుకు	నొక్కటై	నను ?	?	?	?
7	కసితో	భీముడు	?	?	?	?	?
8	పరమా	నందము	?	?	?	?	?
9	భజనల్	?	?	?	?	?	?
10	జలజా	?	?	?	?	?	?

10.3.4 సమాధానము (11-b)

యతి పట్టింపు లేకుండా

మత్తేభపద్య పాదాలను వ్రాయండి.

	స/ IIU	భ/ UII	ర/ UIU	న/ III	మ/ UUU	య/ IUU	వ/ IU
1	శ్రవణా	నందము	చేసిచూ	పితివి	కర్ణంబుల్	ప్రసన్నం	బయెన్
2	పిలవం	గన్ పలు	కేడివా	డు గదా	సీతా వ	ల్లభుండా	జగత్
3	గురువుల్	చెప్పెడి	విద్యల	న్నియును	సంకోచం	బు లేకుం	డ నే
4	చదువుల్	చెప్పెటి	వారలె	ల్ల గురు	వుల్ పూజ్యుల్	గదా భూ	సురా
5	కరుణన్	ప్రాణము	తీసి తా	టకకు	మోక్షంబి	చ్చె రాముం	డటన్
6	కవితల్	రోజుకు	నొక్కటై	నను మ	నో భావం	బు లన్ చా	టుచున్
7	కసితో	భీముడు	చంపిపే	సె కురు	ముఖ్యున్ మ	ల్ల యుద్ధం	బునన్
8	పరమా	నందము	నీదు ద	ర్శనము	సీతారా	మ బ్రోవం	గరా
9	భజనల్	జేయుము	నోరు చే	తులును	నొవ్వంగా	హరించే	రగన్
10.	జలజా	క్షుండు మ	హా కృపా	బ్ధి యగు	సీతారా	ము డిచ్చెన్	వరం

10.3.5 అభ్యాసము (11-c). స-గణ పదాలకు యతి మైత్రి పొసగే మ-గణ పదాలు.



క్రింద ఇచ్చిన (స-గణ) పదాలకు యతి మైత్రి పొసగే మ-గణ పదాలు మరియు ప్రాస కుదిరే స-గణ పదాలు వ్రాయండి.

గమనిక: యతి మైత్రి మ-గణంలోని ద్వితీయాక్షరంతో.

మొదటి పదం (స - గణం)	యతి మైత్రితో వాడ గలిగే మ - గణ పదం			ప్రాస కు సరిపడే స - గణ పదం		
శ్రవణా	ప్రారంభం	?	?	పవనా(కృతి)	?	?
పిలవం	తాపీగా	?	?	గెలవం(గన్)	?	?
గురువుల్	నీ క్రోపాగ్ని	?	?	పరుగుల్	?	?
జలజా	రాజాజ్ఞన్	?	?	మలినం(బాయె)	?	?
స్ఫటికా(కృతి)	రా! ప్రాటల్	?	?	పటిమన్	?	?
ధ్వజనీ	నా త్రాతల్	?	?	భజియిం(చి)	?	?

10.3.6 సమాధానము (11-c)

మొదటి పదం (స - గణం)	యతిమైత్రితో వాడ గలిగే మ - గణ పదం			ప్రాసకు సరిపడే స - గణ పదం		
శ్రవణా	ప్రారంభం	ఆశాజ్యో(తి)	అప్పైశ్వ(ర్యం)	పవనా(కృతి)	(భా)గవతం	రవి లే
పిలవం	తాపీగా	తబ్బిబ్బై	సర్వేశున్	కడపల్	కలుములల్	?
గురువుల్	నీ క్రోపాగ్ని	సంక్షోభంబు	(ఆ) ముంగుర్లన్	పరుగుల్	వరిముల్లు	సిరినిన్
జలజా	రాజాజ్ఞన్	వృక్షంబుల్	సంజాతుం(డు)	మలినం	పడిపో(యె)	కళలన్
స్ఫటికా	రా! ప్రాటల్	ఇష్టాయి(ష్ట)	సంవాదంబు	పటిమన్	ఇటుచూ	షట్కా
ధ్వజనీ	నా త్రాతల్	పాపాత్ముం(డా)	మంత్రంబ(ప్పుడు)	భజియిం(చి)	సృజనా	రజనీ

10.3.7 అభ్యాసం (11-d). ఇష్టమైన అంశం పైన ఒక ఛందోబద్ధ మత్తేభవిక్రీడిత పద్యం ప్రయత్నించండి.



మీకు ఇష్టమైన అంశం పైన ఒక ఛందోబద్ధ మత్తేభవిక్రీడిత పద్యం ప్రయత్నించండి.

	1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
	స/ IIU	భ/ UII	ర/ UIU	న/ III	మ/ UUU	య/ IUU	వ/ IU
1							
2							
3							
4							

10.3.8 సమాధానము (11-d)

క్రింది పద్యాని నా చిన్ననాటి తెలుగు పద్య గురువైన కీ.శే. శ్రీ రావికంటి రామయ్య ఉపాధ్యాయుల గురించి వ్రాసాను. నగ్నసత్యాలు, గౌతమేశ శతకం, కన్యకా పరమేశ్వరి శతకం, ఇందిరా విజయ గీతి, మొదలైన పద్య రచనలు చేసి కవిరత్న, మంత్రకూటవేమన, మొదలగు బిరుదులందుకున్నారు. అలాంటి గొప్పకవికి తన స్వగ్రామమైన మంథనిలో విగ్రహావిష్కరణ చేసిన సందర్భంలో నేను వ్రాసిన ఒక పద్యం.

ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఛందోబద్ధ పద్యాలు వ్రాసి కవి కవియత్రులు ప్రజలకు మనోరంజనం గావించాలి. ఛందోబద్ధ పద్యాలు పదికాలాలుంటాయి.

ఈ పద్యములో తప్పనిసరి ఉండవలసిన పదాలు: **కవి, పద్య, రావికంటి రామయ్య.**

ఇక్కడ "కవి" మరియు "పద్య" పదాలు ఎక్కడో ఒక చోట పెట్టవచ్చు. కాని, **రావికంటి రామయ్య** = UIUIUUI = ర-య-ల గణాలు ఎటూకాకుండా ఉన్నాయి. మరి ఎలా? "రావికంటి" మరియు "రామయ్య" మధ్య "కుల విఖ్యాతార్య" అని పెట్టి "రావికంటి వంశంలోనే సుప్రసిద్ధా అనే భావాన్ని తీసుకొనివచ్చాను.

రావికంటి కుల విఖ్యాతార్య రామయ్య = ర-న-మ-య-ల వచ్చేటట్టు చూసి చివరన "నీ" పెట్టి స-భ-ర-న-మ-య-వ చేసాను.

మ. **కవిరత్నా** గురు **రావికంటి** కుల విఖ్యాతార్య **రామయ్య**, నీ
కవితా సౌరభ చందనమ్మ్మమరె సంస్కారంబు **పద్యంబులన్**
భువి సాహిత్య కవుల్ చరింతురిట నీ పూబాట కీర్తించుచున్
ధ్రువతారాకృతి నీ యశస్సు వెలుగున్ లోకంబు నిన్ మెచ్చగా

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
స	భ	ర	న	మ	య	వ
క వి ర	త్నా గు రు	రా వి కం	టి కు ల	వి ఖ్యా తా	ర్య రా మ	య్య నీ
క వి తా	సౌ ర భ	చం ద న	మ్మ మరె	సం స్కా రం	బు పద్యం	బు లన్
భు వి సా	హి త్య క	వుల్ చరిం	తు రి ట	నీ పూ బా	ట కీ ర్తిం	చు చున్
ధ్రు వ తా	రా కృ తి	నీ య శ	స్సు వె లు	గున్ లో కం	బు నిన్ మె	చ్చగా

మీకు ఇష్టమైన అంశం పైన ఒక ఛందోబద్ధ మత్తేభవిక్రీడిత పద్యం ప్రయత్నించండి.

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
స/ IIU	భ/ UII	ర/ UIU	న/ III	మ/ UUU	య/ IUU	వ/ IU

10.4 మత్తేభవిక్రీడిత పద్యకవనము

10.4.1 కీ.శే. రావికంటి రామయ్య కవి. దేశంబు నిన్ మెచ్చగా

[43]రావికంటి వంశజుడా! కవిరాత్నా! ప్రసిద్ధిగాంచిన ఉపాధ్యాయుడా! రామయ్యా! శ్రీగంధములాంటి నీ కవిత్వము పద్యాసాహిత్య ప్రపంచాన్ని పరిమళాలతో అద్దినది. కవులు నిన్ను కీర్తిస్తూ నీవు వేసిన పూవులబాటలో నడుస్తారు. యావద్భారతదేశము నిన్ను మెచ్చుచుండగా ధ్రువతారపై యశస్సు అనే కాంతితో మెరుస్తూ కలకాలము నిలువుము.

Ramayyaa! Hailed from Ravikanti family, a renowned teacher, the fragrance from your poetry is decorating and elevating the stature of the poetic world. Aspiring poets will follow the path you laid out with flowers, praising your contribution to the Telugu literature. Shine forever like the star "Dhruva" up above the earth shedding effulgence of fame whilst the whole world praises you.

మ. కవిరత్నా గురు రావికంటి కుల విఖ్యాతార్య రామయ్య, నీ
కవితా సౌరభ చందనంబమరె సంస్కారంబు పద్యంబులన్
భువి సాహిత్య కవుల్ చరింతురిట నీ పూబాట కీర్తించుచున్
ధ్రువతారాకృతి నీ యశస్సు వెలుగున్ లోకంబు నిన్ మెచ్చగా 118.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
కవిర	త్నా గురు	రావికం	టి కుల	విఖ్యాతా	ర్య రామ	య్య, నీ
కవితా	సౌరభ	చందనం	బమరె	సంస్కారం	బు పద్యం	బులన్
భువి సా	హిత్య క	వుల్ చరిం	తురిట	నీ పూబా	ట కీర్తిం	చుచున్
ధ్రువతా	రాకృతి	నీ యశ	స్సు వెలు	గున్ లోకం	బు నిన్ మె	చ్చగా

యతులు: క-ఖ్యా; క-స్కా; భు-పూ; ధ్రు=లో. ప్రాస: వి-వి-వి-వ.

రావికంటి కుల = రావికంటి అనే వంశ; విఖ్యాతార్య = పుంగవా; సౌరభ = పరిమళ; అమరె = పెదజల్లె.

10.4.2 ఉగాది. శ్రీవికారి.

శ్రీ వికారీనామ శుభ సంవత్సరమా! నీ రాకకై మెత్తని మధురమైన చిగుళ్లతో వెలుగుతున్న తోటలు అందముగా తయారైనవి. నీకు మధురమైన గళముతో "కూ కూ" అంటూ కోకిలలు ఘనముగా స్వాగతమిస్తున్నాయి. త్వరగా మాకు ఉద్యోగాలు, ఐశ్వర్యాలు, ఆరోగ్యాలు, సుఖాలు, మరియు ఆనందాలు తెమ్ము.

Hey Sri Vikari Hindu New Year! For your arrival, gardens beautified themselves with soft, sweet, and fresh buds and blossoms. Our black Cukoo birds are splendidly welcoming your arrival with honey filled melodious "koo" "koo" chirpings. Please rush in and give us flourishing employment, health, wealth, prosperity, and happiness.

మ. మృదుమాధుర్యపు పల్లవుల్ వనములో నింపారె నీ రాకకై
మధుపై మా ఘన మత్తకోకిలలు నొంపారంగ "కూకూ" లతో
అధికప్రీతిని స్వాగతంబిడె శుభంబౌ శ్రీవికారీ! త్వరన్
పదవుల్ ద్రవ్యము స్వస్థతల్ సుఖములానందంబులన్ గూర్చుమా 119.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

[43]నాకు చిన్నప్పుడు తెలుగు పద్యసాహిత్యం నేర్పిన గురువర్యులు కీ.శే. రావికంటి రామయ్య గారి విగ్రహము మా స్వగ్రామమైన మంథని లో ఆవిష్కరణ గావించిన సందర్భములో విడుదల చేసిన పుస్తకములో నేను వ్రాసిన కొన్ని పద్యములలో ఇది ఒకటి.

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
మృదుమా	ధుర్యపు	పల్లవుల్	వనము	లో నింపా	రె నీ రా	కకై,
మధుపై	మా ఘన	మత్తకో	కిలలు	సొంపారం	గ "కూకూ"	లతో
అధికం	బొప్పగ	స్వాగతం	బిడె ఉ	భంబౌ శ్రీ	వికారీ!	త్వరన్
పదవుల్	ద్రవ్యము	స్వస్థతల్	సుఖము	లానందం	బులన్ గూ	ర్చుమా

యతులు: మృ- ఇం; మ-0పా; అ-ఔ; స్వ-నం. ప్రాస: దు-ధు-ధి-ద.

మధుపై = తేనెయై; ద్రవ్యము=ఐశ్వర్యము; స్వస్థత = ఆరోగ్యము; గూర్చుమా = కలుగజేయుము.

10.4.3 చెడువారిన్ బహుదూరముంచు

తలలో విషము ఉన్న పాముకు గొప్ప స్నేహభావముతో పాలు పోసినను అది కాటువేయకుండా మానదు. అలాగే దుర్మార్గుడిని చేరదీస్తే వాడు ఏదో ఒకనాడు తప్పక దెబ్బకొడతాడు. లక్ష్మి! చెడ్డ వారిని దూరముగా ఉంచే సదాలోచన నాకు ఇమ్ము.

Even if you give delicious milk to a snake, it will bite you because that's its nature. Likewise, if you entertain an evil person, some day he will ruin you. Hey Mahalakshmi! Please bestow me the thought and strength to keep evil people away

మ. తలలోనన్ విషమున్న పామునకు మిత్రప్రేమ రంజిల్ల ను
జ్వలదుగ్ధమ్ములు ప్రేమతో నొసిగినన్ ప్రాణంబులన్దీయదా?
ఖలునిన్జేరగ దీసినన్ కటకటా కాటేయకన్ మానునా?
చెడువారిన్ బహుదూరముంచు తలపుల్ చేర్చమ్మ లక్ష్మి సదా. 120.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
తలలో	నన్ విష	మున్న పా	మునకు	మిత్రప్రే	మ రంజి	ల్ల ను
జ్వలదు	గ్ధమ్ములు	ప్రేమతో	నొసిగి	నన్ ప్రాణం	బులన్దీ	యదా?
ఖలుని	న్జేరగ	దీసినన్	కటక	టా కాటే	యకన్ మా	నునా?
చెడువా	రిన్ బహు	దూరముం	చు తల	పుల్ చేర్చ	మ్మ లక్ష్మి	సదా.

యతులు: త-త్ర; జ్వ-ప్రా; ఖ-కా; చె-చే. ప్రాస: ల-ల-లు-డు.

రంజిల్లన్ = సంతోషముతో; ఉజ్వల = చక్కని; దుగ్ధమ్ము = పాలు.

10.4.4 నీతి - నవమాసంబులు

తొమ్మిదినెలలు మోసిన కన్న తల్లికి, ప్రాపంచిక జ్ఞానాన్ని నేర్పడములో తన సర్వమునూ ధారపోసిన తండ్రికి, ఎల్లప్పుడు సేవలు అందించిన వారి పిల్లలకు స్వర్గములోనున్న పూర్వీకుల ఆత్మలు తృప్తి చెంది ఐశ్వర్యములను ప్రసాదిస్తాయి.

Your ancestors in the Haven will become content and bless you if you provide care for your mother who brought you into this world, and father who gave all his life to raise you.

మ. నవమాసంబులు మోసి కన్న జననిన్లౌక్యంబు నేర్పించ తాన్
జవసత్వంబుల కుమ్మరించిన పితన్, జన్మాంతమున్ గొల్చినన్
అవధుల్లేని వరంబు లిచ్చెదరు దివ్యాత్మల్ సుసంతుష్టులై
భవితవ్యంబులు పుత్రపౌత్రులకునున్ వర్షించవా లక్ష్మి యై 121.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
నవమా	సంబులు	మోసి క	న్న జన	నిన్లోకం	బు నేర్పిం	చ తాన్
జవస	త్వంబుల	కుమ్మరిం	చిన పి	తన్, జన్మాం	తమున్ గొ	ల్చినన్;
అవధు	ల్లేని వ	రంబులి	చ్చెదరు	దివ్యాత్మల్	సుసంతు	ష్టులై
భవిత	వ్యంబులు	పుత్రపౌ	త్రులకు	నున్ వర్షిం	చవా ల	క్ష్మి యై.

యతులు: న-న్లో; జ-జ; అ-వ్యా; భ-వ. ప్రాస: వ-వ-వ-వి.

లౌక్యంబు = ప్రపంచములో మెదలవలసిన తీరు; అవధుకు = హద్దులు; దివ్యాత్మల్ = దివ్య + ఆత్మల్ = దేవతలలాంటి ఆత్మలు; సతుష్టులై = తృప్తిచెంది; భవితవ్యంబులు = భాగ్యములు.

10.4.5 ప్రార్థన. వినయంబించుకలేని విద్య

నమ్రత ఏ మాత్రము లేకుండా గర్వముతోనున్న విద్య వ్యర్థమైనది. ఎంతపెద్ద వైద్యుడైనా తిట్టుకుంటూ ఇచ్చిన మందులు పనిచేయవు గాదా. దుర్మార్గపు గుణములున్నవాడు ఎంత గొప్ప శాస్త్రాలలో ఆరితేరినవాడైనా ప్రజలు వాడిని ఆదరించరు. తల్లీ మహాలక్ష్మీ! నాకు విద్యను మించిన వినయము ప్రసాదించుము.

Education without humbleness is a waste. Medicine given by a doctor, although an expert, will not work when the doctor is scolding the patient. People don't respect a characterless scholar although he is a highly learned. Hey! Mahalakshmi kindly bestow me with humbleness more than my education and expertise.

మ. వినయంబించుకలేని గర్వయుతమౌ విద్యల్ సదా వ్యర్థముల్   <u>తెలియని పదాలకు అర్థాలు/Notes:</u>
కనగన్! తిట్టెడి వైద్యు నౌషధమహో కాపాడగాజాలునే
ఘనశాస్త్రంబుల నేర్పరైన గనరే కర్కోటకుండైనచో
వినయోక్తంబులు విద్యమీర నిడుమా విద్యాప్రదా భార్గవీ. 122.

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
వినయం	బించుక	లేని గ	ర్వయుత	మౌ విద్యల్	సదా వ్య	ర్థముల్
కనగన్	తిట్టెడి	వైద్యు నౌ	షధమ	హో కాపా	డగాజా	లునే
ఘనశా	స్త్రంబుల	నేర్పరై	న గన	రే కర్కో	టకుండై	నచో?
వినయో	క్తంబులు	విద్యమీ	ర నిడు	మా విద్యా	ప్రదా భా	ర్గవీ.

యతులు: వి-వి; క-కా; ఘ-క; వి-వి. ప్రాస: న-న-న-న.

ఇంచుక = కొద్దిగనైనా; కనరే = గుర్తింపరుగదా; కర్కోటకుండు = దుర్మార్గుడు; వినయోక్తంబులు = మర్యాదతోగూడిన మాటలు; విద్యమీర = చదువును మించినట్టు; భార్గవీ = భృగుమహర్షి కుమార్తె లక్ష్మీ!

10.4.6 క్రమాలంకారము. రామాయణ తత్వము

రాముడు, సీత, లక్ష్మణుడు, మరియు ఆంజనేయుని సహజ గుణాలు ఎంతో మధురమైనవి. రాముని బలము ఆకాశాన్ని తాకుతుంది అయినా నమ్రత అమృత సముద్రము ఒడ్డువరకుంటుంది; నా భర్త ఎక్కడ ఉంటే నేనూ అక్కడ అనేది సీతా అమ్మవారి గుణము; కష్టములలో అన్న చేయి విడువకుండా ఉండడము లక్ష్మణ స్వామి గుణము; విశ్వాస పాత్రమైన నా ప్రాణములు గడ్డిపోచతో సమానము అనేది ఆంజనేయుని గుణము.

The nature of Sri Rama, Sita, Lakshmana, and Anjaneya are so sweet. Rama's strength is sky high, yet his humbleness goes as far as the end of an ocean filled with nectar; Sita's nature is to stick with her husband in rain

or shine; Lakshmana's nature is to hold his brother's hand in troubled times, Anjaneya's nature is valuing his life as nothing when it comes to serving Rama and Sita.

[44]మ. బలమాకాశము తాకు, నమ్రత సుధా వారాశి పర్యంతమున్;
నడవంగన్ విభుతోడనే యనుటయు; న్కష్టంబులో అన్న చే
విడువన్ జాలక నొప్పుటన్; తృణగతిన్ విశ్వాస పాత్రాయువు
ల్కడు రమ్యంబవి రామ సీత లఖనారామార్చకాతత్వముల్. 123.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
బలమా	కాశము	తాకు న	మ్రత సు	ధా వారా	శి పర్యం	తమున్;
నడవం	గన్ విభు	తోడనే	యనుట	యు; న్కష్టం	బులో అ	న్న చే
విడువన్	జాలక	నొప్పుటన్;	తృణగ	తిన్ విశ్వా	స పాత్రా	యువు;
ల్కడు ర	మ్యంబవి	రామసీ	త లఖ	నా రామా	ర్చకాత	త్వముల్.

యతులు: బ-వా; న-న్క; వి-వి; ల్క-రా. ప్రాస: ల-డ-డు-డు.

సుధావారాసి = అమృత సముద్రము; పర్యంతమున్ = ఒడ్డువరకు; చే = చేయి; తృణగతిన్ = గడ్డిపోచలా; విశ్వాసపాత్రాయువుల్=విశ్వాసపాత్రమైనట్టి ప్రాణాలు; కడు రమ్యంబవి = అవి చాలా మధురము; రామ = రాముని; సీత = సీతయొక్క; లఖనా = లక్ష్మణుని; రామార్చక = రాముని పూజించు వాని = హనుమంతుని; తత్వముల్ = సహజ గుణములు.

10.4.7 ద్రవిణంబన్నను ముందు గోయి

మూర్ఖుడు డబ్బు అనగానే తన ముందున్నగోయిని కూడ గమనించడు. అవివేకి తను కూర్చున్న కొమ్మను తానే కోసిన విధంగా, డబ్బాశలో పడి పూలతోనున్న భవిష్యత్తును ముళ్ళ పల్లేరుకాయలతో నింపుకుంటాడు. మహాలక్ష్మీ! తెలివి తేటలను ప్రసాదించే తల్లీ! నడిచే త్రోవలోనున్న మాయను అంతా మటుమాయము చేయుము.

A foolish and greedy person ignores a trap right in front of him when he sees money coming. He paves his bright future with a bed of roses with thorns, like a fool who cuts himself on the branch of a tree he is sitting on. Hey Mahalakshmi! The One who grants wisdom to mankind, kindly remove the illusion in our paths.

మ. ద్రవిణంబన్నను ముందు గోయి కనజాలండేల, మూర్ఖాత్ముడై
భవితవ్యంబగు పూలబాటలను తా పల్లేరునన్ నింపడే
అవివేకాంధుడు గోయురీతి యిల తానాసీనుడౌ కొమ్మ, భా
ర్గవి కాపాడవె! మాయద్రుంచు చను మార్గంబంత జ్ఞానప్రదా. 124.

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
ద్రవిణం	బన్నను	ముందు గో	యి కన	జాలండే	ల మూర్ఖా	త్ముడై
భవిత	వ్యంబగు	పూలబా	టలను	తా పల్లే	రునన్ నిం	పడే
అవివే	కాంధుడు	గోయు రీ	తి యిల	తానాసీ	నుడౌ కొ	మ్మ, భా
ర్గవి కా	పాడవె!	మాయ ద్రుం	చు చను	మార్గంబం	త జ్ఞాన	ప్రదా

యతులు: ద్ర-లం; భ-ప; అ-ఆ; ర్గ-ర్గం. ప్రాస: వి-వి-వి-వి.

ద్రవిణంబు = డబ్బు; కనజాలండేల = ఎందుకు చూడడు; భవితవ్యంబగు = బ్రహ్మాండమైన; పల్లేరుతో = ముల్లు ఉన్న పల్లేరి కాయలతో; ఆసీనుడౌ = కూర్చున్నటువంటి; మాయద్రుంచు = మాయను తొలగింపుము; చను మార్గంబు = నడవడిక; జ్ఞానప్రదా = తెలివి తేటలను ప్రసాదించే.

[44]క్రమాలంకారము. రాముడు, సీత, లక్ష్మణుడు, మరియు ఆంజనేయుల తత్త్వవర్ణన, తరువాత నాల్గవ పాదములో ఆదేక్రమములో వారి వారి పేర్లు గమనించండి.

10.4.8 జపముల్పూజల మించు ప్రేమ

కృష్ణా! జగన్నాధా! బ్రహ్మకైనా నీ కృప ఇటుల అని అనడం సాధ్యమా. ఆకలితో తపించుచున్న స్నేహితుడు సుధాముడు పిరికెడు అటుకులు ఇవ్వగానే అతని దారిద్ర్యమును తొలగించి ఎనలేని ఐశ్వర్యాలు చేర్చావు. ప్రపంచానికి జపములు పూజలకన్నా ప్రేమయే గొప్పదని చాటించావు.

Lord Krishna! Even Lord Brahma cannot describe your grace and strength. You removed acute poverty of your friend Sudhama who was struggling to provide food for himself and his family when he gave you a fistful of sattu with love and affection. You announced to the world that love and devotion to God is more valued than prayers and worshipping.

మ. కృప నీ శక్తిని బ్రహ్మకైన తరమా కృష్ణా ప్రశంసింపగా!
తపియింపన్ క్షుధతో సుధామ సఖుకున్ దారిద్ర్యమున్ బాపియు
న్విపులంబౌ సిరిగూర్చినావు పిడికెణ్డీయంగ సత్తున్ గదా!
జపముల్పూజల మించు ప్రేమ యనుచున్ చాటించు నేస్తంబువే! 125.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
కృప నీ	శక్తిని	బ్రహ్మకై	న తర	మా కృష్ణా	ప్రశంసిం	పగా!
తపియిం	పన్ క్షుధ	తో సుధా	మ సఖు	కున్ దారి	ద్ర్యమున్	బాపియు
న్విపులం	బౌ సిరి	గూర్చినా	వు పిడి	కెణ్డీయం	గ సత్తున్	గదా!
జపము	ల్పూజల	మించు ప్రే	మ యను	చున్ చాటిం	చు నేస్తం	బువే!

యతులు: కృ-కృ; త-దా; న్వి-ణ్డీ; జ-చా. ప్రాస: ప-పి-పు-ప.

సుధామ సఖుకున్ = స్నేహితుడైన సుధామునికి; విపులంబౌసిరి = గొప్ప ఐశ్వర్యమును; పిడికెణ్డీయంగ = పిడికెడు ఈయగా; నేస్తంబువే = స్నేహితుడవు.

10.4.9 చదువే జాలదు లక్ష్మి!

సముద్రమంత చదువులు చదివి పెక్కు శాస్త్రాలను నేర్చినా పదిమందిలో భయముతోనో లేక మొహమాటంతోనో మాట పెకులకుంటే అనుకున్న పనులను ఎలా సాధించగలుగుతాడు? నేర్చుకొన్న విద్యలన్నీ వ్యర్థమేగాదా. నాకు విద్యతోబాటు ధైర్య సాహసాలను కూడా ఇమ్ము చదువుల తల్లివైన ఓ మహా లక్ష్మి!

When one acquires ocean-deep education and sky-high knowledge but lacks the courage to speak out, how can he accomplish what he wants in his life? All his knowledge and skills go to waste. Hey Maha Lakshmi, the Goddess for bestowing education, please give me courage and boldness along with education.

మ. చదువుల్ సింధువు లోతుగా చదివినన్, శాస్త్రంబులన్నేర్చినన్,
పదిమందిన్ గని భీతినొంది పలుకుల్ పారంగ లేకున్న నె
వ్విధి సాధించగలండె? మేటి పలు సంవేద్యంబులున్ వ్యర్థముల్!
చదువే చాలదు లక్ష్మి! నాకునిడుమా శౌర్యప్రతాపంబులన్ 126.

1 2 3	4 5 6	7 8 9	10 11 12	13 14 15	16 17 18	19 20
స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
చదువుల్	సింధువు	లోతుగా	చదివి	నన్ శాస్త్రం	బులన్నే	ర్చినన్
పదిమం	దిన్ గని	భీతినొం	ది పలు	కుల్ పారం	గ లేకు	న్న నె
వ్విధి సా	ధించగ	లండె? మే	టి పలు	సంవేద్యం	బులున్ వ్య	ర్థముల్
చదువే	చాలదు	లక్ష్మి! నా	కునిడు	మా శౌర్య	ప్రతాపం	బులన్.

యతులు: చ-శా; ప-పా; వ్వి-వే; చ-శౌ. ప్రాస: దు-ది-ధి-దు.

సింధువు = సముద్రము; పలుకుల్ పారంగ = మాటలు మాట్లాడ; ఎవ్విధి = ఏ విధముగా; మేటి = గొప్పవి ఐన; సంవేద్యములు = నేర్చుకోదగిన విద్యలు; శౌర్యంబు = దండితనము, ప్రతాపంబు = ధైర్యము.

10.4.10 దుర్ఘటన – జలియన్ వాలాబాగ్

గురునానక్ జన్మదినము జరుపుకొంటున్న అమాయకులైన సిక్కులపైన బ్రిటిష్ ప్రభుత్వ రాక్షసులు కాల్పులు జరిపారు. అయ్యో! నా భరతమాత కళ్లనుండి రక్తము ప్రవహించెను గదా.

This is about the sad massacre by British atrocity known in the Indian history as “Jaliyan Vaala Bagh” occurred 13 April 1919, that killed 400 and critically injured 1600 innocent men, women, and children. I wrote this poem on the 100th anniversary of this sad incidence and posted in Manthani People Padya Sadhna WhatsApp group. Since this is about expressing a massacre, words signifying anger, frustration, curse, sadness, empathy, cowardness, cruelty, loss, blood, etc., should be used to bring tears in the eyes and morning in the hearts of the readers.

[45]మ. గురుదేవుండగు నానకార్యు భవమున్ గుర్తించు సంభ్రంబునన్ — తెలియని పదాలకు అర్థాలు/Notes:
దురితాత్ముల్ బ్రిటిషాధిపత్య దనుజుల్ దుర్మార్గ దైత్యాధముల్
సరగున్ కాల్చిరి పౌరులన్ విడవకన్ రాబందులై చూడగన్
వరశ్రీ భారతి కన్నులన్ కటకటా! పారెన్ గదా రక్తముల్. 127.

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
గురుదే	వుండగు	నానకా	ర్యు భవ	మున్ గుర్తిం	చు సంభ్రం	బునన్
దురితా	త్ముల్ బ్రిటి	షాధిప	త్య దను	జుల్ దుర్మా	ర్గ దైత్యా	ధముల్
సరగున్	కాల్చిరి	పౌరులన్	విడవ	కన్ రాబం	దులై చూ	డగన్
వరశ్రీ	భారతి	కన్నులన్	కటక	టా! పారెన్	గదా ర	క్తముల్.

యతులు: గు-గు; దు-దు; ల్చి-రా; వ-ప్రా. ప్రాస: రు-రి-ర-ర.

10.4.11 ఘనకొల్లారపు వంశ - ప్రార్థన

నేను గొప్పదైన కొల్లారపు వంశ ఖ్యాతిని నలు దిశలునిలుప, ఉన్నత దేశాలకు వెళ్ళి అక్కడి విద్వాంసులు నన్ను మెచ్చుకొనే విధముగా రాణించి, నా తల్లిదండ్రులను ప్రజలు పొగిడేటి పనులను చేస్తాను. పైలోకములలోనున్న నా తండ్రి కీ.శే. నరసయ్య మరియు తాత కీ. శే. చంటయ్య భూమిపైకి తొంగిచూస్తే సంతోషపడేటట్టుగా నాకు కీర్తి ప్రతిష్టలు ప్రసాదించుము మహాలక్ష్మి.

[45]నేను ఈ పద్యమును 13 ఏప్రిల్ 1919 జలియన్ వాలాబాగ్ దుర్ఘటన శతవ వార్షికము నాడు మంథనీ పీపుల్ పద్యసాధన బృందములో వ్రాసి పెట్టినది. ఆ దుర్ఘటనలో 400 మంది చనిపోయారు, 1600 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇది దుర్ఘటనకు సంబంధించినది కాన కోపము, తాపము, దూషణ, దుఃఖము, ఆర్ద్రత, మొదలయిన భావాలను వ్యక్తపరిచే పదాలను వాడాలి. నేను వాడిన పదాలను గమనించండి - దురితాత్ములు, దనుజులు, దుర్మార్గులు, దైత్యులు, అధములు, రాబందులు, కటకటా, రక్తము.

I belong to the great Kollaram family. To sustain and enrich the great respect that my family has earned, I will go to prosperous places in India and abroad and become an accomplished person praised by the learned. I will do but only those good deeds which bring good name and fame to my father and mother. And, when my father Late Sri Narasayya and grandfather Late Sri Chantayya, take a glance at the earth from heaven they should feel proud. Hey Maha Lakshmi! Please bless me so that I can achieve such a name and fame for me, my father, mother, and my forefathers.

మ. ఘనకొల్లారపు వంశవృక్షవిమలఖ్యాతిన్ దిశల్ నిల్ప హె
చ్చిన పల్ దేశ విదేశముల్ చని బుధశ్రేణుల్ ప్రశంసించు రీ
తిన, మాతా పితలన్ ప్రజల్ భువిన కీర్తిశ్రీ క్రియల్ సేతు; చూ
చిన పై నర్సయ చంటయల్ మురువ, లక్ష్మీ శ్రీ యశస్సీయవే! 128.

తెలియని పదాలకు అర్థాలు/Notes:

స / IIU	భ/ UII	ర/ UIU	న / III	మ / UUU	య / IUU	వ / IU
ఘన కొ	ల్లారపు	వంశవృ	క్షవిమ	లఖ్యాతిన్	దిశల్ ని	ల్ప హె
చ్చిన పల్	దేశ వి	దేశముల్	చని బు	ధశ్రేణుల్	ప్రశంసిం	చు రీ
తిన, మా	తాపిత	లన్ ప్రజల్	భువిన	కీర్తిశ్రీ	క్రియల్ సే	తు; చూ
చిన పై	నర్సయ	చంటయల్	మురువ,	లక్ష్మీ శ్రీ	యశస్సీ	యవే!

యతులు: ఘు-ఖ్యా; చ్చి-శ్రే; తి-ర్తిం; చి-క్ష్మీ. ప్రాస: న-న-న-న.

కొల్లారపు = కొల్లారము వారి; విమల = మహోజ్వల, ఖ్యాతిన్ = కీర్తిని; దిశల్ నిల్ప = నాల్గు దిక్కులా నిలుపగా; హెచ్చిన = ఉన్నత స్థాయి చేరిన; పల్ = వివిధ; బుధశ్రేణుల్ = పండితుల వరుసలు; ప్రశంసించు రీతిన = మెచ్చుకొనే విధంగా; మాతా పితలన్ = తల్లి తండ్రులను; ప్రజల్ భువిన = ఊరిలో ప్రజలు; కీర్తిశ్రీ = కీర్తిప్రతిష్టలు తెచ్చే; క్రియల్ = పనులు; నర్సయ చంటయల్ = కీ.శే. నర్సయ్య మరియు కీ. శే. చంటయ్యలు; మురువ = సంతోష పడేలా; లక్ష్మీ = మంథెన్న మహా లక్ష్మీ; శ్రీ = ఐశ్వర్యము; యశస్సీయవే = కీర్తి నాకు ఇమ్ము.



పుస్తక రచయిత కుటుంబ పరిచయము
Introduction to the author's family



శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ.
Mr. Prakash Rao Sharma Kollaram
జీవన పురస్కార గ్రహీత, వేదాంగాచార్య, పద్యశంకర,
పద్యద్రోణ, సాహితీశ్రీ, పద్యశిక్షకశిరోమణి
స్థాపకులు, మంథనీ పద్యసాధన బృందము
Cyber Security Compliance Governance, US Federal
(Central) Government, Richmond, VA, USA (Retd.)

శ్రీమతి కొల్లారపు జలజారాణి
Mrs. Jalaja Rani Kollaram
IT Configuration Manager (Retired),
Richmond, VA, USA (Retd.)

పెద్ద కూతురు: శ్రీమతి అర్చన కొల్లారం బే
Elder daughter: Mrs. Archana Kollaram Bae
MBA (Business), International Anti-Money Laundering & Sanctions Specialist
& family, Fairfax, VA, USA

చిన్న కూతురు: శ్రీమతి అవంతి కొల్లారం యామమోటో.
Younger daughter: Mrs. Avanti Kollaram Yamamoto
BS (Bio-Mathematics), Lecturer, Richmond Government Schools
& family, Richmond, VA, USA

పద్యకళను పదికాలాలపాటు పరిరక్షించాలన్న ఉన్నతాశయంతో పలువురి ప్రశంసలందుకొన్న మిత్రులు కొల్లారపువారి బంగారపు సంకల్పాన్ని హార్దికంగా అభినందిస్తున్నాను.

- అవధాన కేసరి డా. నరాల రామారెడ్డి

శ్రీమహాలక్ష్మి దివ్యకరుణామృత పాత్రుడయి మున్ముందు ఇట్టి గ్రంధాలనెన్నో రచించి తెలుగు భాషా సరస్వతికి సేవచేయగలరని అభిలాషిస్తున్నాను.

- అవధాన రత్న ముద్దు రాజయ్య

పద్యరచనకు వీరు చూపిన మార్గదర్శకాలు ప్రాచీనులైన లాక్షణికులు, కవులు, పండితులు అందరూ సూచనప్రాయంగా చెప్పి చూపించినవే. అయితే వాటిని సాధారణ భాషాభిమానికి అర్ధమయ్యే విధంగా, రచనాసక్తిని రగులుకొల్పే ఒక క్రమపద్ధతిలో సోదాహరణంగా వ్యక్తీకరించడంలో 'కొల్లారపు'వారు నూరుశాతం సఫలీకృతులయ్యారు.

- శతావధాని డా. రాంభట్ల పార్వతీశ్వరశర్మ

ఈ పుస్తకములో 300 పైచిలుకు అభ్యాసాలున్నందున సాధకులు సరియైన నిర్దుష్టమైన, ఛందోజ్ఞానాన్ని స్వయంగా పొందగలరనుట 100% నిజం.

- మాన్యశ్రీ భారత రాష్ట్రపతి ద్వారా "జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత" బ్ర. శ్రీ . రంగి సత్యనారాయణ



కలవపూడి దంపతులు
Gaithersburg, Maryland, USA

అవధాని శ్రీ చేపూరి శ్రీరామ్ గారి ప్రథమ శతావధానము (కాకతీయ యునివర్సిటీలో) సందర్భంగా శుభాకాంక్షలతో... శ్రీమతి మంజూష & శ్రీ మురళి కలవపూడి మరియు శ్రీమతి నీలిమ & శ్రీ వెంకట్ కొత్తూర్ గార్ల ఆర్థికసహాయముతోచతుర్థముద్రణము. 200 ప్రతులు. ఫిబ్రవరి 2026.

మంథనీ పద్యసాధన బృందస్థాపకులు పద్యశిక్షకశిరోమణి, సాహితీశ్రీ, పద్యద్రోణ, పద్యశంకర, వేదాంగాచార్య శ్రీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గారి ఈ పుస్తకము ద్వారా పద్యకవిత్వము సులభముగా నేర్చుకొనవచ్చును.



కొత్తూర్ దంపతులు
Ashburn, Virginia, USA

PDF copy of this book is made available for free. The PDF copy may be given to a copying/ printing shop and have it printed for your personal use or educational purpose.

For a FREE PDF copy of the book: kollarapu.bodhini@gmail.com



Printed at
Karshak Art Printers
Hyderabad